THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204667
UNIVERSAL LIBRARY

అచలాత్మజా పరిణయము

ద్వ్యర్థి కావ్యము.

టీకా సహితము.

VENKATRAMA & CO.
PUBLISHERS, BOOK-SELLERS & STATIONERS
3993, MARKET STREET,
SECUNDERABAD (Dn.)

శ్రీ

సర్వతంత్ర స్వతంత్ర

శ్లేషయమకచక్రవర్తి బిరుదాంక

శ్రీమాన్ తిరుమల బుక్కపట్టణ వేంకటాచార్య

ప్రణీతము.

ద్వితీయ ముద్రణము.

మంజువాణీ ముద్రాక్షరశాల, ఏలూరు.

1936 ప్రకాశకులు :-

వెల రు 1-0-0.] నందిరాజు చలపతిరావు.

[Copy Right.]

వావిళ్ల రామస్వామి
292. ఎస్ప్లనేడ్. చెన్నపురి

అనలాత్మజా పరిణయము.

ద్వ్యర్థ ప్రబంధము.

ప్రథమాశ్వాసము.

ఉ. శ్రీరమణీమణీసతత ♦ జృంభితమున్ స్వర వైజయంతికా
సారవిరాజితంబు విల ♦ సద్రుచికౌస్తుభశోభితంబు నా
భూరితరోరమింపులకు ♦ బొల్పెసఁగంగను భక్తకోటికా
ధారముసౌఖ్యదాయియగు ♦ దైవశిఖామణి శౌరిఁగొల్చెదన్

* * * * *

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశ సుగుణమణి
వ్రాతాంబుధికిం బ్రపన్న ♦ వరసేవధికిం
బీతామిత గీతామృత
జాతాఖిల సుజనముక్తి ♦ సౌఖ్యావధికిన్. ౧

టీ. ఏతాదృశ=ఇట్టి, సుగుణమణి = యోగ్యగుణములనెడు మాణిక్యములయొక్క, వ్రాత = సముదాయమునకు, అంబుధికిన్ = సముద్రుఁడయి

నట్టియు, ప్రపన్న = భక్తులకు, వర = శ్రేష్ఠమయిన, సేవధికిన్ = నిధియైన ట్టియు, పీత = పానము చేయఁబడిన, అమిత = హద్దులేని, గీతా = భగవద్గీత యనెడు అమృత = అమృతబిందువులయొక్క, జాత = సమూహముగల, అఖిల = ఎల్లవారైన, సుజన = యోగ్య జనులయొక్క, ముక్తికి = మోక్షము చేతనయిన, సౌఖ్య = సుఖమునకు, అవధికిన్ = హద్దయినట్టివానికి,

క. శరణాగత భరణాయత

కరుణారస లస దపాంగ ♦ కమలదళౌఘా

భరణాళి వితరణాదృత

వరుణాలయ రాజదుహితృ ♦ వర వక్షునకున్. ౨

టీ. శరణ = రక్షణమునుగూర్చి, ఆగత = వచ్చిన వారియొక్క, భరణ = పోషించుటచేతను, ఆయత = విస్తారమైనట్టియు, కరుణారస = దయారసము చేతను, లసత్ = ప్రకాశించుచున్న, అపాంగ = క్రేఁగంటి చూపులనెడు, కమలదళ = తామరరేకులయొక్క, ఓఘ = సమూహమనెడు ఆభరణ = అలంకారములయొక్క, అళి = పఙ్క్తియొక్క, వితరణ = ఇచ్చుట చేతను, ఆదృత = ఆదరింపఁబడిన, వరుణాలయ దుహితృ = లక్ష్మిచేత, వర = శ్రేష్ఠమగు, వక్షునకున్ = వక్షస్థలము గలిగినట్టివానికి.

క. గర్హణ రహితార్హణ పర

బర్హిణ హయ వర సరోజ ♦ వన హంసునకున్

బర్హ పరిబర్హ ధురీ

ణార్హదరీణ మకుటాంచ ♦ దవతంసునకున్. 3

టీ. గర్హణ = నిందతోడ, రహిత = శూన్యమైనట్టియు, అర్హణ = పూజ, పర = ప్రధానముగల, బర్హిణ = నెమలియనెడు, వర = శ్రేష్ఠమయిన, హయ = గుఱ్ఱముగల కుమారస్వామియొక్క, సరః = సరస్సనందైన, (అనఁగా

స్వామి పుష్కరిణియందయిన) అబ్జవన = పద్మవనమునకు, హంసునకున్ = అంచయైనట్టియు, [అందు విహరించునటుట] బర్హ = నెమిలిపురి యనెడు, పరిబర్హ = రాజచిహ్నముయొక్క, భరిత = భాగమును వహించినట్టియు, అర్హత్ = తగిన, అరీణ = చెడిపోనట్టి, మకుట = కిరీటము చేతను, అంచత్ = ఒప్పుచున్న, అవతంసునకున్ = శిఖగలిగినట్టివానికి

క. నందనతరు నిందన కృద
మంద నవ యశోవిశేష ♦ మహిమ జిత వృష
స్యందన చందన కుంద న
వేందునకు నజాండ పటల♦హిత తుందునకున్. ౪

టీ. నందనతరు = కల్పవృక్షముల యొక్క, నిందన = ఏవగింపును, కృత్ = చేయునట్టి, అమంద = గొప్పదియును, నవ = నూతనమైనదియును, యశోవిశేష = కీర్తి యతిశయము యొక్క, మహిమ = సామర్థ్యము చేతను, జిత = జయింపఁబడిన, వృషస్యందన = ఈశ్వరుఁడును, చందన = మంచి గంధమును, కుంద = మల్లెపూవును, నవ = నూతనుఁడగు, ఇందునకున్ = చంద్రుఁడు గలిగినట్టియు అజాండ = బ్రహ్మాండముల యొక్క, పటల = సమూహమునకు, హిత = అనుకూలమగు, (అనఁగా నుండఁదగిన) తుందునకున్ = కడుపు గలిగినట్టివానికి,

విశేష — (నవేందుఁడని చెప్పుటచేత కళంకములేదనియు, వృద్ధిఁ బొందువాఁడనియు స్వారస్యము)

క. శబరీ కబరీ నిబిరీ
స బరీభృత వంజులప్ర♦సవ రిరసయిసా
శబలిత నరహరివిగ్రహ
కబళిత కళ్యాణకశిపు ♦ ఘన గరిమునకున్. ౫

టీ. శబరీ = శబరస్త్రీ వేషధారిణియగు లక్ష్మియొక్క, కబరీ = కొప్పునందు, నిబిరీస = దట్టముగాను, బరీభృత = మిక్కిలి ధరింపఁబడిన, వంజుల ప్రసవ = అశోకపుష్పములయొక్క, రిరంసయిషా = ఆస్వాదించనిచ్ఛచేతను, శబలిత = చిత్రవర్ణము కలదిగా చేయఁబడిన, నరహరివిగ్రహ = నృసింహాకారముచేతను, కబళిత = మ్రింగఁబడిన, కశ్యాణకశిపు = హిరణ్యకశిపునియొక్క, ఘన = గొప్పదియగు, గరిమునకున్ = గౌరవము గలిగినట్టివానికి,

క. ఖేలాతిగ లీలాతిశ
యాలాప కలా కలాప ♦ హర్షిత ధరణీ
లీలా తరుణీ లాలిత
ఖేలా పరిచరణ చరణ ♦ కిసలయ ధృతికిన్. ౬

టీ. ఖేలాతిగ = హద్దుమీరిన, లీలా = విలాసములయొక్క, అతిశయ = గొప్పతనముగల, ఆలాప = పలుకులయొక్క, కలా = నేర్పులయొక్క, కలాప = సమూహముచేతను, హర్షిత = సంతోషింపఁజేయఁబడిన, ధరణీ = భూమియును, లీలాతరుణీ = విహారస్త్రీచేతను, లాలిత = ఆదరించఁబడిన, ఖేల = క్రీడయందైన, పరిచరణ = ఉపచారముగల, చరణకిసలయ = చివుళ్ళవంటి పాదములయొక్క, ధృతికిన్ = ధరించుట గలిగినట్టివానికి

క. బంధుర దర మంధరతర
సింధుర వర చరణ చరణ ♦ శిత ముఖ మగర
స్కంధ నవోద్గంధన కృ
ద్గంధ సమ త్వలిత భరిత ♦ తత చక్రికున్. ౭

టీ. బంధుర = విస్తారమగు, దర = భయముచేతను, మంధరతర = మిక్కిలి మందమయిన, సింధుర = ఏనుఁగుయొక్క, వర = శ్రేష్ఠమగు, చరణ = పాదముయొక్క, చరణ = నమలుటయందు, శిత = తీక్ష్ణమగు.

ముఖ = మోముగల, మకర = మొసలియొక్క, స్కంధ = మూఁపుయొక్క నవ = క్రొత్తదనముగు, ఉద్గంధన = నరుకుటను, కృత్ = చేసినట్టియు, గంధ = లేశముగాను, నమత్ = వంగినట్టియు, పరిత = బుధవచేత, భరిత = నిండిన, తత = విస్తారముగు, చరిత్రునకున్ = సుచరిత్రముగలిగినట్టివానికి.

క. జల్పాక వికల్పాతిగ
తల్పాకలితునకు సుజన ♦ తా హిత కరణా
కల్పాగసుకల్పాంచ ద
నల్పాభయ ముద్రికాంక ♦ హస్తాబ్జునకున్. ౮

టీ. జల్పాక = ప్రేలరులయొక్క, వికల్ప = పలుకేతులను, అతిగ = అతిక్రమించిన (అనఁగా శబ్దశాస్త్రపు కట్టులేక పలుచుండి పలువెఱఁగుల శబ్దము నుచ్చరించుచుండఁగా దానికి కట్టు నేర్పఱచిన వాఁడనుట అనఁగా పతంజలి, అతఁడే శేషుఁడు) శేషుఁడనెడు తల్ప = శయ్యయును, అకలితునకున్ = ఒప్పుచున్నట్టియు, సుజనతా = సౌజన్యజన సమూహముయొక్క హిత = ఇష్టముయొక్క, కరణ = చేయుటయందు, కల్పాగసుకల్ప = కల్పవృక్షముతో సమానమయినట్టియు, అంచత్ = ఒప్పుచున్న, అనల్ప = విస్తారముగు, అభయముద్రిక = భయములేదని యర్థమును సూచనజేయునట్టి యభినయమును, అంక = చిహ్నముగాఁగల, హస్తాబ్జునకున్ = పద్మమువంటి హస్తముగలిగినట్టి వానికి.

క. విష్ణున కరిజిష్ణున కతి
ధృష్ణున కిన జావనీ చ ♦ రిష్ణునకును వ
వర్ధిష్ణున కతితృష్ణునకు భ
విష్ణునకును గృష్ణునకు న ♦ విత కృష్ణునకున్. ౯

టీ. విష్ణునకున్ = వ్యాపక స్వభావుఁడైనట్టియు, అరిజిష్ణునకున్ = శత్రువులను జయించునట్టియు, అతిధృష్ణునకున్ = మిక్కిలి దురుసువాఁడయినట్టియు, ఇనజ = యమునానదియొక్క, అవనీ = భూమియందు, చరిష్ణునకున్ = సంచరించువాఁడయినట్టియు, వర్ధిష్ణునకున్ = వృద్ధిబొందు స్వభావము గలిగినట్టియు, అతితృష్ణునకున్ = ఆశ నతిక్రమించినట్టియు, (ఆశలేనివాఁడనుట) భవిష్ణునకున్ = కాఁగలవాఁడయినట్టియు, కృష్ణునకున్ = కృష్ణావతారుఁడయినట్టియు, అవిత = రక్షింపఁబడిన, కృష్ణునకున్ = ద్రౌపదీదేవి గలిగినట్టి వానికి.

క. వాచాతిగ భీ చాపల
నీచాగ్రిగ మన్మనోజ ♦ నిత తాప హరా
నూచాన సుధా చారు ద
యాచాతురి నలరువేంక ♦ టాచలపతికిన్. ౧౦

టీ. వాచా = వాక్యములను, అతిగ = అతిక్రమించిన, (అనఁగాఁ జెప్ప శక్యముగాని) భీ = భయముయొక్క, చాపల = చాంచల్యముగల, నీచ = తక్కువ వానిలో, అగ్రిగ = ముందుగా నడచునట్టి, మత్ = నాయొక్క, మనః = చిత్తమునందు, జనిత = పుట్టిన, తాప = తాపముయొక్క, హర = హరించుటయందు, అనూచాన = గురువు వలన సాంగాధ్యయనము జేసిన, (అనఁగా బాగుగ నెఱిఁగినదనుట) సుధా = అమృతమువలె, చారు = మనోహరమయినట్టి, దయా = అక్కటికముయొక్క, చాతురిన్ = నేర్పుచేతను, అలరు = ఒప్పుచున్న, వేంకటాచల పతికిన్ = తిరుమలకుఁ బ్రభువగు శ్రీవేంకటేశ్వరునికి.

వ. సమర్పితంబుగా నొనర్పఁబూనిన యచలాత్మజా పరిణయం బను శ్లేష ప్రబంధంబునకుఁ గథావిధానం బెవ్విధానంబునం బ్రవర్తిల్లె నన. ౧౧

టీ. సమర్పితంబుగా = ఈయఁబడ్డదిగా, ఒనర్పన్ = చేయుటకు, పూనిన=ఆరంభించిన, అచలాత్మజా=పర్వతపుత్రికయగు పార్వతియొక్కయు, భూపుత్రికయగు సీతయొక్కయు, పరిణయంబు=వివాహము, (అనఁగా వారి వివాహకథ ప్రధానముగాఁ గలది) అను = అని చెప్పఁబడునట్టి, శ్లేష ప్రబంధమునన్ = రెండర్థములు గల కావ్యమునకు, కథావిధానంబు=కథా పద్ధతి, ఎవ్విధానంబునన్ = ఏతీరున, ప్రవర్తిల్లెనన = జరిగెనన.

కథాప్రారంభము.

ఉ. వందన కృత్పురందర భ ♦ వ ప్రముఖామర బృంద మిందిరా
నంద ముకుంద కీర్తి కథ ♦ న గ్రథన ప్రథన నొప్పు బాసవాల్
సుందరులం దనర్చి వర ♦ లు న్వని నైమిశ మట్టి సజ్జనా
నందనమై విలాస జిత ♦ నందనమైన తపోవనంబునన్. ౧౨

టీ, వందన=నమస్కారమును, కృత్ = చేయుచున్న, పురందర = దేవేంద్రుఁడును, భవ = శివుఁడును, ప్రముఖ=మొదలుగాఁగల, అమర = దేవతలయొక్క, బృందము=సమూహముగల, నైమిశము = నైమిశమను పేరుగల, వని = అరణ్యము, ఇందిరా=లక్ష్మియొక్కయు, నంద = నందునియొక్కయు ముకుంద = కృష్ణునియొక్కయు, కీర్తి = కీర్తులయొక్క, కథన = కథల యొక్క, గ్రథన=కూర్పుడమందు, ప్రథన్ = ప్రసిద్ధిచేత, ఒప్పు = తగియున్న, బాసవాల్ = మునులయొక్క, సుందరులన్ = స్త్రీలచేత, తనర్చి = ఒప్పిన దై, వరలున్ =ప్రకాశించును. అట్టి=అప) కారమైన, సజ్జన=యోగ్యజనులకు, ఆనందము = ఆనందింపఁ జేయునది, ఐ = అయి; విలాస = శోభచేతను, జిత= జయింపఁబడిన, నందనమైన, స్వర్గోద్యానముకలది యైనట్టి, తపోవనంబున్ =, తపస్సున కనుకూలమగు వనమందు, ముందుపద్యముతో నన్వయము.

చ. సరసిజపత్రనేత్ర వర ♦ సామజ వల్లభ శృంఖలాయిత
స్వ రచిత భక్తిమానితుఁడు ♦ శౌనకమౌని మనోవినోద కృ
త్సరళ కథాభిధాన దవ ♦ ధాన విధాతను సూతజు న్మనో
హర మచలాత్మజాపరిణ ♦ యంబు నయంబున దెల్పవే యనన్.

టీ. సరసిజపత్రనేత్ర=విష్ణువవైన, వర = శ్రేష్ఠుఁడవైన, సామజవల్లభ = గజరాజునకు, శృంఖలాయిత = సంకెలవలె నాచరించుచున్న, స్వ= తనచేత, రచిత = చేయఁబడిన, భక్తి = భక్తిచేతను, మానితుఁడు = పూజింపఁబడిన, శౌనకమౌని=శౌనకుఁడను ఋషి, మనోవినోద=మనస్సంతోషమును, కృత్ = చేయునట్టి సరళ = మృదువులగు, కథా=కథలయొక్క, అభిధా= చెప్పుటయందు, సత్ = యోగ్యమైన, అవధాన = జాగరూకతకు, విధాతను=చేయునట్టి, లేదా జాగరూకతయందు బ్రహ్మయగునట్టి, సూతజున్ = సూతపుత్రుని, మనోహరము=మదినానందింపఁజేయునట్టి, అచలాత్మజాపరిణయంబున్=అచలాత్మజావివాహమును, నయంబునన్ = నీతిచేత, చెప్పవే = చెప్పుమా, అనన్= అనగా, పయిపద్యముతో నన్వయము.

ఉ. సంతస మంత కొంత మది ♦ సంధిల సూతసుతుండు బల్కె నో
శాంతి నిశాంత సద్వచన ♦ చాతురిచే నచలాత్మజా మహో
దంతము దెప్పుమంటి వది ♦ యంబిక పెండ్లియొ, సీతపెండ్లియో
వింతగ రెంటి నొక్కపరి ♦ వెల్వడఁజెప్పెద నంచు హృష్టుఁడై.

టీ. అంత=అంతట, కొంత సంతసము=కొంచెము సంతోషము, మదిన్= మనస్సునందు, సంధిలన్ = కూడుకొనఁగా, సూతసుతుండు = రోమహర్షణుని కొడుకు, ఉగ్రశ్రవుఁడు. ఓ శాంతినిశాంత = శాంతికి గృహమైన యో శౌనకుఁడా! సత్=యోగ్యములగు, వచన=వాక్యములయొక్క, చాతురిచేన్ = నేర్పుచేతను, అచలాత్మజా=అచలాత్మజయొక్క, మహత్=గొప్పదియగు లేక,

మహోత్సవము యొక్క, ఉదంతమున్ = వార్తను, తెల్పుచుంటివి = చెప్పుచుంటివి, అది = నీవు జెప్పుచున్నది అంబిక పెండ్లియో = పార్వతీవివాహమో? సీత పెండ్లియో = జానకీవివాహమో? వింతగా = ఆశ్చర్యముగా, రామున్ = శ్రీరాముని ధనువు, ఒక్కపరి = ఒక్కపర్యాయము, వెన్వతన్ = బయలుదేరునట్లుగా, చెప్పెదన్ = చెప్పెదను, అంచు = అనుచు, హృష్టుడై = సంతోషించినవాఁడై, పల్కెన్ = చెప్పెను.

క. అనుగత సదర్థ పరమహి
మ నగరి సకలభ వనాగ్ర ♦ మహిత గజౌఘం
బునఁదనరు సదాగతి కృత
ఘన సంగతి మిథిల యనఁగ ♦ గరిమాస్పదమై ౧౫

పార్వతీపరము — అనుగత సదర్థ పరమ - అనుగత = అనుసరించిన, సత్ = యోగ్యములు. అర్థ = వస్తువుల చేతను, పరమ = ఉత్కృష్టమయినదియగు, హిమ నగరి = హిమవత్పురము, సకలభవనాగ్రమహితగజౌఘంబునన్ — సకలభ = ఏనుఁగు పిల్లలతోఁ గూడిన, వనాగ = వనాగ్రములయందు, మహిత = పూజ్యములైన, గజ = ఏనుఁగులయొక్క, ఓఘంబునన్ = సమూహముచేతను, సదాగతి...మిథిల, సదాగతి - వాయువుచేతను, కృత = చేయఁబడిన, ఘన = మేఘములయొక్క, సంగతి = కలయికయొక్క, మిథ = మథనమును, ల = పొందినది, అనఁగన్ = అనునట్లుగా. (అనఁగా ఏనుఁగులుండఁగా నీ మేఘములేలయని గాలి మేఘముల నెగరగొట్టినదనుట) గరిమ = గొప్పతనమునకు, [అనఁగా గౌరవ్యమునకు] ఆస్పదమై = స్థానమై, తనరున్ = ఒప్పును.

సీతాపరము — అనుగత...మహిమ, అనుగతసదర్థ = అనుసరించిన మంచి వస్తువులచే, పర = ఉత్కృష్టమయిన, మహిమ = సామర్థ్యముగల, సదాగతి...సంగతి. సత్ = యోగ్యులయొక్క, ఆగతి = వచ్చుటచేతను, కృత = చేయఁబడిన, ఘన = గొప్పవారియొక్క, సంగతి = కలయికగల,

మిథిలయనంగన్ = మిథిలయను పేరుగల, నగరి = పట్టణము, గరిమ = గౌరవమునకు, ఆస్పదమై = స్థానమై, సకల...ఓఘుంబునన్, సకల = సమస్తములయిన, భవన = గృహములయొక్క, అగ్ర = ఎదుటను, మహిత = పూజ్యములయిన, గజ = ఏనుఁగులయొక్క, ఓఘుంబునన్ = సమూహముచేత, గరిమాస్పదమై తనరున్ = ఒప్పును.

సీ. పంకలగ్నతలేని ♦ పద్మినుల్ ప్రియుని న
ర్ధాంగీకృతినిఁ జేయ ♦ నట్టి సతులు
మధుపానమత్తరౌ ♦ సధృతి నందని కొమ్మ
లచలినత్వంబున నిం ♦ పగు సురమణు
లకృత పల్లవ రాగ ♦ లగు లతాంగనలు
ద్విస్వభావత లేక ♦ వెలయు కన్య
లినుని తేజము గ్రుంగ ♦ నీ మని యనసూయ
లే కళంకిని గూడ ♦ కెనయు చాను

గీ. తెంచ విటపాళి సంగతి ♦ యించుకయును
లేని కలకంఠులు సురాగ ♦ మానుషక్తి
భావమునలేని భామ ల ♦ ప్పట్టణమున
శీలవతు లుండురు గుణాను ♦ కూలమతులు. ౧౬

టీ. అప్పట్టణమునన్ = ఆ పురమునందు, శీలవతులు = సౌభాగ్యస్వభావము గలిగినట్టియు, గుణానుకూలమతులు = గుణమునకు ననుకూలమగు బుద్ధికలవారును, అగు, ఇది ముందువచ్చు పద్మినుల్ మొదలగు నన్ని శబ్దములకు విశేషణము, పంకలగ్నతలేని = పాపముయొక్క తగులుటలేని, పద్మినుల్ = పద్మినీజాతి స్త్రీలు, పద్మినుల్ = పద్మలతలైతే, పంకలగ్నత =

బురదయొక్క తగులుటకలవి, ప్రియునిన్ = పెనిమిటిని, అర్ధాంగీకృతినిన్ = సగమంగీకరించఁబడ్డ వానినిగా, చేయఁట్టి = చేయుని, సతులు = పతివ్రతలు, సతి = సతీదేవియొక్క యవతారాంతరమగు పార్వతి. ప్రియుని, అర్ధాంగీకృతునిన్ = సగము శరీరముగల వానినిఁగాఁ జేయఁబడ్డ వానిఁ జేసెను. మధుపా... ధృతిన్ = మధుపాన = మద్యపానముచేతను, మత్త = మదించి, రూప = స్వరూపముయొక్క, ధృతిన్ = ధరించుటకును, అందని = పొందనట్టి, కొమ్మలు = స్త్రీలు, కొమ్మలు = వృక్షశాఖలయితే, మధుపా... ధృతిన్ - మధుప = తుమ్మెదలచేతను, ఆనమత్ = వంగుచున్న, తరు = వృక్షములచేతనయిన, ఉపధృతిన్ = ధరించుటను బొందినని, అమలినత్వమునన్ = మాలిన్యములేకపోవుటచేత, ఇంపగు = ఆహ్లాదకరులగు, సు = సౌభాగ్యలయిన, రమణులు = స్త్రీలు, సురమణులు = ఇంద్రనీలములయితే, మలినత్వము = నలుపునుపొందినవి, ఆకృత = చేయఁబడని. పల్లవ = విటులయందలి, రాగలు = అనురక్తికలవారు, అగు = అయిన, లతకూనలు = స్త్రీలు. లతకూనలు = చిన్నతీవలయితే. కృతపల్లవరాగలు = చేయఁబడిన చివుళ్ళయొక్క యెరుపుగలవి, ద్విస్వభావత = సౌభాగ్యసౌభాగ్య స్వభావముగలుగుట, లేక వెలయు = లేకయొప్పుచున్న, కన్యలు = స్త్రీలు, కన్య = కన్యారాసియైతే, ద్విస్వభావతన్ = చరస్థిరస్వభావముగలుగుటచేతనొప్పును, ఇనునితేజమున్ - పెనిమిటియొక్క తేజమున్నను, లంఘనీయని = తగ్గనీయనట్టి, అనసూయలు = కోపములేని వారలు, అనసూయ = అత్రిమహాముని భార్యయయితే, ఇనుని = సూర్యునియొక్క, తేజము = కాంతిని, కుంగఁజేసినది = సూర్యోదయము కాకుండఁ జేసినదనుట, ఏకలంకినిన్ = ఎట్టిమాలిన్యముగల వానిని, కూడక = కలియక, ఎసయు = ప్రసిద్ధిబొందిన, చామలు = స్త్రీలు, చామ=ఇదిశ్యామాశబ్దతద్భవము, శ్యామాశబ్దమువలెనే, రాత్రియర్థముకలది. రాత్రియైతే, కళంకిని = కళంకముగల చంద్రునిఁగూడినది. ఎంచన్ = విచారించఁగా, విట = విటులయొక్క, పాళి = పఙ్క్తియొక్క, సంగతి=కలయిక, యించుకయునన్ = కొంచెమయినను, లేని = లేనట్టి, కలకంఠులు = అవ్యక్తమధురధ్వనులుగల

స్త్రీలు, కలకంఠులు = ఆడుకోయిల లయితే, విటపాళిసంగతి, విటప = చెట్టు కొమ్మలయొక్క, ఆళి = పంక్తియొక్క, సంగతి = స్నేహముకలది, సురాగ మానుషక్తి. సురా = మద్యముయొక్క, ఆగమ = రప్పించుటయొక్క, అనుషక్తి = సంబంధము, భావమునన్ = మనస్సునందు, రేని = రేనట్టి, భామలు = స్త్రీలు, భామ = సత్యభామయైతే, సురాగమానుషక్తి. సురాగము = పారిజాత వృక్షమందు, అనుషక్తి = ఆసక్తికలది, ఇట్టివారు, ఉందురు = ఉంచున్నారు.

శా. భవ్యార్థాగమ మంత్రితంత్రవిధులన్ ♦ భావంబుదీపింపఁగా
స్తవ్యశ్రీకరహోమయాగమహిత♦చ్ఛందస్స్ఫురద్వృత్తితో
నవ్యాజోన్నతులై సదధ్వరహిత♦వ్యాపారముల్మీఱ నా
స్తవ్యల్వారసతుల్పురిం బొలుతురెం♦చన్ యజ్ఞపత్నుల్బలెన్.

టీ. భవ్య...విధులన్. భవ్య = సమంగళములై, అర్థ = అర్థములుగల, ఆగమ = శాస్త్రములయందలి, మంత్ర = మంత్రములయొక్కయు, తంత్ర = క్రియలయొక్కయు, విధులన్ = చేయుటములచేత, అని పత్నీపరము, భవ్య = కాంబోవునట్టి, అర్థ = ధనముయొక్క, ఆగమ = రావడముయొక్క, మంత్రి = ఆలోచనలయొక్కయు, తంత్ర = పనులయొక్కయు, విధులన్ = చేయుటముల చేత, అని వేశ్యాపరము, భావంబు = అభిప్రాయము, పత్నీశృంగారభావము - దీపించఁగా = ప్రకాశించఁగా, స్తవ్య...వృత్తితోన్ - స్తవ్య - స్తోత్రము చేయఁదగిన, శ్రీకర = ఐశ్వర్యమునుజేయునట్టి, హోమ = హోమములుగల, యాగ = యజ్ఞములయందు, మహిత = పూతములగు, ఛందః = వేదములయొక్క, స్ఫురత్ = ప్రకాశించుచున్న, వృత్తితోన్ = ప్రవర్తనముతో - పత్నీపరము, స్తవ్య = స్తోత్రము - చేయఁదగిన శ్రీక = శోభగల, రహోమయ = రహస్య ప్రచురమయిన, ఆగమ = శాస్త్రమునకు, మన్మథశాస్త్రమునకని యర్థము, హిత = ఇష్టమగు. ఛంద = అభిప్రాయముచేత, స్ఫురత్ = ప్రకాశించుచున్న, వృత్తితోన్ = వ్యాపారముతో - వేశ్యాపరము, అవ్యాజోన్నతులై, అవి-గొప్పైల

చేతను, అజ=మేకలసమూహముచేతను, ఉన్నతలు=ఔన్నత్యముకలవారు, వపాహోమమునకై=గొఱ్ఱెలును మేకలును యజ్ఞముచేయువారికి నుండ వలెను. పత్నీపరము. అవ్యాజ=కపటములేనివారై ఉన్నతలు - గౌరవము కలవారు, వేశ్యాపరము, అయి - సదధ్వ...వ్యాపారముల్, సత్ - యోగ్య మయిన, అధ్వర - యజ్ఞములకు, హిత - ఇష్టములగు, వ్యాపారముల్ - పనులు, పత్నీ, సత్ - యోగ్యమగు, అధ్వ - మార్గముతోడ, రహిత - శూన్య ములగు, వ్యాపారముల్ - పనులు, వేశ్యా, మీఱన్ - అతిశయించఁగా, ఎంచన్ = ఆలోచింపఁగా, యజ్ఞపతుల్బలెన్ - యజ్ఞములుచేయుస్వామి దేవులవలె, వాస్తవ్య = నివసించియున్న, వారసతుల్ - వేశ్యాస్త్రీలు, పురిన్ - పట్టణమున, పొలుతురు - ఒప్పుదురు.

సీ. జడజాతికలతోడ ♦ కడు వేడుకలనుండు
ప్రమథ వల్లభుని వై ♦ రాగ్యమెంత
వెలి ద్విజాళిలెక్కిం ♦ తలుసల్పఁదగునట్టి
జలజసంభవుని యా ♦ చారమెంత
తలవాంచికొని నాలు ♦ కలు తోట్రుపడ నిల్పు
సురగధూర్వహుని వా ♦ క్ప్రౌఢియెంత
పగలెపుష్పిణియైన ♦ పద్మినిఁగలసి భా
సిలు హేళి కర్మసా ♦ క్షిత్వమెంత

గీ. దక్షిణాశయొకప్పుడుఁ ♦ దప్పనట్టి
కుంభసంభవు గాంభీర్య ♦ గుణమదెంత
యనుచుఁ దమయోగ్య గుణములె ♦ జనులు బొగడఁ
బొలుతు రపట్టణంబున ♦ భూమిసురులు. ౧౮

టీ. జడజారికలతోడన్ - జడ=మందబుద్ధిగల జారికలతోడన్ = జారస్త్రీలతోడ అని యర్థము, జడజారి. జడల కభేదముగలన, జలజారి= చంద్రుని యొక్క, కలతోడన్ = పదియాఱవభాగము తోడనని యర్థాంతరము, కడువేశ కలన్=మిక్కిలి యానందములచేత, ఉండు = ఉండునట్టి ప్రమథవల్లభుని=శివునియొక్క, వైరాగ్యము=విరాగత్వము ఎంత=ఎంతటిది, వెలిద్విజు... = వెలిబెట్టఁబడిన బ్రాహ్మణులు, ఎక్కిరింతలు = ఆక్షేపణములు, అని యర్థము. వెలిద్విజులు = తెల్లపిట్టలు, హంసలని యర్థము. ఈ యర్థమున ద్విజులని శ్లేష గావునఁ బ్రయోగించెను. ఐనను సమ్మతముగాదు. ద్విజము లని యుండనొప్పు. ఎక్కిరింతలు = వాహనములు, సల్పన్ = చేయఁగానని యర్థాంతరము. తగునట్టి - తగినవాఁడయినట్టి, జలజసంభవుని - బ్రహ్మ యొక్క ఆచారము - మంచినడవడి. ఎంత - ఎంతటిది. తలవాంచి - తల వంచికొని, నాలుకలు తొట్రుపడన్ - జిహ్వలు కొణుగుబోగా, అని యర్థము. పడగయెత్తునపుడు తలవంచికొనుటయు, రెండు నాలుకలగుటచే నాలుకలు తొట్రుపడుటయు పాములకు స్వభావమని యర్థాంతరము. నిల్చు - ఉండునట్టి, ఉరగభూర్వహుని - శేషునియొక్క, వాక్ప్రౌఢి - మాటలనేర్పు, ఎంత - ఎంతటిది. పుష్పిణియైన - ఋతుమతియైన, పద్మినిన్ - పద్మినీజాతి స్త్రీని, పగలె - పగటియందే, కలసి - సంయోగముచేసి, అని యర్థము ; పగలె - పగటియందే. పుష్పిణి - పువ్వులుగలది. ఐన - అయినట్టి పద్మినిన్ - పద్మలతను, కలసి - కూడుకొని, భాసిలు - ప్రకాశించునట్టి, హేళి - సూర్యునియొక్క, కర్మసాక్షిత్వము - యజ్ఞములయందలి యుపద్రష్టృత్వము అని యర్థము. పనులను జూచుటయని యర్థాంతరము. ఎంత - ఎంతటిది. దక్షిణాశ - దక్షిణ = యజమానుండిచ్చు ద్రవ్యమందు, ఆశ - కోరిక, అని అర్థము. దక్షిణదిక్కని యర్థాంతరము. ఒకప్పుడున్ - ఒక సమయమునను, తరుగనట్టి - తగ్గనట్టి, కుంభసంభవు - అగస్త్యునియొక్క, అగస్త్యుఁడు దక్షిణదిక్కున నుండునని ప్రసిద్ధి. గాంభీర్యగుణము - లోతు గుండెగలుగుట యను గుణము, అదెంత - అదెంతటిది. అనుచు తమ

సౌభాగ్యగుణములై - తమ మంచిగుణములై, జనులు - మనుష్యులు, పొగడన్ - స్తోత్రము చేయఁగా. భూమిసురులు - బ్రాహ్మణులు. అప్పట్టణంబునన్ - ఆవీటియందు, పొలుపుగ - ఒప్పుగ.

శా. పారావారతరంగ రంగ నటన ♦ ప్రారంభ సంభావిత
స్ఫారోదార సుధారస గ్రసన సం ♦ పజ్జన్యచైతన్య సం
భారోద్బంధుర మందర క్షితిధర ♦ ప్రత్యగ్రడింభంబులో
నా రాజిల్లు గజంబు లప్పురములో ♦ నవ్యచ్ఛశాంకచ్ఛవిన్

టీ. పారావార - సముద్రముయొక్క, తరంగ - తరంగములనెడు. రంగ - రంగస్థలమందు. నటన - నాట్యముయొక్క, తిరగడముయొక్క యని యర్థము, ప్రారంభ - ఆరంభమందు, సంభావిత - పుట్టుచున్న, స్ఫార - అతిశయించిన, ఉదార - విస్తారమగు సుధారస - అమృతరసము యొక్క, గ్రసన - తినుటయొక్క, సంపత్ - విస్తారముచేతను, జన్య - పుట్టిన, చైతన్య - ప్రాణముయొక్క, సంభార - భరించుటచేతను, ఉద్బంధుర-అతిశయములగు, మందరక్షితిధర - కవ్వపుఁగొండయొక్క, ప్రత్యగ్ర- నూతనములైన, డింభంబులో నాన్ - పిల్లలే యోయనునట్లుగా, గజంబులు - ఏనుఁగులు, నవ్యత్ క్షీణించుచున్న, శశాంక - చంద్రునియొక్క ఛవిన్ - కాంతిచేతను, అప్పురములోన్ - ఆపట్టణములో, రాజిల్లును ప్రకాశించును క్షీణచంద్రుఁడు నిష్కళంకుఁడు గావున స్వచ్ఛుఁడుగానుండునని మున్ను చెప్పఁబడినది. ఆ పట్టణములోనివి తెల్ల యేనుఁగులని తాత్పర్యము.

సీ. జాబిల్లిచిన్నంపు ♦ బాబా హుమారంపు
సరదారుని యుదార ♦ తర జవంబు
శతకోటి ధరు వీటి ♦ కతిథాటి జని సుధా
ఘుమ్ముఁదెచ్చిన మేటి ♦ ఘనజవంబు

వలి జక్కవల కింపు ♦ విలుకాని యనిసంచు
దెలుపు వేల్పుతురంగ ♦ ముల జవంబు
బవరంబు భువివింటిఁ ♦ దవిలించి విడువ నా
టియరాతిఁ ద్రుంచు క ♦ ట్టియ జవంబు
గీ. నెంచకనె సంచరించుచు ♦ నింద్రహయము
పుట్టినట్టి తలంబెల్ల ♦ భూరిధూళిఁ
దార్చునోనా ఖురమ్ముల ♦ ధరణిఁ ద్రవ్వి
కొనుచు విలసిల్లు నప్పురి ♦ ఘోటకములు. ౨౦

టీ. జాబిల్లి-చంద్రునియొక్క, చిన్నెపు-చిహ్నమయిన లేడియానెడి, వాజి - గుఱ్ఱమును, హేమారంపు, నవాఁగినట్టి, సరదారుని-రౌతుయొక్క, వాయువుయొక్కయని యర్థము, ఉదారత-మిక్కిలిగొప్పదియగు, జవంబు - వేగమును, వలి - గుండ్రనైన, జక్కవలకున్ - చక్రవాకపక్షులకు, ఇంచు విలుకాని - మన్మథునియొక్క, అని = యుద్ధముయొక్క, సంచు - అందమును, తెలుపు = తెలియఁజేయునట్టి, వేల్పు - దేవతలయొక్క, సూర్యుని యొక్క యని యర్థము, తురంగముల - గుఱ్ఱములయొక్క, జవంబున్ - వేగమును, బవరంపు భువిన్ - యుద్ధభూమియందు, వింటిన్ - ధనస్సునందు, తవిలించి - సంధానముచేసి, విడువన్ - వదలఁగా, అంటి - తగులుకొని, అరాతిన్ - శత్రువును, త్రుంచు - చంపునట్టి, కట్టియ - బాణముయొక్క, జవంబున్ - వేగమును, ఎంచకనె - లెక్కసేయకుండఁగనె, సంచరించుచున్ - తిరుగుచు, ఇంద్రహయము = ఉచ్చైశ్శ్రవము, పుట్టినట్టి - జన్మించినట్టి, తలంబెల్లన్ - స్థలమంతయును, సముద్రమని యర్థము. భూరి - విస్తారమగు, ధూళిన్ - దుమ్ముచేత, తార్చునోనాన్ - సంధానముచేయుటకేమో యను నట్లుగా కప్పుటకేమోయని యర్థము. ఖురమ్ములన్ - గొరిజలచేత, ధరణిన్ -

భూమిని, త్రవ్వికొనుచున్ - పెద్దలఁగొట్టుచు, అప్పురీఘోటకములు - ఆ పట్టణములోని గుఱ్ఱములు, విలసిల్లన్ - ప్రకాశించును.

చ. సరస పదక్రమమ్ములఁబొ ♦ సంగెడిసాంగతురంగపుంగవో
త్కరములు పద్మరాగములు ♦ దారకళం దగుపుష్యరాగ
ముల్ । బరగు నవక్ర చక్రములు ♦ వాటిలియున్న పురీ
రథాళికిం । గురథము తున్కలై నవతఁ ♦ గ్రుంకిన సాటి
యనంగఁ జెల్లునే. 21

టీ. శివుఁడు త్రిపురసంహారము సేయునపుడు భూమి, రథము, వేదములు, గుఱ్ఱములు, సూర్యచంద్రులు, చక్రములునైనవి. ఆ యర్థమునే ఈపద్యమందు వివరించుచున్నాఁడు. సరస పద క్రమమ్ములు- సరస-సారస్యముగల, పదక్రమమ్ములు - పాదవిన్యాసములు, అని యర్థము. సరస - రసముతోఁ గూడిన, పద - పదచ్ఛేదములును, క్రమమ్ములు - క్రమపాఠములును అని యర్థాంతరము. పొసంగెడి - ఒప్పునట్టి, సాంగ - సంపూర్ణావయవములుగల, తురంగపుంగవ - అశ్వశ్రేష్ఠములయొక్క, ఉత్కరములు - సమూహములు, అని యర్థము, సాంగ - శిక్షాది షడంగములతోఁగూడిన, తురంగ పుంగవోత్కరములు, ముందు భూరథమును జెప్పఁబోవుచున్నాఁడుగావున నిచట వేదములని యర్థము. పద్మరాగములు - పద్మరాగ మాణిక్యములును, ఉదార - విస్తారమయిన, కళన్ - శోభచేతను, తగు - ఒప్పుచున్న పుష్యరాగముల్ - పుష్యరాగ మాణిక్యములును, పరగు - ఒప్పునట్టి, అవక్ర - వంకరలేని, చక్రములు - రథాంగములని యర్థము, పద్మరాగము - పద్మములయందనురాగములు, దారకళన్ - భార్యా విలాసముచేతను, తగు - ఒప్పునట్టి, పుష్య - పుష్యమీనక్షత్రమందయిన, రాగముల్ - అనురాగములు, పరగు - ఒప్పునట్టి, ఈ రెండు విశేషణములును సూర్యచంద్రులను దెలుపుచున్నవి. అట్టి అవక్ర చక్రములని అర్థాంతరము. వాటిలి - అనుకూలించి - యున్నట్టి

పురీ - పట్టణమందలి, రథ - రథములయొక్క, ఆళికిన్ - పఙ్క్తికి, సురథము- భూమియనెడి రథము అని యర్థము. ఈశ్వరుని రథమని యర్థాంతరము. తునుకలై, = ముక్కలై, నవతన్ = తొమ్మిదియగుటచేత, కుంగినన్ - అణంగిపోగా, అనఁగాభూమి నవఖండములైన సముద్రమున మునిఁగిపోవు చున్నదని తాత్పర్యము. పాటియుంగన్ = సమానమనుటకు, చెల్లునే = తగునా.

విశే. ఇచట "రథవద శ్చాశ్చ" అనుసూత్రముచేత, కగాదేశము రావలసి యున్నను. శ్లేషస్థలముగావున వదలెనుగాని యుచితముగాదు.

ఉ. భల్లవి వేల్లనంబు కర♦పల్లవపాళిని మల్లివల్లరీ
వేల్లన తుల్యమై యసులఁ ♦ బెల్లుగ నెల్లెడ నుల్లసిల్లుచున్
ఝల్లక భూమివల్లభుల♦కోటులకున్శతకోటి కోటియై
యుల్లసిలన్ సమీక పటు♦లొప్పుదు రప్పురి నుద్భటుల్ భటుల్.

టీ భల్లవివేల్లనంబు - బల్లెముయొక్క త్రిప్పడము, కరపల్లవ = చిగురు వంటి హస్తముయొక్క పాళిన్ = ప్రదేశమందు, మల్లివల్లరీ - మల్లెపూవుల గుత్తియొక్క, వేల్లన = త్రిప్పటతోడ, తుల్యమై - సమానమై, బల్లెమును పువ్వువలె తేలికగా త్రిప్పుచుండిరని తాత్పర్యము. అసులన్ = యుద్ధముల యందు, పెల్లుగన్-విస్తారముగా, ఎల్లెడన్ = అన్నిచోటుల, ఉల్లసిల్లుచున్- ప్రకాశించుచు, ఝల్లక = అల్పులయిన, భూమివల్లభుల = రాజులయొక్క, కోటులకున్ = కోట్లకు, శతకోటి = వజ్రాయుధములయొక్క, కోటియై = కోటిసంఖ్యయై, ఉల్లసిలన్=ప్రకాశించఁగా, వీరుత్రిప్పుబల్లెము రాజులకు కోటి వజ్రాయుధములవలెఁ గాన్పించుచున్నదని తాత్పర్యము. సమీక = యుద్ధములయందు, పటులు=సమర్థులగు, ఉద్భటుల్-గర్విష్ఠులగు, భటుల్ - జోదులు, అప్పురిన్ - ఆపట్టణమందు, ఒప్పుదురు-ప్రకాశింతురు.

సీ. పొదలపైఁ బొదలు తు♦మ్మెదలసమ్మదల స
న్మృదుల గానముల సం ♦ పదల నలరి
గిరులపై వరలు పెం♦దరుల నిర్ఝరుల తుం
పురుల చల్వలపరం♦పరల నరసి
యతులపుష్పిత లస♦ల్లతల సంతతుల సం
గతుల నుబ్బు సుగంధ♦తతుల నెనసి
కోవల గైకుప్రల వ♦న్నువల మేల్చువులకై
రవులకోల్పఁగ మన్మ♦థు వలపించి

గీ. చటుల పాటీర కోటర ♦ నటన ఘటన
కన దహీన ఘోటికా వీటి ♦ కా నికాయ
సౌరభా సారముల మీఁఱు ♦ మారుతములు
దనరు సతతంబు నా రాజ ♦ ధానియందు. 23

టీ. పొదలపైన్ = పూఁదుప్పలపైని, పొదలు = వృద్ధిఁబొందుచున్నట్టి, తుమ్మెదల - తేంట్లయొక్క, సమ్మద - సంతోషముచేతను, లసత్ = ప్రకాశించుచున్న, మృదుల-మృదువులగు, గానముల-పాటలయొక్క, సంపదలన్ - విశేషములచేతను, అలరి-సంతోషించి, గిరులపైన్ = పర్వతములమీఁద వరలు-ప్రకాశించుచున్న, పెందరుల = పెద్దగుహాలయందలి, నిర్ఝరుల = ప్రవాహములయొక్క, తుంపురుల-బిందువులయొక్క, చల్వల = శైత్యముల యొక్క, పరంపరలన్ = పఙ్క్తులను, అరసి-చూచి, అతుల-సామ్యములేనట్టియు, పుష్పిత=పూచినట్టియు, లసత్ =ప్రకాశించుచున్న, లతల = తీవల యొక్క, సంతతుల-సమూహములయొక్క, సంగతులన్ - కలయికలచేతను, ఉబ్బు-అతిశయించుచున్న, సుగంధ=మంచివాసనలయొక్క, తతులన్ =

సమూహములను, ఎనసి=పొంది, తోవల = కలువలనెడు, కైరవములన్-కల్వలను, అన్నువల=చిన్నచిన్నవియగు, మేల్ = మంచివియగు, చవులకై-రుచులకై, రవులుకొల్పఁగన్=ప్రజ్వలింపఁజేయుటకు, మన్మధున్ = మరుని, వలపించి = ప్రీతిగలవానినిఁగాఁజేసి, చటుల = చంచలములగు, పాటీర=మంచి గంధపుచెట్లయొక్క, కోటర=తొఱ్ఱలయందు, నటన - నాట్యముయొక్క, ఘటన=కలయికచేతను, కనత్ = ప్రకాశించుచున్న, అహివధూటికా-నాగకన్యలయొక్క, వీటికా=తాంబూలములయొక్క, నికాయ = సమూహముయొక్క, సౌరభ=పరిమళములయొక్క, ఆసారములన్-ధారావర్షములచేతను, విస్తారములచేతనని యర్థము. నాగకన్యకలు వాయువును, తినివదలుటచే వాని నోళ్ళయందలి తాంబూలపు పరిమళము వాయువున కంటినదని తాత్పర్యము. మీఱు=అతిశయించునట్టి, మారుతములు = వాయువులు, అరాజధానియందున్-ఆపట్టణమందు, సతతంబున్ = ఎల్లప్పుడును, తనరు = ఒప్పును.

లయగ్రాహి.

బంగరుల రంగలరు♦ముంగిటి యరుంగుల కు
రంగట నభంగుర ప♦తంగమణి మాలా
సంగతి నభంగమయి ♦ పొంగుచు వెలుంగు మదు
లం గళ నెసంగు నవ ♦ లుంగ లవలీ నా
రంగముల శృంగముల♦నం గులుకు రంగముల
కుం గొలనిచెంగలువ♦లం గల సుగంధా
సంగమునకుం గిరిగొ♦నుం గొమరు భృంగములు
మంగళ మృదంగముల ♦ భంగిఁ బురినొప్పున్.

టీ. బంగరుల=బంగారములయొక్క, రంగు- కాంతి, అలరు=ఒప్పునట్టి, ముంగిటి = ప్రాంగణమందలి, అరుంగుల=అరుగులయొక్క, కురంగటన్-సమీ

పమందు, అభంగుర = విరిగిపోవనట్టి, పతంగమణి-సూర్యకాంత మాణిక్యములయొక్క, మాలా = పంక్తులయొక్క, సంగతిన్ = కలయికచేత, అభంగమయి = చెడిపోనిదై, పొంగుచున్ = అతిశయించుచు, వెలుంగు = ప్రకాశించునట్టి, మడులన్ = పాదులయందు, కళన్ = శోభచేత, ఎసంగు = ఒప్పునట్టి, నవ = క్రొత్తవియగు, లుంగ = పుల్లమాదీఫలపు చెట్లయొక్కయు, లవలీ = లతావిశేషములయొక్కయు, నారంగముల = నారింజచెట్లయొక్కయు, శృంగములనన్ = శిఖరములనునట్టుగ, తులుకు = శోభించుచున్న, రంగములతోన్ = ప్రదేశములతోను, కొలని = సరస్సుయొక్క, చెంగలువలన్ = ఎఱ్ఱకలువలయందు, కల = ఉన్నట్టి, సుగంధ = మంచిపరిమళముయొక్క, ఆసంగమునతోన్ = సంబంధమునతో, గిరికొను = చుట్టువారుకొనుచున్న, కొమరు = లేఁతవగు, భృంగములు = తుమ్మెదలు, మంగళ = శుభనిమిత్తములగు, మృదంగముల భంగిన్ = మద్దెళ్ళవలె, పురిన్ = పట్టణమందు, ఒప్పున్ = ప్రకాశించును.

క. ప్రతి నియతి గుప్తి మద నవ
రత సమరహి తాధికామరమణీ వర ణో
ద్యత సిద్ధ కేతనములన్
క్షితి నప్పురియొప్పుఁగల శశి ఖరద్యుతులన్. 25

టీ. ప్రతి......నములన్, ప్రతినియతి - ప్రత్యేక నియమముచేతను, గుప్తి - రహస్యమందు, మద - మదముచేతను, నవ - నూతనములగు, రత - సంభోగములయందు, సమరహిత - సామ్యములేని, అధికామ - పొందబడిన కామముగల, రమణీ - స్త్రీలయొక్క, వరణ - వరించుటయందు, ఉద్యత - ప్రయత్నించుచున్న, సిద్ధ - దేవయోనివిశేషులయొక్క, కేతనములన్ - గృహములచేతను, కల శశిఖర ద్యుతులన్, కల - ఉన్నట్టి అనఁగా వ్యాపించునట్టి (ఇది తెలుఁగుశబ్దముగావున మిశ్రసమాసము) శశి - చంద్రుని చేతనున్ను, ఖరద్యుతులన్ - సూర్యునిచేతను, క్షితిన్ - భూమియందు అప్పురి - ఆయోధ్య ప్రస్థపురము, ఒప్పున్ - ప్రకాశించును.

సీ. ప్రతి...సముఁన్, ప్రతినియతి - ప్రత్యేకపు రేర్పాటుగల, గుప్తి మత్ - కావలిగల, అనవరత - ఎల్లప్పుడు, సమర - యుద్ధమునకు, హిత - అనుకూలమైనట్టియు, అధిక - పొడవయినట్టియు, అమరమణీ - ఇంద్రనీల మాణిక్యములతోఁ గూడిన, వరణ - ప్రాకారమందు ఉద్యత - మీదుగా నెత్తబడినదై, సిద్ధ-సిద్ధమై యుండు, కేతనముఁన్ - జెండాలచేతను, కలశ శిఖరద్యుతుఁన్. కలశ = గోపురములయందుండెడు కుంభములతోఁగూడిన, శిఖర = శిఖరములయొక్క, ద్యుతుఁన్ = కాంతులచేత క్షితినప్పురియొప్పును.

సీ. కొనఁగోరెదనునాటి ♦ కుసుమామియ్యవెబోటి
యౌవనంబునను ♦ గోరంటలేను
కొమ్మపల్లవపాళి ♦ నమ్మవేలనెకాంచ
నమ్ములోఁసంగక ♦ నమ్మరాదు
సుదతియిచ్చనుగుత్తు ♦ లోఁదవ్వమీ సీవిసీ
కిచ్చెదనెప్పుడైన ♦ నిపుడునిలుపు
బాలనీవలన ర ♦ సాల సత్త్వముఁగంటి
మావిహారములందు ♦ మనసు గలదె

గీ. యనుచుఁదమతమతమి ♦ దెల్పి కొనుచువచ్చు
విటుల నిటు లలితోక్తి సం ♦ ఘటనపటిమ
నాదరింపుచుఁగులుకు ♦ టొయ్యారములను
పొలఁతులమ్ముదు రంగళ్ళఁ ♦ బువ్వులచట. 26

టీ. ఈ పద్యమునందు శ్లేషభంగిచే పువ్వులమ్ము స్త్రీలకును, విటగాండ్రకును నుక్తి ప్రత్యుక్తులు, పురుషుడు - బోటి = ఓచిన్నదానా, కొనఁగోరెదను = కొనుటకు వేడుకకలవాఁడనై యుంటిని, నాఁటికుసుమము = ఆరోజున

జూచినపువ్వు; ఇయ్యవే = ఇమ్మనియర్థము, కొనగోరు = గోరుచివర, ఎదను = హృదయమందు, నాటి = గ్రుచ్చి, అని యర్థాంతరము, స్త్రీ- ఔన్ = బాగుగనున్నది, వనంబునన్ = పువ్వుల తోటయందు, గోరంట = గోరంట చెట్టు, లేదు = లేదు, అనియర్థము, యౌవనంబునన్ = జవ్వనముచేత, గోరు= నఖము, అంటులేదు = గ్రుచ్చుకోలేదు అనియర్థాంతరము, పు. కొమ్మ=ఓచిన్న దానా లేకకొమ్మ - శాఖయొక్క, పల్లవ = చిగుళ్ళయొక్క, పాళిన్ - వరుసను, అమ్మవేలనే - ఎందుకుచేత విక్రయించవే అని యర్థము. కొమ్మ - చిన్నదానా, పల్లవ - విటులయొక్క, పాళిన్ - పఙ్క్తి, నమ్మవేలనె - ఎందుకను విశ్వసింపవేయని యర్థాంతరము, స్త్రీ- కాంచనమ్ములు - సంపంగి పువ్వులు, ఒసంగక - ఇయ్యక, అమ్మరాదు - విక్రయించగూడదు. అని యర్థము, కాంచనములు - బంగారములు, ఒసంగక - ఇయ్యక, నమ్మరాదు - విశ్వసించగూడదు. పు- సుదతి - మంచిపలువరుసగల యోచిన్నదానా, ఇచ్చను - కోరికచేత, గుత్తులు - పువ్వుగుచ్ఛముల, ఒదవుమీ - యిమ్మా అని యర్థము. ఇచ్చనగుత్తులు - ఈ స్తనగుచ్ఛములు అని యర్థాంతరము, స్త్రీ- నీవి - నీసంబంధమైనవి, ఎప్పుడైనన్ - ఏకాలమందైనను, నీకిచ్చెదన్ - నీకొసంగెదను. ఇపుడు - ఈవేళ, నిలువు - ఆగు, అనియర్థము. నీవి - కోకముడి. నీకిచ్చెదన్ అని యర్థాంతరము. పు- బాల - ఓచిన్న దానా, నీవలనన్ - నీవల్ల, రసాల - తియ్యమామిడిపండ్లయొక్క. సత్త్వమున్ - స్వభావమును, కంటిన్ చూచితిని అనియర్థము. రసాలసత్త్వమున్ రస - శృంగారరసముచేతనైన, అలసత్వమున్ - మాంద్యమును; అని యర్థాంతరము స్త్రీ, మావి - మామిడిపండ్లయొక్క, హారములందున్ - భోజనముల యందు, మనసుకలదె - ఇచ్ఛయున్నదా! అనియర్థము. మా విహారములందున్ - మా క్రీడలయందు అనియర్థాంతరము. అనుచున్ - ఇట్లుపలుకుచు, తమతమతమిన్ - తమయొక్క కామమును, తెల్పికొనుచున్ - ప్రకటన చేయుచు, వచ్చె - చేరునట్టిబోటులన్ = విటగాండ్రను, ఇటు - ఈ ప్రకారము, లలితోక్తి... పటిమన్ లలిత - విలాసముగల, ఉక్తి - పలుకుల

యొక్క. ఘటన - కూర్పుటయందు, పటిమన్ - సామర్థ్యముచేత, ఆద
రింపుచున్ - గారవించుచు, కులుకుటొయ్యారములను, కులుకు - శృంగా
రముగల, ఒయ్యారములను - విలాసములచేత, పొలతులు - స్త్రీలు, అచ
టన్ - ఆపట్టణమున, అంగళ్ళన్ - దుకాణములయందు, పువ్వులు - పుష్ప
ములు, అమ్మెదురు - విక్రయింతురు.

సీ. గుప్పగుప్పన కప్పు ♦ లప్పళించెడు జడల్
నల్లమబ్బుల భాతి ♦ నుల్లసిల్ల
నబ్బురంబుగ నుబ్బు ♦ గబ్బిగుబ్బల గుబ్బి
పలుహారములుధార ♦ లలవి నలర
ముందుముందుగ చిందు ♦ లందుచందురుకావి
పావడల్ మణిచాప ♦ భంగినమర
ప్రత్నరత్నవిచిత్ర ♦ బహుమేఖలా ఝులా
త్కారంబు లురుముల ♦ గరిమనొప్ప
గీ. పెల్లుగలహాసకంబులు ♦ దల్లడిల్ల
చంచలలుగాక ధరణిపై ♦ సంచరించు
మించులన జంచలాక్షులు ♦ మేటిసౌధ
కోటినొప్పుచుందు ర ♦ వ్వీట నెపుడు. 27

టీ. గుప్పగుప్పనన్ = తరుచుతరుచుగా, కప్పులు = నలుపులు, అప్పళి
రించెడి = క్రమ్మినట్టి, జడల్ = జటలు, మబ్బులభాతిన్ = మేఘములవలె,
ఉల్లసిల్లన్ = ప్రకాశింపగా, అబ్బురంబుగా = ఆశ్చర్యముగా, ఉబ్బు =
పొంగునట్టి, గబ్బి = పెద్దవియగు, గుబ్బల = స్తనములయందు, గుబ్బి = కదలు
చుండెడు, పలు = విస్తారములగు, హారములు = ముత్తెపుసరులు, ధారల
లవిన్ = వర్షధారలవలె, అలరన్ = ఒప్పగా, ముందుముందుగన్ = యొట్టె

మెదురుగా, చిందులు = తూలడములను, అందు = పొందునట్టి, చందురు కావి = తెతయెరుపుగల, పావడల్ = గాగరాలు, మణిచాపభంగిన్=ఇంద్ర ధనస్సువలె, అమరన్ = ఒప్పగా, ప్రత్న = ప్రశస్తములయిన, రత్న=మణుల చేత, విచిత్ర = చిత్రములగు, బహు =విస్తారములగు, మేఖలా = మొలనూళ్ళ యొక్క, ఝూలాత్కారంబులు = ఝల్లుమను ధ్వనులు, ఊరుములగరిమన్ = గర్జితములయొక్క అతిశయముచేత, ఒప్పన్ = ప్రకాశించుచుండఁగా, పెల్లుగల - అతిశయముగల, హంసకంబులు = కాలికడియములనెడు, అంచలు = తల్లడిల్లన్ = తొట్రుపడగా, చంచలలుగాక = కదలునవిగాకుండ, ధరణి పైన్ = భూమిపయిని, సంచరించు తిరుగునట్టి. మించులన్ = మెరుపులను పట్టుగా = చంచలాక్షులు = స్త్రీలు, అప్వీటన్ = ఆ పట్టణమునందు, ఎప్పుడున్ = నిత్యమును, మేటి = శ్రేష్ఠమగు సౌధకోటిన్ = చాల మేడల యందు లేక మేడలచివరయందు, ఒప్పుచుందురు = ప్రకాశించుచుందురు.

క. మహీభృత్పతియేలుఁబురిన్
మహిమోన్నతి జనకుఁడాగ ♦ మ స్థగితాంచ
ద్బహులలహరిభక్తియోగా
వహిత మహాప్రౌఢి మహిమ ♦ వంతుఁడనంగన్. 28

టీ. పార్వ-మహిమోన్నతి జనకుఁడు, మహిమ=సామర్థ్యముయొక్క, ఉన్నతి = ఔన్నత్యమునకు, జనకుఁడు = పుట్టించునట్టి, హిమవంతుఁడనంగన్ = హిమవంతుఁడనునట్టి, మహీభృత్పతి = పర్వతరాజు, అగమ...... ప్రౌఢిమన్. అగమ=వృక్షసముదాయముచేత, స్థగిత = కప్పబడిన, అంచత్ = ప్రకాశించుచున్న, బహు = విస్తారములగు, లహరి = ప్రవాహములయొక్క, భక్తి =రచనలయొక్క, యోగ = సంబంధమునను, అవహిత = జాగరూకమయిన, మహత్ = గొప్పదైన, ప్రౌఢిన్ = వహించుటచేత, పురిన్ = పట్టణమును, ఏలున్ = పరిపాలించును.

సీత-మహిమోన్నతి, మహిమ = సామర్థ్యముయొక్క, ఉన్నతి = ఔన్నత్యముగల, జనకుడు = జనకుడనే పేరుగల, మహిభృత్పతి = రాజశ్రేష్ఠుడు, ఆగమ...వంతుడు, ఆగమ = శాస్త్రములచేత, స్థగిత = వ్యాప్తమయిన, అంచత్ = ఒప్పుచున్న, బహుల = విస్తారములగు, హరిభక్తి = విష్ణుసేవయందును, యోగ = అష్టాంగయోగములయందును, అవహిత = జాగరూకమయిన, మహాత్ = గొప్పదియగు, ప్రౌఢి = నేర్పుయొక్క, మహిమవంతుడు = మహత్త్వముగలవాడు, అనగన్ = అనునట్లుగా, పురినేలున్.

ఉ. చల్లనివాఁడు పాదముల ♦ చాయలఁ జేరినవారికిన్
గొల్లలుగాఁగ నూర్మికలు ♦ గొబ్బున హంసకకంకణంబులున్
జల్లెడువాఁడు వాహినుల ♦ సంఘటనంబు ప్రతికూలవర్తన
క్షుల్లకభూమిభృత్కులము ♦ గ్రుంగఁగఁజేయు నతండు మేదినిన్. 29

పా॥ అతండు = ఆహిమవంతుఁడు. మేదినిన్ = భూమియందు, చల్లనివాఁడు = మంచుకొండ యగుటచే శైత్యము గలవాఁడు, పాదముల చాయలన్, పాదముల = దగ్గఱనుండు చిన్న గుట్టలయొక్క, చాయలన్ = నీడలయందు, చేరినవారికిన్ = వచ్చినవారికి, కొల్లలుగాఁగన్ = సమృద్ధిగా, ఊర్మికలు = నీటియలలు, హంసకకంకణంబులున్ - హంసక = చిన్న హంసలును, కంకణంబులున్ = ఉదకబిందువులును, గొబ్బునన్ = త్వరగా, చల్లెడువాఁడు = చిమ్మువాఁడు, వాహినులసంఘటనన్. వాహినులు = నదులయొక్క, సంఘటనన్ = కూర్పుచేత, ప్రతి...కులమున్, ప్రతికూల = నీటికెదురుగా, వర్తన = ఉనికిగల, క్షుల్లక = చిన్నదియగు, భూమిభృత్ = పర్వతములయొక్క, కులమున్ = సమూహమును, గ్రుంగఁగ జేయున్ = కూలిపోవునట్లుగాఁ జేయును.

సీత-అతండు = ఆ జనకుఁడు, చల్లనివాఁడు = సరసమైన యంతఃకరణముగలవాఁడు, పాదములచాయలన్ = కాళ్ళసమీపములయందు, చేరినన్ =

సమీపించఁగా, ఎల్లవారికిన్ = అందఱికి, కొల్లలుగాఁగన్ = సమృద్ధిగా, ఊర్మికలు = ఉంగరములు, హంసక కంకణంబులున్, హంసక = కాలి కడియములు, కంకణంబులున్=చేతికడియములును, చల్లెడివాఁడు = విస్తారముగా నిచ్చువాఁడు, వాహినులసంఘటనన్, వాహినుల = సేనలయొక్క, సంఘటనన్, = కూర్పుచేత, ప్రతికూలతన్, ప్రతికూల = ఎదిరించెడి, వర్తన= సంచారముగల, క్షుల్లకభూమిభృత్కులమునన్, = కొద్ది రాజులగుంపును, క్రుంగఁగఁజేయున్.

సీ. కుందమ్ముల సితార ♦ విందమ్ముల మృణాళ,
బృందమ్ములను పయ ♦ స్స్యందములను
రంగమ్ముల సుధాత ♦ రంగమ్ముల సభస్తు,
రంగమ్ముల సురసా ♦ రంగములను
హారమ్ముల శరద్వ ♦ హారమ్ములను గాంగ,
పూరమ్ముల ఘనక ♦ ర్పూరములను
సూనమ్ముల గళావి ♦ తానమ్ముల నుడుప్ర,
తానమ్ముల సురసం ♦ తానములను,
గీ. సొగసుమగరాల నిగరాల ♦ నిగనిగలను
మిగుల నలరారు నెలరాల ♦ తగు వగలను
దెగడి పొగడొందు నెల్లెడ ♦ జగతి నతని
పరమహిమ హృద్య శోభాప్ర ♦ భావగతులు. 30

పా-ఆతని = ఆహిమవంతునియొక్క, పరమ...గతులు, పరమ = ఉత్కృష్టమైన, హిమ = మంచుచేత, హృద్య = మనోహారమగు, శోభ= సొగసుయొక్క, ప్రభావ =అతిశయముయొక్క, గతులు = రీతులు, కుందమ్ములన్=మల్లిపువ్వులను, సితారవిందమ్ములన్ = తెల్లతామరలను, మృణాళ =

తామరతూండ్లయొక్క, బృందమ్ములన్ = సమూహములను, పయస్స్యంద్య ములను, పయః=పాలయొక్క, స్యందములను = ప్రవాహములను, రంగమ్ము లన్=తరగలను, సుధాతరంగమ్ములన్ = అమృతపు కెరటములను, నభస్తు రంగమ్ములన్ = ఉచ్చైశ్శ్రవములను, సురసారంగములను = ఐరావతములను, ఇచట ఉచ్చైశ్శ్రవమును నైరావతమును నొక్కొక్కటియైనను బహువచన ములం జెప్పుట యొక్కొకదాని నేగాక యిట్టివి యనేకములయినను వానిని నిరసించఁగలదని యతిశయోక్తియని యెఱుంగవలయును. హారమ్ములన్= ముత్యములసరులను, శరద్విహారమ్ములను, శరత్ = శరదృతువుయొక్క, విహా రమ్ములను = విలాసములను, గాంగపూరమ్ములను, గాంగ = గంగాసంబంధు లగు, పూరమ్ములను=ప్రవాహములను, ఘనకర్పూరములను, గొప్ప కప్పురము లను, సూనమ్ములన్ = మల్లి మొదలగు పూవులను, కళావితానమ్ములన్ = చంద్రికళల సమూహములను, ఉడుప్రతానమ్ములన్ = నక్షత్ర సమూహము లను, సురసంతానములను, సుర = దేవతలయొక్క, సంతానములను = కల్ప వృక్షములను, సొగసు...నిగలను, సొగసు = చక్కనైన, మకరాల నిగరాల= శ్రేష్ఠవజ్రములయొక్క, నిగనిగలను = కాంతులను, మిగుల...వగలను, మిగులన్ = విస్తారముగా, అలరారు=ప్రకాశించుచున్న, నెలరాల=చంద్ర కాంత మాణిక్యములయొక్క తగు=అనుకూలమగు, వగలను = విలాసములను తెగడి = తిరస్కరించి, జగతిన్ = భూమియందు, ఎల్లెడన్ = అంతటను పొగడొందున్=స్తోత్రము చేయఁబడును.

సీత—అతని = ఆ జనకునియొక్క పర...గతులు. పర = శత్రువుల, యొక్క,మహిమ = సామర్థ్యమును, హృత్ =హరించుచున్న, యశః = కీర్తుల యొక్క, భా = కాంతులయొక్క, ప్రభావ=సామర్థ్యముయొక్క, గతులు= రీతులు, శేషము సమానము.

క. ధరణీభృత్పతి కటకం

బరుదై తగుసంగరాజి ♦ తాశ్వాసపదా

తి రుచిరమై గజసంతతి
సరసతరుల కప్రమేయ ♦ సౌఖ్యావహమై. 31

పా-ధరణీభృత్పతికటకంబు. ధరణీభృత్పతి=పర్వతరాజైనహిమవంతుని యొక్క,కటకంబు = నితంబప్రదేశము, సంగ .. రుచిరమై, సంగ = సంభోగముచేతను, రాజిత = ప్రకాశించుచున్న వారియొక్క, అశ్వాస=అలయిక తీర్చుటకయిన, పద = స్థానములచేత, అతిరుచిరమై = మిక్కిలి మనోహరమైనదయి, గజసంతతిన్, గజ = ఏనుగులయొక్క, సంతతిన్ = సమూహము చేత, సరసతరులకున్, సరస = బలముతోఁ గూడి, తరులకున్ = చెట్లకు, అప్రమేయ సౌఖ్యావహమై, అప్రమేయ = ఎన్నశక్యముకాని, సౌఖ్య-సుఖమునకు ఆవహమై = కలుగఁజేయునదియై, ఏనుగులు చెట్లను విరిచివేయుట లేదనుట అరుదైతగుఁ = ఆశ్చర్యమయి యొప్పును.

సీత-ధరణీభృత్పతి కటకంబుఁ = ధరణీభృత్పతి = రాజశ్రేష్ఠుఁడయిన జనకునియొక్క, కటకంబు=పట్టణము, సంగ... రుచిరమై, సంగర = యుద్ధమందు, అజిత = జయించఁబడని, అశ్వ = గుఱ్ఱములచేతను, అస=రథముల చేతను, పదాతి=కాల్బములచేత, రుచిరమై = మనోహరమైనదై, గజసంతతి= ఏనుఁగుల యొక్క సమూహముచేత, సరసతరులకున్ = మిక్కిలి రసవంతులకు, ఐశ్వర్యము కలవారికి యని యర్థము, శేషము సమానము.

విశేష — అస ఉపవేశనే అను ధాతువుపయి నధికరణార్థమునందు ఘఞ్చేసి దీనియందు కూర్చుందురు అని యర్థము చేయుఁగా రథమని యర్థము చెప్పవచ్చును.

చ. ధవళతనూర్ధ్వపుండ్రములు ♦ దారమహాదరచక్రముద్రసా
ర్జవ భుజగాహితప్రథిమ ♦ సత్తులసీ వనమాలికల్ సదా
ప్రవిలసితంబుగాఁబ్రభుల ♦ పన్నగరామలకీరముల్ స్వవై
భవములనింపుఁదెల్పనతి ♦ భాగ్యములందగునాతఁడెప్పుడున్

పా. ధవళతన్ = తెలుపుచేత, ఊర్ధ్వపుండ్రములు = పైనుండు తెల్ల తామరలు, తాఁకన్ = కదిసియుండఁగా, మహోదరచక్రము, మహాత్ = గొప్పది యగు, దర = గుహలయొక్క, చక్రము = సమూహము, ఉద్రిసా...ప్రథిమ, ఉద్రిసా = ఉన్నతభూములయొక్క ఆర్జవ = తిన్నదనముగల, భుజగ = పాములచేత, ఆహిత = తీసుకొనిరాఁబడిన, ప్రథిమ = అతిశయము, అనఁగా ఆ కొండయందున్నత భూములయందుఁ బాములుసాగి పొడవుగానున్నవని తాత్పర్యము. సత్తులసీవనమాలికల్, సత్ = మంచివగు, తులసీ = తులసిచెట్లయొక్క, వన = తోటలయొక్క, మాలికల్ = పఙ్క్తులు, సదా = ఎల్లపుడు, ప్రవిలసితంబుగాన్ = ప్రకాశించుచుండఁగా, పృథు...రామలకు, పృథుల = విస్తారములైన, పన్నగ = పాములయొక్క, రామలకు = స్త్రీలకు, నాగకన్యకలకనుట, ఈరముల్ = పొద, స్వవైభవములన్ = తమ సామ్రాజ్యములచేత, ఇంపుఁదెల్పన్ = సంతోషము కలిగించఁగా, అతను-ఆహిమవంతుఁడు, అతిభాగ్యములన్ = గొప్ప యదృష్టములచేత, తగున్ = ఒప్పును,

సీస-ధవళ...పుండ్రములు, ధవళ = తెల్లనైనట్టి, ఇది యూర్ధ్వపుండ్రముల కువిశేషణము. తను = శరీరమందలి, ఊర్ధ్వపుండ్రములు = నిలువుబొట్లును, ఉదా...ముద్ర, ఉదార = విస్తారముగా, మహాత్ = ప్రశస్తపగు, దర = శంఖముయొక్కయు, చక్ర = సుదర్శన చక్రముయొక్కయు, ముద్ర = ముద్రిక, సార్జవ...ప్రథిమ, సార్జవ = తిన్నఁదనముతోఁగూడిన, భుజ = బాహువులయందు, గాహిత-ప్రవేశింపఁజేయఁబడిన, ప్రథిమ = అతిశయము, సత్తు...లికల్ సత్తులసి = మంచితులసి దళములతోఁగూడిన వనమాలికల్ = ఆకులుం, బుష్పులం జేర్చిన దండలు, సదా ప్రవిలసితంబుగాన్ = యెల్లపుడుఁ బ్రకాశించునట్లుగా, పృథు...కీరముల్, పృథు = విస్తారముగా, లసత్ = పలుకుచున్న, నగర = పట్టణమందలి, కీరముల్ = చిలుకల్, స్వవైభవములన్ = తమగొప్పతనములచేత, ఇంపు దెల్పన్ = శోభనియ్యఁగా, అతఁడు = ఆజనుఁడు, ఎప్పుడున్ = ఎల్లపుడు, నతిభాగ్యములన్, నతి = నమస్కారములను, భాక్ = పొందునట్టియములన్ = మునులనుగూర్చి, తగున్ = అనుకూలించును.

క. ఆతఁడు సుమేరుజహేమ
ద్యుతిమేనను గొప్పునన్ ఘ ♦ నోన్నతిఁ గమలో
న్నతి మొగమునఁ దగు మగువను
గృతియై వరియించె సత్య ♦ ధృతి నామహితన్. 33

తా.—ఆతఁడు = ఆహిమవంతుఁడు, సుమేరుజన్ = మేరు పర్వతపుత్రిక యైనట్టియు, హేమద్యుతిన్ = బంగారువంటి కాంతిగలిగినట్టియు, కొప్పునన్ = కురులముడియందు. ఘనోన్నతి, ఘన = మేఘముల యొక్క. ఉన్నతి = ఔన్నత్యమును, మొగమునన్ = ముఖమునందు, కమలోన్నతి = పద్మము యొక్క యౌన్నత్యమును, తగు = ఒప్పునట్టి, సత్యధృతి = నిజమైన ధైర్యముగలది, నాన్ = అనఁగా, మహితన్ = పూజ్యురాలైన, మేనన్, = మేనయను పేరుగల, మగువను = స్త్రీని, కృతియై = నేర్పరియై, వరియించెన్ = వివాహమాయెను.

సీత—ఆతఁడు = ఆజనకుఁడు, మేనను = శరీరమందు. సుమేరుజహేమద్యుతి, సుమేరుజ = మేరుపర్వతమందుఁ బుట్టిన, హేమ = బంగారముయొక్క, ద్యుతి—కాంతి, సత్యధృతినామ హితన్ = సత్యధృతియను పేరుచేత, హితన్ = ఇష్టురాలగు, శేషము సమానము.

సీ. మగరాల నిగరాల ♦ జిగిలీలఁ దగుమేలు
ధనదసౌధములొక్క ♦ దారి వెలుఁగ
పగడంబులుగడుం బొ ♦ సఁగు డంబరమురంగ
యువతిశాలలయొక ♦ యోరమీర
వెలమత్తెముల ముత్తె ♦ ములపొత్తు దళుకొత్తు
గాంధర్వశాలలొ ♦ క్కటఁ జెలంగ

ననుకెంపుగల కెంపు ♦ లను మీరు విద్యాధ
రాగారవారమొ ♦ క్కవని నిలువ

గీ॥ ఇప్పగిది సర్వసంపద ♦ లింపునింప
నతని నగరుచిర స్ఫూర్తి ♦ నభినుతింప
నలవిగాదీధరణి మోయు ♦ చిలువకైన
నలువకైనను బలుకుల ♦ చెలువకైన. 34

తా-మగరాల నిగరాల = శ్రేష్ఠవజ్రములయొక్క, జిగి = కాంతియొక్క లీలన్ = విలాసముచేత, తగు = ఒప్పునట్టి, ధనదసౌధములు = కుబేరుని మేడలు ఒక్కదారిన్ = ఒకవైపు, వెలుఁగన్ = ప్రకాశింపఁగా, పగడంబులు = పగడములు. కడున్, = మిక్కిలి, పొసఁగు = ఒప్పునట్టి, డంబరము = విజృంభణము ఉరంగని = తగునట్లుగా, యువతిశాలల - స్త్రీవిహారగృహములే, ఒకయోర మీరన్ = ఒకవైపున నతిశయింపఁగా, వెలిముత్తెముల = తెల్లముత్యములయొక్క పొత్తముల = సమూహములయొక్క, పొత్తు = స్నేహము, తళుకొత్తు = కాంతివహించుచున్న, గాంధర్వశాలలు, గాంధర్వ = గంధర్వుల సంబంధులగు శాలలు = సాలలు, ఒక్కటను = ఒకవైపున, చెలంగన్ = ప్రకాశింపగా, నను = నున్ననైన, కెంపుగల - ఎరుపుగల,. కెంపులను - పద్మరాగములచేతను, మీరు - ఒప్పుచున్న, విద్యా...వారము - విద్యాధర దేవయోనివిశేషములయొక్క, అగార - గృహములయొక్క, వారము - సమూహము, ఒక్కవనిన్ - ఒకభూమియందు, నిలువన్, ఉండగా, ఇప్పగిదిన్ - ఈరీతిగా సర్వసంపదలు - అన్ని ఐశ్వర్యములను, ఇంపున్ - ఆనందమును, నింపన్ - నిండించగా, అతని - ఆహిమవంతునియొక్క, నగరుచిరస్ఫూర్తి - నగ - పర్వతముయొక్క, లేక వృక్షములయొక్క రుచిర - మనోహరమగు స్ఫూర్తిన్ - అతిశయమును, అభినుతింపన్ - స్తోత్రముఁ జేయుటకు, ఈ ధరణి మోయు

చిలువఱేనిన్ - శేషునైనన్, నలువఱేనిన్ - బ్రహ్మఱేనిన్, పలుకుల చెలువఱేనిన్ - సరస్వతిఱేనిని, అలవిగాదు - శక్యము గాదు.

సీత- ధనదసౌధములు-ధనములిచ్చువారి, మేడలు, పగడములు డంబున్ - కాంతిని, అగము - మిక్కిలి, పొసగన్ - పొందను, రంగయుతశాలలు - నాట్యము జేయు స్త్రీలయొక్క యిండ్లు. గాంధర్వశాలలు, సంగీతశాలలు, విద్యాధరాగారములు - విద్యావంతులయిండ్లు, అతని - ఆ జనకుని యొక్క నగరు - పట్టణము, చిరస్ఫూర్తిన్ - చిరకాలాతిశయముచేత, శేషము సమానము.

క. ఘనమైనాకపదంబునఁ
దనరెడు మేల్కొమరుఁ గన్న ♦ తనసతి యతి పా
వన మానిభృతోటజసే
వనమున దనకింపు నింప ♦ బాటిలు నతఁడున్. 35

పా. అతఁడున్ - అహీనసత్త్వుఁడును, ఘనమైనాకపదంబునన్ - ఘనమైన మైనాకుఁడను పేరచేత, తనరెడు - ఒప్పుచున్న, మేల్కొమరున్ - మంచికుమారుని, కన్న - కాంచినట్టి, తనసతి - తనభార్యయగు మేనక అతిపావనమౌ = మిక్కిలి పవిత్రమగు, నిభృత=నిశ్చలమగు, ఉటజ-పర్ణశాల యొక్క, సేవనమునన్ - సేవించుటచేత, ఈ మెయోగిని యాటుచేతఁ బర్ణశాలల యందుండునట. ఇట్లు కుమారసంభవము ప్రథమసర్గలో 'మేనాం మునీనా మపిమాననీయాం' అని కాళిదాసు చెప్పియున్నాడు. వ్యాఖ్యాతయు దీనిని వివరించెను. తనకు-తనకు, ఇంపునన్-సంతోషము గలిగించఁగా, పాటిలున్-ఉండును.

సీత — అతఁడున్-ఆజనకుఁడును, ఘనమై-గొప్పదియై, నాకపదంబునన్-స్వర్గమునందు, తనరెడు ఒప్పునట్టి, మేల్-మంచిదియగు, కొమరున్-మనోహరత్వమును, కన్న-పొందిన, తనసతి-తనభార్యయగు సత్యధృతి, అతి

పావన-మిక్కిలి పవిత్రులగు, మౌని-మునీశ్వరులచేతను. భృత-నిండిన, ఉటజ-గృహము యొక్క, సేవనమునన్-సేవచేత. తనరున్-తనరు, ఇంపునింప వాఁడి లున్-అనఁగా జనకుఁడు వేదాంతి గావున యాజ్ఞవల్క్యాది మునులు వీరియిల్లు నిండియుండఁగా జనకునిభార్య వారల కుపచారము సేయుచుండునను.

చ. అశిథిలగంధసారసవ ♦ నానలసారవషట్పదోన్నతుల్ ।
కుశలవనప్రచారములు ♦ కోమలసామజశబ్దవారముల్ ।
భృశముదలిర్పదర్పితహ ♦ రిప్రముఖాఖిలసత్త్వుఁడై మహా।
విశదిమనుండునాతఁడు ప ♦ విత్రసదాత్మజపాకసూతుఁడై.

హ — ఆతఁడు-అహిమవంతుఁడు. అశిథిల...న్నతుల్-అశిథిల-విడిపోని, గంధ — పరిమళముగల, సారస — పద్మములయొక్క, వన పొదలయందు అనలస - మందములు కాని, అరవ-ధ్వనులుగల, షట్పద-తుమ్మెదలయొక్క, ఉన్నతుల్-ఔన్నత్యములును, కుశలవనప్రచారములు- కుశల-క్షేమములగల, వన - వనములయందైన, ప్రచారములు - మార్గములును, కోమల...వారముల్- కోమల - నూతనములగు, సామజ-ఏనుఁగులయొక్క, శబ్ద-ధ్వనులయొక్క, వారముల్-సమూహములును, భృశము = అత్యంతము, తలిర్పన్-ఒప్పఁగా, దర్పిత...సత్త్వుఁడై- దర్పిత - మదించిన, హరిప్రముఖ సింహములు మొదలుగాఁగల, అఖిల - సమస్తములయిన, సత్త్వుఁడై - జంతువులు గలవాఁడై, పవి...సూతుఁడై- పవి-వజ్రాయుధమువలన, త్రసత్ - జడియుచున్న, ఆత్మజ - కుమారునియొక్క, పాకసూతుఁడై - సూత్రములవంటి కొక్కులగుంపుగలవాఁడై, విశదిమన్ - తెల్పుచేతను, ఉండున్-ఉండును.

సీత — అతఁడు-ఆజనకుఁడు, అశిథి...న్నతుల్- అశిథిల-విడిపోని, గంధసార=మంచిగంధముగల, సవన - యజ్ఞములయందైన, అనల-అగ్నిహోత్రములయొక్క, సార-స్థిరములగు, వషట్పద-వషట్కారములయొక్క, ఉన్నతుల్-ఔన్నత్యములను, కుశలవనప్రచారములు- కుశ-దర్భలయొక్క, లవన-

కౌన్యాదము యొక్క, ప్రచారములు - ప్రసక్తులును, కోసల...వారముల్ - కోసల - ఇంపయిన, సామ - సామములయందు, జ - పుట్టిన, శబ్ద - శబ్దముల యొక్క, వారముల్ - సమూహములును, భృశము - మిక్కిలి, తలిర్పన్ - ఒప్పగా, తర్పిత...సత్త్వుఁడై - తర్పిత - తృప్తిపొందించఁబడిన, హరిప్రముఖ - ఇంద్రుఁడు మొదలుగాఁగల, అఖిల - సమస్తదేవతల యొక్క. సత్త్వుఁడై - స్వభావముగలవాఁడై, పవిత్ర...సూత్రుఁడై - పవిత్ర - పవిత్రమయిన, సత్ - సౌభాగ్యమయిన, అక్ష - శరీరమందలి, జప - జపము యొక్క, అక్ష సూత్రుఁడై - జపమాలికలు గలవాఁడయి, విశదిమన్ - నిర్మలవృత్తిచేతను, ఉంమున్ - ఉంకును.

వ. సర్వసర్వంసహా సర్వస్వ నిర్వహణ ధూర్వహుండగు నయ్యుర్వీధర తిలకుం డొక్కనాఁడు గండమండలీసౌగంధ్య నిష్పంద పుష్పంధయ స్తనంధయ జాలంబులు నీలంబులగు కపోల మూలచమరవాలంబుల నీలత్వంబు నాలంబింప, నొండొరుల మండలీకృత శుండాదండంబుల బట్టికొనుచు నెట్టకేలకు నుట్టిపడుచు నుద్దండంబగు వేదండ షండంబు నొక దండఁ దాండవింప నఖండపుండరీకమండల పరిహిండ నంబులు తండోపతండంబులుగా మొండార నిండారుచు నిలచు రాజహంస సమాజంబు లవ్యాజతేజంబున నొక జగతిఁ బేజరిల్లఁ, బదపదమున ముదముదయమును గొన రుచిర మంద్ర రావ రాగాభోగంబు మీర, సుఖలీన భావంబుగాన నిభృతంబగు గంధర్వబృందంబును ఒక్కు పెక్కు టెక్కుల నొక్కచక్కిఁ బిక్కటిల్ల, నాగమాంతసంతత సుమనోవికాస

సమూపాదితవాసనోల్లాసంబున భాసిల్లుచు హారితత్త్వైకతా
నపక్షపాతంబున నిరంతరాభ్యస్యమాన విష్ణుపదమార్గంబగు
ద్విజవర్గంబు రసాలసాలపనసహింతప్రచారంబునం బిపాళించు
దక్షతఫలంబు లొసంగుచు, నొక్కతట్టునొట్టుకొనంగ నగరు
వెడలి చను సమయంబున. 37.

పా — సర్వ...ధూర్వహుండు- సర్వ-సమస్తమైన, సర్వంసహా- భూమియొక్క, సర్వస్వ-సమస్త ధనముయొక్కయు, నిర్వాహణ-నిర్వహించుటయందు, ధూర్వహుండు-భారమును వహించినవాఁడు, అగు-అగునట్టి, ఇచట భూభారమును వహించువాఁడను నర్థము చెప్పుటకయి శబ్దచిత్రమునందు లాలసుండగు కవి యింత శబ్దాడంబరమును జేసెను. ఆ యుర్వీధరతిలకుండు-ఆపర్వతశ్రేష్ఠుఁడు, ఒక్కనాఁడు-ఒకదినమున, గండ...జాలంబులు- గండమండలీ - గండస్థలములయందైన, సౌగంధ్య - పరిమళమునందు, నిష్పంధ = కదలనట్టి, ధుష్పంధయ = తుమ్మెదలయొక్క, స్తనంధయ = పిల్లలయొక్క, జాలంబులు = సమూహంబులు, నీలంబులగు = నల్లనైన, కపోలమూల = గండస్థలములయొక్క మొదళ్ళయందైన, చమరవాలంబులన్ = వింజామరలయందు, నీలత్వంబున్ = నీలమణులోటను, ఆలంబింపన్ = పొందఁగా, ఒండొరులన్ = అన్యోన్యమును, మండలు...దండంబులన్, మండలీకృత = గుండ్రములుగాఁ జేయఁబడిన, శుండాదండంబులన్ = కఱ్ఱలవంటి తొండములచేత, పట్టుకొనుచున్ = స్వీకరించుచు, ఎట్టకేలకున్ = అతిప్రయాసమున, ఉట్టిపడుచున్ - అతిశయించుచు, ఉద్దండంబగు - మదించిన వేదండ - ఏనుఁగులయొక్క, మండంబులు - సమూహములు, ఒకదండన్ - ఒకవైపున, తాండవింపన్ — నటించఁగా, అఖండ ... హిండనంబులు, అఖండ - యెడతెగని, పుండరీక - పులులయొక్క, మండల - సమూహములయొక్క, పరిహిండనంబులు - అంతట సంచారంబులు, తఁడోప తండంబులు

గన్ - విస్తారముగను, మెండొనన్ - అతిశయించఁగా, నిండారుచున్ - నిండుచు, నిలుచు - ఉన్నట్టి, రాజహంస ... సమాజంబులు రాజహంస - ఎఱ్ఱని కాళ్ళు ముక్కులుగల యంచలయొక్క, సమాజంబులు - సమూహంబులు, అవ్యాజతేజంబునన్ — నిష్కపటకాంతిచేత, ఒకజగతిన్ - ఒక భూమియందు, తేజరిల్లన్ - ప్రకాశించఁగా, పదపదమునన్ - ప్రతిశబ్దమునందు, ముదము - సంతోషము, ఉదయముగొనన్ - పుట్టఁగా, రుచిరమున్ - కాంతి సమృద్ధిచేత, మురాపరాగాభోగంబు, మురాప - సౌందశక్యముగాని, రాగ - కర్ణాటాదిరాగములయొక్క, ఆభోగంబు - అతిశయము (పరిపూర్ణత్వము.) మీరన్ - అతిశయించఁగా, సుఖలీనభావంబు, సుఖ - సుఖమందు, లీన - అడఁగిన, భావంబు - అభిప్రాయము కలదియును, గాననిభృతంబు, గాన - సంగీతమందు, నిభృతంబు - నిశ్చలమయినదియును, అగు - అయినట్టి, గంధర్వబృందంబు, గంధర్వ - దేవగాయని విశేషులయొక్క, బృందంబు - సమూహము, ఉదుటెక్కు - అతిశయించునట్టి, పెక్కు - విస్తారమయిన, టెక్కులన్ - ఉద్రేకములచేత, ఒక్కవక్కిన్ - ఒకవయిపున, పిక్కటిల్లన్ - నిండియుండఁగా, ఆగమాంత...ఉల్లాసంబున, ఆగమ-వృక్షసంబంధమయిన, అంత - చివరలయందు, సంతత - ఎల్లప్పుడును, సుమనః - పుష్పములయొక్క, వికాస - విడియుండుటచేత, సమాపాదిత - పొందఁబడిన. వాసనా - పరిమళమందు, ఉల్లాసంబునన్ - ఆనందముచేత, భాసిల్లుచున్ - ప్రకాశించుచు, హరి - పాతంబునన్, హరిత్త్వ - పచ్చఁదనమే, ఏకతానముఖ్యముగల, పక్షి - ఱెక్కలయొక్క, పాతంబునన్ - ప్రసారముచేత, ఇచట హరిత్త్వ విశేషమువలన నీపక్షులు చిలుకలని తెలియఁదగినది. నిరంత...మార్గంబగు, నిరంతర - ఎడతెగనట్లుగా, అభ్యస్యమాన - చిమ్మఁబడుచున్న, విష్ణుపద - ఆకాశముయొక్క, మార్గంబగు - త్రోవగలయట్టి, ద్విజవర్గంబు - పక్షిసమూహము, రసా...చారంబునన్ రసాలసాల - తియ్యమామిడి చెట్లయందును, పనస - పనసచెట్లయందును, హిత — ఇష్టమగు,

ప్రచారంబునన్ - సంచారముచేత, పిసాళించు - ప్రకాశించు, దక్షతన్ - సామర్థ్యముచేత, ఫలంబులు - పండ్లు, ఒసంగుచున్ - రాల్చియిచ్చుచు, ఒక్కటిట్లు - ఒక్కస్థలము, నెట్టుకొనంగన్ - ఆక్రమించంగా, నగరువెడలి- పట్టణము బయలుదేరి, చను, సమయంబునన్ - వెళ్లునప్పుడు.

సీత— తాండవింపన్, అనుటయుకు వర్ధము సమానము, ఉర్వీధరతిల కుండు అనుచోటుమాత్రము రాజశ్రేష్ఠుండైన జనకుండని యర్థము. అఖండ.. ఖండనంబుల, అఖండ - చిరిగిపోనట్టి, పుండరీకమండల - గుండ్రనైన గొడుగులయొక్క, పర్షిండనంబులు - అంతట ప్రచారంబులు. తండోప తండంబులుగా మెండారనిండారుచు నిలుచు...రాజహంస సమూహంబులు, రాజహంస — రాజశ్రేష్ఠులయొక్క, సమాజంబులు — సమూహంబులు, అవ్యాజతేజంబున నొకజగతిం దేజరిల్లుచు - పదపదమునన్ - ప్రతియడుగు నందు, ముదముదయముగొనన్ - సంతోషము పుట్టంగా, రుచి...మీరన్, రుచిర - పరిశుద్ధములగు, మందురా - గుఱ్ఱముల సాలలయందయిన, పరాగ- ధూళియొక్క, ఆభోగంబు - పరిపూర్ణత, మీరన్ - అతిశయించంగా. సుఖ లీనభావంబు, సు = యోగ్యమైన, ఖలీనభావంబు = కళ్ళెములు కలుగుటను, కాననీ = పొందనట్టి, భృతంబగు = సంపాదించంబడిన, గంధర్వబృందంబు = గుఱ్ఱములగుంపు, ఉదటెక్కు పెక్కు టెక్కుల నొక్కచక్కిం బిక్క- టిల్లన్. ఆగమాంత...ల్లాసంబునన్, ఆగమాంత-ఉపనిషత్తులచేతనైన, సంతత- ఎడతెగనియు-యోగ్యమగు, మనోవికాస-మనో నైర్మల్యముచేత, సమాపాదిత- పొందంబడిన, వాసనా - సంస్కారము యొక్క, ఉల్లాసంబునన్ - ఆనంద ముచేత, భాసిల్లుచున్ - ప్రకాశించుచు, హరి...పక్షపాతంబునన్. హరి - విష్ణువు యొక్క, తత్త్వ - యాథార్థ్యమందు, పక్షపాతంబునన్ - ఆసక్తి చేత, నిరంతర...మార్గంబు, నిరంతర - అవకాశము లేనట్టుగ, అభ్యస్యమాన - అభ్యసించంబడుచున్న, విష్ణు - విష్ణువు యొక్క, పద - పాదముల యొక్క శేకశబ్దముల యొక్క. మార్గంబు - త్రోవకలది, విష్ణుపాదసేవగాని విష్ణు

నామస్మరణము గాని చేయుచుండెనని తాత్పర్యము, అగు - అయినట్టి, ద్విజ వర్గంబు - బ్రాహ్మణ సమూహము, రసా...ప్రచారంబునన్, రస - భక్తి రసముచేతను, అలస - మందములైన, ఆలసన - వాక్యములతోడ, సహిత - కూడుకొనిన, ప్రచారంబునన్ - సంచారముచేత, పిసాళించు దక్షతన్ ఫలంబులు - ఆముష్మికఫలంబులు, ఒసగుచున్ - ఇచ్చుచు, ఒక్కటట్టు నెట్టుకొనఁగ నగరు విడలి చనుసమయంబునన్.

శా. చంద్రప్రస్తరసౌధయూధవిహర ♦ చ్ఛ్యామాకచశ్రేణికా
సాంద్రప్రస్ఫుటకేతకీదళసమం ♦ చత్సౌరభాసార ని
స్తంద్రానందమిళిందబృందలలనా ♦ సంగీత భంగీమిళ
న్మంద్రాదిస్వరబంధుగంధవహడింభంబుల్ మెయిన్ భాసిలన్

టీ. చంద్ర...డింభంబుల్, చంద్రప్రస్తర - చంద్రకాంత మణుల యొక్క, సౌధ - మేడల యొక్క, యూధ - సమూహమునందు, విహరత్ క్రీడించుచున్న, శ్యామా - యౌవనమధ్యస్థలయిన స్త్రీల, యొక్క, కచ - వెండ్రుకలయొక్క, శ్రేణికా - పఙ్క్తులయందు సాంద్ర - దట్టమయినట్టియు ప్రస్ఫుట-వికసించునట్టియు, కేతకీదళ-మొగలిరేకులయొక్క, సమంచత్ - ఒప్పుచున్న, సౌరభ - పరిమళము యొక్క, ఆసార - ధారావర్షముచేతను, నిస్తంద్ర - చురుకైన, ఆనంద - సంతోషము గల, మిళింద - తుమ్మెదల యొక్క, బృంద - సమూహము యొక్క, లలనా - స్త్రీల యొక్క, సంగీత - సంగీతము యొక్క, భంగీ - రచనతోడ, మిళత్ - కూడుకొనుచున్న, మంద్రాది - మంద్రము మొదలుగాఁగల, స్వర - స్వరములకు బంధు -చుట్టములయిన, అనఁగా మంద్రాది స్వరములతో కూడిన ధ్వనులను తీసుకొని వచ్చుచున్నవనుట. గంధవహ డింభంబుల్ - పిల్లగాలులు, మెయిన్ - శరీర మందు, భాసిలన్ - ప్రకాశించఁగా.

క. అది శుభ విభవ కరంబని
మదినెంచుచు నిపల నవల ♦ మహీభృత్కులముల్
పదపదమున గహనశుకీ
మృదుల వచో రచనములను ♦ మేల్కొలిపేయన్. 39.

పా— మహీభృత్కులముల్ - పర్వతసమూహములు, శేషము సులభము.

సీ— మహీభృత్కులముల్ - రాజసమూహములు

చ. అటఁజని కాంచె నంబర స ♦ దంబుధిశంబరజాలబింబితో
త్కటనవరత్నగోపుర ము ♦ ఖప్రతిలంభకభర్మకుంభికా
పటలవిలోకనాకలిత ♦ భర్మసరోజకులభ్రమ ద్భ్రమ
త్కుటిలసవిభ్రమభ్రమర ♦ కూటమునిందిరదివ్యవాటికన్

టీ. వెనుకటి పద్యమునందలి యాశ్వీధరతిలకుండను పదమీపద్యమునందలి కాంచెన్ అనుక్రియకు కర్తగావున నదిమొదలు నింతవఱకే కావ్యయము. అటన్ - అచటికి, చని - వెళ్ళి, అంబర...కూటము, అంబర - ఆకాశము లందు, సత్ - ఉన్నట్టి, అంబుధి-నదియొక్క, శంబర- ఉదకముయొక్క, జాల- సమూహమునందు, బింబిత - ప్రతిబింబించిన, ఉత్కట - అతిశయములగు, నవ రత్న - నవరత్నములయొక్క, గోపుర - పెద్దమేడలయొక్క, ముఖ - ద్వార ములను, ప్రతిలంభక - పొందిన, భర్మ - బంగారముయొక్క, కుంభికా-కలశల యొక్క, విలోకన - చూచుటచేతను, ఆకలిత - పొందఁబడిన, భర్మసరోజ- బంగారపు పద్మములయొక్క, కుల - సమూహమునట్టి భ్రమ - భ్రాంతి చేతను. భ్రమత్ - తిరుగుచున్న, కుటిల - వంకరలగు, సవిభ్రమ - విలా సములతో కూడిన, భ్రమర - తుమ్మెదలయొక్క, కూటమున్ - సమూ హముగల, ఇందిరదివ్య వాటికన్, ఇందిర - లక్ష్మియొక్క, దివ్య - ప్రశస్త

మైన, వాటమున్ తోటను. కాంచెన్ - చూచెను, ఇచట తెలుఁగు సమాసము గావున విభక్తి వికారముచే ఇందిరాశబ్దమునకు హ్రస్వము కలిగినది.

వ. కనుంగొని యంతరంగంబునం దరంగితంబగు భక్తిరస ప్రసంగంబునం బ్రదక్షిణంబు లాచరించి సముచిత పరిచారవార పరివృతుండయి ముందట పురందర పురస్సరబృందారక బృందంబులకు నమంద మహానందంబు సుధాస్యంద సందానంబునం దనరించుట సంఘటిల్లు నగణ్యపుణ్యంబైన పుణ్యంబున సకలభువన శరణ్యయగు జలధిరాజకన్యక యగుమా చరణపల్లవమ్ముల శరణావరణంబు గావించి తదపారకృపారస లసదపాంగ సంగంబున సముత్క్షిప్త నిరత్న రత్నరుచిర రుచి ధురంధరంబై విలసిల్లు మంథర ధరాధరంబులంబు విడంబించు ప్రత్నరత్న రాజి రాజితంబగు గోపుర రాజంబుగల మహాద్వారంబు సొచ్చి. 40.

టీక. సా. కనుంగొని, చూచి. అంతరంగంబునన్ — మనస్సునందు, తరంగితంబగు - కెరటములు వేయుచున్న, భక్తిరస ప్రసంగంబునన్, భక్తిరస - భక్తిరసముయొక్క, ప్రసంగంబునన్ - ప్రసక్తిచేతను, ప్రదక్షిణంబులు - దక్షిణముగా తిరుగుటలను. ఆచరించి - చేసి, సముచి...తుండై, సముచిత - తగిన, పరిచార - ఉపచారకులయొక్క, వార - సమూహముచేత, పరివృతుండై - చుట్టుకొనఁబడినవాఁడై, ముందు - ఎదుట, పురందర...బృందమ్ములకున్, పురందర పురస్సర - దేవేంద్రుఁడు మొదలుగాఁగల, బృందారక — దేవతలయొక్క, బృందమ్ములకున్ — సమూహములకు, అమంద మహానందంబు తక్కువకాని గొప్పదియగు ఆనందము, సుధా...నంబునన్, సుధా - అమృతముయొక్క, స్యంద - ప్రవాహముయొక్క, సందానంబునన్ - కూర్పు అనువట్లుగా, తనరించుటన్ - చేయుటచేత, సంఘటిల్లు - సిద్ధమయిన, అగణ్య...

ణ్యంబునన్, అగణ్య — లెక్కించశక్యము కాని, పుణ్య — సుకృతముయొక్క, నైపుణ్యంబునన్ — నేర్పుచేతను, సకలభువనశరణ్య, సకలభువన - సమస్త లోకములకు, శరణ్య — రక్షకురాలు, అగు — అయిన, జలధి రాజన్యకన్య — లక్ష్మీదేవియొక్క, అరుణ — ఎఱ్ఱనగు, చరణపల్లవంబులన్ — చిగుళ్ళవంటి పాదములను. శరణవరణంబున్ - రక్షణయొక్క కోరడమును. కావించి - చేసి, తదపా..గంబునన్, తత్ — ఆలక్ష్మియొక్క, అపార - హద్దులేని, కృపా - దయయనెడు, రస - రసముచేతను, లసత్ - ప్రకాశించుచున్న, అపాంగ - క్రేగంటిచూపులయొక్క, సంగంబునన్ — కలయికచేత, ఆయాస లో...ధర్మంబై. ఆయత్న - యత్నము లేకుండనట్లుగ, ఉపనత - సంప్రాప్తము లయిన, చిరత్న — ప్రాచీనములగు. రత్న - మణులయొక్క, రుచిర - సుందరములగు, రుచి — కాంతియొక్క, ధురంధరంబై - భారమును వహించినదియై, విలసిల్లు - ప్రకాశించుచున్న, మందరధరాధరంబు — మందరపర్వతముయొక్క, డంబున్ - శోభను, విడంబించు - అనుకరించుచున్న, ప్రత్నరత్న రాజిరాజితంబగు, ప్రత్న — ప్రశస్తములైన రత్న — మణులయొక్క. రాజి పఙ్క్తిచేత, రాజితంబగు — ప్రకాశింపఁజేయఁబడిన, గోపురరాజంబు — పెద్ద గోపురము, కల — కలిగిన, మహాద్వారంబున్ — గొప్పదేవిడీని, చొచ్చి — ప్రవేశించి.

శా. మల్లీవల్లిమతల్లి వల్లరులలో ♦ మల్లోప మల్లోపమో।
ద్యల్లీలోల్లుఠనంబునం బెనఁగుచున్ ♦ హాల్లోహాలోల్లోలలై।
యల్లింబెల్లిగ నుల్లసిల్లెడియళుల్ - హల్లీసకోల్లాసకృ।
జ్ఝల్లీభిల్లకగీతికల్లెడనుతుల్ ♦ బెల్లీను నప్పట్టునన్. 41

టీ. మల్లీ...రులలో, మల్లీవల్లి మతల్లి = శ్రేష్ఠమయిన మల్లెతీగలయొక్క, వల్లరులలోన్ - పూగుత్తులలోపల, మల్లో..రనంబునన్, మల్లోప మల్ల - భట ప్రతిభటులతోడ, ఉపమ - సామ్యముగల, ఉద్యత్ - అభి

వృద్ధిఁ బొందుచున్న లీల - విలాసముచేతనైన, ఉల్లురనంబునన్ - దొంగిలించుట చేత, పెనఁగుచున్ - పెనుగులాడుచు, హల్లోహలోల్లోలము. హల్లోహల-మత్తతచేత, ఉల్లోలము - మిక్కిలి చంచలించుచున్నది, అయి - ఆయి, అల్లింబెల్లిగన్ - పెనువగా, ఉల్లసిల్లెడి - ప్రకాశించుచున్న, అళుల్ - తుమ్మెదలు, హల్లీ...గీతికిన్, హల్లీసక - కోలాటముయొక్క, ఉల్లాస - ఆనందము, కృత్ - చేయుచున్న, ఝిల్లీ-ఆడుచెంచువాండ్రయొక్కయు, ఝిల్లక - మగచెంచువాండ్రయొక్కయు, గీతికిన్ - పాటకు, ఎల్లెడను - అన్నిచోటులను, నుతుల్ - స్తోత్రములు, పెల్లు - విస్తారముగా, ఈను - పుట్టించుచున్న, అప్పట్టునన్ - ఆస్థలమందు.

క. కొ్రన్నల వెన్నెల వన్నెల
గన్నలలి న్నిలువునీరు ♦ గ్రమ్మెడి నెలరా
మిన్నల తిన్నెల చెన్నల
రున్నెల మామిడుల నడుమ ♦ రూఢిం జనుచున్. 42

టీ. కొ్రన్నల వెన్నెల వన్నెలన్, కొ్రన్నల - అప్పుడుదయించిన చంద్రునియొక్క, వెన్నెల - కౌముదియొక్క, వన్నెలన్ - కాంతులను, కన్నన్ - చూడఁగా, లలిన్ - అనుకూలముగా, నిలువు — అంతటను, నీరు - ఉదకమును, క్రమ్మెడి - వ్యాపించెడి, నెలరామిన్నల - శ్రేష్ఠములయిన చంద్రకాంతమణులయొక్క, తిన్నెల - అరుఁగులయొక్క, చెన్ను - శోభ, అలరు - ఒప్పుచున్న, ఎలమామిడుల - లేఁత మామిడులయొక్క, నడుమన్ - మధ్యమందు, రూఢిన్ - స్థిరముగ, చనుచున్ - వెళ్ళుచు

విశే— ఈపద్యమందు, అలరు ఎలమావి అనుచో సంశ్లేషమునకుఁ గారణము మృగ్యము.

శా. నాళీకాళి మధూళికా పరిమళా ♦ నందన్మిళిందాంగనా
పాళీకేళి వరాళికాముఖరిత ♦ ప్రత్నద్యురత్నోపమా
శాలిచ్ఛాయ చిరత్నరత్నచిత ♦ స్వచ్ఛంద పిచ్ఛందక
వ్యాలీఢంబగు భర్మమంటపింగనెన్ ♦ హర్ష ప్రకర్షంబునన్.

టీ. నాళీ. వ్యాలీఢంబు, నాళీక - పద్మములయొక్క, ఆళీ-పఙ్క్తి యందైన, మధూళికా - పుష్పాదియొక్క, పరిమళ - వాసనచేత, ఆనందత్ - సంతోషించుచున్న, మిళిందాంగనా - ఆడతుమ్మెదలయొక్క, పాళీ - పఙ్క్తియొక్క, కేళి - క్రీడయందైన, వరాళికా. వర - శ్రేష్ఠమైన, ఆళికా = పఙ్క్తిచేత, ముఖరిత - నప్పుడు చేయఁబడిన, ప్రత్న - ప్రశస్తము లైన, ద్యురత్న - చింతామణులయొక్క, ఉపమా — సామ్యముతోడ, శాలి ఒప్పుచున్న, ఛాయ - కాంతిగల, చిరత్న - ప్రాచీనములగు, రత్న - మణులచేత, రచిత - చేయఁబడిన స్వచ్ఛంద - స్వేచ్ఛగల, పిచ్ఛందక - రాజగృహ రచనలచేత, వ్యాలీఢంబగు - వ్యాప్తమైన, భర్మమంటపిన్ - బంగారు మంటపమును, హర్షప్రకర్షంబునన్ - సంతోషాతిశయముచేతను, కనెన్ - చూచెను.

వ. అంత. 44.

చ. ప్రవలుచు మించుమించుమగ ♦ రానిగరాలగరాళితంబగుఁ
ధవళ సరోజ రాజమున ♦ దష్ట సువర్ణ సవర్ణ కర్ణికం
దవిలిన కెంపుగుంపులను ♦ దాల్చిన పీఠమునందుఁబొందుగాఁ
గవెలయునిందిరంగనియె ♦ గాంచి సమంచిత భక్తియుక్తిచేఁ.

టీ. ప్రవలుచుఁ-వృద్ధిబొందుచు, మించు-అతిశయించినట్టిమించు-కాంతిగల, మగరా నిగరాలఁ-శ్రేష్ఠవజ్రములచేతను, కరాళితంబు- వర్ణాంతరమును

పొందించబడినది. అగు-అయినట్టి, ధవళసరోజరాజమునన్-తెల్లనిపద్మశ్రేష్ఠమందు, తప్త... కర్ణికన్, తప్త-పుటము చేయఁబడిన, సువర్ణ-బంగారముతోడ సవర్ణ-సమానమయిన కాంతిగల, కర్ణికన్-ముద్దె (దిమ్మ) యందు, తవిలి - కూర్చియున్న, కెంపుగుంపులను = రత్నసమూహములను, తాల్చిన - ధరించిన, పీఠమునందున్-పీటయందు, పొందుగాన్ - అనుకూలముగా, వెలయు - ఒప్పుచున్న, ఇందిరన్-లక్ష్మిని, కనియెన్ - చూచెను. కాంచి - చూచి, సముంచిత-ఒప్పుచున్న, భక్తి-భక్తియొక్క, యుక్తిచేన్ - కూడుకొనుటచేత, ముందుపద్యముతో నన్వయము.

చ. ప్రణిపతనైకపాకయుత ♦ పాకవిరోధి మహావరూథినీ
మణిమయమౌళిపాళినవ ♦ మాల్యమరందఝరీచరీకృతా
ర్హణచరణుండు మాధవుఁడు ♦ దారను నారనుగా వరింపనౌ
గుణగణధన్యకన్యతను ♦ గుఱి గరుణింపవె వేగ మ్రొక్కెదన్.

టీ. పా— ప్రణి...ణుండు- ప్రణిపతన-నమస్కారమునందు, ఏక-ముఖ్యమయిన, పాక-పరిపాకముతోడ, యుత-కూడుకొనిన, పాకవిరోధి-దేవేంద్రునియొక్క, మహాత్ - గొప్పదియగు, వరూథినీ - సేనయొక్క, (అనఁగా దేవతలయొక్క) మణిమయ-మాణిక్యవికారములగు, మౌళి-కిరీటములయొక్క, పాళి-పఙ్త్కియొక్క, నవ-నూతనములగు, మాల్య - పువ్వులదండలయందలి, మరంద-పూదేనెలయొక్క, ఝరీ-ప్రవాహములచేత, చరీకృత-మిక్కిలియుఁ జేయఁబడిన, అర్హణ-పూజగల, చరణుండు-పాదములుకలవాఁడగు, ఉమాధవుఁడు-శివుఁడు, ఉదారను-గొప్పదియగు, దారనుగాన్-భార్యనుగా, వరింపనౌ-కోరఁదగిన, గుణగణధన్యన్-గుణసమూహముచేతను ధన్యురాలగు, కన్యన్-కొమార్తెను, తనకున్-నాకు, కరుణింపవే-అనుగ్రహించుమా, దేవీ-లక్ష్మీదేవీ, మ్రొక్కెదన్-నమస్కరించెదను.

పా— మాధవుఁడు-విష్ణువు, శేషము సమానము.

వ. పలుకుపడంతి వేలుపుల ♦ బల్లిదునింతి మొగంబుగాదగున్
గలుగులకబ్బవబ్బురము ♦ గాఁదగు నీయుపచారముల్ వెసన్
దెలియుచు నీకుఁ దత్సతులు ♦ దీటనువాఁడల పారిజాతప
ప్రసూనతతులనంబు నింబమున ♦ కున్ వివరింప సరోజవాసినీ 47

టీ. సరోజవాసినీ-పద్మమునందు నివసించెడు లక్ష్మీ! పలుకుపడంతి-సరస్వతియు, వేలుపులబల్లిదునింతి-దేవతాశ్రేష్ఠుఁడగు ఇంద్రుని భార్యయగు శచీదేవి, మొగంబుగాదగు-మొగములుగాగల, కలుగులకున్-స్త్రీలకును, తగు-అనుకూలమగు, నీయుపచారముల్-నీసేవలు, వెసన్-శీఘ్రముగా, అబ్బురముగాన్-ఆశ్చర్యముగా, అబ్బవు-దొరకవు, తెలియుచున్-ఎఱిగియున్న వాఁడగుచు, నీకున్-నీకు, తత్సతులు-ఆస్త్రీలు, దీటనువాఁడు-సమానమని చెప్పువాఁడు, నింబమునకున్-వేపపువ్వునకు, అల...తులనంబున్-అల-ప్రసిద్ధమగు, పారిజాత-పారిజాతపుష్పములయొక్క, ప్రసూనతతుల-వరుసలయొక్క, తులనంబున్-సామ్యమును, వివరింపన్-చెప్పను.

మహాలక్ష్మీదండకము.

జయతుజయతు, శేషశైలాధిపానందలీలా మహానాదవేలాతిగాంభోధిడోలాయమానోర్మిజాలా మిత్రోల్లాసదాలాపమాలా, సుధాలాలనీమోదబాలామృతాంశూపమానాస్య సంసక్తఫాలా, మహాలానమాద్యద్ఘటాలాభదాపాంగజాలాభిరామాప్రవాళాయితాంఘ్రి, ద్వినీలాలకా, క్షోణివిలాసపత్నీ, ప్రవాళాధరా, సద్రసాలావళీకుంజశాలా చరద్గోపబాలావలంబా, మదంబా, శ్రియైకల్పతాం అపిచ, నతసురేంద్రపాళీస్ఫురద్రత్నమౌళీభవద్బాలహేళీ ర్యమాణాంశుకేళీప్రఫుల్లాంఘ్రి

నాళీకనేత్ర్యై, జితాళీకసంబంధకాంతి శచీజానినాళీక భూసమ్ము
ఖాళీవకృత్త్యై, ముదాళిధరక్షుఃకరాళీ కృతక్షోణిశైలీ సరోజాత
నాళీ సమంచన్మృణాళీ భవద్దైవనాళీందవత్త్యైపరాంచీ నమో
చారనాచా మనాచారువాచా ప్రవాహోన్నతాయై, నమ
ద్దాసదాసానుదాసాధితా నల్ప సంకల్ప సంకల్ప కల్పద్రుమమా
కల్పాత్మనామ్నే శ్రియైతేనమః నమ ఇదముజవాత్కృపాపాంగాజి
తాంగ ఛాగాళవిస్ఫూర్తిధారా ప్రశక్తప్రాత్యుదారారవింకో
త్పలారాన వాటీ విహారాత్త భృంగీ కిశోరాయితస్వాంత
నాయాయుణాంకస్థలీ రాజ్యసింహాసనారాధితాయై సుధారాశి
మధ్యస్థలీ రాజమాన స్వరాగామవాస్యప్పళో రాజభిర్నిత్యనీ
రాజితాయై, తుషారాంశుతేజః పటీరామృగాహారహారాళినీహార
హీరాహి హారాహ సారాత్మ కీర్త్యై, సువర్ణాత్మమూర్త్యై,
సువర్ణశ్రియై, నిత్యమాయైనమః జయజయ జగదంబ దాసో
స్మహం తేరమావాసకాంతే త్వమేవాఖిలస్య ప్రపంచస్యమా
తేతి వాక్యాపురాణ్యాన్యహాత్వ్యాపి సత్యాపితాం సోహమేవం
భవత్యాః కిశోరోస్మి భృత్యోస్మి దాసోస్మితన్మాత్కృపాంగై
రపాంగైః ప్రపన్నంశిశుం మాంచశీఘ్రంచాద్యక్షించాంబ హృద్యాన
వద్యాత్మ విద్యాభిరుద్యోత్యసే, త్వంసహస్రైర్నిశాసేన తత్త్వం
పరంజ్యోతిరిత్యంబ మహ్యందయేథాభక్తి ముత్పాద యేథా
సుధారాశికన్యేరమే పద్మహస్తే ప్రసీద ప్రసీద ప్రసీదాంబమే.

టీ. శేషశైలా... దాలంకమాలా. శేషశైలాధిప - వేంకటేశ్వరుని యొక్క, అమంద - విస్తారమగు, లీలా - విలాసములయందు, మహత్ - గొప్పదియగు, ఆనంద - ఆనందమనియెడు, వేలాతిగ - ఒడ్డును దాటిన, అంభోధి - సముద్రమందు, డోలాయమాన - ఉయ్యెలలై యాచరించుచున్న ఊర్మిజాల, ఊర్మి - తరంగముల యొక్క, జాల - సమూహము నందు, అవిత - విస్తారమగు, ఉల్లాసద - ఉల్లాసము నిచ్చునట్టి, ఆలాప - మాటల యొక్క, మాలా — పఙ్క్తులు కలిగి యున్నట్టియు, సుధా.. ఫాలా. సుధా — అమృతము వలె, లాలనీయ — గారవించ దగిన, ఉరు = గొప్ప వాడగు, బాలామృత — లేతచంద్రుని యొక్క, అంశు — కిరణముల యొక్క, ఉపమ — సామ్యము యొక్క, లాస్య — నాట్యమందు, సంసక్త-తగులుకొనిన, ఫాలా — నొసల్ను కలిగినట్టియు, మదోద్య...చాల, మద - మదముచేత, ఉద్యత్ - ఉదయించుచున్న, మరాళాంగన - ఆడు హంసలు వంటి, చారు — సుందరమైన, హేల — విలాసము యొక్క, ప్రచాలా — ప్రచారము కలిగినట్టియు, (ఇచట గలలకభేదము) మహా...రమా, మహత్ — గొప్పవియగు, ఆలాప — కట్టుకళ్ళలయందు, మాద్యత్ — మదించుచున్న, ఘటా — ఏనుగు గుంపుల యొక్క, లాభద — లాభము నిచ్చు, అపాంగ — క్రీగంటి చూపుల యొక్క, జాల — సమూహముచేత, అభిరామా — మనోహరయగునట్టియు, ప్రవాళాయితాంఘ్రిః, ప్రవాళాయిత — చిగురువలె నాచరించు చున్న, అంఘ్రిః — పాదములు కలిగినట్టియు, వినీలాలకా, వినీల — నల్లనైన, అలకా — ముంగురులు కలిగినట్టియు, క్షోణినీలాసపత్నీ — క్షోణి — భూమికిని, నీలా — నీలాదేవికిని, సపత్నీ - సవతియగు లక్ష్మి, జయతు జయతు — మిక్కిలి సర్వోత్కృష్టురాలైయుండుగాక. ప్రవాళాధరా — ప్రవాళ — చిగురువంటి, అధర — అధరోష్ఠము కలిగినట్టియు, సద్రసా... లంబ, సత్ — సౌభాగ్యములగు, రసాల — తియ్యమామిళ్ళ యొక్క, ఆవలీ — పఙ్క్తుల యొక్క, కుంజ — పొదల యొక్క, శాల — సాలలయందు, చరత్ —

తిరుగుచున్న, గోపబాల— గోపాలకృష్ణునకు, అవలంబా—ఆధారమైనట్టి, పదాంబా. మత్—నాయొక్క, అంబా తల్లియగు లక్ష్మి, శ్రియై— ఐశ్వర్యము కొరకు, కల్పతాం — సమర్థురాలగుగాక, అపిచ — ఇంతియకాదు, నత...నత్యై, నత - నమస్కరించుచున్న, సురేంద్ర-దేవతాశ్రేష్ఠుల యొక్క పాళీ — సమూహము యొక్క, స్ఫురత్ — ప్రకాశించుచున్న, రత్న - రత్నకిరీటములగు, మౌళీభవత్ — కిరీటమై యాచరించుచున్న, బాల - లేతవగు, హేలీ — సూర్యుని యొక్క, ఈక్ష్యమాన — వ్యాపించుచున్న అంశు - కిరణముల యొక్క, కేళీ-క్రీడచేతను, ప్రఫుల్ల - వికసించిన, అంఘ్రి నాళీకనత్యై - పద్మము వంటి పాదము కలిగినట్టియు, జితాళీ.. వృత్త్యై, జిత- జయింపబడిన, అళీక - అసత్యము యొక్క, సంబంధ — సంపర్కముగల కాళీకీలాల=పాపప్రవాహరూపకేళిచేను నాళీకభూః = బ్రహ్మచేతను, సన్నుత= స్తోత్రము చేయబడిన, అలీ = ఉన్నదగు, వృత్త్యై = వ్యాపారము కలిగి నట్టియు, సమీచీన.. ....న్నతాయై, సమీచీన = మంచిదియగు, మోచా = అరటిపండ్లయొక్క, రస = రుచియొక్క, ఆచామనా = ఆచమింపజేయుటచేత, చారు = సుందరమగు, వాచా= వాక్యములయొక్క ప్రచార=గమనికచేతను, ఉన్నతాయై=ఉన్నతురాలైనట్టియు, సమద్దాస... నామ్న్యై నమత్ = నమస్కరించుచున్న, దాస = భక్తులయొక్క, అనుదాస = అనుసరించిన భక్తులచేతను, ఆధిత = పొందబడిన, అనల్ప = విస్తారమగు, సంకల్ప = ఉద్దేశములకు, కల్పద్రుమ = కల్పవృక్ష రూపమయిన, ఆకల్పకల్ప = అలంకారములతో సమానమగు, ఆత్మ=తనయొక్క, నామ్న్యై= పేరుగల, శ్రియై = లక్ష్మియగు, తే = నీకు, నమః = నమస్కారము, అజహత్కృపా.. రాధితాయై, అజహత్ = విడిచిపెట్టని, కృపా = దయచేతను, రాజిత = ప్రకాశింపజేయబడిన, అపాంగ = క్రేగంటి చూపులయొక్క, ధారాళ = పఙ్క్తిగల, సస్ఫూర్తి = స్ఫురణయొక్క, ధారా=అవిచ్ఛిన్న ప్రవాహముచే, ప్రక్లప్త = రచింపబడిన, అత్యుదార = మిక్కిలి గొప్పది

4

యగు, అరవింద = పద్మములయొక్కయు, ఉత్పల = కలువల యొక్కయు, ఆరామ = తోటయొక్క, వాటీ = ప్రదేశమునందు, విహార = విహరించుట తోడ, ఆఢ్య = కూడిన, భృంగికిశోరాయిత = తుమ్మెదపిల్లయై సంచరించు చున్న, స్వాంత = చిత్తముగల, నారాయణ = విష్ణువుయొక్క, అంకస్థా = తొడయందు, రాజ్యసింహాసన = రాజ్యపీఠమునందు, ఆరాధితాయై = ఆరాధింపఁబడిన లక్ష్మికొరకు, ఇదంనమః = ఈ నమస్కారము, సుధా...రాజితాయై, సుధారాశి = పాలసముద్రముయొక్క, మధ్యస్థలీ = మధ్యభాగమునందు, రాజమాన = ప్రకాశించుచున్న, స్వర్ = స్వర్గమునందలి, ఆరామ = పువ్వులతోటయందు, వాసి = నివసించిన, అప్సరః = అప్సర స్త్రీలయొక్క, రాజిభిః = పఙ్క్తులచేతను, నిత్య = యెల్లప్పుడును, నీరాజితాయై = నివాళింపఁబడినట్టియును, తుషారాంశు...కీర్త్యై, తుషారాంశు = చంద్రునియొక్క, తేజః = తేజస్సుయొక్కయు, పటీర = మంచిగంధము యొక్కయు, అమరాహార = అమృతముయొక్కయు, హారాలీ = ముత్యాల పేటలయొక్కయు, నీహార = మంచు యొక్కయు, హీర = వజ్రము యొక్కయు, అహిహార = శివుని యొక్కయు; అహిసార = సర్పశ్రేష్ఠుఁడగు, శేషుని యొక్కయు, ఆత్మ = స్వరూపమువంటి స్వరూపముగల, కీర్త్యై = కీర్తిఁగలిగినట్టియును, సువర్ణాత్మమూర్త్యై, సువర్ణ = బంగారమే, ఆత్మ = తనయొక్క, మూర్త్యై = స్వరూపము గలిగినట్టియును, సువర్ణశ్రియై, సువర్ణ = బంగారమువంటి, శ్రియై = శోభగలిగినట్టియును, నిస్సమాయై = సమానములేని లక్ష్మికొఱకు, నమః = నమస్కారము, జగదంబ = జగత్తులకు తల్లివగునోలక్ష్మీ, జయజయ = మిక్కిలి నుత్కృష్టురాలవై యుండుము, అహం = నేను, తే = నీకు, దాసః = భక్తుఁడను, అస్మి = అగుచున్నాను, హేరమావాసకాంతే = విష్ణువునకు భార్యవగునోలక్ష్మీ, త్వమేవ = నీవే, అఖిలస్య = సమస్తమయిన, ప్రపంచస్య = ప్రపంచమునకు, మాతేతి = తల్లివని, పురాణ్యా = పూర్వకురాలును, మహత్యాపి = గొప్పదియునగు, వాణ్యా = సరస్వతిచేత, సత్యాపితం = సత్యము

చేయఁబడినది. సోహం = ఆ నేను, ఏవం = ఈప్రకారముగా, భవత్యాః = నీకు, కిశోరః = పిల్లఁడను, అస్మి = అగుచున్నాను. భృత్యః = భృత్యుఁడను, అస్మి = అగుచున్నాను, దాసః = నౌకరుడు, అస్మి = అగుచున్నాను. తస్మాత్ = ఆహేతువువలన, కృపాంగైః = దయామయమా వమువములకు, అపాంగైః = క్రేగంటిచూపులచేతను, ప్రసన్నం = భక్తుఁడనైనట్టియు, శిశుం = చిన్నవాఁడనైనట్టియు, మాంచ = నన్నయితే, అద్య = ఇప్పుడు, కించ = చూపుమా, కించ = ఇంతేగాదు, అంబ = ఓతల్లీ, త్వం = నీవు, హృద్యా = విద్యాభిః, హృద్యా = మనోహరములయినట్టియు, అనవద్యా = దోసము లేనట్టియును, ఆత్మవిద్యాభిః = పరమాత్మ విద్యలచేతను, శ్రీనివాసేనసహ = విష్ణుమూర్తితోఁ గూడ, తత్త్వం = పరమతత్త్వమనియు, పరం - ఉత్కృష్టమగు జ్యోతిరితి = తేజస్సనియు, ఉద్యోతయసే = ప్రకాశింపఁ జేయుచున్నావు. అంబ = తల్లీ, మహ్యాం = నాకొఱకు, దయమానా = అనుగ్రహించుచుమా, భక్తిం = భక్తిని, ఉత్పాదయేథాః = పుట్టించుమా, సుధారాశికన్యే = సముద్రుని కూఁతురవైనట్టియు, పద్మహస్తే = పద్మము హస్తమునందుఁ గలిగినట్టియు, మే = నా యొక్క, అంబ = తల్లివగు, రమే = ఓలక్ష్మీ, ప్రసీద ప్రసీద ప్రసీద = అనుగ్రహించు మనుగ్రహించు మనుగ్రహించుము.

చ. అగణితభక్తి నిట్లు నుతు ♦ లాతఁడొనర్పఁ గృపావిపాకముల్
దగ జగదంబ పాణికమ ♦ లంబున గ్రమ్మిన పుష్పరాల్పనా
సుగుణపయోధి పాధిత సు♦శోభనలాభ నవప్రహర్షముల్
మొగమున నుల్లసిల్లఁగొని ♦ లోనగరోచితవాటికిం జనెన్. 49

తా— అపుఁడు ఆహిమవంతుఁడు, అగణితభక్తిన్, అగణిత = లెక్కపెట్టఁబడని, భక్తిన్ = భక్తిచేతను, ఇట్లు = ఈప్రకారము, నుతులు=స్తోత్రములు, ఒనర్పన్ = చేయఁగా, కృపావిపాకముల్ = దయాపరిపాకములు, తగన్ = ఒప్పునట్లుగా, జగదంబ = జగత్తులకు తల్లియగు లక్ష్మి, పాణికమ

లంబునన్ = హస్తపద్మమునందు లేక హస్తమునందలి పద్మమునందు, క్రమిమ్మ వ్యాపించిన, ఫూవున్ = పుష్పమును, రాల్పన్ = రాలపఁగా, అనుగుణ పయోధి = యోగ్యగుణములకు సముద్రుఁడగు నా హిమవంతుఁడు, సాధి... హర్షముల్ - సాధిత=సాధింపఁబడిన, సు = సౌభాగ్యమగు, శోభన = శుభము యొక్క, లాభ=పొందుటచేతనైన, నవ = క్రొత్తవియగు, ప్రహర్షముల్ = సంతోషములు, మోదమునన్ = మోదమునందు, ఉల్లసిల్లన్ = ప్రకాశించఁగా, కోని = పుచ్చుకొని, లోన్ = లోపల, నగర = పట్టణమునకు, ఉచిత = తగిన, వాటికిన్ = ప్రదేశమునకు, చనెన్ = వెళ్ళెను.

సీత — అతఁడు = ఆజనకుఁడు, పయోధి = సముద్రుఁడగు జనకుఁడు.

సీ. రతివల్లభ సమల్ల ♦ సిత భల్ల పరిఫుల్ల
తత పల్లవ లసల్ల ♦ తాశతంబు
వర హల్లక సరిల్ల ♦ హరివేల్ల దలిమల్ల
కృత సల్లలిత వల్ల ♦ కీరవంబు
విజహల్లలన పల్ల ♦ వికతల్లజ విపల్ల
సన కృల్లలిత సల్ల ♦ పన పికంబు
ప్రసరల్లఘుమరుల్ల ♦ వ సముల్లసిత ఫుల్ల
దురు వల్లరిక మల్లి ♦ కోత్కరంబు

గీ. హస్తిహస్త నిరస్తని ♦ ప్రస్తశస్త
గోస్తనీ స్తబక స్తోమ ♦ నిస్తులంబు
నైన యుద్యానమున నమ్మ ♦ హానుభావుఁ
డొంటిగ ననుంగులఁ బాసంగి ♦ యుండు నపుడు. 50

టీ. రతి...శతంబు_ రతివల్లభ=మన్మథునియొక్క, సముల్లసిత=ప్రకాశించుచున్న, భల్ల = బల్లెములగు పువ్వులచేతను, పరిఫుల్ల=వికసించిన తత=విస్తారములగు, పల్లవ = చిగుళ్ళచేతను, లసత్=ప్రకాశించుచున్న, లత=తీగలయొక్క, శతంబు=వందలుకలదియు, వర...గమంబు, వర = శ్రేష్ఠములగు, వల్లిక=ఎత్తుగలుపలుగల, సరిత్=నదులయొక్క, లహరి=ప్రవాహములయందు, వేల్లత్=చుట్టుకొనుచున్న, అలిమల్ల=గొప్పతుమ్మెదలచేతను, కృత=చేయఁబడిన, సత్=యోగ్యమగు, లలిత=సుందరమయిన, వల్లకీరవంబు, వల్లకీ—వీణలయొక్క, రవంబు=ధ్వనులుకలదియు, విజహా...పికంబు, విజహాత్=విడిచిపెట్టిన (అనఁగా దూరమందున్న) లలన=స్త్రీలుగల, పల్లవిక తల్లజ=విటశ్రేష్ఠులయొక్క, విపత్=ఆపదలయొక్క, లసన=ఉద్రేకమును, కృత్=చేయుచున్న, లలిత=సుందరమగు, సత్=యోగ్యమగు, లపన=వాక్యములుగల, పికంబు=కోయిలలుగలదియు, ప్రసరల్ల...త్కరంబు, ప్రసరత్ = ప్రసరించుచున్న, లఘు=తేలికయగు, మరుల్లవ=చిన్నగాలులచేతను, సముల్లసిత=ప్రకాశింపజేయఁబడిన, ఫుల్లత్=వికసించుచున్న, ఉరు=గొప్పవియగు, వల్లరిక=గుత్తులుగల, మల్లిక=మల్లిపువ్వులయొక్క, ఉత్కరంబు = సమూహముగలదియు, హస్తి...నిస్తులంబు, హస్తి=ఏనుఁగులయొక్క, హస్త = తొండములచేత, నిరస్త = త్రోసివేయఁబడినవి గనుకనే, నిస్రస్త = జారిన, శస్త = ప్రశస్తములగు గోస్తనీ = ద్రాక్షపండ్లయొక్క, స్తబక = గుత్తులయొక్క, స్తోమ = సమూహము చేత, నిస్తులంబు సామ్యము లేనట్టిదియు ఐన = అయినట్టి, ఉద్యానమునన్ = ఉద్యానవనమందు, అమ్మహానుభావుఁడు = గొప్పసామర్థ్యముగల యాతఁడు ఒంటిగన్ = ఒక్కఁడుగా, అనుఁగులన్ = ఇష్టులను, పాసి = వీడి, ఉండునపుడు = ఉన్న సమయమున.

క. కన్నుల కింపై యమృతపు
వన్నెల పెంపై పొసంగు ♦ పాల్కడలి నెరా

చెన్నుల నింపై యొక్కఁ-స
మున్నత తేజంబు గగన ♦ మునఁ గనుపట్టెన్. 52

టీ. కన్నులకు = నేత్రములకు, ఇంపై = మనోహరమై, అమృతపు = అమృతము యొక్క, వన్నెల = రంగుల, పెంపై = అతిశయమై, పొసంగు = ఒప్పుచున్న, పాల్కడలి = పాలసముద్రము యొక్క, సొరా = అతిశయించిన, చెన్నుల = సొగసుచేతను, ఇంపై = మనోహరమై, ఒక్క = ఒక్కటియగు, సమున్నత = అతిశయముగున. తేజంబు = తేజస్సు, గగనమునన్ = ఆకాశమున, కనుపట్టెన్ = కాంచెను.

ఆ. పట్టి తేజ ముట్టి ♦ పడినట్లుఁ గనుపట్ట
చిత్త మద్భుతైక ♦ వృత్తి నిలువ
సందియంబుఁ జెందు ♦ సవయస్క జనులతో
నట్టి దిట్ట యిట్టు ♦ లనియె నపుడు. 53

టీ. పట్టి = ఇది కనుపట్టియను వెనుకటి పద్యాంతమున కనుగొనుము, తేజము = తేజస్సు, ఉట్టిపడినట్లుగ = ఊడిపడినట్లుగా, కనుపట్టగ = కాన్పించగా, చిత్తము, మనస్సు, అద్భుతైకవృత్తిగ = ఆశ్చర్యప్రధాన వ్యాపారమున, నిలువగ = నిలువఁగా, సందియంబుగ = సంశయంబును, చెందు = పొందుచున్న, సవయస్క = సమానవయస్సుగల, అనఁగా స్నేహితులగు) జనులతోగ = మనుష్యులతో, అట్టి దిట్ట = దిట్టరియగు సతఁడు, అపుడు = అప్పుడు, ఇట్టులనియెగ = ఈ ప్రకారముగా జెప్పెను.

ఉ. తేజమొకంటఁ గంటి మిది ♦ దివ్యతరంగిణినింగిఁబొంగుమేల్
తేజమొశారదాభ్రముల ♦ తేజమొ పెక్కుదుటెక్కుదిక్కరా
తేజమొ యాజనార్దనుని ♦ తేజము వెల్వడకల్పభూజపుం
దేజమొచూడజూడఁగజ ♦ నించుముదంబుహృదంబుజంబునన్

టీ. తేజము = తేజస్సును, ఒకంటన్ = ఒక దానిని, కంటిమి = చూచితిమి. ఇది = ఇది, దివ్యతరంగిణి = ఆకాశగంగ, నింగిన్ = ఆకాశమునందు, పొంగు = పొంగుచున్నట్టి, మేల్ = శ్రేష్ఠమగు, తేజము = తేజస్సు, శారద = శరత్కాలమందలి, అభ్రముల = మేఘముల యొక్క, తేజము = తేజస్సు, పెక్కు = విస్తారముగా, ఈదు లెక్కు = అతిశయించునట్టి, రిక్కరా = చంద్రుని యొక్క, తేజము = తేజస్సు, ఆ జనార్దనుని = ఆ విష్ణుమూర్తియొక్క, తేజము = తేజస్సు, విశే- (ఇచట విష్ణుతేజము తెల్లనిది కావునఁ దెల్లనిదయగు నారదుని తేజముతో నెట్లు సమమగునని శంకించవలదు. విష్ణువు యొక్క వర్ణము యుగభేదముచేత మారుచుండును గావున తెల్లని వర్ణమును కలదని యెఱుంగవలయును.) వెల్వడు = బయలుదేరునట్టి, కల్పభూజపుం తేజము = కల్పవృక్షముల తేజస్సు, చూడఁజూడఁగన్ = చూడఁగా జూడఁగా, హృదంబుజంబునన్ = హృదయ పద్మమునందు, ముదంబు = సంతోషము, జనించున్ = పుట్టును.

శా. ఔరా కన్నులపండువై వెలయునీ ♦ యవ్యాజదివ్యప్రభా
సారంబొక్కటె కాదు సంతతజను ♦ స్సంతాప చింతాపరీ
హారోదార ముకుందసద్గుణసుధా ♦ స్వాదంబమందంబుగా
నారూఢింపఁగ గానతానములు నిం ♦ పై వీనులం బోచెడిన్.

టీ. ఔరా = ఆశ్చర్యము. కన్నులపండువై = నేత్రముల కానందకరమై వెలయు = ఒప్పునట్టి. ఈ...సారంబు. ఈ = ఇట్టి, అవ్యాజ = కపటము లేని, దివ్య = శ్రేష్ఠమగు, ప్రభా = కాంతి, సారంబు = సారము. ఒక్కటె = ఒక్కటియె, కాదు = కాదు. సంతత...స్వాదంబు, సంతత = ఎడతెగని, జనుః = జన్మము. సంతాప, తాపముచేతనైన, చింత = విచారముయొక్క, పరిహార = పోఁగొట్టుటయందు, ఉదార = గొప్పదియగు ముకుంద = విష్ణుమూర్తియొక్క, సద్గుణ = యోగ్యగుణములనెడు, సుధా = అమృతము

యొక్క, స్యందంబు = ప్రవాహము, అమందంబుగన్ = విస్తారముగా, అరూఢిన్ = ప్రసిద్ధిగ, తగు = ఒప్పునట్టి, గానతానములు = సంగీతము యొక్క తానములును, ఇంపై = మనోహరమై, శ్రో. చెవిన్ = సోఁకును.

క. మానమ్ములు వీనులకస।
మానమ్ములు నిగమ భాస ♦ మానమ్ములు సో।
పానమ్ములు ముక్తికి హరి।
గానమ్ములు వినుఁడి దిటము ♦ గా నమ్ముఁడొగిన్. 54

టీ. వీనులకున్ = చెవులకు, మానమ్ములు = గౌరవములయినట్టివియు, అస మానమ్ములు = సమానములేనట్టివియు, నిగమ భాసమానమ్ములు, నిగమ = వేదములయందు, భాసమానమ్ములు = ప్రకాశించుచున్నట్టివియు, ముక్తికిన్ = మోక్షమునకు, సోపానములు= మెట్లయినట్టివియు, హరిగానమ్ములు = విష్ణు గానములు, దిటముగా= బాగుగా, వినుఁడు = ఆలకింపుఁడు, ఒగిన్ = క్రమము గా, నమ్ముఁడు=విశ్వసింపుఁడు.

చ. బటువుగమీరు మేరు ప్రణ ♦ వంబుగ దక్కిన యక్కరంబులొ।
క్కటి పదియు న్గరంగుపటి♦కమ్ములు వ్రేలు జపాక్షమాల వి।
స్ఫుటతర వాసుదేవమను ♦ చొప్పున నొప్పలనుప్పతిల్ల ను।
త్కటగుణశాలి నారదుఁడు♦గన్పడె నద్భుతదివ్య తేజుఁడై 55

టీ. బటువుగన్ = గుండ్రగ. మీరు - అతిశయించుచున్న, మేరు = మేరువ పూస, ప్రణవంబుగన్=ఓంకారంబుగా, తక్కినయక్కరంబులు = మిగిలిన యక్షరములు, ఒక్కటిపదియునగన్ = పదునొకండు గా, రంగు పటి కమ్ములు = కాంతిగల పటికపూసలు, వ్రేలు = వ్రేలఁబడుచున్న = జపాక్ష మాల = జపమాలిక, విస్ఫుటతర...చొప్పున, విస్ఫుటతర = మిక్కిలి స్ఫుట మగు, వాసుదేవ = విష్ణువుయొక్క, మనుచొప్పునన్ = మంత్రమువలె,

(అనఁగా ఓం నమో భగవతే వాసుదేవాయ అను మంత్రమువలె) ఒప్పులన్ = శోభిలఁజేసెను, అప్పతిల్లన్ = అతిశయించఁగా, ఉత్కటగుణశాలి = గొప్పగుణములతోఁ గూడి, నారదుఁడు = నారదముని, అద్భుతదివ్యతేజుఁడై = ఆశ్చర్యకరమగు ప్రశస్తమయిన తేజస్సుగలవాఁడై, కన్పడెన్ = కనుపించెను.

వ. ఇట్లు నిర్ణయించు సమయంబున. 56

సీ. సొగసుగాఁ దనరు ప ♦ న్నగశాయి గీతంబు,
నగశాయి గీతంబు ♦ నగడుపరుపఁ।
గరి విపంచీ తంత్రి ♦ కల రవోల్లాసంబు,
కలరవోల్లాసంబు ♦ గావించ।
బహుగు నెమ్మెయిఁ గ్రమ్ము ♦ బసుమంపు రుచికదం,
బసుమంపు రుచి కదం ♦ బములఁ బెనఁగ।
బద పదంబున నొప్పు ♦ మృదు పరాగమ్ములు,
మృదు పరాగమ్ముల ♦ మెలఁగి వెలుఁగ।

గీ. ఫాలమున నూర్ధ్వపుండ్రంబు ♦ బరిఢవిల్లఁ।
జిత్తము మురారిచింతనా ♦ యత్తముగను।
నిల్వ గాంధర్వ సర్వస్వ ♦ నిధి కళావి।
శారదుండచ్చటికివచ్చె ♦ నారదుండు. 57

టీ. సొగసుగాన్ - అందముగా, తనరు - ఒప్పుచున్న, పన్నగశాయి - విష్ణువుయొక్క, గీతంబు - గానము, నగశాయి - పర్వతమునందుండెడు గంధర్వాదులయొక్క, గీతంబున్ - గానమును, అగడుపరుపన్ - నిందయొనర్పఁగా, కర—ల్లాసంబు, కర - హస్తమందలి, విపంచీ - వీణయొక్క, తంత్రికల - తీగెలయొక్క, రవ - ధ్వనియొక్క, ఉల్లాసంబు -

ప్రకాశము, కలగ వోల్లాసంబుగ, కలగన - సొంపుగముయొక్క, ఉల్లా సంబుగ - ప్రకాశమును, గారవించన్ - గౌరవము సేయుచుఁగా, బడుగు నెమ్మెయిన్, బడుగు - చిక్కిన, నెమ్మెయిన్ - శరీరమునందు, క్రమ్మి - వ్యాపించిన, బహుసంపు - విభూతియొక్క, రుచి - కాంతి, కదంబ కుసుమ పు - కడిమి పువ్వులయొక్క రుచి - కాంతియొక్క, కదంబములన్ - సమూహములను, పెనఁగన్ - పెనఁగులాడఁగా, పదపదంబునన్ - ప్రతి పదమందు, ఒప్పు - ఒప్పుచున్న, వ్రాల్ - వట్టియొక్క, ఉపరాగమ్ములు - ఆవరణలు, మృదుపరాగమ్ములన్, మృదు - మృదువులగు, పరాగమ్ములన్ - ధూళులను, మెలఁగి — కలిసి, వెలుఁగన్ — ప్రకాశించుచుఁగా, ఫాల మునన్ = నొసటియందు, ఊర్ధ్వపుండ్రము = నిలువుబొట్టు, పరిఢ విల్లన్ = అతిశయించుఁగా, చిత్తము = మనస్సు, మురారిచింతన=విష్ణు చింతను, ఆయత్తముగను=అధీనమగునట్లుగా, నిల్వ=నిలువఁగా, గాంధర్వ... గానవిద్యయనెడు, సర్వస్వ=సర్వధనమునను, నిధి=స్థానమగు, కళావిశార దుండు- కళా = శాస్త్రములయందు, విశారదుండు = నేర్పరియగు, నార దుండు=నారదుఁడు, అచ్చటికిన్=అస్థలమునకు, వచ్చెన్ = వచ్చెను.

క. అచ్చపు తెలివిం దగు మహి
భృచ్చూడామణి యతఁడు ♦ ఋషివల్లభునిం
దచ్చన నెదుర్కొని వడిఁ
దచ్చరణాబ్జముల కెరఁగి ♦ దత్తాదరుఁడై. 58

పా— అచ్చపు తెలివిన్ = నిర్మలమగు జ్ఞానముచేత, తగు = ఒప్పుచున్న, అతఁడు = ఆ, మహీభృచ్చూడామణి - పర్వతశ్రేష్ఠుఁడగు, హిమవంతుఁడు మునివల్లభునిన్ - మునిశ్రేష్ఠుఁడగు నారదుని తెచ్చెన్ - శీఘ్రముగా, ఎదుర్కొని - ఎదురైనవాఁడై, వడిన్ - త్వరగా, తచ్చరణాబ్జము

లకున్ - ఆనారదుని పాదపద్మములకు, ఎరఁగి - నమస్కరించి, దత్తాద రుఁడై - ఇయ్యఁబడిన యాదరముగలవాఁడై.

సి. మహీభృచ్చూడామణి - రాజశ్రేష్ఠుఁడగు జనకుఁడు.

క. ధరణీభృత్పతి సుజనా
చరణీయస్ఫూర్తి బాద్య ♦ జల మొసఁగెను ద
చ్చరణములకుఁ బావన సం
చరణములకు సురకృతోప ♦ చరణమ్ములకున్. 59

టీ. ధరణీభృత్పతి - పర్వత శ్రేష్ఠుఁడగు, హిమవంతుఁడు, పావన సంచరణములకున్, పావన - పవిత్రమగు, సంచరణములకున్ - సంచారములు కలిగినట్టియు, సుర ... లకున్, సుర - దేవతలచేతను, కృత - చేయఁబడిన, ఉప చరణమ్ములకున్ - ఉపచారములుగల, తచ్చరణములకున్ - తత్ - ఆ నారదుని యొక్క, చరణములకున్ - పాదములకు, సుజనా ... స్ఫూర్తిన్, సుజన - సౌభాగ్యజనులకు, ఆచరణీయ - చేయఁదగిన, స్ఫూర్తిన్ - స్ఫురణముచేత, పాద్య జలము - కాళ్ళకొరకైన యుదకము, ఒసంగును - ఇచ్చెను.

సి— ధరణీభృత్పతి - జనకుఁడు.

క. అర్ఘ్యుఁడ కతనికి సుమనో
దీర్ఘ్యాంబులతో నతండు ♦ దృఢ వినయ మనో
దైర్ఘ్యంబున విధి విహితం
బర్ఘ్యంబు నుపార్ఘ్యమిచ్చి ♦ యర్చ యొనర్చెన్. 60

టీ. అతండు - అతఁడు, అర్ఘ్యునకున్ - పూజించఁదగిన, అతనికిన్ - ఆ నారదమునకు, సుమనో ... లతోన్, సుమనోదీర్ఘ - గంగయుందలి, అంబుల తోన్ - ఉదకములతోను, దృఢ ... బునన్, దృఢ - దృఢమగు, వినయ - విన

యములగల, మనః = మనస్సుయొక్క, పాద్యంబునన్ = పాద్యముచేత, విధి విహితంబు = శాస్త్రము చేత చేయఁబడినదియగు, అర్ఘ్యంబును = పూజా విధానమును, ఉపార్ఘ్యము = పయిపూజయు, ఇచ్చి, అర్చయొనర్చెన్ = పూజించెను.

క. నానా విధ సూనాదుల
తో నాతఁ డొనర్చు నర్చ ♦ తుష్టి ఘటింపం
గా నాతత మానాన్వితుఁ
డా నారదుఁ డనియె నచట ♦ నాసీనుండై. 61

టీ. నానా...లతోన్, నానావిధ=అనేక విధములగు, సూనాదులతో-పువ్వులు మొదలగువానితో, ఆతఁడు=అతఁడు, ఒనర్చు=చేయునట్టి, అర్చ=పూజ, తుష్టిన్ = సంతోషమును, ఘటింపఁగాన్ =కూర్పఁగా, ఆతత మానాన్వితుఁడు, ఆతత-విస్తారమగు, మాన = గౌరవముతో, అన్వితుఁడు-కూడుకొనినవాఁడగు, ఆ నారదుఁడు = ఆ నారదముని, అచటన్ = అక్కడ, ఆసీనుండై = కూర్చుండినవాఁడయి, అనియెన్ = చెప్పెను.

సీ. ఎరపట్టు తెర బిట్టు ♦ నొరపట్టు చిరు చట్టు
పల జక్కి దొర నెక్కి ♦ ప్రబలువాఁడు।
అల కుందముల బృంద ♦ ముల యందములనం ద,
నరు క్రొవ్విగల నవ్వు ♦ బరగువాఁడు।
పెను మచ్చికను హెచ్చి ♦ తను మెచ్చికొను లచ్చి,
కొర వుచ్చి యెదమించు ♦ గురుతువాఁడు।
అల నీలముల జాల ♦ ముల లీలల నిరాళ।
మై రంగలను నంగ ♦ మమరు వాఁడు।

గీ. సకల చిద చిచ్ఛరీరుండు ♦ సర్వగతుఁడు ।
జగముల సృజింపఁ బాలింప ♦ సంహరింపఁ ।
దగు పటిమగల్గు జాళువా ♦ జగము నేలు
మేలుదొర నిన్నుఁ గరుణతో ♦ నేలుఁగాత. 62

టీ. ఎరపట్టు-ఎరపట్టుయొక్క, తెర - జవనికయొక్క, బిట్టుల్ - అతిశయమును, ఒరపట్టు - ఆక్రమించునట్టి, చిరు - చిన్నవియగు, చెట్టుపల - రెక్కలుగల, జక్కిదొరన్ - మేలిగుఱ్ఱమును, ఎక్కి - అధిష్ఠించి, ప్రబలువాఁడు - అతిశయించునట్టివాఁడు, అలరుందముల - ప్రసిద్ధములైన మల్లెపువ్వుల యొక్క, బృందముల - సమూహముల యొక్క, అందములన్ - శోభలోయనట్లు, తనరు - ఒప్పుచున్న, క్రొవ్విగల - క్రొత్తవిలాసములుగల, నవ్వు - హాసము, పరగువాఁడు - ఒప్పునట్టివాఁడు, పెనువచ్చికను-మిక్కిలి స్నేహముచేతను, హెచ్చి = అతిశయించి, తనున్ - తన్ను, మెచ్చుకొను - స్తోత్రముఁజేయునట్టి, లచ్చి-లక్ష్మి, కౌఁగ-లోఁటును, పుచ్చి-పోఁగొట్టి, ఎదన్-హృదయమందు మించు అతిశయించునట్టి గురుతువాఁడు - చిహ్నముగలవాఁడు, అలనీలముల = ప్రసిద్ధములగు నీలములయొక్క, జాలముల = సమూహముల యొక్క, లీలల్ = విలాసములచేత, నిరాళమై = నిశ్శంకమై, రంగలరు = ప్రకాశించుచున్న, అంగము = శరీరము, అమరువాఁడు - ఒప్పుచున్నవాఁడు సకల...శరీరుండు, సకల - సమస్తములగు, చిత్ - జ్ఞానము గల జంతువుల యొక్కయు, అచిత్ - జ్ఞానములేని జంతువులయొక్కయు, శరీరుండు - శరీరము కలవాఁడు, సర్వగతుఁడు - సమస్తమును బొందినవాఁడు, జగములన్ లోకములను, సృజింపన్ - నిర్మించుటకును, పాలింపన్-ఏలుటకును, సంహరింపన్ - మాపుటకును, తగు - తగిన, పటిమ - సామర్థ్యము, కలుగు - కలుగునట్టి, జాళువా గజమున్ - బంగారపుభూమిని, (అనఁగా వైకుంఠమును) ఏలు - పరిపాలించునట్టి, మేలుదొర - గొప్పయధికారి, నిన్నున్ -

నిన్న, కరుణతోన్ - దయతో, ఏలుగాత - రక్షించుఁగాక.

శా. భూమీభృత్కుల చంద్ర సారసవనాభోగంబులన్ సద్విజ
స్తోమం బెల్లెడ నుల్లసిల్లఁ దగు నీ శుద్ధాశయ ప్రాభవం
బామోదించు నెమించు నే విభవముల్ హర్షోన్నతిం గాంచు నే
సామస్త్యంబున సామజంబులు హరుల్ సౌఖ్యావహోద్యానముల్. 63

పా-భూమీభృత్కులచంద్ర, హిమవంతుఁడా సారసవనాభోగంబులన్, సారస-పద్మముల యొక్క, వన - వనముల యొక్క, ఆభోగంబులన్ - అతిశయములయందు, సద్విజస్తోమంబు, సత్ - సౌఖ్యములగు, ద్విజ-హంసాదిపక్షులయొక్క, స్తోమంబు సమూహము, ఎల్లెడన్ - అన్నిచోటుల, ఉల్లసిల్లన్ ప్రకాశించఁగా, తగు - ఒప్పుచున్న - నీ - నీసంబంధమైన, శుద్ధా...వంబు, శుద్ధ - పంశుద్ధములగు, ఆశయ-స్థానముల యొక్క - ప్రాభవంబు-అతిశయము, ఆమోదించునె - పరిమళించునుగదా, విభవముల్. ని - పక్షుల యొక్క, భవముల్ - పుట్టుకలు, మించునే - అతిశయించునా, సామజంబులు - ఏనుఁగులును, హరుల్ - సింహములు, సౌఖ్యావహోద్యానముల్, సౌఖ్య - సౌఖ్యమును, ఆవహ-కలిగించెడు, ఉద్యానముల్-ఉద్యానవనములును, సామస్త్యంబునన్ - సమస్తముచేత, హర్షోన్నతిన్ - సంతోషాతిశయమును, కాంచునే - పొందునా.

సీత — భూమీభృత్కులచంద్ర-రాజశ్రేష్ఠుఁడైన జనకుఁడా, సారసవనాభోగంబులన్, సార-శ్రేష్ఠములగు, సవన- యజ్ఞములయొక్క, ఆభోగంబులన్-అతిశయములచేత, సద్విజస్తోమంబు - శ్రేష్ఠులైన బ్రాహ్మణులయొక్క సముదాయము, ఎల్లెడన్, ఉల్లసిల్లన్-తగు, నీ...వంబు, నీ-నీయొక్క, శుద్ధ-పరిశుద్ధమగు, ఆశయ-అభిప్రాయముయొక్క, ప్రాభవము-అతిశయము, ఆమోదించునె-సంతోషించునా, విభవముల్-ఐశ్వర్యములు, సామజంబుల్ -

పేరుఁగుచుండు, తాదుల్ - ఘట్టియుండు, సౌభాగ్య... దానముల్, సౌభాగ్యవహ-సౌభాగ్యవహములగు, ఉత్ - ఉన్నతములగు, దానముల్ - వాహనములు. శేషము సుగమము.

చ. సరస తరుల్ భవద్రచిత ♦ సంతతి జీవన లబ్ధ వృద్ధులై
పరగుచుఁ బావనానుగతి ♦ వ్యాప్తసమాత్మరజాబు దరిపోఁ
నిరుపమ పర్వ సత్త్వగతి ♦ నిర్మల వృత్తి వహింపఁ బొప్పు నీ
ధర నుపపన్నగోరు సమ ♦ దావల యానల సత్త్వ మొప్పునే.

వా- సరసతరుల్ - దట్టములగు వృక్షములు, భవ...వృద్ధులై, భవత్ - నీచేత, రచిత - చేయఁబడిన, సంతతి - ఎడతెగని, జీవన - ఉదకముచేత, లబ్ధ - పొందఁబడిన, వృద్ధులై - వృద్ధికలవియయి, పరగుచున్ - ఒప్పుచును, పావనానుగతిన్, పావన - వాయుసంబంధమగు, అనుగతిన్ - సాపర్క్యముచేత, పర్వ్యాప్త-వ్యాపించిన ఆత్మ - తనసంబంధమగు రజంబు - పరాగము, తిరిపోన్ నిశ్శేషముగా పోవఁగా, నిరు...గతిన్, నిరుపమ - సామ్యములేని. పర్వ - కనుపుల సత్త్వ - బలము యొక్క గతిన్ - పొందికచేతను, నిర్మలవృత్తిన్-నిర్మలమగు వ్యాపారమును. వహింపన్ - పూనఁగా, ఒప్పు - ఒప్పునట్టి, నీ ధరన్-నీభూమియందు, ఉప...సత్త్వము, ఉపపన్నగ-పాములయొక్క సమీపమందలి, ఉరు=గొప్పదియగు, సమ-సమానమగు, దావ - అడవియందలి, లయ-లీనతగల, అనల అగ్నులయొక్క, సత్త్వము-ఉనికి * (అనఁగా లక్షణచే పాములతోఁగూడిన యరణ్యమందు, నగ్నులబాధ యణఁగిపోవుటయను నర్థము క్లిష్టముగా సంపాదింప వలయును.) ఒప్పునే - తగియుండునా?

* ఈ పాఠము పుస్తకాంతరములయందు విమర్శింపవలయును.

సీత — సరసతరుల్ - మిక్కిలి సరసులగువారు, భవ...వృద్ధులై, భవత్ -నీచేత, రచిత-చేయఁబడిన, సంతతి-ఎడతెగని, జీవన-వృత్తులచేతను, లబ్ధ-పొందఁబడిన, వృద్ధులై=వృద్ధిగలవారై, పావనానుగతిన్, పావన-పవిత్రు

లగువారియొక్క, అనుగతిన్ - అనుసరించుటచేత, ఆత్మగజంబు - అంతఃకరణ యందలి రజోగుణము, నిరు...గతిన్, నిరుపమ - ఉపమానములేని, పక్వ - పండువులయొక్క, సత్వ - ఉనికియొక్క, గతిన్ - రీతిచేత, ఉపపన్న - ...సత్వము, ఉపపత్ - ఉపపత్తితోఁ గూడిన, నగ - చెట్లయొక్కయు, (ఇదిమధ్యమపదలోపి సమాసము) ఉరు = గొప్పదియగు, సను దావల = ఏనుఁగులతోఁ గూడిన, గూన = వాహనముయొక్క, లసత్వము = ప్రకాశించుట. ఒప్పునే = తగియుండునా! అనగా తోటలు, ఏనుఁగులు, వాహనములు బాగుగనున్నవి గదా అని యర్థము. ఇది తక్కిన రాజ్యాంగాదుల క్షేమమున కుపలక్షణము.

క. అనవిని వినయము నయమునుం।

పెనఁగొన నిటులనియె భూమి ♦ భృత్పతి కమలా।

సన లలనా కరనళినాం।

కన కనక శుకానులాప ♦ ఘనతర ఫణితిన్. 65.

టీ. అనన్ = అనఁగా, భూమిభృత్పతి - భూధరశ్రేష్ఠుఁడు. విని - విని, వినయమున్ - నమ్రతయు, నయమున్ - నీతియు, పెనగొనన్ - పెనవేసికొనఁగా, కమలా...ఫణితిన్, కమలాసన - బ్రహ్మయొక్క, లలనా - స్త్రీయగు సరస్వతియొక్క, కరనళిన - హస్తపద్మమునకు, అంకన - అలంకారమగు, కనక - బంగారు వికారమగు, శుక - చిలుకయొక్క, అనులాప వాక్యములయొక్క, ఘనతర - మిక్కిలి గొప్పదియగు, ఫణితిన్ - రీతిచేతను, ఇటులు - ఈ ప్రకారము, అనియెన్ - చెప్పెను.

శా. స్వామీ మీరలపారచారుకరుణా ♦ సారంబునన్ మామకా।

రామక్షోణిఁ బదాబ్జముద్రికలొనఁ ♦ ర్పన్ నేఁడుగా సంపదల్।

సామస్త్యంబున మాకుఁ జేకురును దోషంబుల్ కథాశేషముల్

గా మాసెన్ వెలసెన్ మహాసరసులన్ ♦ గాంభీర్యసంభారముల్

టీ. స్వామీ - ఓ దేవరా, మీరలు - మీరు, అపా...బునన్, అపార - హద్దులేని, చారు - సుందరమగు, కరుణా - దయయొక్క, సారంబునన్ - సారముచేత, మామ...క్షోణిన్. మామక - నాసంబంధమగు, ఆరామ = ఉద్యానవనము యొక్క, క్షోణిన్ - భూమియందు, పద్మాబ్జ ముద్రికలు, పద్మాబ్జ - పాదపద్మములయొక్క, ముద్రికలు - ముద్రణలు, ఒనర్పన్ - చేయఁగా, నేడుగా - ఈరోజు నగదా, సంపదల్ - ఐశ్వర్యములు, సామస్త్యంబునన్ - సమస్తముచేత, మాకున్ - మాకు, చేకురును - లభించును, దోషంబుల్ - పాపములు, కథాశేషముల్ గాన్ = కథలే మిగులుకలుగునట్లుగా, మాసెన్ - నశించెను. మహాసరసులన్ - గొప్పసరసులయందు, గాంభీర్య సంభారముల్ - గాంభీర్యాతిశయములు. వెలసెన్ - ఒప్పెను.

క. సుమనస్సముదయ మెల్లను ।
భ్రమరహిత మహాసవాను ♦ భవ విభవముచే ।
నమరుచు ఫలమీఁదొడఁగెను ।
గమలాప్త సమాన నీదు ♦ గరుణ పొసంగన్. 67

పా—కమలాప్తసమాన, సూర్యునితో సమానుఁడవగునో నారదుఁడా నీదు = నీసంబంధమగు, కరుణ - దయ, పొసంగన్ - అనుకూలించుటచేత. సుమనస్సముదయమెల్లను, సుమనః - పుష్పములయొక్క, సముదయమెల్లన్ సముదాయమంతయు, భ్రమ.....విభవముచేన్, భ్రమర - తుమ్మెదలకు, హిత - ఇష్టమగు, మహత్ - గొప్పదియగు, ఆసవ - మకరందముయొక్క, అనుభవ - పొందుటయొక్క, విభవముచేన్ - విభవముచేత. అమరుచున్ - ఒప్పుచు, ఫలము - పండ్లజాలిని, ఈఁదొడఁగెను - ఇయ్యనారంభించెను.

సీత—సుమనస్సముదయ మెల్లను - దేవతా సముదాయమంతయు, భ్రమ విభవముచేన్, భ్రమ - భ్రాంతితోటి, రహిత - శూన్యమగు, మహత్

గొప్పవి యగు, సవ - యజ్ఞములయొక్క, అనుభవ - అనుభవించుటయొక్క, విభవముచేఁ - వైభవముచేత, అనుపము ఒప్పము, ఫలము - కోరికను, శేషము సమానము.

చ. సలలితతేజ మీకొసఁగు ♦ సత్కృతి సత్కృతి మీకుఁ బాద్యమై!
చెలఁగిన జీవనం బదియ ♦ జీవన మాదరమోద రమ్య శీ।
తల భవదీయదృష్ట్యమృతధారలయోగము యోగ మెన్నిటన్
దలఁపయి మీపదాబ్జముల ♦ ధారణ ధారణ సూరికోటికిన్.

టీ. ఈ పద్యమునందు సత్కృతి సత్కృతి, జీవనము జీవనము, యోగము యోగము, ధారణ ధారణయను శబ్దార్థములకుఁ బౌనరుక్త్యము తాత్పర్యమునకు భేదమును లక్షణముగల లాటానుప్రాసము నుంచుటయే గాక రెండవ శబ్దమునకు నర్థభేదముంగూడ స్ఫురించునటుల కవి రచియించి యున్నాఁడు. ఎట్లనిన, సలలితతేజ, సలలిత - విలాసముతోఁ గూడిన, తేజ - తేజముగల రౌగానాగదా సూరికోటికిఁ - విద్వత్సముదాయమునకు, మీకొసఁగు - మీకిచ్చునట్టి, సత్కృతి - సత్కారము, సత్కృతి - సత్ - యోగ్యమగు, కృతి - కావ్యము, మీకుఁబాద్యమై - మీకుఁబాదార్హమై, చెలఁగిన - ఒప్పిన, జీవనంబు - ఉదకము, అదియు - అదే, జీవనము - ప్రాణము, ఆదర...యోగము, ఆదర - ఆదరముచేతను, మోద - సంతోషముచేతను, రమ్య - సుందరమును, శీతల - చల్లనిదియునగు, భవదీయ - నీసంబంధమగు, దృష్టి - చూపనెడు, అమృతధారల- అమృతవర్షములయొక్క, యోగము- సంబంధము, యోగము - ఉచ్ఛ్రాయదశ, ఎన్నిటఁ-ఎన్నివిధములచేతనైన, తలపయిఁ - శిరస్సుమీద, మీపదాబ్జముల - మీపాదపద్మములయొక్క, ధారణ - ధరించుట, ధారణ - అష్టాంగయోగములలో నొకటి.

క. భాగవత తిలక మీయను
రాగము మావంటి కర్మ ♦ రక్తాత్ములపై

నేగతి ఫలియించెనొకో
భాగీరథి పిచ్చుగుంటి ♦ పయిఁబడు పగిదిన్. 69.

టీ. భాగవత, తిలక - భాగవతులలో శ్రేష్ఠుఁడా, మీ, యనురాగము - మీ ప్రేమ, మావంటి - మాబోటి కర్మ, రక్త, ఆత్ములపైన్ - కర్మలయందు ఆసక్తిగలవారిపై, ఎగతి - ఏవిధముగా, ఫలియించెనొకో - ప్రసన్నమయ్యెనోగదా, భాగీరథి - గంగ, పిచ్చుగుంటిపయిన్ బడు - గంగానది, తన కడకు రాలేని పిచ్చుగుంటివాని కడకేవచ్చిన పగిదిన్ - రీతిగా.

క. వానిది భాగ్యము యోగ్యత
వానిది, వానిది సుజన్మ ♦ వైభవ మిల నె
వ్వానికి మీపదపంకజ
పానీయము గ్రోలఁగల్గు ♦ భావజ్ఞ నిధీ. 70

టీ. భావజ్ఞ నిధీ - ఓ నారదమునీంద్రా! ఇలన్ - భూమిలో, ఎవ్వానికి - ఎవనికి, మీపద పంకజ పానీయము - మీయొక్క, పాదపద్మములు కడిగిన జలము, గ్రోలన్ - త్రాగుటకు, కల్గున్ - లభించునో వానిది, భాగ్యము యోగ్యత సుజన్మ వైభవము - మంచిజన్మయొక్క విభవము.

క. ఎచ్చటికిఁ బోవుచును మీ
రిచ్చటికే తెంచి పూర్వ ♦ కృత సుకృతమ్ముల్
తచ్చన ఫలింపఁజేసితి
రచ్చెరువుగఁ దెల్పవే ద ♦ యారస జలధీ. 71.

టీ. దయారసజలధీ-కరుణాసముద్రుఁడవగు నో నారదా, ఎచ్చటికిఁ బోవుచు-ఏప్రాంతమునకుఁబోవుచు. మీరిచ్చటికే తెంచి - మాగృహమునకు వచ్చి, పూర్వకృతసుకృతమ్ముల్-పూర్వజన్మమున మే మొనర్చిన పుణ్యకర్మము

లను, తచ్చన-శీఘ్రముగా, ఫలింపన్ జేసితిరి-సంపాదములుగా నొనర్చినారు గదా, అచ్చెరువుగ-ఆశ్చర్యము గదా, తెల్పవే-అనుగ్రహింపుమా.

చ. అనవుఁడుమౌనిబల్కె విను♦మాయను మానము లేక లోకరం
జన జనకా పురందరుని ♦ సన్నిధికిం జనియుంటి నచ్చటం
గనదచిరత్న రత్న పరి♦కర్మిత నిర్మలిత ప్రభన్ సభన్
దనరు సుధాశనేంద్రులను♦దట్టితి ముప్పది మూఁడుకోటులన్

తా— అనవుడున్ - అనఁగా, మౌని - నారదుఁడు పల్కెన్ - చెప్పెను, లోక... జనకా, లోకరంజన - ప్రజారంజనమును, జనకా, పుట్టించెడు వోహిమవంతుఁడా, అనుమానములేక - సంశయములేకుండ, వినుమా - ఆకర్ణించుమా, పురందరు సన్నిధికిన్ - ఇంద్రునిదగ్గఱకు, చని - వెళ్ళి, ఉంటిన్ - ఉంటిని, అచ్చటన్ - అక్కడ, కనద...ప్రభన్, కనత్ - ప్రకాశించుచున్న, అచిరత్న - నూత్నములగు, రత్న - రత్నములచేతను, పరికర్మిత - అలంకరించఁబడిన, నిర్మలిత - నిర్మలమై చేయఁబడిన, ప్రభన్ - కాంతిగల, సభన్ - సభయందు, తనరు - ఒప్పుచున్న, ముప్పదిమూఁడు కోటులన్ - ముప్పదిమూడుకోట్ల సంఖ్యగల, సుధాశనేంద్రులను - దేవతాశ్రేష్ఠులను, తట్టితిన్ - సమీపించితిని.

సీత— లోకరంజన - లోకమును రంజింపజేయువాఁడా, జనకా - జనకమహారాజా.

చ. వసుమతిలోనయజ్ఞకృతి ♦ వర్తిలఁబూర్వము మీరలందఱా
రసితన శేమతం గొనఁగ ♦ రాజిలి రావణుఁ డంత దక్షుఁడుం
బ్రసభ మునీశపూజ గరి ♦ షం దనరింప నిజప్రియార్వాణాం
బెసఁగమిఁ సూనవృత్తియగు ♦ నేసతిపేద్వడె జీవనంబునన్.

ఈపద్యము రెండర్థములయందు బృహస్పతి దేవతలకుఁ జెప్పువాక్యము.

తా. వసుమతిలోనన్ - భూమిలోపలను, పూర్వము - పూర్వమందు

యజ్ఞకృతిఁ - యజ్ఞముయొక్క, చేయుడమును, వర్తిలఁ - ప్రవర్తించఁగా మీరలందరు - మీరందఱును, అరసితఁ - ఆ - ఆ యజ్ఞ సంబంధమయిన, రసితఁ - రసము కలుగుటను, అశేషతఁ - శేషము లేకపోవుటచేత. కొనగఁ - పుచ్చుకొనఁగా రాజిల్లి - ప్రకాశించి, గాఢముగను, గాంభీర్యముచే - పెద్దధ్వనితో మాటాడునట్టి, దక్షుఁడు - దక్షప్రజాపతి, అంత - అంతట, ప్రసభముఁ-బలాత్కారముగా, ఈశపూజ - ఈశ - గొప్పవారియొక్క, పూజ - పూజ, గరిమఁ - గొప్పతనముచేత, తనరింపఁ - చేయుఁగా, నిజ, ...ణంబు, నిజ - తనసంబంధియగు, ప్రియ - ప్రియుఁడైన శివుని యొక్క, అర్హణంబు - పూజను, ఎసగమిఁ - చేయకపోవుటచేత, మానవృత్తియగు, మాన - మిక్కిలి తప్పురయగు, వృత్తియగు - వ్యాపారముగల. ఏసతి - - ఏసతీదేవి, జీవనంబునఁ - ప్రాణముతోడ, వీడ్వడెఁ - వీడెనో !

విశే — ఇచట విచారించఁగా రసశబ్దముపై ఇని ప్రత్యయమున కపవాదముగా 'రసాదిభ్యశ్చ' అను సూత్రముచే మతుప్ విధించఁబడినది, కావున ఇని ప్రత్యయమువచ్చుట న్యాయముకాదు. అయినను శ్లేషస్థలమగుటచేఁ గష్టకౢప్తిచే సంపాదించి యీశబ్దము నిట్లుఁ బ్రయోగించినట్లు దోఁచుచున్నది. మతిమయు బుద్ధిమంతులు విచారింతురు గాక !

సీత — వసుమతిలోఁ - భూమిలో, నయజ్ఞకృతిఁ నయజ్ఞ - నీతి తెలిసినవారియొక్క, కృతిన్ - వ్యాపారముచేత, వర్తిలఁ, పూర్వము, మీరలాదరు అరసి - చూచి, తనశేషతన్ - తనప్రాశస్త్యము, కొనఁగఁ రాజిల్లి, దక్షుఁడు - సమర్థుఁడగు, రావణుఁడు - రావణనామకుఁడు, దీనికి వీడ్వడెఁ అను క్రియతో సంబంధము, అంతఁ - అంతట, ప్రసభ మునీశపూజ, ప్రసభ - బలాత్కారముగా, మునీశ - మునీశ్వరుని యొక్క, పూజ పూజ, గరిమఁ, తనరింపఁ, నిజప్రియార్హణంబు, నిజ - తనసంబంధమగు ప్రియ - ఇష్టమగు, అర్హణంబు - పూజను, ఎసఁగమిఁ - చేయకపోవుటచేత, [అనఁగా వేదవతి రావణుని మునుము సూకాచేఁ బూజింపని యతని

కిష్టమగు మనోరథము దీర్చుచుండుటచేతనని యర్థము.] నూనత్పత్రియగు. వధ వ్యాపారము గల (అనఁగాఁ దన్నుఁ గుఱించి ఘటించిన) వినతిన్ - యేప త్రితను, జీవనంబునన్ - ఉదకమునందు నీడ్వడెన్ - పడెనో, వైపరీత్యము తో నన్వయము.

క. భాసిలు నీ సర్వంసహా
నాసతి యామేన గర్భ ♦ మందున గురుఁడు
ల్లాస వికాసంబున నా
వాసవునకుఁ దెలుప వింటి ♦ నర సుగుణనిధీ. 74.

టీక. అర్థము — పూర్వ — ఆ సతి - ఆసతీదేవి, యీసర్వంసహన్ యీభూమియందు, ఆ మేనగర్భమందు - ఆ మేనకాదేవి గర్భమందు (ఇట తెలుగు షష్ఠీసమాసము) భాసిలున్ ప్రకాశించును. అని, గురుఁడు - బృహస్పతి, ఉల్లాసవికాసంబునన్ - ఉత్సాహము చేతనైన, ముఖప్రసన్నతచేత ఆ వాసవునకున్ - ఆయింద్రునకు, తెలుపన్ - చెప్పఁగా, వరసుగుణనిధీ - శ్రేష్ఠములగు మంచిగుణములకు స్థానమైన ఓహిమవంతుఁడా, వింటిన్ వింటిని.

రెండ — ఆసతి - ఆస్త్రీ, ఆమేనన్ - ఆశరీరముతో, సర్వంసహన్ - భూమియందు, గర్భమందున్ - లోనిభాగమందు, భాసిలున్ - ప్రకాశించును. శేషము సమానము.

గీ. కాన న మాన నీపుత్త్రి ♦ యౌను నిజంబు
సర్వమంగళ జగదేక ♦ జననియైన
యట్టిసతి నీదు పట్టియై ♦ పుట్టినంత
సకల సౌభాగ్యములు నీకు ♦ సంఘటిల్లు. 75.

టీక. పా. కావన్ - కనుక, అచాన - ఆ స్త్రీ నీపుత్రియౌన్ - నీ కొమార్తె యగును. నిజంబు - సత్యము, జగదేక జననియైన - జగత్తులకు ఒక్కతె యగు తల్లియయిన అట్టిపతివ్రతయైన - సర్వమంగళ - పార్వతీదేవి నీదుపట్టియై - నీకొమార్తెయయి, పుట్టినంతనె - పుట్టగానే, సకలసౌభాగ్యములు - అన్ని యదృష్టములు, నీకు సంఘటిల్లును - నీకు కలుగును.

సీతా—సర్వమంగళ = సమస్తశుభములు గల, జగదేకజననియైనట్టి = జగత్తులకు తల్లియైన ఆ పతివ్రత, శేషము సమానము.

సీ. సర్వ సర్వంసహా ♦ సర్వస్వ నిర్వాహ
ధూర్వహుం డేమింట ♦ మౌర్వి యయ్యె
నంభోధిరా డ్రత్న ♦ డింభ సంభృత హార
హారి యేమింట ల ♦ కోరియయ్యె
బృందారకానంద ♦ మందిరంబగు కాంచ
నాద్రి యేమింట సా ♦ చాంశ మయ్యె
నంబరై కాలంబ ♦ మై యాడు మూఁడు పు
రమ్ము లేమింట శ ♦ రవ్యమయ్యె
గీ. నహారహాము సర్వాణీయమై ♦ యజగవాఖ్య
నలరు నావిల్లు చేపట్టి ♦ నట్టి దిట్ట
కసమ సౌభాగ్యములు మీర ♦ నొసఁగు మట్టి
కన్యక ననన్య సామాన్య ♦ మాన్య మతిని. 76

టీ. పా—సర్వ...ధూర్వహుండు, సర్వ = సమస్తమైన, సర్వంసహా = భూమి యొక్క, సర్వస్వ = సమస్త ధరణి యొక్కయు ననగా సమస్తభార

ములతో గూడిన భూమి యొక్క యని యర్థము, నిర్వాహే = నిర్వహించుట యందు, భూర్వహుండు = భారమును వహించిన శేషుఁడు, ఏవింటన్ = ఏధనస్సునందు, హార్యయయ్యెన్ = అల్లెత్రాడాయెనో, అంభోధి...హరి, అంభోధిరాట్ = క్షీరసముద్రము యొక్క, రత్నడింభ = పిల్లవాని వంటి రత్నముచేతను (కౌస్తుభమణిచేత ననుట) సంభృత = కూర్చఁబడిన, హార హారముచేత, హరి = మనోహరుఁడగు విష్ణువు, ఏవింటన్ = ఏ ధనస్సు నందు, లకోరియయ్యెన్ = బాణమయ్యెనో, బృందార...మందిరంబు, బృందారక = దేవతలయొక్క, అమంద-గొప్పదియగు, మందిరంబు-గృహము అగు - అయినట్టి, కాంచనాద్రి - మేరుపర్వతము, ఏవింటన్ - ఏధనస్సు నందు, హరాంశమయ్యెన్ - ముఖ్య భాగమయ్యెనో. అనగా వింటిబద్దయైన దనుట, అంబరైకాలంబము, అంబర - ఆకాశమే, ఏక - ముఖ్యమైన, అలంబ ము - ఆధారము గలది, అయి, ఆడు - తిరుగుచుండు - మూఁడుపురమ్ములు త్రిపురములు, ఏవింటన్ - ఏధనస్సునందు. శరవ్యమయ్యెన్ - గురియయ్యెనో అహరహమున్ - ప్రతిదినమును, అర్హణీయమై - పూజించఁదగినదియై, అజగ వాఖ్య అజగవమను పేరుచేతను, అలరు - ఒప్పుచున్న, అవిల్లు - అధనస్సును చేపట్టినట్టి దిట్టకున్ - చేతబూనిన శివునికి, అనన్య...మతిని అనన్యసామాన్య ఇతరులకు సాధారణముగాని, మతిని - బుద్ధిచేతను, అట్టికన్యకన్ - అట్టి కొమార్తెను, అసమసౌభాగ్యములు - సమానములేని యదృష్టములు, మీఱన్ అతిశయించునట్టుగా, ఒసఁగుము - ఇమ్ము.

సీత—చేపట్టినట్టిదిట్టకు, చేతబూనిన బలవంతునకు, అనగా ఎక్కుబెట్టిన వానికి, శ్రీరామునకు శేషము సమానము.

క. ధారాళ సుధారాశి సు
ధారా లసమాన సూక్తి • తతుల మునీంద్రుం
డీరీతి దెల్పి తద్రచి
తారాధన తృప్తుఁడై ర • యంబున జనియెన్. 77

టీ. మునీంద్రుఁడు - మునిశ్రేష్ఠుఁడగు నారదుఁడు, ధారా...తతులన్, ధారాళ - ధారారూపమగు, సుధారాశి - అమృతసముద్రమందలి సౌ - సౌభాగ్యమగు, ధారా - ప్రవాహములవలె, లసమాన - ప్రకాశించుచున్న, సూక్తి - మంచిమాటల యొక్క, తతులన్ - సమూహములను, ఈ రీతిన్ - ఈ ప్రకారముచేత, తెల్పి - తెలియజేసి, తదతి —తృప్తుఁడు, రతిన్ - అతనిచేత, రచిత - చేయఁబడిన, ఆరాధనః - పూజచేతను, తృప్తుఁడై-తృప్తిబొందినవాఁడై, రయంబునన్ - వేగముచేత, చనియెన్ - వెళ్ళెను.

క. అని సూతజుండు పలుకన్
విని మది ముదముదయ మంద ♦ విజ్ఞాన కళా
ఘనమానసుఁడగు శౌనక ।
ముని యుత్తర చరిత మడుగ ♦ మొనసి తివురటన్. 78

టీ. అని సూతజుండు పలుకన్ - అని సూతపుత్త్రుఁడు చెప్పఁగా విని, మదిన్ = మనస్సునందు ముద ముదయమందన్ = సంతోషము పుట్టగా విజ్ఞా. కళా = శాస్త్రముల యొక్క, పరిణతియందు ఘన = గొప్ప మానసుఁడగు-మనస్సుగల శౌనకముని, ఉత్తర చరితము = తరువాతి కథను అడుగన్ = అడుగుటకు, మొనసి = ప్రయత్నించి, తివురటన్ = అటు, కోరును.

శా. లక్ష్మీపాదతలాంకకుంకుమకృతా ♦ లంకారలంకారణా ।
లక్ష్మాకంపన కృద్ధనుర్గుణ లతా ♦ టంకార టంకారణా ।
లక్ష్మాపన్నశరారి యుక్ష్యవతిఖే ♦ లజ్జాలలజ్జాలసో ।
త్వక్ష్మాక్షు వ్రజ సుందరీమదన చిం ♦ తాపారతాపారతా.

టీ. లక్ష్మీ......లంకార - లక్ష్మీ=లక్ష్మీదేవి యొక్క, పాదతల-పాదప్రదేశమునందు, అంక - చిహ్నమగు, కుంకుమ - కుంకుమచేతను, కృత-

చేయఁబడిన, అలంకార — అలంకారముగలవాఁడా. లంకా...టంకార, లంకా - లంకాపట్టణ మండలి, రణ - యుద్ధమందైన, అట్ట - బురుజులపై యిళ్ళయొక్క, క్ష్మా - భూమియొక్క, కంపన - ఖండనమును, కృత్ - చేయుచున్న, ధనుః - ధనుస్సుయొక్క, గుణలతా - తీఁగవంటినారియొక్క, టంకార - ధ్వని విశేషముకలవాఁడా. (అనఁగా రామావతారమం దీయన యొక్క ధనుష్టంకారము వినఁబడగానే లంకాపట్టణమండలి యుద్ధభూమి లోని అట్టళ్ళు (బద్దలువారి పోయెనని తాత్పర్యము) టంకారణాలక్ష్మాపన్న శరారి యుద్వ్యవతి క్షేః జ్జాల......లజ్జాలసా . ...తాపారతా. లజ్జా - లజ్జచేతను, అలస - మందమగు, ఉత్పక్ష్మ - ఎత్తఁబడిన రెప్పలుగల, అక్ష = నేత్రములు గల, (అనఁగా నిర్వ్యాపారు చూచుచున్న వారనుట) వ్రజసుందరి - గొల్ల చేడియలయొక్క, మదన - కామునియొక్క, చింతా - విచారముచేతనైన అపార - హద్దులేని, తాప - తాపమందు, అరత - ఇష్టములేని వాఁడా.

ప్రతిచరణార్ధ విపరివృత్తకందము.

మాలాలక్ష్యలలామా
సాలావిరసాపహాప ♦ సారవిలాసా
స్యాలాంగమంగళాస్య
శాలాపదసాధితాధి ♦ సాదపలాశా. 80.

టీ. మాలాలక్ష్యలలామా - మాలా - మాలికారూపముగా, లక్ష్య - చూడఁదగిన, లలామా - అలంకారము గలవాఁడా, సారా...విలాసా— సాల - (రలలకభేదముచే సార అనియగును) శ్రేష్ఠులయిన, అవిరస - విరసులు కానివారిని. అపహా - కొట్టివేయువారియొక్క (అనఁగా సురసుల నిరాకరించు వారనుట) అపసార - త్రోసివేయుటయందు, విలాస - విలాసముగలవాఁడా, స్యాలా...శాస్య. స్యాలా - బావమఱఁదియగు చంద్రుని

యొక్క, అంగ - శరీరమువలె. మంగళ - శుభమయిన, ఆస్యా - ముఖము గలవాఁడా, శ్యాలా...పలాశా, శ్యాలా - పర్ణశాలలు, పద - స్థానముగల ఋషులయొక్క, సాధిత - మనోవ్యథతోఁగూడు కొనుటచేతను, అథసాద - పొందఁబడిన నాశనముగల, పలాశా — రాక్షసులుగలవాఁడా (అనఁగా ఋషులు మనోవ్యథలతో కూడుకొన్నవారలగుటచేత వారి మనోవ్యథ తీర్చుటకయి విష్ణువు రాక్షసులను నశింపఁజేసెననుట.)

వి శే. ఈ పద్యము వెనుకనుండి చదివినను గూడ ముందునుండి చదివినట్లేయుండును.

ముక్తపదగ్రస్త ఉత్సాహము.

సింధురాజకన్యకా వి ♦ సీమకామమంథరా
మంథరాద్రిమంథలబ్ధ ♦ మణ్యుపేతకంధరా
కంధరావళీసమాన ♦ క్రమకాంతిబంధురా
బంధురారచక్రచక్రి ♦ పాలితాగ్ర్యసింధురా. 81

టీ. సింధు...మంథరా, సింధురాజకన్యకా - లక్ష్మీదేవియందు, వి సీమ - హద్దులేని, కామ - కోరికచేతను, మంథరా - మందమైనవాఁడా, మంథరాద్రి...కంధరా మంథరాద్రి - మంథరపర్వతముచేతను, మంథ - మథించుటచేత, లబ్ధ - పొందఁబడిన, మణి - కౌస్తుభమణితోడ, ఉపేత - కూడుకొనిన, కంధర - కంఠముగలవాఁడా! కంధరా.. బంధురా, కంధర - మేఘములయొక్క, ఆవళీ - పఙ్క్తితోడను, సమాన - తుల్యమగు, క్రమ - మనోహరమగు, కాంతి - కాంతిచేతను, బంధురా - అతిశయమయినవాఁడా, బంధురార... సింధురా, బంధుర - దట్టమగు, అర - అంచులయొక్క, చక్ర సమూహముగల, చక్ర - సుదర్శనముచేత, పాలిత - ఏలఁబడిన, అగ్ర్య - శ్రేష్ఠమగు, సింధురా — ఏనుఁగుగలవాఁడు.

ముక్తపదగ్రస్తము. పంచచామరము.

పరాపరార్థవేదిభావ ♦ భావనైకగోచరా
చరాచరాత్మభూతభూత ♦ జాతదేహభాసురా

సురాసురాధి రాజవంద్య ♦ సుందరాధరాధరా
ధరాధరాధరీక్రియాని ♦ దానధైర్యతత్పరా. 82

టీ. పరాపరా...... గోచరా, పరాపరా — వ్యక్తావ్యక్తములయిన అర్థ — వస్తువులను. వేది — తెలిసిన మునులయొక్క, భావ — భావమందలి. భావన — ధ్యానమునకు, ఏక — ముఖ్యముగా, గోచరా — తెలియువాఁడా, చరాచర.........భాసురా, చరాచరా — జంగమస్థావరములకు, ఆత్మభూత — ఆత్మయగు, భూత — భూతములయొక్క, జాత — సమూహమునియొక్క, దేహ — దేహముచేతను, భాసురా — ప్రకాశించుచున్నవాఁడా. సురాసురా—వంద్య. సురాసుర · దేవతలయొక్కయు రాక్షసులయొక్కయు అధిరాజ — అధిపతులకు, వంద్య — నమస్కరించఁదగినవాఁడా, సుందరా — సుందరుఁడా ధరాధరా — భూమిని ధరించినవాఁడా, ధరాధరా — పర్వతముయొక్క, అధరీక్రియ — క్రిందుగాఁ జేయుటకు, నిదాన — ఆదికారణమగు, ధైర్య — ధైర్యముచేత, తత్పరా — ప్రసిద్ధుఁడగువాఁడా.

గద్యం.

ఇది సర్వతంత్రస్వతంత్ర సకలభాషావిశేష కవితాధురంధర ప్రతిదిన
ప్రబంధ పరమేశ్వర శ్లేషయమక చక్రవర్తి బిరుదాంక తిరుమల
బుక్కపట్టణ శ్రీనివాసతాతాచార్యతనయ, శ్రీమదణ్ణయా
చార్యదీక్షితసుత, పితృవ్య శ్రీనివాసార్యకృపాకటాక్ష
లబ్ధ సకలపాండిత్య శబ్దాలంకార వాగీశ్వర బిరు
దాంక వేంకటాచార్య ప్రణీతంబయిన
యచలాత్మజాపరిణయం బను
శ్లేషప్రబంధంబు నందుఁ
బ్రథమాశ్వాసము.

అచలాత్మజా పరిణయము.

ద్వ్యర్థి ప్రబంధము.

ద్వితీయాశ్వాసము.

క. కాసార మహీ సార ని
వాసాది మునీంద్ర హృదయ ♦ వారిజ రచిత
శ్రీ సారసవాసా పరి
హాసాది విలాస వేంక ♦ టాచలవాసా. 1

టీ. కాసార — శ్రీ, కాసార - సరస్సులయొక్క, మహీ- భూములయందు, సార - శ్రేష్ఠమగు, నివాస - ఉనికిగల, ఆది - మొదటివారగు, మునీంద్ర - మునిశ్రేష్ఠులయొక్క, హృదయవారిజ - మనఃపద్మములచేతను, రచిత - చేయఁబడిన, శ్రీ-శోభగలవాఁడా. సారసవాసా - విలాసా, సారసవాసా - లక్ష్మీదేవియొక్క, పరిహాసాది - పరిహాసము మొదలుగాఁగల విలాస - విలాసములు గలవాఁడా, వేంకటాచలవాసా - తిరుమలయందు నివాసముగలవాఁడా.

ఆ. అవధరింపవయ్య ♦ యఖిల కథాభిధా
నాతత నయుఁ డంత ♦ సూత తనయుఁ

దనియె శౌనకునకు ♦ నరవింద బృంద స
న్మధు రసోపమాన ♦ మధుర సూక్తి. 2

టీ. అవధరింపనయ్య - చిత్తగించవయ్యా, అంత - అంతట అఖిల... నయుఁడు. అఖిలకథా - సమస్త చరిత్రల యొక్క యు, అభిధాన - చెప్పుట చేత, ఆతత - విస్తారమగు, నయుఁడు - నీతిగల, సూతతనయుఁడు - సూతుని కుమారుఁడగు సుగ్రశవుఁడు, శౌనకునకున్ - శౌనకమునికి, అర వింద...సూక్తిన్. అరవింద - పద్మముల యొక్క, బృంద - సమూహము యొక్క, సత్ - యోగ్యమగు, మధుర - మకరందరసము, ఉపమాన - సామ్యము గల, మధుర - తియ్యనగు, సూక్తిన్ - మంచి మాటలచేత అనియెన్ - చెప్పెను.

క. సురమహిమాఢ్యుఁ డతండటు
సురముని నంపించి యంత ♦ సుదృగావళితో
నరసి యుపవనమునం దా
సరస వన విహారమునకు ♦ సంకల్పించెన్. 3

పా—సురమహిమాఢ్యుఁడు. సురమ - మంచిశోభగల, హిమ - మంచుకొండ, ఆఢ్యుఁడు - కూడుకొన్న, ఆతండు - ఆహిమవంతుఁడు, అటు - ఆ ప్రకారము, సురమునిన్ - నారదమహామునిని, అంపించి - పంపించి, అంత - అంతట, సుదృగావళితోన్. సుదృక్ - స్త్రీలయొక్క, ఆవళితోన్ - పఙ్క్తితో, అరసి - చూచి, ఉపవనమునందు - ఉద్యానవనము నందు, ఆ సరసన్ - ఆదగ్గఱ, వనవిహారమునకున్ - వనవిహారము చేయుటకు, సంకల్పించెన్ - ఉద్దేశించెను.

సీత - సురమహిమాఢ్యుఁడు - దేవతామహిమతోఁ గూడిన, ఆతండు ఆజనకుఁడు, సుదృగావళితోన్, సుదృక్ - విద్వాంసుల యొక్క, ఆవళి

తోడన్ - పఙ్క్తితో, ఆసన, సవన, విహారమునకున్, ఆసన - అంతట వ్యాపించెను సవన - యజ్ఞము యొక్క, విహారమునకున్ - చేయుటకు, సంకల్పించెన్ - సంకల్పమును చేసెను.

ఆ. సూత్రపట్టినట్లు ♦ శోభిల్లు నాభూమి
నప్సరస్సులింత ♦ యంత యమర
నతివిహారక్లృప్తి ♦ నాయాజను లొనర్ప
నద్ధరేంద్రుఁడంత ♦ హర్షమొందె. 4

టీ. పా — సూత్రపట్టినట్లు - సూత్రమును పట్టినట్లుగా, శోభిల్లు - ప్రకాశించుచున్న, ఆ భూమిన్ - ఆ భూమియందు, అప్సరస్సులు - అప్సరస్త్రీలు, ఇంతయంతటన్ - ఇక్కడ నక్కడ, అమరన్ - ఒప్పునట్లుగా, అతివిహారక్లృప్తిన్, అతి విహార - అత్యంత క్రీడల యొక్క, క్లృప్తిన్ - రచనను, ఆయాజనులు - ఆ యామనుష్యులు, ఒనర్పన్ - చేయుచుండగా, అద్ధరేంద్రుఁడు - ఆ పర్వతరాజు, అంతన్ - అంతట, హర్షమొందెన్ - సంతోషించెను.

సీత — అప్సరస్సులు - ఉదకసరస్సులు, అతివిహారక్లృప్తిన్. అతి విహార - అత్యంతమయిన యజ్ఞక్రియలయొక్క, క్లృప్తిన్ - రచనను, ఆ - అట్టి, యాజలు - ఋత్విక్కులు, ఒనర్పన్ - చేయుచుండగా, అద్ధరేంద్రుఁడు - ఆరాజు, శేషము సమానము.

క. ఆయన యాజ్ఞానుసృతిన్
డాయుచు నాగరమణుల్ జ ♦ డతఁదొలఁగఁగా
నాయత నవ సుధ నాగెటి
చాయను ఋషభమ్ముల మర ♦ సవరించు తరిన్. 5

టీ. పా - ఆయన - ఆహిమవంతునియొక్క, ఆజ్ఞానుసృతిన్ - సెలవుప్రకారము డాయుచున్ - సమీపించుచు, నాగరమణుల్ - నాగ - పర్వతముల

సంబంధినులగు, రమణుల్ - స్త్రీలు, జడత - మాంద్యము, తొలఁగంగాన్ - పోఁగా, ఆయత... సుధక్, ఆయత - విస్తారమయిన, నవ - నూతనమైన, సుధక్ - అమృతమును, అగెటి - అగ్నట్టి, (ఇచటనింతకంటె వేరుగనర్థము తోఁచదు. ఈ యర్థమున నీశబ్దము గ్రామ్యముగానున్నది. కవితాత్పర్యమేమో తెలియకున్నది.) చాయను - నీడచేత, ఋషభమ్ములు - ఓషధి విశేషములు, అమరన్ - ఒప్పునట్లుగా, సవరించుతఱిన్ - తీరుచున్న సమయమందు, పర్వతముల స్త్రీలు అమృతపానముచేఁ గలిగినంత యానందమును గలిగించు నీడలు గలుగునట్లుగాఁ దీవపొదలు చక్కఁగా నిటునటు సవరించుచున్నారని తాత్పర్యము.

సీత— ఆయన - ఆజనకునియొక్క, యాజ్ఞానుస్మృతిన్ - యాజ్ఞ యజ్ఞసంబంధియగు, అనుస్మృతిన్ - అనుసరణముచేత, నాగరమణుల్ - పట్ట ణపుజనులలో శ్రేష్ఠులు, ఆయతన వసుధన్ - ఆయతన - యజ్ఞశాలయొక్క, వసుధన్ - భూమియందు, నాగెటిచాయను, నాగెటి - నాగటియొక్క, చాయను - వెంబడిని, ఋషభమ్ములు - ఎద్దులు, అమరన్ - ఒప్పునట్లు, సవరించుతఱిన్ - పూర్వసమయమున.

క. ఉన్మదనమితాస్త్రంబుల
సన్మహిమ నరుల్ భయప్ర ♦ సంగంబున మీఱ
రన్మేటి యతఁడు విహరిం
పన్మహిలసమాన గర్భ ♦ భాసుర యయ్యెన్. 6

టీ. పా— ఉన్మ... మహిమన్, ఉత్ = ఉన్నతములైన, మదన - మన్మథునియొక్క, మిత - పరిమితములైన, అస్త్రంబుల = ఆయుధములయొక్క, సన్మహిమన్ - గొప్పదార్ఢ్యముచేత, భయప్రసంగంబునమీఱన్ - భయసంబంధముచే గొప్పఁగా, మన్మథుఁడు కొద్దిబాణములు వేసినను, (అనఁగా మన్మథుఁడు లోకమున విజృంభించియున్నాడని తాత్పర్యము) మేటి = గొప్పవాఁడగు, అతఁడు - ఆ హిమవంతుఁడు, విహరింపన్ - వనవివిహారము జేయుఁగా, మహిల - ఆయున

భార్యయగు మేనక, సమానగర్భభాసుర - తగిన గర్భముచేఁ బ్రకాశించుచున్నది, అయ్యెన్.

సీ — ఉన్మద — మహివన్. ఉన్మద - ఉద్రేకించినట్టి, సమిత - మితములేని ఇట్టి సమార్థముగల శబ్దమునకు "సుప్సుపా" అను యోగవిభాగముచేత సమాసముగావున న లోపములేదు. అస్త్రంబులన్ - ఆయుధములయొక్క సన్మహివన్ గొప్ప దార్ఢ్యముచేత, అరుల్ - శత్రువులు, విహారింపన్ - యత్నప్రయత్నముఁజేయఁగా. మహి - భూమి. లసమాన గర్భభాసురయయ్యెన్ - ప్రకాశించుచున్న గర్భముచేఁ వెలుఁగుచున్నదయాయెను.

ఉ. కాంతారక్షితిమంజులాంగలసదు ♦ త్కర్షంబునన్ భూమిభృ
త్కాంతుండంతమహావిహారమలరం ♦ గన్యాగమాకాంక్షన
త్యంతంబాపఁగఁదోఁచెనమ్మహిలస♦ ద్గర్భంబునన్ భృంగసం
క్రాంతాభోజమనంగమందసముద♦గ్రచ్ఛాయలింపారఁగన్

టీ. పా— కాంతారక్షితిన్ - అరణ్యభూమియందు, మంజుల - త్కర్షంబునన్. మంజుల - మృదువగు, అంగ - అవయవములయొక్క, లసత్ - ప్రకాశించుచున్న, ఉత్కర్షంబునన్ = అతిశయముచేత, భూమిభృత్కాంతుండు - పర్వతరాజు, అంత - ఆసమయమందు, మహావిహారము - గొప్ప వనవిహారము, అలరన్ - ఒప్పఁగా, కన్యాగమాకాంక్షన్ - స్త్రీసంభోగమందలి కోర్కను, అత్యంతంబాపఁగ - మిక్కిలి యాపుఁజేయఁగా, అమ్మహిల - ఆ మేనక, సద్గర్భంబునన్ - మంచిగర్భోత్పత్తిచేత, భృంగసంక్రాంతాంభోజమనంగన్ - తుమ్మెదలచేత వ్యాప్తమగు పద్మమో యనునట్లు, మంద... ఛాయలు, మంద-మెల్లగా, సముదగ్ర-ఉన్నతములగుచున్న, ఛాయలు-కాంతులు, ఇంపారఁగన్-శోభిల్లఁగా, దోఁచెన్ - కాన్పించెను.

సీత — మంజు...త్కర్షంబునన్, మంజు-తిన్ననైన, లాంగల-నాగటియొక్క, సత్-మంచిదియగు, ఉత్-ఉన్నతమగు, కర్షంబునన్ - దున్న

దముచేత, భూమి భృత్కాంతుండు - రాజశ్రేష్ఠుఁడగు జనకుఁడు, మహో విహారమలరంగన్ - గొప్పయజ్ఞప్రయత్నమొప్పఁగా, యాగము - యజ్ఞము, అత్యంతంబాపఁగ = మిక్కిలి నిలుపఁగా, అమ్మహిన్ = ఆ భూమియొక్క, లసద్గర్భంబునన్ = ప్రకాశించుచున్న లోనిప్రదేశమందు, భృంగసంక్రాంతాంభోజమనట్లుగా, మందసము = పెద్దపెట్టె, ఉదగ్రచ్ఛాయలన్=గొప్ప కాంతులు, ఇంపారఁగన్=మనోహరముగానుండఁగా, తోచెన్ = కాన్పించెను.

వ. అంత.

శా. కప్పుల్ వీడ్కొనభూధరేంద్రములసౌ♦కర్యంబునన్మించుచోఁ
దప్పెం గాంత పయోధరమ్ముల కన♦ద్ధారావతారమ్ముపై
నుప్పొంగెం జెలువారు నిర్మలత స♦ద్యోమధ్యభాగంబునం
దొప్పెన్ హంసగతుల్ ప్రియంకరశర♦ద్యోగంబు రానంతలోన్

పా— కాంత = మేనకయొక్క, పయోధరమ్ములు = స్తనములు, కప్పుల్ = నలుపులు, వీడ్కొనన్ = చూడఁగా, భూధరేంద్రములు = పర్వతశ్రేష్ఠములయొక్క, సౌకర్యంబునన్ = సౌలభ్యముచేత, (అనఁగా సౌందర్యముచేత) మించుచోన్ = అతిశయించుచుండఁగా, చూచుకములు నలుపెక్కి కొండల సౌందర్యమును మీరుచుండఁగా నని తాత్పర్యము. కనద్ధారావతారమ్ము = కనత్ = ప్రకాశించుచున్న, హార = ముత్తెపు సరులయొక్క, అవతారమ్ము = ప్రదేశము, పైన్ = మీఁద, తప్పెన్ = వదలిపోయెను. గర్భిణియగుటచేత హారాద్యలంకారముల తీసివేసినదనుట, చెలువారు = శోభిల్లుచున్న, నిర్మలత = నైర్మల్యము. సద్యోమధ్య భాగంబునందున్ = అప్పటి నడుమునందు, ఉప్పొంగెన్=అతిశయించెను. నడుము బలిసినదనుట. హంసగతుల్=అంచలవంటి నడకలు, ఒప్పెన్ = తగెను, నడకలు మందమైనవనుట. అంతలోన్ = ఈలాగుచున్నంతట, శరద్యోగంబు = శరదృతు సంబంధము, రాన్ = రాఁగా, పైపద్యముతో నన్వయము.

సీత — అంతలో ప్రియంకర శరదాగమంబు రాగా, కాంత పయోధర మ్ముఖ - సుందరములగు మేఘములు = తప్పోక్ = క్రమ్ముటను, వీడ్ గ్రాడ్ = తప్పంగా, ఘనరేంద్రకులక్ = తన్వత్రశ్రేష్ఠములు, సాకర్యంబులక్ = కులనశ్యము వేళ, మిందునోక్ = మింతసోపుగప్పుకు, కనద్గారావతాగమ్ము = ప్రకాశించుచున్న కర్ణధారల ప్రదేశము, పైక్ = మీఁద, (అనగా భూములపైని) తన్వక్ = వేంసులుల పర్వతములపై గమ్ముకు లేక కాప్పించుచుండుటచేత కర్ణధారలు పకుటగిరని తాత్పర్యము. సద్ద్యోమధ్యభాగంబునక్ = సత్ = మంచిదియగు, ద్యో = ఆకాశము యొక్క, మధ్యభాగంబునన్ = మధ్యప్రదేశ మందు, చెలువారు నిర్మలత = సొగసైన నైర్మల్యము, ఈహ్వాంగేళ్, హంస గతుల్ = హంసల నడకలు, ఒప్పెన్ = ప్రకాశించెను, శరదృతువులో హంస లు సంతోషించుచుండును.

సీ. భ్రమరీ కదంబ సం ♦ భ్రమకేళి గను దద
భ్రమరీచి మలిన స ♦ త్పంకజంబు
పరిదళీ భవ దభ్రమ్ము ♦ కదళీ మహీజ సం
పదళీక కర్పూర ♦ పాండురంబు
కమలాక రాదర్శ ♦ విమలాయుత సమస్త
కమలాకర స్రోత ♦ ఖస్థలంబు
ధవళాయుత మృణాల ♦ లవ లావక్రియా
ర్జన లాలస మరాళ ♦ రాజికంబు

గీ. అంబర శ్రీ నితంబ బిం ♦ బావలంబి
పాండుతర పట్టసిచయ శ్రీ ♦ ఖండ విభ్ర
మ భ్రమకర భ్రమదఖండ ♦ శుభ్ర జలద
భాసురం బొప్పె నాశర ♦ దాగమంబు.

టీ. భ్రమరీ...పంకజంబు, భ్రమరీ=ఆడుతుమ్మెదలయొక్క, కదంబ=సమూహముయొక్క, సంభ్రమ = త్వరవలన, రీణ=జారిన, (అనఁగా కదలినట్టి) గరుత్=రెక్కలయొక్క, ఆదభ్రి = తక్కువగాని, మరీచి = కిరణములచేత, మలిన = నల్లనయిన, పంకజంబు = పద్మములు గలది. ప్రదళీ...పాండురంబు. ప్రదళీభవత్ = బద్దలగుచున్న, భర్మకదళీమహీజ = బంగారపు అనఁటిచెట్ల యొక్క, (అనఁగా కర్పూరపు టనఁటులయొక్క) సంపత్ = సమూహము యొక్క, అలీన=అణఁగనట్టి. కర్పూర - కప్పురముచేత, పాండురంబు - తెల్లనిది. కమలా.. ఖస్థలంబు. కమలా = శోభను, కర - చేయునట్టి, ఆదర్శ - అద్దములవలె, విమలాయిత - నిర్మలమునై యాచరించుచున్న, సమస్త- శేష ముశేని, కమలాకర = ఉదయమునకు గనులగు మేఘములుగల, ఖస్థలంబు = ఆకాశస్థలము గలది. ధవళా...రాజికంబు. ధవళాయిత = తెల్లనై యాచరించుచున్న, మృణాళ - తామర తూండ్లయొక్క, లావణ్యక్రియా=గ్రసించుట యందలి, ఆర్జవ = తిన్నదనమందు, లాలస = ఆసక్తములగు, మరాళ రాజికంబు = హంసపక్షులుగలది. అంబర...భాసురంబు. అంబరశ్రీ = ఆకాశలక్ష్మియొక్క, నితంబబింబ = పిరుదును, అవలంబి = పట్టుకొనిన, పాండురతర మిక్కిలి తెల్లనైన, పట్టనిచయ - పట్టుబట్టలయొక్క, శిఖండ = అంచులయొక్క, విభ్రమ = విలాసములయొక్క, భ్రమకర = భ్రాంతిని జేయుచున్న, భ్రమత్ = తిరుగుచున్న, అఖండ=విస్తారమగు, శుభ్రజలద = తెల్లమేఘములచేత, భాసురంబు = ప్రకాశించుచున్నదియై, ఆశరద్వాసరంబు = ఆశరత్కాల దినము, ఒప్పెన్ = తగెను.

చ. పొలిచెను యజ్ఞకృద్విసర♦ముల్ సరముల్ నవ పుండరీక ప
త్త్రుల గదళీవ్రజంబు మడు ♦ గుల్ మడుగుల్ హిమవాలు
కాప్తి వర్తిలె వనజాతమందుఁదన ♦ రెన్నవమాలిక లంచ
బాలికల్ । లలి సుమనస్థితుల్ నెలఁత ♦ లన్ లతలం దళు
కొత్తె నత్తఱిన్. 10

టీ. ఆత్తతిన్ - ఆశరదృతువునందు, యజ్ఞకృద్విపరముల్ యజ్ఞకృత్ జన్నములుజేసినవారియొక్క, విపరముల్ - సమూహములును, సరముల్ - పువ్వులదండలును, పుండరీక - వెల్లగొలుగులయొక్కయు, తెల్లపద్మములయొక్కయు, పఙ్క్తులన్ = వరుసలచేత, పొలిచెన్ = ప్రకాశించెను, కదళీమిసుగుల్ కదళీ = కప్పురపు అనంటులయొక్క, వ్రజాంబు = గుంపుయొక్క, మిసుగుల్ = పరిశుభ్రతలును, మిసుగుల్ = సరసులును. హిమవాలుకాప్తిన్. హిమవాలుకా = కర్పూరముయొక్కయు, చల్లని యిసుకయొక్కయు, ఆప్తిన్ = పొందుటచేత, వర్తిలెన్ - ప్రవర్తించెను, ఉన్నవి యనుట. వనజాతమందున్ = వన - అడవులయొక్కయు, నీళ్ళయొక్కయు, జాతమందున్ - సమూహమందు. వనమాలికలు - క్రొత్తపూవండలును, అంచబాలికల్ - హంసపిల్లలును, తనరెన్ - ఒప్పెను, లలిన్ - సొంపుగా, సుమనస్థితుల్ = సుమనః = మంచి మనస్సులయొక్కయు, పువ్వులయొక్కయు, స్థితుల్ - ఉంకువలు, నెలతలన్ - స్త్రీలయందును, లతలన్ = తీగలయందును, తళుకొత్తెన్ - ప్రకాశించెను,

మ. నవఖండంబుల నుండు వార్షికగతిం దంభోళి సంభిన్న ధా
రవనిం బద్ధముసేయ మేల్కనిసరోజాక్షుండు నేమింప నా
ర్జవితం ద్వష్ట ఘటింపనింపెసఁగు పెన్ రాజ్యాపుణ్యత్కల శా
లి వలెన్ ధారుణి నచ్చు టచ్చుట మరాళీపాళి ప్రాలెన్వడిన్

టీ. నవఖండంబులనుండన్ - మును పే తొమ్మిదిముక్కలతో నుండఁగా, వార్షికగతిన్ = వర్షాకాలసంబంధియగు నడకచేత, దంభోళిసంభిన్న పిడుగులచేఁ బ్రద్దలైనది, ఔ - అయినట్టి. అవనిన్ = భూమిని, బద్ధముసేయన్ అనుకుటకు, సరోజాక్షుండు - విష్ణువు, మేల్కని - నిద్రమండి లేచి, నేమింపన్ - ఆజ్ఞాపింపఁగా, ఆర్జవితన్ - పిన్నదవముచేత, త్వష్ట - విశ్వకర్మ, ఘటింపన్ - అదుకుటకు, ఇంపెసంగు - మనోహరములయిన, పెన్ - పెద్దది

యగు. రాష్ట్రంపు - పెండరియొక్క, ఉత్కలికావళికిన్ - ఓంకృపాదుల గుంపువలె, ధారుణికిన్ - భూమియందు, మరాళిపాళి - ఆడుహంసలపఙ్క్తి వడిన్ - త్వరచేత, అచ్చటచ్చటన్ - అక్కడక్కడ, వ్రాలెన్ - దిగెను.

చ. సరసులకొప్పుఁ బద్మినుల సంగతి హస్తినులాక్రమింపఁగా
సరసతరుల్ సుగంధికరజస్స్థిరధీరత రూఢిఁబట్టిరా
సరసతమల్ కళోన్నతుల సంగతిఁ జిత్రిణులాట తేటఁగాఁ
బరఁగెను గానఁ గానలకు బర్వఁగ జాతులనీతు లత్తఱిన్.

టీ. సరసులకున్ = రసయుక్తులైనవారికి నని యర్థము, కొలఁకులకని యర్థాంతరము. పద్మినుల సంగతి = పద్మినీజాతి స్త్రీలతో స్నేహమని యర్థము. తామరపాదుల కలయిక యని యర్థాంతరము. సరసతరుల్ = మిక్కిలి సరసులని యర్థాంతరము. హస్తినులు = హస్తినీజాతి స్త్రీలని యర్థము. ఆడేనుఁగులని యర్థాంతరము. ఆక్రమింపఁగాన్ = ఆవరింపఁగా, సుగంధి.. ధీరతన్, సుగంధి = మంచి వాసనగల, కరజ = గోరుయొక్క, స్థిర = స్థిరమైన, ధీరతన్ = ధైర్యము చేత నని యర్థము. అనఁగా నఖక్షతముల నుంచుటచేతనైన ధైర్యమని తాత్పర్యము. సుగంధక = మంచివాసనగల, రజః = పరాగముల చేత స్థిరా - నిబ్బరమగు ధీరతన్ - మనోహరత్వము చేత (ధియం రాతీతి ధీరః - తస్యభావః ధీరతా.) రూఢిఁబట్టిరి = నిరూఢిని వహించిరి, (ఇచట వృత్తు పక్షమందు మహాదర్థక (క్రియాచింత్యము) సరసతమల్ = సరసతరులకంటె మిక్కిలి సరసులని యర్థము. సరసములగు రాత్రులని భావము. కళోన్నతుల, కళా = మన్మథకళలయొక్క. ఉన్నతుల = ఔన్నత్యముల యొక్క అని యర్థము. చంద్రకళలయౌన్నత్యము యొక్క యని యర్థాంతరము. చిత్రిణులాట = చిత్రిణీజాతిస్త్రీలాట యని యర్థము. చిత్రమగు నాట యని యర్థాంతరము. తేటఁగాన్ = స్పష్టముగా, పరఁగెను గాన = ఒప్పుచున్నది కనుక, కానలకున్ = అడవులకు, అత్తఱిన్ = ఆశరదృతువునందు,

జాతుల=పద్మిన్యాదిస్త్రీజాతులయొక్క యని యర్థము. మాలతీలతలయొక్క యని యర్థాంతరము. రీతులు = పద్ధతులు, పర్వవె = వ్యాపింపవా.

ఉ. కావలికాపుగుబ్బెతల ♦ కన్మరపించి బిరాన రాజసా
లై విలసిల్లు పెల్లువను ♦ లందుఁ బడుం బొలంగుం గిశోరకీ
రావళి యభ్ర లక్ష్మి శర ♦ దంగన సద్రవిలక్షణాన్వితల్
గావున ద్రావిడాంగనల ♦ కైవడిఁ జెండులుగొట్టిరోయనన్.

టీ. కావలికాపుగుబ్బెతల = కాపున్నశూద్రస్త్రీలయొక్క, కన్ = చూపు, మరపించి=మరుగుపెట్టి, బిరానన్ = త్వరగా, రాజసాలైవిలసిల్లి = రాజసముచేనై ప్రకాశించుచుండి, పెల్లువనములందున్ = గొప్పవనములయందు, కిశోరకీరావళి=పిల్లచిలుకలగుంపు, అభ్రలక్ష్మి = ఆకాశలక్ష్మియును, శరదంగన = శరదృతువనుస్త్రీయును, సద్రవిలక్షణాన్వితల్, సత్=యోగ్యమగు, ద్రవిల = డలకభేదముచేత ద్రవిడులయొక్క, క్షణ = ఉత్సవముతోడ, అన్వితల్ = కూడినవారు అని అర్థము. సత్ = యోగ్యమగు, రవి = సూర్యుఁడనెడు, లక్షణ = చిహ్నముతో, అన్వితల్ = కూడినవారు, కావునన్ = కనుక, ద్రావిడాంగనలకైవడిన్ = ద్రవిడస్త్రీలవలె, చెండులు గొట్టిరోయనన్ = బంతులుగొట్టినారోయనునట్లుగా, పడున్ = ఉరుకును, పొలఁగున్=ఎగిరిపోవును.

మ. కమలేందీవర కర్ణికార కదళీ ♦ కల్హార పుంజల్క పుం
జములంజిత్రమొనర్చికూర్చుచుశర ♦ చ్చంద్రాస్యపెన్భూమిప
ళ్లెము నందు న్నభమంటు నంబర మణీ♦ లీలామణీ దీపముం
చి మధుద్వేషికి నెత్తుటారతిఘటిం♦ చెన్ నిద్రమేల్కాంచుచోన్.

టీ. శరచ్చంద్రాస్య = శరత్కాలమను స్త్రీ, కమలేం...పుంజములన్, కమల = పద్మములయొక్కయు, ఇందీవర=కలువలయొక్కయు, కర్ణి

కార = కొండగోఁగుఁబువ్వులయొక్కయు, కదళీ=అనఁటిపువ్వులయొక్కయు, కల్హార = ఎఱ్ఱగలువలయొక్కయు, కింజల్క = కేసరములయొక్క, పుంజములన్=సమూహములచేత, చిత్రమొనర్చి =(ముగ్గులు బెట్టినట్లు) చిత్రవర్ణముగలదానిఁగాఁజేసి, కూర్చుచున్ = సంధానముఁజేయుచు, పెనుభూమిపళ్ళెమునందున్ = పెద్దదియగు పుడమియనెడు పాత్రయందు, నభమంటి = ఆకాశమునంటిన, అంబర...దీపము, అంబర మణి=సూర్యుఁడనెడు, లీలా = విలాసార్థమగు, మణిదీపము = మాణిక్యదీపమును, ఊఁచి=మోసగచి, మధువైరికిన్ = విష్ణుమూర్తికి, మేలొంచుచోన్ =(శరదృతువుగావున) నిద్రలేచునపుడు, ఎత్తుటారతి = పైకెత్తునారతి, ఘటించెన్ = కూర్చెను.

సీ. మల్లికా రమణీమ ♦ తల్లికా స్మితములు
శరదభ్రిముధవాంగ ♦ చారు రుచులు
భవ్యక ప్రబోధమా ♦ ధవలోచన చ్ఛవుల్
కాండ నిర్మలతార్థ ♦ కతక రజము
లుద్భవిష్యత్పంక ♦ జోదార చకచకల్
బహునదీ విరహార్తి ♦ పాండురుచులు
భువనమోహన రతి ♦ ధవ కీర్ణ భసితముల్
దిక్కామిని క్షౌమ ♦ ధృతి విహృతులు
గీ. నీల నీరద నిజ యాస ♦ నిర్మలిక
రణ చణ పురందర కృతాంగ ♦ రాగ ధవళ
రంజక ద్రవక చ్ఛాయము ♦ పుంజకములు
కపురపు రజంబులు వనాళిఁ ♦ గరమునెరసె. 15

టీ మల్లి...స్మితములు = మల్లికా = మల్లెతీగలనెడు, రమణీమతల్లికా = ఉత్తమ స్త్రీలయొక్క, స్మితములు = నవ్వులైనట్టియు, శర...రుచులు,

శరత్ = శరదృతువనెడు, అభ్రముభవ = ఐరావతముయొక్క, అంగ = శరీరముయొక్క, చారు = సుందరములగు, రుచులు = కాంతులయునట్టియు, భవుక...ఛవుల్ = భవుక = శుభకరములగు, ప్రబోధ = మెలుకువగల, మాధవ = విష్ణువుయొక్క, లోచన = నేత్రములయొక్క, ఛవుల్ = కాంతులైనట్టియు, కాండ...రజములు, కాండ = ఉదకములయొక్క, నిర్మలతార్థ = నైర్మల్యము కొరకైన, కతక = చిల్లగింజలయొక్క, రజములు = గుండలైనట్టియు, ఉద్భవిచకచకల్ = ఉద్భవిష్యత్ = పుట్టఁబోవుచున్న, పంకజ = పద్మములయొక్క, ఉదార = విస్తారములగు, చకచకల్ = చాకచక్యములైనట్టియు, బహు...రుచులు, బహు = విస్తారమైన, నదీ ఏర్లయొక్క విరహ = వియోగముచేతనైన, అతిపాండు = మిక్కిలి తెల్లనైన, రుచులు = కాంతులైనట్టియు, భువన...భసితముల్ = భువన = లోకములకు, మోహన - మోహపెట్టుటకైన, రతిధవ = మన్మథునిచేత, కీర్ణ = చల్లఁబడిన, భసితముల్ = భస్మములైనట్టియు, దిక్కామినీ - దిక్కులనెడు స్త్రీలయొక్క, క్షౌమ - తెల్లచీరయొక్క, ధృతి = ధరించుట చేతనైన, విహృతులు = విహారములు, నీలనీరద... పుంజకములు, నీల = నల్లనైన, నీరద = మేఘములనెడు, నిజ - స్వకీయములకు, యాన = వాహనములయొక్క, నిర్మలీకరణచణ = శుభ్రముచేయుట నెఱిఁగిన, పురందర = ఇంద్రునిచేత, కృత - చేయఁబడిన, అంగరాగ - మైపూఁతయైన, ధవళ - తెల్లనగు, రంజకద్రవక - రంజింపఁజేయు ద్రావకముయొక్క, ఛాయ - కాంతులయొక్క, పుంజకములు - సమూహములైనట్టియు, కపురపురజంబులు - కర్పూర ధూళులు, వనాళిన్ - వనపఙ్క్తియందు, కరము - మిక్కిలి నెరసెన్ - వ్యాపించెను.

చ. కల మవ నావనార్థ శరి ♦ కల్పిత మంచ కులన్మెలంగు వ
ర్తిలు చెలువల్ నెరా పస ♦ రు దేరెడు పైరులమీఁదకీరప

ఙ్క్తులముకుచాయలం దెలిసి ♦ తోలిఁ దత్కణి శాలిశాలిచం
చులఁ జను చొప్పు దిక్సతుల ♦ చొక్కపు పచ్చల హెచ్చు
లొయ్యనన్. 16

టీ. కమఠ — కుట్టిమంబులందున్. కమఠన - వరిచేలయొక్క, అవ
ధార్థ - కాచుటకొఱకు, పరికల్పిత — రచింపఁబడిన, మంచ — అరపల
యొక్క, కుట్టిమంబులందున్ - సమూహములయందు, వర్తిలు - ఉన్నట్టి
చెలువల్ - స్త్రీలు, నెరా పసరుదేరెడు - మిక్కిలి పచ్చనైన, పైరులన్ -
చేలను, మీరు - అతిశయించెడు కీరపఙ్క్తులన్ - చిలుకల గుంపులను, ముకు
చాయలన్ - (ఎఱ్ఱని) ముక్కుకాంతులచేత, తెలిసి-(వేరరఁగుచేత) కలిఁగి
తోలన్ - కొట్టికయుఁగా, తత్కణి... చంచులన్. తత్-అవరిచేలయొక్క,
కణిశ - ఎన్నులయొక్క, అలి - పఙ్క్తితోడ, శాలి - ఒప్పుచున్న, చంచు
లన్ - ముక్కులతోడ, చనుచున్ - (చిలుకలు) పోవుచు, దిక్సతుల -
దిక్కులను స్త్రీలయొక్క, చొక్కపు - సొగసైన, పచ్చల, (అలంకారముల
యందలి) మరకతములయొక్క, హెచ్చులొయ్యనన్ - అతిశయము లేమో
యనునట్లుగ, ఒప్పున్ - ప్రకాశించును.

శా. నాళీకాళి మృణాళికా కబళనా ♦ నంద న్మరాళాంగనా
పాళుల్ వ్యోమతలంబునఁ బ్రతిఫలిం ♦ పం బోలునాఁగానభః
పాళీ పాండుపయోదపఙ్క్తులు సరః ♦ పాళిం బిసాళింపఁగాఁ
బోలు న్నాఁగ దివిన్ భువిన్ సిత ఘన ♦ మ్ముల్ హంసలుం
బాటిలెన్. 17

టీ. నాళి...పాళుల్, నాళీక - పద్మములయొక్క, అళి = పఙ్క్తి,
యొక్క, మృణాళికా - తూఁడ్లయొక్క, కబళన - తినుటచేత, ఆనందత్ -
సంతోషించుచున్న, మరాళాంగనా - హంసస్త్రీలయొక్క, పాళుల్
పఙ్క్తులు. వ్యోమతలంబునన్ = ఆకాశమందు, ప్రతిఫలింపంబోలునాఁగాన్ -

ప్రతిబింబించెనో యనునట్లుగాను, నభః...పఙ్క్తి, నభఃపాళి - ఆకాశ ప్రదేశమందలి పాండు = తెల్లనైన, పయోదపఙ్క్తులు = మేఘపఙ్క్తులు సరఃపాళిన్-మడుగుల గట్లయందు, పిసాళింపఁగాఁబోలున్నాఁగన్ - వ్యాపింపఁబోలు ననునట్లుగా, దివిన్ - ఆకాశమందును, భువిన్ - భూమియందును, సితఘనమ్ముల్ = తెల్లమేఘములును, హంసలున్ = అంచలును, పాటిలెన్ = ఒప్పెను.

చ. కలశజ సంగతిన్ ఘనులు ♦ గాంచిరి శుద్ధత నీడ నింక మా
కలరదు మించుటంచుఁ గర ♦ కావళితో మణి చాప రేఖతో
నిల డిగు చంచలాళియన ♦ నింపగు జాజి సరాలు వ్రేల వ
ర్తిల లలనౌఘ మత్తఱిఁబు♦రింగొను చంద రు కావితిఫ్రులన్.

టీ. కలశజసంగతిన్ = అగస్త్యునిస్నేహముచేత, (అనఁగా నగస్త్యోదయమగుటచేత) ఘనులు - మేఘములు (గొప్పవారనియును) శుద్ధతన్ = నైర్మల్యమును గాంచిరి = పొందిరి. (ఇచట మహాదర్థము వివక్షాధీనము) ఈడన్ ఇక్కడ, మించుట = అతిశయించుట, మాకున్ మాకు, అలరదు = ఒప్పదు. అంచున్ = అనుచు, కరకావళితోన్ = వడగండ్ల గుంపుతోడను, మణిచాపరేఖతోన్ = ఇంద్రధనస్సుయొక్క రేఖతోడను, ఇలన్ = భూమియందు, డిగు = దిగినట్టి, చంచలాళియనన్ = మెరపుపఙ్క్తులో యనునట్టి, లలనౌఘము = స్త్రీసమూహము, అత్తఱిన్ = ఆశరత్కాలమందు, జాజిసరాలు = జాజిపూవుల దండలు, వ్రేలన్ = వ్రేలుచుండఁగా, గొను = ధరించిన, చందురుకావితిఫ్రులన్, చందరుకావి = సిందూరపురంగుగల బట్టయొక్క, తిఫ్రులన్ = శోభచేత పురిన్ = పట్టణమందు, వర్తిలున్ - సంచరించును.

మ. కతకం బొక్కటి కుంభసంభవుఁడనం ♦ గల్పించి కాదంబినీ
శత కాడంబర పంకి లాభ్ర జలధిన్ ♦ సాధు ప్రసాదంబుఁగా

ర్చి తగెం గాలము భూమినేకరణీ మిం ♦ చెందేటలీస్వంతినీ
తతి నా నేలనదేనతిన్ నదినిలే ♦ దాబింబ దంభంబునన్.

టీ. కాలము = సమయము. కుంభ సంభవుఁడవన్ = అగస్త్యనక్షత్ర మనునట్టి, శతకంబు=చిల్లగింజ,ఒక్కటి=ఒకదానిని, కల్పించి=కూర్చి, కాదం... జలధిన్. కాదంబినీ=మేఘపఙ్క్తుల యొక్క, కరః=వందల యొక్క, ఆడంబర ఆటోపముచేత, పంకిల=బురద గలిగిన, అభ్ర=ఆకాశమనెడు, జలధిన్=సముద్ర మందు. సాధుప్రవాదంబునన్=మంచి నైర్మల్యమును, కూర్చి=చేసి. తగెన్= ఒప్పెను. భూమిన్=పుడమియందు, ఈ స్యందినీపతిన్=ఈనదీసమూహమందు, తేటలు - నైర్మల్యములు, ఏకరణిమించెన్ - ఎట్లు వ్యాపించెను. నా నేల - అననేందుకు, అదే - ఆ యాకాశనైర్మల్యమే, నదిన్ నదిని - ప్రతినదియందు, బింబదంభంబునన్ - ప్రతిబింబమిషముచేత, లేదా - ఉండదా.

శా. చక్రంబొక్కటి శింశుమారము భ్రమిం ♦ చ క్రౌంచపుర్
క్రాట్నమం
దాక్రీడ త్సిత వారివాహ నివహ ♦ వ్యాకీర్ణ తూలాళి ని
ర్వక్రంబై వెలయన్ శర జ్జరఠచేఁ ♦ బర్యాయ పర్యస్తమా
ప్రక్రామ్య త్రితంతుపఙ్క్తులనఁగా ♦ బ్రాలున్నరాశావళుల్.

టీ. శింశుమారము - (గ్రహములకాధారమై మేరువునం దిరుగుచున్న) శింశుమారమను పేరుగల. చక్రంబు - చక్రము ఒక్కటి - ఒకటి, భ్రమించగా - తిరుగగా, క్రౌంచపుర రాట్నమునందు - క్రౌంచపర్వ తము నాలు వనుకునట్టి యంత్రమందు, ఆక్రీడ......తూలాళి ఆక్రీడత్ అంతట దిరుగుచున్న. సిత - తెల్లని, వారివాహ - మేఘముల యొక్క నివహ - సమూహమనెడి, వ్యాకీర్ణ - ఏకిన, తూల - దూదిపింజల యొక్క, ఆళి - పఙ్క్తి, నిర్వక్రంబై - వంకర లేనిదై, వెలయన్ - ఒప్పగా, శర జ్జరఠచేఁ

శరత్కాలమను మునలిదానిచేత, పర్యాయపర్యస్తమా - క్రమముగా నడకఁ బడునట్టి, ప్రకాశివ్య...పక్ష్ములనఁగాక - ప్రకాశివ్యత్ - ఆరంభమగుచున్న, సిత - తెల్లనైన, తంతు - దారముల యొక్క, పక్ష్ములనఁగాక - వరుసలో యనునట్టుగా, మరాళికలుల్ - హంసపక్షులు, వ్రాలుక - వ్యాపించును.

శా. మంచు ల్తాపన తాప వీతికెదురిం ♦ ప న్లేక సప్తచ్ఛదో
దంచ త్పర్ణము లాశ్రయించి రవిప ♦ క్ష్యాబ్జాళిగంధంబు పు
ష్పాంచచ్చోరులు దొంగిలించి యవియై ♦ నాకారభేదంబునం
గొంచున్మించెనన న్వనింగపురముల్ ♦ ఘూర్ణిల్లె వాత్యాహతిన్

టీ. మంచుల్ - హిమములు, తాపనతాపవీతికిఁ, తాపన - సూర్యసంబంధియగు, తాప - వేడిమియొక్క, వీతికిఁ - జిగికి, ఎదురింపఁ లేక ఎదుర్కొలేక, సప్త - వర్ణములు, సప్తచ్ఛదా - ఏడాకుల యరఁటి చెట్ల యొక్క, ఉదంచత్ - ప్రకాశించుచున్న, పర్ణములు - ఆకులు, ఆశ్రయించి పొంది, రవి...గంధంబు రవి - సూర్యుని యొక్క, పక్ష్య - పక్షమందైన, అబ్జ - పద్మముల యొక్క, ఆళి - పఙ్క్తి యొక్క, గంధంబు - పరిమళము, పుష్పాంచచ్చోరులు - పువ్వులనెడు ఒప్పుచున్న దొంగలు, (అరఁటిపువ్వుల తో నుండు దొంగలను పేరుగల యవయవములనియు ధ్వని) దొంగిలించి, - అపహరించి, అవియైఁ - వాసనలయ్యేఁగా. ఆకారభేదంబునఁ - వేఱు రూపుచేత, కొంచుఁ - స్వీకరించుచు, మించెనఁ - వ్యాపించెనో యనునట్లు, వఁ - వనమందు, కపురముల్ - కర్పూరములు, వాత్యాహతిఁ - సుడిగాలి తాకుచేత, ఘూర్ణిల్లెఁ - తిరిగెను.

వ. ఇప్పగిది నొప్పుచు నింపుసాధించు నప్పురమ యోగ్యావసథమున.

టీ. ఇప్పగిదిన్ - ఈ విధముగా ఒప్పుచున్ ఇంపు సంపాదించు - సొగసు కూర్చు అప్పరమ సౌభాగ్యవసుధమున - మిక్కిలి శుభమైన మందిరమున.

క. మందసము న్ముఖగర్భము
నందమ్ముగ నమరఁదెలిసి ♦ యలసవనల స
న్మందిరమున నిల్పిరి మే
నం దనివి దలిర్పనంత ♦ నవలా సకులున్. 22

టీ. పా — అంత - అంతలో, నవలా సకులున్. నవలా - మేనక యొక్క, సకులున్ - చెలికత్తెలును, మందసము న్ముఖగర్భమున్, మందా - మెల్లగా. సమున్ముఖ - ఉజ్జృంభించిన, గర్భమున్ - చూలౌటను, అందమ్ముగన్ - సొగసుగా అమరన్ - ఒప్పుగా, తెలిసి - ఎఱిఁగి, మేనన్ - మేనకను, తనివిదలిర్పన్ = తృప్తియొసంగునట్లుగా అలసవన - అల్లుకు తీగలుగల వన - వనమునందలి లసన్మందిరమున్ - వనమందొప్పుచున్న గృహమందు నిల్పిరి - ఉంచిరి.

సీత — అంత - అంతలో, నవలా సకులున్ - నూతనులగు నాట్యము సేయువారు (అనగా ఆటలాడువారు) ఉత్సవములు జేయువారని యర్థము, మందసమున్ - పెట్టెను, ముఖగర్భమున్ = ఎదుటి భాగమును లోనిభాగమును అందమ్ముగ నమరన్ = సొగసుగా నొప్పఁగా, తెలిసి, ఎఱిఁగి, మేనన్ - శరీరమందు, తనివి దలిర్పన్ = తృప్తియొసఁగునట్లు, అల సవన లసన్మందిరమునన్ - ఆ యజ్ఞ సంబంధమగు ప్రకాశించుచున్న యింటియందు, నిల్పిరి - ఉంచిరి.

క. మందసము దీయమానా
నందంబులు పొంగి పొరల ♦ నవలాలిత ని

స్పంద మతులుఁగను మహీభృ
త్సందేశకరుల్ బొసంగ ♦ సంచరించు నెడన్. 23

పా — మంద......నందంబులు, మంద = మెల్లగా, సముదీయమాన = పుట్టుచున్న, ఆనందంబులు = సంతోషములు, పొంగి = అతిశయించి, పొరలన్ = వ్యాపించఁగా, నవలాలు = స్త్రీలును, ఇత నిష్పందమతులు, ఇత = పొందబడిన, నిష్పంద = చంచలించని, మతులు = బుద్ధిగలవారును, మహీభృత్సందేశకరుల్ = హిమవంతుని వార్తాహారులును, పొసంగన్ = అనుకూలముగాఁ సంచరించునెడన్ = పనులు జేయుసమయమున.

సీ — ఉదీయ...నందంబులు, ఉదీయమాన = పుట్టుచున్న; ఆనందంబులు = సంతోషములు, పొంగి = అతిశయించి, పొరలన్ = వ్యాపించఁగా, నవలాలిత...మతులు, నవ = క్రొత్తగా, లాలిత = గౌరవించఁబడినట్టియు, నిష్పంద = చంచలించని, మతులు = బుద్ధులుగల, మహీభృత్సందేశకరుల్ = రాజుయొక్క వార్తాహరులు, మందసము = వెట్టె, పొసంగఁగ = అనుకూలముగా, సంచరించునెడఁగ = సర్దుబాటుచేయునపుడు.

క. అకలుషమతి మహీభృత్సతి
ప్రకటోత్సుక భావ లబ్ధిఁ ♦ బర్వఁగను మే
నక మనసుహితముగాఁగ
న్యక నొయ్యారముల కుప్ప ♦ నచటం గనియెన్. 24

పా — అకలుషమతి = నిష్కలుషబుద్ధిగల, మహీభృత్పతి = హిమవంతుని భార్యయగు, మేనక = మేనకాదేవి, ప్రకటోత్సుక భావలబ్ధిఁ బర్వఁగను = అతిశయమగు కౌతుక వ్యాపించఁగా, మనసు హితముగా = మదికిష్టముగా, ఒయ్యారములకుప్పన్ = విలాసములప్రోవైన, కన్యకఁగ - పిల్లను, అచటఁగ = ఆ గృహమందు, కనియెన్ = కనెను.

సీ — మేనక=మేనకయనుఅప్సరస, (ఇదిఇతరాప్సరసల కుపలక్షణము) ప్రకటోత్సుకభావలబ్ధిఁ=అతిశయమగుసంతోషముచేత, పర్యంగను=(లక్షణచే) నాట్యముచేయఁగా, అప్సరసలాడగానని యర్థము. మహీభృత్పతి=జనకుని భార్య, అచటన్ = ఆపెట్టెయందు, కనియెన్=చూచెను. శేషము సమానము.

క. తత కనక నగ ప్రభవసు
మతి గర్భమునం జనించు ♦ మాన్యను గన్యన్
క్షితిభృత్పతి గన్గొని తా
నతి కుతుక తరంగితాంత ♦ రంగతఁ బొంగెన్. 25

పా — క్షితిభృత్పతి = పర్వతశ్రేష్ఠుఁడగు హిమవంతుఁడు, కనకనగప్రభవ-మేరుపర్వతమువలనఁ బుట్టిన, సుమతి-మంచిమనసుగల మేనకయొక్క గర్భమునన్-కడుపునందు, జనించు - పుట్టినట్టి, మాన్యన్ - పూజ్యురాలగు, కన్యన్=కన్నియను, కన్గొని-చూచి, తాన్-తాను, అతికుతుకితాంతరంగతన్-మిక్కిలి సంతోషముచేత బొంగుచున్న యంతఃకరణము గలుగుటచేత, పొంగెన్=ఉబ్బెను.

సీ — క్షితిభృత్పతి=రాజశ్రేష్ఠుఁడగు జనకుఁడు, కనకనగప్రభన్ - బంగారుపర్వతమువంటి కాంతి గలిగినట్టియు, వసుమతి గర్భమునన్-భూమియొక్క గర్భమునందు, జనించు-పుట్టినట్టియు, శేషము సమానము.

సీ. జన్నంపు టన్నంపు ♦ టన్నువల్ వెదజల్లు
పారిజాత లతాంత ♦ ధార లలరె
నాధార లాధార ♦ మై ధారుణిఁ జనించు
భృంగమ్ముల రవంప ♦ సంగ మెసఁగె
నారవం బారూఢ ♦ గౌరవంబై మీర
గంధగంధవహాను ♦ బంధ మొప్పె

నాగాలిలోఁగొని ♦ నాగాలికుంతలల్
పాడుపాటలకోటి ♦ పరిఢవిల్లె
గీ. కన్యధన్య యనన్య సా ♦ మాన్య మాన్య
వర్ణ్య లావణ్య సౌవర్ణ ♦ వర్ణవర్ణ
నీయ గాత్రి ధరిత్రి జ ♦ నించినట్టి
కల్య కల్యాణ సుముహూర్త ♦ ఘటిక యందు. 26

టీ. ధన్య - ధన్యురాలైనట్టియు, అనన్య—గాత్రి· అనన్యసామాన్య- ఇతరులకు సాధారణముగాని, మాన్య - పూజించఁదగినట్టియు, వర్ణ్య - వర్ణించదగినట్టియు, లావణ్య - శరీరతాళతళ్యము చేతను, సౌవర్ణ - బంగారు సంబంధియగు, వర్ణ — కాంతిచేత. వర్ణనీయ — వర్ణించఁదగిన, గాత్రి — శరీరము గల, కన్య - చిన్నది, ధరిత్రిక్ — భూమియందు, జనించినట్టి - పుట్టిన, కల్య... యందు, కల్య - ప్రశస్తమైన, కల్యాణ - శుభప్రదమైన, సుముహూర్త — మంచిముహూర్తముయొక్క, ఘటికయందు - గడియయందు, జన్నంపు టన్నంపు టన్నుకల్ - యజ్ఞములేయన్నముగల దేవతలస్త్రీలు, వెదజల్లు - విరియఁజల్లిన. పారి...ధారలు, పారిజాతలతాంత - పారిజాత పుష్పములయొక్క, ధారలు - ధారావర్షములు, ఎసఁగెక్ - ఒప్పెను, ఆధారలు - ఆధారలై - ఆధారమై - జీవనాధారముగానుండి, ధారుణిక్ - భూమియందు, చరించు - తిరుగుచున్న, భృంగమ్ముల - తుమ్మెదలయొక్క రవప్రసంగము - ధ్వనిప్రసక్తి, ఎసఁగెక్ - ఒప్పెను, ఆరవంబు - ఆధ్వని, ఆరూఢగౌరవంబై - ప్రసిద్ధగౌరవముగలదియై, మీఱక్ - అతిశయించఁగా, గంధ... బంధము, గంధ - పరిమళముతోఁగూడిన, గంధవహ- గాలియొక్క, అనుబంధము - సంబంధము, ఒప్పెక్ ఎసఁగెను, ఆగాలిక్ - ఆవాయువును- లోఁగొని - లోఁబరచుకొని, నాగాలి కుంతలల్ - నాగకన్యలు, పాడు — గానముచేయునట్టి, పాటల - గానములయొక్క, కోటి - విస్తారము, పరిఢవిల్లెక్ - ప్రవర్తించెను.

ఉ. క్రొన్నెలదాల్పు వేల్పు జిలు ♦ గుల్ వెలుగుల్ గొన లేటిఘోటిజే
కొన్నవలంతి పిల్లగమి ♦ కొల్లగఁ బిల్ల మిరెమ్ములేసె మేల్
జన్నములందు నగ్గితిగ ♦ సప్తరసజ్ఞలు తృప్తిఁగాంచె మిం
చె న్నెరతేటతామరలు ♦ చెంగలువల్ గల యేటికోటులన్

టీ. క్రొన్నెల...జిలుగుల్, క్రొన్నెలఁదాల్పు - లేతచంద్రుని ధరించిన, వేల్పు - దేవునియొక్క, (సాంబమూర్తియొక్క) జిలుగుల్ సన్నపుబట్టలైన దిక్కులు, వెలుగుల్ గొనన్ - నిర్మలత్వము నొందఁగా, లేటి... గమి - లేటిఘోటిన్ — లేడియను గుఱ్ఱమును చేకొన్న — స్వీకరించిన, వలంతి - నేర్పరి, (గాలి) యొక్క. పిల్లగమి - బాలుర సమూహము, (అనఁగా మందమారుతములు) పిల్లమిరెమ్ములు - తలక్రిందుగా వేసెడుగంతులు, ఏసెన్ - వేసెను, మేల్ జన్నములందు - మంచియజ్ఞములయందు, అగ్గితిగ - త్రేతాగ్నులయొక్క, సప్తరసజ్ఞలు - ఏడునాలుకలు, తృప్తిఁగాంచెన్ - తృప్తిఁజెందెను, తామరలు - పద్మములును చెంగలువల్ - ఎఱ్ఱకలువలును, కల - ఉన్నట్టి, ఏటికోటులన్ - బహునదులయందు, నెరతేట - మిక్కిలి నైర్మల్యము, మించెన్ - అతిశయించెను, ఆమెజన్మకాలమందు సమస్తము సుఖముగానుండెనని తాత్పర్యము.

చ. జనకుఁడు ధన్య కన్యయయి ♦ చంపకపుష్ప సువర్ణ గౌర స
ద్వనరుహపాణిబుట్టినయు ♦ దారముహూర్తమునన్ముదంబునన్
ఘనమణులంబరంబులు న ♦ గాధముగా నొసఁగంగ నేగతిన్
దినమణియంబరంబునొగి ♦ నిల్చెనొకోయని రార్యుల త్తతిన్.

పా— జనకుఁడు - తండ్రియగు హిమవంతుఁడు, ధన్య - ధన్యురాలైనట్టియు, చంపక...సువర్ణ, చంపకపుష్ప - సంపెంగ పువ్వులవంటి, సువర్ణ - మంచి రంగుగలిగినట్టియు, (పార్వతినల్లనిదైనను శ్లేషబలమునుబట్టి స్త్రీ సామాన్యము

నకుఁ జేసినవర్ణన జేసినాఁడు) సద్వనరుహపాణి - శ్రేష్ఠమగు, వనరుహ - పద్మమువంటి, పాణి — హస్తములు గలిగినట్టియు, గౌరి = గౌరీదేవి, కన్యయయి - కొమా్తైయయి, పుట్టిన - జనించిన, ఉదారముహూర్తము నఁ - గొప్ప ముహూర్తమందు, ఘనమణులు, గొప్పరత్నములును, అంబరంబులు - బట్టలును, అగాధముగా, మిక్కిలిగా, ఈశబ్దమునకు గోత్రర్థమైనను లక్షణచే నీయర్థము గలిగినది, ఒసఁగంగఁ - ఇయ్యఁగా, ఆత్తఱిఁ ఆసమయమందు, ఆర్యులు - పెద్దలు, దినమణి - సూర్యుఁడును, మాణిక్యవిశేషమని యూఁదోఁచుచున్నది. అంబరంబును = అకాశమును, వస్త్రిమనియుఁ దోఁచుచున్నది. ఒగిన్ - అనుకూలముగా, ఏగతిఁ - ఏప్రకారమూ, నిల్చెనో - ఆగెనో, అనిరి = అని పల్కిరి.

సీ.—జనకుఁడు - జనకమహారాజు, చంపక...గౌరి = చంపకపుష్పసంపెంగ పువ్వులవలెను, సువర్ణ - బంగారమువలెను, గౌరి - పచ్చనిదియైన, సద్వనరుహపాణి = మంచిపద్మము హస్తమందుఁగల లక్ష్మిదేవి, శేషసమానము.

క. ఎక్కువగఁ బండ్ల నమరిన
చక్కెరలకు మూఁగు శాఖిసద్విజ వర్గం
బక్కన్య జనన మహమున
నక్కజముగ నొప్పె భావుకాకర ఫణితిన్. 29

టీ. ఎక్కువగఁ - మిక్కిలిగా, పండ్లన్ - ఫలములతో, అమరిన- కలసిన, చక్కెరలకున్ - పంచదారలకు, మూఁగు - క్రమ్మిన, శాఖిసద్విజవర్గంబు. శాఖి - వేదశాఖాధ్యయనముఁజేసిన, సద్విజ - మంచిబ్రాహ్మణుల యొక్క, వర్గంబు - సమూహము, అక్కన్య - ఆ చిన్నదానియొక్క, జననమహమునఁ - జన్మోత్సవమందు, అక్కజముగఁ - ఆశ్చర్యముగా, భావుకాకరఫణితిఁ, భావుక - శుభమునకు, ఆకర - స్థానమగు, ఫణితిఁ = రీతిచేత, ఒప్పెఁ - ప్రకాశించెను.

వ. అంత.

క. చిలుకల పిలుకల పలుకుల
కులుకులు గల మెలకువలకుఁ ♦ గొఱత ఘటించుం
జిలిబిలిపలుకులు బలుకుచు
జలకము కలికికి నొనర్పఁ ♦ జనిరి పొలంతుల్. 30

టీ. చిలుకల పిలుకల - చిలుక పిల్లలయొక్క, పలుకుల - వాక్యముల యొక్క కులుకులుగల - విలాసములుగల, మెలకువలకున్ - ప్రౌఢిమలకు, కొఱతఘటించు - లోటుకలిగించు, జిలిబిలిపలుకులు - మృదువాక్యములు, పలుకుచున్ - ఉచ్చరించుచు, పొలంతుల్ - స్త్రీలు, కలికికిన్ - ఆచిన్నదానికి, జలకము, అభ్యంగనము ఒనర్పన్ - చేయుటకు, చనిరి - వెళ్ళిరి.

చ. క్రమమునఁ బ్రత్న రత్న పరి♦కర్మితనిర్మల శాత కుంభ కుం
భములసుగంధగంధ రస ♦ బంధురమైన నఖంపచోదకం
బమరిచి బాలకుం జలక ♦ మార్చివడిందలయొత్తిపొత్తులం
గొమరులు మించ నుంచి రళి♦కుంతలలంతయలంతదీర్పఁగన్.

టీ. అంత - అంతట, అళికుంతలలు - తుమ్మెదలవంటి ముంగురులుగల స్త్రీలు, అలంత - ఆయాసము, తీర్పఁగన్ - పోగొట్టుటకు, క్రమమునన్, వరుసగా, ప్రత్న...కుంభములన్. ప్రత్న - పురాతనములగు, రత్న - మణులచేత, పరికర్మిత - అలంకరింపఁబడిన, నిర్మల - శుభ్రములైన, శాతకుంభ బంగారముయొక్క, కుంభములన్ - ఘటములచేత, సుగంధ...బంధురమైన. సుగంధ - మంచి పరిమళముగల, గంధరస - గంధోదకముచేత, బంధురమైన, అతిశయించిన, నఖంపచోదకము - గోరువెచ్చనీరు, అమరిచి-సిద్ధపరచి బాలకున్ - చిన్నదానికి, జలకమార్చి - నీళ్ళుబోసి, వడిన్ - త్వరతో,

తడియొత్తి - తుడిచి, పొత్తులన్ - సన్నగుడ్డలయందు, కొమరులు మించన్ - శోభలతిశయించ, ఉంచిరి - పరుండఁబెట్టిరి.

క. అతుల నతసీతసుమనః
ప్రతినిధి యనిగుణము లేరు ♦ పడ నలసవన
క్షితిలోనంబికనా దను
హితముగనొకపేరఁబలికి ♦ రింతులు బాలన్. 32

టీ. పా—ఇంతులు = స్త్రీలు, బాలన్ = ఆ చిన్నదానిని, అతులన్ = సాద్యము లేనిదాని, అతసీతసుమనః ప్రతినిధి = అతసీ = అవిసెచెట్టు చేత, ఇత, పొందఁబడిన, సుమనః పుష్పములకు, ప్రతినిధి = సమానురాలు అని - అని, గుణము లేరుపడన్ = రంగులు స్పష్టముగాగా, అసల...లోన్, అలస = వృక్షవిశేషముల యొక్క, వనక్షితిలోన్ = వనభూమిలో, అంబికనాన్ = అంబికయనఁగా, దను హితముగన్ = కాంతగుణమునకు హితమగునట్లుగా, ఒకపేరన్ - ఒక నామము చేత, పలికిరి = వచించిరి.

సీత—ఇంతులు బాలన్, అతులనతన్ = సామ్యము లేకుంటుటచేత, సీత = సీత సుమనః ప్రతినిధి = దేవతాసమానురాలు, అని గుణము లేరు పడన్, అల = అట్టి, సవనక్షితిలోనన్ = యజ్ఞభూమిలోపల. పికనాద మహితముగన్ - కోకిలధ్వని చేతఁబూజితమగునట్లు ఒక పేరఁబలికిరి.

వ. ఆక్రమంబున.

సీ. పల్లవమ్ములకు సం ♦ పల్లవమ్ములు గూర్చు
పదములొక్కటిరెండు ♦ బోదువ నేర్చె
విశ్వంబుఁగబళించు ♦ విశ్వంభరుని నామ
మనుచుఁ దాన త్తత్త ♦ యనఁగ నేర్చె
బంగారు చవికలో ♦ శృంగారవతులతో

గురివింజ కుప్పలు ♦ గూర్చ నేర్చె
వీణావతులఁగూడి ♦ రాణామృతము సద్వి
పంచికా తతుల వా ♦ యించ నేర్చె
గీ. బాలికారత్న మనుదిన ♦ వర్ధమాన
కాంత శృంగార నటన రం ♦ గంబులైన
యంగముల నంగజునిచేతి ♦ యసమ హేతి
సానఁబట్టిన రీతి ము ♦ చ్చటల హెచ్చె. 38

టీ. బాలికారత్నము = బాలికలయందు శ్రేష్ఠురాలగు నాచిన్నది. పల్లవమ్ములకున్ = చివుళ్ళకు, సంపల్లవంబులు = మతికాంత శోభలను, కూర్చ = సంధానముఁ జేయుటకై, పదములు = అడుగులు, ఒకటి రెండు కాలిదిగా, పాదుక నేర్చెన్ = ఉంచ నేర్చెను - విశ్వంబుఁ గబళించు = ప్రపంచమును దినుటకై, విశ్వంభరుని = విష్ణువు యొక్క, నామమనుచున్ = పేరని తలఁచుచు, అత్తత్తయనఁగ నేర్చెన్ - అత్త, యత్తయనుట నేర్చెను - "అదభక్షణే" అను ధాతువు పైని తృన్ప్రత్యయముగాని, తృచ్ప్రత్యయముగాని చేర్పఁగా అత్తృ అని ప్రాతిపదికము అయినది - ఆపైని "డాబవిధా త్రాదేరుః, దీర్ఘాణాం హ్రస్వస్స్యాత్" అను నాంధ్రవ్యాకరణ సూత్రములచే నీ రూపము (అత్త) వచ్చెను - బంగారు చవికెలోన్ = బంగారపు మండపము లోపల, శృంగారవతులతోన్ = స్త్రీలతోడ, గురివింజకుప్పలు = క్రీడావిశేషములు, కూర్చ నేర్చెన్ = ఆడ నేర్చెను, వీణావతులన్ = వీణెలు గల స్త్రీలను, కూడి = కలసి, రాణామృతము = అమృతము వంటిధ్వని, రణ శబ్దే అను ధాతువుపై ఘఙ్ ప్రత్యయముఁ జేర్పఁగా రాణ అను రూపము వచ్చినది. సంగీతమని యర్థము, సద్విపంచికాతతులన్ = మంచి వీణాసమూహములయందు, వాయించ నేర్చెన్ = ధ్వనించ నేర్చెను, అనుదిన...రంగంబులైన, అనుదిన = ప్రతిదినమందు, వర్ధమాన = వృద్ధిఁబొందు.

చున్న, కాంత = మనోహరమైన, శృంగారనటన = శృంగార నాట్యమునకు, రంగంబులైన = రంగస్థలములైన అనఁగా శృంగార ప్రచురములయిన, అంగములన్ - అవయవములచేత, అంగజునిచేత = మన్మథుని చేతిలోని. అసమహేతి సమానము లేనికత్తి. సానబట్టిన రీతిన్ = సానపై నూరినట్లుగా, మచ్చటలన్ = శోభలచేత, హెచ్చెన్ = అతిశయించెను.

క. బాల్యంబు జారె మన్మథ
చాల్యం బలరారె నంత ♦ లజ్జాసమమై
కాల్యమున నలినికిం బలెఁ
గల్యంబగు జవ్వనంబు ♦ గలికికిఁ బొడమెన్. 34

టీ. కలికికిన్ - ఆచిన్నదానికి, బాల్యంబు - బాల్యము, జారెన్ - వదలెను, మన్మథచాల్యంబు - కామునిచేత నయిన చాంచల్యము, లజ్జాసమమై - సిగ్గుతో సమానమయి, (అనఁగా మన్మథచాల్యమును సిగ్గును గూడ) అలరారెన్ - ప్రకాశించెను, కాల్యమునన్ - ప్రాతఃకాలమందు, నలినికిం బలెన్ - తామరకొలకువలె, కల్యంబగు - మంచిదగు, జవ్వనంబు - యౌవనము, పొడమెన్ - అంకురించెను.

చ. కుటిలములయ్యెఁ గోమలికిఁ ♦ గుంతలముల్ బెళుకుల్ కనుంగవం । బుటమరిలెం జనుంగవయుఁ ♦ బోకలరేకలఁ బ్రాకెఁ బల్కులం । జటు లలితంబులొప్పెనర ♦ చందురు చందము సుందరమోము పో । క్కిటగహనత్వముల్లసిలెఁ ♦ గొంపుల కెంపు వలిర్చె వాతెరన్. 35

టీ. కోమలికిన్ - స్త్రీకి, కుంతలముల్ - ముంగురులు, కుటిలములయ్యెన్ - వంకరగలవయ్యెను, కనుంగవన్ - నేత్రద్వంద్వమందు, బెళుకుల్ - చాంచల్యములు, పుటమరిలెన్ - ఉబ్బెను, చనుంగవయు - కుచద్వంద్వమును, పోకలరేకలన్ -

పోకకాయలరీతిని, ప్రాకెన్-వ్యాపించెను, పల్కులన్ - వాక్యములయందు, చటులలితంబులు - చంచములగు విలాసములు. ఒప్పెన్ - ప్రకాశించెను. మోము-ముఖము. (సుందరని తాత్పర్యము) అరచందురు చందమునన్-అర్ధచంద్రునిరీతిని, చెందెన్-పొందెను, పొక్కిటన్ - నాభియందు, గహనత్వము-లోతు, ఉల్లసిల్లెన్-ప్రకాశించెను, వాతెరన్ - అధరోష్ఠమందు, కెంపుల కెంపు-కెంపులయెఱుపు, తలిర్చెన్-ఒప్పెను.

ఉ. బాలికయంగరాజ్యమున♦బాల్యపుమంత్రి నిజప్రభావముల్
మూలకుఁద్రొబ్బరానతని♦ముంచఁగయౌవనమంత్రినుంచి త
ల్లాలిత మధ్యపుష్టి నఖి ♦ లంబుగ్రహించి మనోజరాజ ను
ద్వేలతఁ గూర్చిబిబ్బలనఁ♦దేలెగుచంబులుచంద్రఫాలకున్.

టీ. మనోజరాజు-మన్మథుఁడను రాజు, బాలిక - చిన్నదానియొక్క, అంగరాజ్యమునన్-శరీరమను రాజ్యమందు. బాల్యపుమంత్రి - శిశుత్వమనెడు ప్రధాని, నిజప్రభావముల్-తన సామర్థ్యములు, మూలకుఁద్రొబ్బనన్-మూలకు ద్రోసివేసి రాఁగా, అనఁగా బాల్యమందు మన్మథచేష్ట యుండదని తాత్పర్యము. అతనిన్-ఆబాల్యమంత్రిని, ముంచఁగన్-అణచిచేయుటకు, యౌవనమంత్రిన్-జవ్వనమను ప్రధానిని, ఉంచి-ఏర్పాటుచేసి, తల్లాలితమధ్యపుష్టిన్-నడుము యొక్క పుష్టిని, మధ్యదేశమందలి యైశ్వర్యమనియు, అఖిలంబు-అంతయును, గ్రహించి-పుచ్చుకొని, అనుద్వేలతన్-అతిశయము లేకుండుటచేత, అనఁగా మెల్లమెల్లగానని యర్థము. కూర్చి-సంధానముఁజేయునట్టి, బిబ్బలవన్-ధనము ప్రాశరలన్నట్లుగా, కుచంబులు-స్తనములు, చంద్రఫాలకున్-చంద్రుని వంటి లలాటముగల స్త్రీకి, తేలెన్-బయలుదేలెను.

చ. జలజరజంబుఁ జంద్రసుధఁ♦జంచలచామచకచ్చకచ్ఛపుల్
మలయపుగాలిశూలి వన♦మానస ఖంబును నేర్చికూర్చిగ్రొం

దలిరుకటారి వీరుఁడు ద ♦ నర్పఁగఁ గ్రోలుఁబడంతిఁ గానిచో
బలియును మేన గంధరస ♦ భాస్వర శీత సువర్ణవైఖరుల్.

టీ. క్రొందలిరుకటారి-క్రొత్తచివుళ్ళుకత్తిగాఁగల, వీరుఁడు-మన్మథుఁడు, జలజ రజంబున్ - పద్మరాగమును, ఇది పంచభూతములలో భూమ్యంశము, చంద్రసుధన్ - చంద్రునియమృతమును, ఇది జలాంశము, చంచల-మెరపుయొక్క, చారుచకచ్చకచ్ఛవుల్-సుందరములగు చకచకయను కాంతులును, ఇది తేజోంశము, మలయపుగాలిన్ - మలయపర్వతవాయువును, ఇదివాయ్వంశము, శూలి...ఖంబును, శూలి-ఈశ్వరునియొక్క, వన-వనమందలి, మానస - మానససరస్సునందయిన, ఖంబును - ఆకాశమును, ఇది యాకాశాంశము, ఏర్చి—ఏరి, కూర్చి—కలిపి, పడంతిన్ — ఈ చిన్నదానిని, తనర్పఁగఁబోలున్ - చేయఁబోలును, మనుష్యసృష్టి పంచభూతముల మేళన వలనఁ గలుగును గావున నిటులఁ జెప్పఁబడెను. కానిచోన్ - అటుల గాని యెడల, మేనన్ - శరీరమందు, గంధ...వైఖరుల్ - గంధ - పరిమళము యొక్కయు, రస - అభిరుచియొక్కయు, భాస్వర-ప్రకాశముయొక్కయు ఇదిభావప్రధాన నిర్దేశము - శీత చలువయొక్కయు, సువర్ణ - మంచిరంగు యొక్కయు, వైఖరుల్ - రీతులు, బలియునె - అతిశయించునా ?

సీ. కచభరంబు ఘనాళి ♦ గరిమచే విలసిల్లుఁ
గమల విభ్రమరీతి ♦ నమరుఁజూపు
కమల లక్షణ లక్ష్మి ♦ గణియించు మొగ మోష్ఠ
మరుణ బింబపు రక్తి ♦ నవఘళించు
సుమన శ్చటా హార ♦ సురుచిరంబగు నవ్వు
తాళవృత్తత పయో ♦ ధరము లెనయు

విపుల చక్రమురీతి ♦ వెలయు నితంబంబు
తారాకృతి వహించుఁ ♦ దత నఖములు
గీ. ఘన మళులు దమ్మి లేళ్ళ రిం ♦ ఖణము లిందు
కమలములు బింబ రవుల శో ♦ ణిమలు సుమము
లమృతమును దాళిఫలము తా ♦ ళి మరి ధరణి
ముత్తెములు భంబు లౌనఁగూడె ♦ ముదిత మేన. 39

టీ. కచభరంబు-వెండ్రుకలగుంపు, ఘనాళి గరిమచేన్, ఘన-మేఘములయొక్క, అళి-పఙ్క్తియొక్కయనియు, ఘన-గొప్పవియగు, అళి-తుమ్మెదలయొక్క, అనియు నర్థము. గరిమచేన్-గొప్పదనముచేత, విలసిల్లున్=ప్రకాశించును, చూపు-దృష్టి, కమలవిభ్రమరీతిన్ కమల-పద్మములయొక్క యనియు, లేళ్ళయొక్క యనియు నర్థము, విభ్రమ-విలాసములయొక్క, రీతిన్=క్రమముచేత, అమరున్-ఒప్పును, మొగము-ముఖము, కమల లక్షణ లక్ష్మిన్-కమల లక్షణ లేడిచిహ్నములుగల చంద్రునియొక్క యనియు, కమల=పద్మములయొక్క, లక్షణ-రీతులయొక్క యనియు నర్థము. లక్ష్మిన్-శోభను, గణియించున్-లెక్కించును, ఓష్ఠము-పెదవి, అరుణ బింబపు రక్తిన్, అరుణ-ఎఱ్ఱనైన, బింబపు-దొండపంటియొక్క, అరుణబింబపు-సూర్యబింబముయొక్క, రక్తిన్-ఎఱుపును, అవఘళించున్-తిరస్కరించు నవ్వు స్మితము సుమనశ్ఛటాహార సురుచిరంబు. సుమనః-పుష్పముల యొక్క, ఛటా-సమూహముయొక్క, హార-మాలికవలెననియు, సుమనశ్ఛటా దేవతా సమూహముయొక్క, ఆహార-భోజనపదార్థమగు నమృతమువలెనని యునర్థము. సురుచిరంబు-మిక్కిలి మనోహరమైనది అగున్-ఔను. పయోధరములు-స్తనములు. తాళవృత్తత. తాళ-తాటిపండ్లయొక్కయనియు తాళములయొక్కయనియు నర్థము. వృత్తత-వర్తులత్వమును. ఎనయున్-పొందును, నితంబంబు-పిఱుదు, విపులచక్రమురీతిన్-విపుల-విస్తారమైన

చక్రము - బండిగల్లు యొక్క యనియును, విపుల చక్రము - భూచక్రము యొక్క, యనియును నర్థము. ఇది తెలుగు షష్ఠీ సమాసము గావున విపులా శబ్దమునకు హ్రస్వము గలిగెను. రీతిన్ — క్రమము చేత, వెలయన్- ఒప్పును, తత నఖములు - విస్తారమగు గోళ్ళు. తారాకృతిన్ — తార— ముత్యముల యొక్క యనియును, నక్షత్రముల యొక్క యనియును నర్థము, ఆకృతిన్ - ఆకారమును, వహించున్-పూనును, గీత చరణములయందు శ్లేష భంగిచేతఁ నిదివరకే జెప్పినవస్తువులఁ జెప్పుచున్నాఁడు. ఘనము - మేఘ ము, అళులు-తుమ్మెదలును, తమ్మి-పద్మము, శళ్ళ - మృగములయొక్క రింఖణములు - తొట్రుపాటులును, గర్వములని తాత్పర్యము. ఇందుకమల ములు-చంద్రపద్మములును, బింబ రవుల - దొండపంటియొక్కయు సూర్యుని యొక్కయు, శోణిమలు-ఎఱుపులును, సుమములు-పువ్వులును, అమృతము ను-సుధయును, తాళఫలము-తాటిపండును, తాళము - వాయించుకొనునట్టి తాళమును, అర—బండిచక్రమును, ధరణి - భూమియును, ముత్తెములు - ము త్యములును, భంబులు = చుక్కలును, ముదితమేన్ = చిన్నదాని శరీరమందు ఒనఁగూడెన్ = తారసించెను.

క. వింటికి సరిబొమ కౌనల
వింటికి సరి దొరక వెంత ♦ విఱువీగిన నె
ప్పంటికి నలపంటికి నల
పంటికి నలసాక్షి గుబ్బ ♦ పాలిండ్ల సిరుల్. 39

టీ. బొమ = కనుబొమ, వింటికిన్ = ధనస్సునకు, సరి = సమానము, కౌను = నడుము, అలవింటికిన్ = ఆకాశమునకు సరి, సమానము, అల సాక్షి = మందములైన నేత్రములు గల చిన్నదానియొక్క, గుబ్బపాలిండ్ల = గుండ్రనైన స్తనముల యొక్క, సిరుల్ = శోభలు, అలపంటికిన్ = ప్రసిద్ధ

మగుఫలమునకును, అలపంటికిన్ బ్రసిద్ధమగు కలశమునకును, ఎంతవిఱవీగినన్ ఎంతగర్వపడినను, ఎప్పంటికిన్ - ఏకాలమునకును, దొరకవు = లభించవు.

సీ. నీల లీలలు నేలు ♦ బాల వాల భరంబు
పద్మసంపదఁ గాంచుఁ ♦ బడఁతి మొగము
రంభ సంభ్రమ మెంచు ♦ రమణి యూరు యుగంబు
హేమ భూమ వహించు ♦ నింతి కాంతి
శ్యామ కోమల రీతి ♦ సవరించు మెఱుఁగారు
చిత్రరేఖను మించుఁ ♦ బత్రరేఖ
తారసారుల గేరుఁ ♦ దరుణి పాద నఖాళి
మినుకుకొమ్మను మీఱు ♦ మెలఁత భుజము
గీ. గాన నీచాన యసమాన ♦ మాన సకల
మానినీ మాననీయ లీ ♦ లానిధాన
మిన్నలఁత నెన్నగాఁ బన్న ♦ గేశ్వరునకు
భూరి ముఖములు నిర్మింపఁ ♦ బోలు ధాత. 40

టీ. బాల వాల భరంబు = చిన్నదాని కేశసమూహము, నీలలీలలన్ = ఇంద్రనీలముల విలాసములను, విష్ణుభార్యయగు నీలాదేవి యొక్క విలాసములని ధ్వని, ఏలున్ = శాసించును, పడఁతి మొగము = చిన్నదాని ముఖము, పద్మసంపదన్ - తమ్మియొక్క శోభను, లక్ష్మీదేవి యొక్క శోభనని ధ్వని - కాంచున్ = పొందును, రమణి యూరు యుగంబు = చిన్నదాని తొడలజోడు, రంభసంభ్రమము = అరటిచెట్టు యొక్క యాటోపమును, రంభయను నప్సరసయొక్క యాటోపమునని ధ్వని, ఎంచున్ - లెక్కబెట్టును, ఇంతి కాంతి = చిన్నదాని కాంతి, హేమభూమన్ = బంగారముయొక్క గొప్పతనమును, హేమయను నప్స

రసయొక్క గొప్పతనమునని ధ్వని, వహించున్ = పొందును, మెఱుఁగారు మెఱుఁగైన నూగారు, శ్యామకోమలరీతిన్ - నల్లనికోమలమైన పద్ధతిని, శ్యామ యను నప్సరయొక్క కోమలరీతిననిధ్వని, సవరించున్-దిద్దును, పత్రరేఖ-మరి కాపత్రరేఖ, చిత్రరేఖన-చిత్రమైన పద్ధతిచేతను, చిత్రరేఖయనునప్సరసను అని ధ్వని, మించున్-అతిశయించును, తరుణిపాదనఖాళి - చిన్నదానిపాదపు గోళ్ళవరుస, తారసారులన్-నక్షత్రముశోభను, తారయను బృహస్పతి భార్య యొక్క శోభననిధ్వని, కేరున్-హాస్యముఁజేయును, మెలఁతి భుజము-చిన్న దానిబాహు, మినుకుకొమ్మను - తళుకుగలతీగను, సరస్వతి నని ధ్వని, మీరున్-అతిశయించును, గానన్ కనుక, ఈబాల - ఈ చిన్నది, అసమాన మాన-సమానములేని గౌరవముగల, సకలమానినీ-సమస్త స్త్రీలకును, మాననీయ-గౌరవించఁదగిన, లీలా-విలాసములకు, నిధానము-నిధియైనది, ఇన్నెలతన్-ఈచిన్నదానిని, ఎన్నఁగాన్-వర్ణించుటకు, ధాత-బ్రహ్మ, పన్నగేశ్వరునకున్-శేషునికి, భూరిముఖములు-చాలానోళ్ళు, నిర్మింపఁబోలున్-చేయఁబోలును.

క. నీలమ్ములు వాలమ్ములు
నీలమ్మల శ్రీలుదేలు ♦ నిగనిగమను దృ
గ్జాలమ్ములు జాలమ్ములు
జాలమ్ముల లీల నేలుఁ ♦ జంద్రాననకున్. 41

టీ. చంద్రాననకున్ = చంద్రునివంటి ముఖముగల చిన్నదానికి వాలమ్ములు = కేశములు, నీలమ్ములు = నల్లనివి, నిగనిగమను = నిగనిగలాడెడు, దృగ్జాలమ్ములు = దృష్టిసమూహములు, జాలమ్ముల = వలలయొక్క జాలమ్ముల = కపటముల యొక్క, లీలన్ = విలాసమును, ఏలున్ = శాసించును.

సీ. కన్నెకన్నులతోడ ♦ వన్నెలెన్నగ వచ్చి
సారసమ్ములు నీర ♦ సత్వమొందె
నాతినేత్రములతో ♦ నీతులాడఁగ వచ్చి
నల్లగల్వలలు వేగ ♦ నయము దోలఁగె
కాంత కన్గవతోడ ♦ గరిమఁబూనఁగవచ్చి
మీనజాలము సుళ్ళ ♦ లోన మునిఁగె
మగువ దృగ్యుగళితో ♦ నిగనిగ ల్గొనవచ్చి
నెలపుల్గులుగవలు వ ♦ ర్తిలఁగనరసె
గీ. తమ్ములకుఁ దమ్మ లిందీవ ♦ రమ్ములకు వ
రమ్ములును మీలకున్నీల ♦ నమ్మ లల చ
కోరికలకుఁ గోరికల్ ♦ కొమిరె మేలు
వాలు గన్నులు వర్ణింప ♦ వశ మెవరికి. 42

టీ. సారసమ్ములు - పద్మములు, కన్నె కన్నులతోడన్ - చిన్నదాని నేత్రములతో, వన్నెలెన్నఁగవచ్చి-శోభలెంచుటకు వచ్చి, నీరసత్వము-రసహీనతను, నీటియందునికికనియు, ఒందెన్ - పొందెను, నాతి నేత్రములతోన్ - చిన్నదాని కన్నులతో నీతులాడఁగవచ్చి-నీతులు పలుకగ వచ్చి, ఇందీవరములు వేగన్-త్వరతో, తెల్లవారఁగాననియు, నయము బాసెన్ - అందమునుబోఁ గొట్టుకొనెను. కాంతకన్గవతోడన్, చిన్నదాని నేత్రద్వంద్వముతో, గరిమ బూనఁగవచ్చి-గౌరవముకొందవచ్చి, మీనజాలము-చేపలగుంపును, సుళ్ళ లోనన్-నీటిసుడులయందు, కష్టములలోననియు, మునిగెన్-మునిఁగిపోయెను, మగువ దృగ్యుగళితోన్-చిన్నదాని నేత్రద్వంద్వముతో, నిగనిగల్గొనవచ్చి-తాళతళ్యముకొందవచ్చి, నెలపుల్గులుగవలు-చకోరద్వంద్వములు, వర్తిలఁగన్-సంచరించుటకు, (ఈ పాఠము సరియైనదని తోఁచదు) అరసెన్-మాచెను,

తమ్ములకుఁ - పద్మములకు, తమ్ములు - సహోదరులు, ఇందీవరమ్ములకుఁ - నల్లగల్వలకు, వరమ్ములు - శ్రేష్ఠములు, మీలకుఁ - చేపలకు తానీమ్ములనమ్ములు, కనులు మూయునవియును, అలచకోరికలకుఁ - ఆ స్త్రీ చకోరములకు, కోరికఁ - కామితములును, ఐనట్టి, కొమిరె - చిన్నదానియొక్క, వాలుగన్నులు - విశాలనేత్రములు, వర్ణింపఁ - వర్ణనజేయుటకు, ఎవరికిఁ - ఎవరికైనను, వశమె - స్వాధీనమా.

ఉ. కమ్మనిపల్కు తేనెలర ♦ కమ్మని కుల్కుకుచమ్ము చక్రవా
కమ్మని మేనికాంతి కన ♦ కమ్మని బెళ్కుడుచూపుచేవ పొం
కమ్మని చెక్కు చంద్రఫల ♦ కమ్మని క్రొమ్మెఱుఁగారు దందశూ
కమ్మని కొప్పు తేఁటికుల ♦ కమ్మని పల్కెద నీలవేణికిన్.

టీ. నీలవేణికిఁ - నల్లని జడలుగల చిన్నదానికి, కమ్మని పల్కులు - రుచిగల వాక్యములు, తేనెలరకమ్మని - తేనెలదనుసనియు, కుల్కుకుచమ్ము - శృంగారము గల స్తనము, చక్రవాకమ్మని - చక్రవాక పక్షియని, మేనికాంతి - శరీరచ్ఛాయ, కనకమ్మని - బంగారమనియు, బెళ్కుచూపుచేవ - చంచలమైన దృష్టియొక్క బలము, పొంకమ్మని - సొగసుయినదనియు, చెక్కు - గండస్థలము, చంద్రఫలకమ్మని - చంద్రకాంతమనియు, క్రొమ్మెఱుఁగారు - నిగనిగలాడెడు నూగారు, దందశూకమ్మని - పామనియు, కొప్పు - కేశభారము, తేఁటికులకమ్మని - తుమ్మెదగుంపనియు, పల్కెదఁ - చెప్పెదను.

గీ. ఇంతి సల్లపన స్ఫూర్తి ♦ యించుకమరు
రాజనకు మత్తకోకిల ♦ రాజనకును
తరుణియుచ్చరణస్ఫూర్తి ♦ దనరుఁ గొంత
శుకములకు నతివికచ కిం ♦ శుకములకును. 43

టీ. ఇంతి - చిన్నదానియొక్క, సల్లపనస్ఫూర్తి - సత్ - శ్రేష్ఠమయిన, లపన - ముఖముయొక్క, సల్లపన - పలుకుబడియొక్కయు, స్ఫూర్తి -

స్ఫురణము, ఇంచుక - కొంచెము, రాజునకున్ - చంద్రునికి, మత్తకోకిల రాజునకును - మదించిన కోకిల శ్రేష్ఠమునకును, అమరున్ ... ఒప్పును. తరుణి చిన్నదానియొక్క, ఉచ్చరణస్ఫూర్తి. ఉచ్చరణ- పలుకుబడయొక్క, ఉత్ - ఉన్నతమయిన, చరణ - పాదములయొక్కయు, స్ఫూర్తి - స్ఫురణము, శుకములకును - చిలుకలకును, అతి వికచ కింశుకములకును - మిక్కిలి వికసించిన మోదుగ పువ్వులకును, కొంత - కొంచెము, తనరున్ - ఒప్పును.

చ. కలికి మొగంబు డంబునకుఁ గా శశి పద్మము లాఢ్యపుష్కర
స్థలిని సదా తపస్స్ఫురణఁ దాల్చెతటి న్వికలంక సౌరభో
జ్జ్వలతను బద్మ మొందెను లచందముఁ జందురుఁ డందఁడయ్యెనా
కలుషముగాదె మేదినినిఁ గారణ మివ్వరి వైరవృత్తికిన్. 44

టీ. శశిపద్మములు - చంద్రపద్మములు, కలికి - చిన్నదానియొక్క, మొగంబు డంబునకుఁగాన్ - ముఖశోభకై, ఆఢ్యపుష్కరస్థలిని. ఆఢ్య - మంచిదియగు, పుష్కరస్థలిని - తీర్థవిశేషమందు, ఆకాశస్థలమందనియు, నీటిస్థలమందనియు నర్థములు - తపస్సు తీర్థవిశేషమందుఁ జేయుచుండుఁగదా - ఇది యుభయత్రసమము. ఆకాశమందలి చంద్రపక్షమందును, జలమందలి పద్మపక్షమందును, ఇట్లు మూఁడర్థములు గూర్చికొవలయును-సదా - ఎల్లవుడును. తపస్స్ఫురణన్-తపస్సుయొక్క స్ఫూర్తిని, సత్ - యోగ్యమయిన, ఆతప - ఎండయందు, స్ఫురణన్ — వికాసమువనియు, తాల్చుతఱిన్ - ధరించినప్పుడు. వికలంక సౌరభోజ్జ్వలతను - కలంకరాహిత్యమును, బరిమళముచేఁ బ్రకాశించుటయును, పద్మము - తమ్మి, ఒందెన్ - చెందెను, అలచందమున్ - ఆరీతిని, చందురుఁడు - చంద్రుఁడు, అందఁడయ్యెన్ - పొందఁడాయెను, ఆకలుషము - ఆదోషము, మేదినిన్ - భూమియందు, ఇర్వురి - ఇద్దఱియొక్క, వైరవృత్తికిన్ - విరోధ వ్యాపారమునకు, కారణముగాదె - హేతువుగాదా.

గీ. కొమ్మకే లింపలరు లేత ♦ కొమ్మకేలి
మేచకము లచ్చెలియ నెరుల్ ♦ మేచకములు
తియ్యని రుచిం దనరు మోవి ♦ తియ్యని రుచి
యించుక మరుని చేవింటి ♦ యించు కమరు. 45

టీ. కొమ్మకేలు-చిన్నదానిచేయి, లేతకొమ్మకేలిన్- లేతకొమ్మయొక్క విలాసముచేత, ఇంపలరున్ - శోభించును, మేచకములు - నల్లనయిన, అచ్చెలియ - ఆచిన్నదానియొక్క, నెరుల్ - వెండ్రుకలు, మేచకములు - నెమిలిపింఛములు, తియ్యని - మధురమగు రుచిన్ - రుచిచేత, తనరు - ఒప్పుచున్న, మోవి - అధరము, తియ్యని - వెనుకం దీయనట్టి, రుచి — మాధుర్యము, ఇంచుక - కొంచెము మరుని - మన్మథునియొక్క, చేవింటి — చేతిలోని ధనున్సుయొక్క, ఇంచుకున్ = చెఱకునకు, అమరున్ = ఒప్పును.

చ. కలహమునంబరస్పరముం ♦ గన్నదుకన్నుల కున్విభాగపుం
గల నలసాక్షులొప్పుకొనం♦గాముండు యౌవనమంత్రిచేసము
జ్జ్వలత వలగ్నపత్రమునం ♦ బట్టి లిఖింపంగంజేయు నక్షర
మ్ములం నలరారు బంతియునం ♦ బాటిలుగొ్రిమ్మెయుంగారు
బోటికిన్. 46

టీ. కలహమునన్=విరోధముచేత, పరస్పరమున్ = అన్యోన్యము, కన్నదు = అతిశయించుచున్న, కన్నులకున్=నేత్రములకు, విభాగపుంగలను = పంపకపుచోటు, అలసాక్షులు = ప్రసిద్ధులైనసాక్షులు, మందములగు నేత్రములనియు, ఒప్పుకొనన్ - అంగీకరించంగా, కాముండు = మన్మథుండు యౌవనమంత్రిచేన్ = జవ్వనమనెడు ప్రధానిచేత, సముజ్జ్వలతన్ = ప్రకాశముచేత, వలగ్నపత్రమునన్ = నడుమనెడు నాకుపై, పట్టి = పట్టికొని, లిఖింపంగంజేయు = వ్రాయింపంజేసిన, అక్షరమ్ములన్ = వర్ణములచేత, అల

రారు = ఒప్పుచున్న, బంతియన్ = పంక్తియనునట్లు, క్రొమ్మెఱుంగారు = క్రొత్తకాంతులుగల నూగారు, బోటికిన్ = చిన్నదానికి, అలరారున్ = ప్రకాశించును.

సీ, రద పాళి కెదురించి♦రా లేక పాలిండ్ల
గౌరవంబు వహించెఁ♦గోరకములు
తనుకాంతి కాసించి♦తా నిల్వలేమికి
కేతకి నెరి కొప్పు♦రీతిఁగాంచె
నెర తొడలను బోలి♦ద రహిత స్థితిఁగాంచి
కదళికల్ నఖర♦సంపదలఁబొదలె
మెఱుఁగారు గణియించి♦మిగుల వాడిగ నిల్చి
శైవాలముపిఱుందు♦చాయ నెనసె
గీ. మధుకరమ్ములు కుంతల♦ప్రథమ నెంచి
క్రమముగా న ద్వితీయవ♦ర్ణముగ నిల్చి
జంఘులకుఁగ్రిందుపడె నౌర♦జలజనేత్ర
గాత్రముల దీటుల చరిత్ర♦చిత్రమయ్యె. 47

టీ॥ కోరకములు = మొగ్గలు, రదపాళికిన్ = దంతపంక్తికి, ఎదురించి = ఎదురై, రాలేక = వచ్చుటకు సామర్థ్యములేక, ర అను నక్షరము లేక యనియు నర్థము. కోరక శబ్దమందు 'ర' లేకుంటే కోకమగును, చక్రవాకములని యర్థము. పాలిండ్లగౌరవంబున్ = స్తనముల యౌన్నత్యమును, వహించెన్ = పూనెను, కేతకి = మొగలిపువ్వు, తనుకాంతికిన్ = శరీరకాంతికి, ఆశించి = ఆశపడి, తా నిల్వలేమికిన్ = తానాగలేకుండుటను, త అను నక్షరము నిలువకుండుటను ననియు నర్థము. కేతకిశబ్దమందు త నిలువకుంటే కేకియగును. నెమిలియని యర్థము. కొప్పురీతిన్=కొప్పుయొక్క పద్ధ

తిని, గాంచెన్ = పొందెను, కదళికన్ = అనంటులు, సెరతొడలను = మంచివి యగుతొడలను, పోలి = పోలినవియై, దరహితస్థితిన్ = కొంచెమిష్ట మగురీతిని, కాంచి = పొందియనియు నర్థము. కదళికల్ అను శబ్దమందు 'ద' శూన్యమయితే కళికల్ అనియగును, మొగ్గలని యర్థము, నఖరసంపదలన్ = గోళ్ళ యొక్క శోభలచేత, పొదలెన్ = వృద్ధిని బొందెను, శైవాలము = నాచు మెఱుఁగారున్ = మెఱుఁగైన నూగారును, గణించి = లెక్కించి, మిగులన్ = మీరుటను, వాదిగన్ = వాదము చేయునదిగా, నిల్చి = ఉండి, 'వ' అను యక్షరము దిగిపోగా-నిలచి, శైవాలశబ్దమందు- 'వ' అను నక్షరముదిగిపోగా- శైలము అగును. పర్వతమని యర్థము. పిఱుందుచాయన్ = కటియొక్క శోభను, ఎనసెన్ = పొందెను, మధుకరమ్ములు = తుమ్మెదలు, కుంతల ప్రథిమన్ = ముంగురుల గొప్పతనమును, ఎంచి = లెక్కించి, క్రమముగాన్ = తిన్నగా, అద్వితీయవర్ణముగన్ = రెండవవర్ణము లేనిదిగా, అనఁగా సామ్యము లేనిదై, రెండవయక్షరము లేనిదై యనియు నర్థము, మధుకరశబ్దమందు రెండవ యక్షరము లేకుంటే మకరమ్ములు అగును- మొసళ్ళని యర్థము. జంఘలకున్ = పిక్కలకు, క్రిందుపడెన్ = తక్కువాయెను, ఔర = ఆశ్చర్యము. జలజ నేత్రి = చిన్నదానియొక్క, గాత్రముల = అవయవములయొక్క, వీటుల కుపమానవస్తువులయొక్క, చరిత్ర = చరిత్ర = చరితము, చిత్రమయ్యెన్ = ఆశ్చర్య మాయెను.

క. మెఱుఁగుపసిఁడింకి వాసన
చెఱకునకున్ సత్ఫలంబు♦సృజియింపని య
క్కొఱ చెలిమేనిసఱిగి వా
తెఱయును నిర్మించిధాత♦తీరిచి కొనియెన్. 48

టీ. మెఱుఁగుపసిండికిన్ = మెఱుంగు బంగారమునకు, వాసన = పరిమళమును, చెఱకునకున్ = ఇక్షువునకు, సత్ఫలంబు = మంచిపండును, సృజియింపని = నిర్మించనట్టి, అకొఱ = ఆలోటు చెలిమేనిని = చిన్నదాని శరీర

మును, జగివా తెలియును = నును పైన యథరోష్ఠమును, నిర్మించి = చేసి ధాత = బ్రహ్మ. తీరిచికొనియెన్ = పోఁగొట్టుకొనెను.

సీ. సరసులలోన న ♦ బ్జములున్నఁబనియేమి
విషములసంగతి ♦ విడువ దెపుడు
కళ లన్నెలకు నెన్ని ♦ గలిగినఁ బనియేమి
దోషాకరఖ్యాతి ♦ దొలఁగ దెపుడు
కవ జక్కవలు వృత్త ♦ గతినున్నఁబనియేమి
తమి నొండొరులఁగూడు ♦ క్రమము లేదు
ఘనులలోన మెఱుంగు ♦ గలసినంతనె యేమి
చాంచల్యమొక్కింత ♦ జారలేదు
కాన నీచాన కనుదోయి ♦ కాననమున
కబ్బురపు గబ్బిగుబ్బల ♦ కంగమునకు
జలజ చయ చంద్ర చక్ర చం ♦ చలల సరిగ
బలుక నుచితంబుగా దిట్లు ♦ దలఁచి చూడ. 49

టీ. అబ్జములు = పద్మములు, సరసులలోన్ = రసయుక్తులయిన వారిలో, మడుగులలోననియు ఉన్నన్ = ఉంటచేత, పనియేమి = కార్యమేమి గలదు, విషముల = ఉదకములయొక్క, గరళములయొక్క యనియు, సంగతి = స్నేహము, ఎపుడు = ఎన్నఁడును, విడువదు = వదలదు, అన్నెలకున్ = ఆచంద్రునికి, కళలు = పదియారవ భాగములు, శాస్త్రములనియు, ఎన్నిగలిగినన్, పనియేమి = కార్యమేమి, దోషాకరఖ్యాతి = పాపములకు స్థానమను ప్రసిద్ధి రాత్రినిఁ జేయువాఁడను ప్రసిద్ధియనియు, ఎపుడుదొలఁగదు = ఎన్నఁడును పోదు, కవజక్కవలు = జోడైన చక్రవాకములు, వృత్తగతిన్ = మంచి నడతచేత, వర్తులరీతిచేత ననియును, ఉన్నఁబనియేమి=ఉన్న

కార్యమేమి, తమిన్ = అనురాగముచేత, రాత్రియందని యు, ఒండొరులఁ గూడు క్రమము లేదు = అన్యోన్యముఁగలియు రీతిలేదు, మెఱుఁగు=మెఱుపు, ఘనులలోనన్ గొప్పవారిలో మేఘములలోనని యు, కలసినంతనేయేమి=కూడి నంతమాత్రముననేమి ప్రయోజనము. చాంచల్యము = చంచలత్వము, ఒక్కింత జారలేదు = కొంచెమైనఁబో లేదు, కానన్ = కాబట్టి, ఈచాన = ఈచిన్న దానియొక్క, కనుదోయికిన్ = నేత్రద్వంద్వమునకును, ఆననమునకున్ = ముఖమునకును, అబ్బురపు గబ్బిగుబ్బలకున్ = ఆశ్చర్యము యిన గొప్ప కుచము లకును, అంగమునకున్ = శరీరమునకును, జల...చలలన్ = జలజ చయ = పద్మసమూహమును, చందిర = చంద్రుని. చక్ర = చక్రవాకములను, చంచల లన్ = మెరపును, ఇట్లు దలఁచిచూడన్=ఈప్రకారము గోచించిచూడఁగా, సరిగన్ = సమానముగా; పలుకున్ = చెప్పుటకు ఉచితంబుగాదు=అర్హము గాదు.

క. వదనము వాణీవల్లభ
పదమును మధ్యంబు విష్ణు ♦ పదమును గెలువన్
సదళిక యీసతితొడలకుఁ
గదళిక లేపగిదిఁబోల్పు ♦ గాఁదగునొక్కో. 5

టీ. వదనము = ముఖము, వాణీవల్లభ పదమును, బ్రహ్మకుస్థానమగు పద్మమును, మధ్యంబు = నడుము, విష్ణుపదమును = ఆకాశమును, గెలువన్ = జయించఁగా, సదళిక = మంచి నుదురుగల, ఈసతి= ఈచిన్నదానియొక్క, తొడలకున్ = ఊరువులకు, కదళికన్ = అనఁటిని, నింద్యమగు నళికయుని యునర్థము, సదళికయొక్క తొడలకుఁ గదళికను బోల్పరాదని తాత్పర్యము. ఏపగిదిన్ = ఏప్రకారము, పోల్పఁగాఁదగునొక్కో = సాటిచేయఁదగునో;

సీ. అలరు బంతు లటంచు ♦ నాడవచ్చునుగాని
యలరు బంతులటంచు ♦ నాడరాదు

భద్ర కుంభములంచుఁ ♦ బలుక వచ్చునుగాని
భద్రకుంభములంచుఁ ♦ బలుకరాదు
వృత్తతాళములంచు ♦ నెంచవచ్చునుగాని
వృత్తతాళములంచు ♦ నెంచరాదు
అతను కోశములంచు ♦ నరయ వచ్చునుగాని
యతనుకోశములంచు ♦ నరయరాదు

గీ. గుణమును సువర్ణమను రక్తి ♦ గుప్తిగలిగి
విభ్రమ రమాప్త మకరికా ♦ విలసనంబు
విద్రుమ లతోపగమ క్లప్త ♦ విలసనంబు
నై యలరు బాల పాలిండ్ల ♦ దోయి నిపుడు. 51

టీ. ఇచట సీసచరణములకును గీతచరణములకును సంబంధము గలుగు నట్లుగా జెప్పఁబడినది. గుణమును = కర్తులత్వాదికమును (అలరు బంతుల పక్షమున) దారముననియుఁ నర్థము. సువర్ణమును = మంచిరంగును, (భద్రకుంభ పక్షమున) బంగారమునని యర్థము. అనురక్తి = అనురాగమును (వృత్తతాళ పక్షమున) ఎఱుపునని యర్థము గుప్తి = రవిక కప్పు (అతను కోశపక్షమున) దాపరికమునని యర్థము, కలిగి = ఉండి విభ్ర......లసనంబు = విభ్రమ మా - విలాసలక్ష్మిచేత, ఆప్త = పొందఁబడిన = మకరికా = మకరికాపత్ర ములయొక్క, విలసనంబు = విలాసము గలదియు, విద్రుమ......లసనంబు, విద్రుమలతా = పగడపు తీగలయొక్క, ఉపగమ = పొందుటచేత, క్లప్త = రచింపబడిన, విలసనంబు = విలాసము గలదియు, ఐ = అయి, ప్రకాశించు నట్టి, బాలపాలిండ్లదోయిన్ = చిన్నదాని స్తనద్వంద్వమును, ఇపుడు = ఇప్పుడు, అలరున్బంతులటంచున్ = పువ్వుఁబంతులని - ఆడవచ్చునుగాని పలుకవచ్చునుగాని, అలరు=శోభించునట్టి, బంతులటునించున్ - కందుకముల

ఆడరాదు = పలుకఁగూడదు - భద్రకుంభములంచున్ = - బంగారు కలశములని, పలుకవచ్చునుగాని = చెప్పవచ్చునుగాని, భద్రకుంభములంచున్ ఏనుగుకుంభస్థలములని, పలుకరాదు=వచించఁగూడదు, వృత్తతాళములంచున్ వర్తులములగు తాటిపండ్లని, ఎంచవచ్చునుగాని = ఎన్నవచ్చునుగాని, వృత్తతాళములంచున్ - వర్తులములగు తాళపుచిప్పలని, ఎంచరాదు = ఎంచఁగూడదు, అతనుకోశములంచున్ = మన్మథుని ధనరాసులని, అరయవచ్చును గాని = చూడవచ్చునుగాని, అతనుకోశములందున్ = గొప్ప మొగ్గలని అరయరాదు = చూడఁగూడదు.

క. కామిని కన్గవ కాంతులు
సోమ కళా విలసనంబుఁ ♦ జూపుచుఁ బెను లీ
లా మీనాకృతిఁ బూనఁగఁ
గోమలికిన్ శుత్రులు శ్రీల ♦ గుట సందియమే. 62

టీ. కామిని కన్గవ కాంతులు = స్త్రీ యొక్క నేత్రద్వంద్వముయొక్క కాంతులు, సోమకళావిలసనంబు = చంద్రకళయొక్క విలాసమును, చూపుచున్ = కనఁబరచుచు, పెను = విస్తారమగు, లీలా = విలాసముచేతనైన, మీనాకృతిన్ = మత్స్యాకారమును పూనఁగన్ = ధరించఁగా, కోమలికిన్ స్త్రీకి, శుత్రులు = చెవులు, శ్రీలగుట = శ్రీకారములగుట, లక్ష్ములగుట యనియు నర్థము - సందియమే = సంశయమా, ఇచట నేత్రములయందుఁ దెల్లని రంగుగలిగి యుండుంగావునఁ జంద్రకళాసామ్యముఁ జెప్పెను. కన్నులు చంద్రకళావిలాసమును మీనాకారమ్మును ధరించుటచేత సముద్రమందుఁ బుట్టిన చంద్రమత్స్యములున్నచోట సముద్రమందే పుట్టిన శ్రీయుండుటకు సందేహము లేదని తాత్పర్యము.

చ. మనసనుప్రోలి నేలు నెఱ ♦ మావి శరమ్ములదంట నిస్తుల
స్తన గిరి దుర్గయుగ్మము తు ♦ దన్నిలపెట్ట మకరాంకుడ ప్పుచ

య్యానఁజనునాభికూపపు త- దంకము చేఁ బద లగ్నకౢప్తమై
పనుఁపడు నాచుతీవ యొగిఁ ♦ బ్రాకె ననందగు నాయు నాతికిన్.

టీక. మనసునుప్రోలిన్, = చిత్తమనెడు పట్టణమును, ఏలు = పాలించునట్టి, నెఱమావిశరమ్ములవంటు = శ్రేష్ఠములగు మామిడిపువ్వుల బాణములు గల నేర్పరియగు మన్మథుఁడు, నిస్తుల...తుదన్ - నిస్తుల = సామ్యములేని స్తన - కుచములనెడు, గిరిదుర్గయుగ్మము = పర్వతదుర్గ ద్వంద్వముయొక్క, తుదన్ = చివరను, మకరాంకము = మకరికా పత్రములనెడు మొసలి జాడాను, నిలపెన్ - ఉంచెను. చయ్యన-శీఘ్రముగా, చను-వెడలునట్టి, నాభికూపపు - నాభియనుగూతియందలి, తదంకముచేన్ - ఆమన్మథునిచిహ్నమగు చేపచేత, నూతియందుఁ జేపయుండుట న్యాయముగనుక యట్టిచేపయొకటి నాభికూపము నందుండి మన్మథుని ధ్వజము మీనమును జూచి పైకెగచెనని తాత్పర్యము. పదలగ్నకౢప్తమై - పాదమందుఁ దగులుకొన్నట్టిదియు, లాఁగఁబడినట్టిదియునై చేపకుఁ బాదములు లేకున్నను పాదములవంటివి యవయవములనే అట్లు నిర్దేశించినాఁడు. పనుపడు బాగగు, నాచుతీవ- శైవల లత, ఎగఁ బ్రాకెననన్ - ఎగచినదో యనునట్లు, నాతికిన్ - స్త్రీకి, ఆయు - నూగారు తగున్ - ఒప్పును.

సీ. పొలఁతి పాద పయోజ ♦ ములపేర నవనిలోఁ
బ్రబలఁగాఁ బోలుఁ బ ♦ ల్లవ చయంబు
కలువకంటి కటాక్ష ♦ ములపేరఁ బుడమి వ
ర్ధిలఁ బోలు వాలుగ ♦ న్నుల కులంబు
కలకంఠి కాలఁది ♦ యల పేర వర్ధిల్లఁ
గాఁ బోలు వర హంస ♦ కవ్రజంబు
కుంద సుందరహాస - కుంతలమ్ముల పేర
నమరఁ బోలును మద ♦ భ్రమరకంబు

గీ. లాకులతనున్న వలగొన్న ♦ నమరభంగ
ములఁబడిన నెల్ల మొదలను ♦ మొరయుడి నను
మించు చిగురులు వాలుగ ♦ లంచ లళులు
గాంచఁజాలవు శృంగార ♦ మించుకైన. 54

టీ. పల్లవచయంబు - చిగుళ్ళసమూహము, మరియు, పత్ - పాదములయొక్క, లవ - దేశములయొక్క, చయంబు - సమూహమనియు నర్థము. ఈ యర్థము పాదముల పేరఁ బ్రబలఁబోలు నని చెప్పుటకు నుపయోగించుచున్నది. ముందుఁగూడ నిట్లూహింపవలయును. పొలఁతి పాదపయోజముల పేరన్ - స్త్రీయొక్క పాదపద్మముల పేరితో, అవనిలోన్ - భూమిలో, ప్రబలగాఁబోలున్ - అతిశయించఁబోలును, వాలుగన్నుల, వాలుగ=వాలుగ చేపలయొక్క, అన్నుల- స్త్రీలయొక్క, కులంబు - జాతి, మరియు, వాలు- దీర్ఘములగు, కన్నుల - నేత్రములయొక్క యనియు నర్థము - కలువకంటి కటాక్షముల పేరన్, స్త్రీయొక్క క్రేగంటి చూపులను పేరుతో, పుడమిన్- భూమియందు, వర్ధిలబోలున్ - వృద్ధిఁ బొందబోవును. వరహంసకవ్రజంబు. వర శ్రేష్ఠమయిన, హంసక - అంచలయొక్క, వ్రజంబు - సమూహము - మరియు, హంసక - కాలికడియములయొక్క యనియు నర్థము, కలకంఠికాలందియల పేరన్ - ఆ చిన్నదాని పాదముల యందలి యందెల పేరుతో, వర్ధిలఁగాఁ బోలున్ - వృద్ధిఁబొందఁబోలున్, మదభ్రమరకంబులు - మద - మదముతోఁగూడిన, భ్రమరకంబులు - తుమ్మెదలు, మరియు. భ్రమరకంబులు ముంగురులు, కుందసుందరహాస - మల్లిపువ్వులవలె సుందరమయిన నవ్వుగల స్త్రీయొక్క కుంతలమ్ముల పేరన్ ముంగురుల పేరితో, అగురఁ - బోలును ఒప్పబోలును, ఆకులతనున్నన్ - ఆకులత్వముచేకనున్నను, (పల్లవము) ఆకులతయందున్నదని యును, వలఁగొన్నన్ - ప్రదక్షిణముఁజేసినను, (వాలుగలు) వలలోఁబడె ననియు, అమరన్ = ఒప్పునట్లు, భంగములఁబడినన్ = హానులఁ

బొందినను, (హంసలు) తరఁగములలోఁ బడె ననియు, ఎల్లయెడలను = అన్ని చోటుల, మొఱయిడిన = మొఱ్ఱఁబెట్టుకొన్నను, (తుమ్మెదలు) ధ్వనిచేసె ననియు, మించు చిగురులు = అతిశయించు పల్లవములును, వాలుఁగలు = వాలుగచేపలును, అంచలు = హంసలును, అళులు = తుమ్మెదలును, ఇంచుకైనన్ = కొంచెమైనను, శృంగారము = సౌందర్యముసని లాక్షణికార్థము. కాంచఁజాలవు = పొందలేవు.

మ. ఘన శృంగారపుతీఁగ యౌవన వనిం♦ గందర్పుఁడన్ హాలికుం
డు నెరా పొక్కిటిపాదు నిల్పఁ దనరె♦ నూగారునా దానిమీఁ
ద నవోష్ఠారుణ బింబడంబర రతిన్♦ ద్వంద్వంబ మైజక్కవల్
దనరెం జన్నులునాఁగ నింతిముఖ చం♦ ద్రశ్రీభయ స్తబ్ధమై.

టీ. యౌవనవనిన్ = జవ్వనమనుతోటయందు, కందర్పుఁడన్ = మన్మథుఁడనెడు, హాలికుండు = సేద్యగాఁడు, నెరా = ప్రశస్తమైన, పొక్కిటిపాదు = నాభియనెడుపాదు. నిల్పన్ = ఉంచఁగా. దానియందని యధ్యాహారము ఘనశృంగారపుతీఁగ = గొప్పదియగు శృంగారమనెడు తీఁగ; నూగారునాన్ = రోమావళియను పేరుచేత, తనరెన్ = ఒప్పెను. దానిమీద = దానిపైని, నవోష్ఠారుణబింబడంబరరతిన్ = నూతనమగు నధరోష్ఠమనెడు సూర్యబింబము యొక్క యాటోపమందాసక్తిచేత - చక్రవాకములకు సూర్యబింబమందాసక్తి కలుగుట ప్రసిద్ధము ద్వంద్వంబమై = జోడై, జక్కవల్ = చక్రవాకములు, చన్నులునాఁగన్ = స్తనముల పేరితో, ఇంతి = ఆచిన్నదానియొక్క ముఖ... స్తబ్ధమై, ముఖచంద్ర = ముఖమను చంద్రునియొక్క. శ్రీ = శోభయొక్క, భయ = భీతిచేత, స్తబ్ధమై-కొయ్యవారి, తనరెన్ = ఒప్పెను. చక్రవాకములు చంద్రునికి జడియుట ప్రసిద్ధము.

సీ. పడఁతి మేల్నడత లా♦ పరమహంసలకైన
సతి నఖస్మితులు స♦ ద్వ్రతతికైన

వనిత కన్గవకాంతి♦యనిమిషావళికైనఁ
గన్నె పెన్నెరిగుంపు♦ఘనులకైన
వనజాక్షి వదనమీ♦శ్వర శిఖామణికైన
వెలఁది పల్కులు శుకా♦దులకునైన
హరిణాక్షి యిరి గౌను♦హరికైనఁ బల్లవా
ధర యూరులు సరస♦తరులకైనఁ
గీ. బట్టి వర్ణింపనలవిగా♦దిట్టులుండ
నతివ యాసొంపులా పెంపు♦లా నగా యొ
యారకులు బీరములును శృం♦గారములును
దరమె లెక్కింపఁ దర్కింప♦నరుల కెపుడు. 56

టీ॥ ఈపద్యమం దుపమానవస్తువులకును బూజ్యులకును శ్లేషద్వారా నభేదాధ్యవసానయముఁ జేసినాఁడు పడఁతిమేల్నడతలు=ఆచిన్నదాని మంచి గమనములు, ఆపరమహంసలకైనన్ = ప్రసిద్ధులగు జ్ఞానులకయినను, గొప్ప హంసలకనియును, సతిసఖస్థితులు = ఆచిన్నదాని గోళ్ళరీతులు, సద్విజతతికైనన్ = సౌభాగ్యులసమూహమునకైన, నక్షత్రసమూహమునకనియును, వనితకన్గవకాంతి = ఆచిన్నదాని నేత్రద్వంద్వముయొక్క కాంతి, అనిమిషావళికైనన్ = దేవసమూహమునకైనను, ఱెప్పపాటులేని చేపల సమూహమునకనియును, కన్నె పెన్నెరిగుంపు=చిన్నదాని కేశసమూహము, ఘనులకైనన్ = గొప్పవారికైనను, మేఘములకయిననియు, వనజాక్షివదనము=స్త్రీయొక్క మొగము, ఈశ్వరశిఖామణికైనన్ = ఈశ్వరశ్రేష్ఠులకయినను, శివునిశిరోమణియగు చంద్రునికనియును, వెలఁదిపల్కులు = చిన్నదానిమాటలు, శుకాదులకునైనన్ = శ్రీశుకుఁడు మొదలగువారికయిన, చిలుకలు మొదలగువాని కనియును, హరిణాక్షియిరిగౌను = చిన్నదాని సన్నమగు నడుము, హరికైనన్ = విష్ణువుక

యినను, సింహమునకనియును, పల్లవాధరయూరువులు = చిన్నదాని తొడలు, వగసతరులకైనన్ = మిక్కిలి సరసులగు వారికయినను, రసయుక్తములగు చెట్లకనియును, పట్టి = పూని, వర్ణింపన్ = వర్ణనఁజేయుటకు, అలవిగాదు = శక్యముగాదు, ఇట్టులుండఁగన్ = ఈరీతినుండఁగా, అతివ = చిన్నదానియొక్క, ఆసొంపులు = ఆసొగసులు, ఆ పెంపులు = ఆ యతిశయములును, ఆ నెరాయొయ్యారములు = ఆగొప్పవిలాసములును, బీరములును = బిగువులును శృంగారములును = శృంగారచేష్టలును, నరులకున్ = మనుష్యులకు, ఎపుడు = ఎన్నఁడును, లెక్కింపఁగన్ = గణనసేయుటకును, తర్కింపఁగన్ = ఊహించుటకును, తరమె = శక్యమా!

క. కాంచన కళికాంచనమును
గాంచెన్ బంకేజపాణి ♦ ఘన నాసిక య
మ్మించులమించుల మించి ర
మించు లతా లలితగాత్రి ♦ మేని మెఱుంగుల్. 57

టీ. పంకేజపాణిఘననాసిక = పద్మములవంటిహస్తములుగల చిన్నదాని ముక్కు, కాంచనకళికాంచనమును = సంపెంగమొగ్గయొక్క గౌరవమును, కాంచెన్ = పొందెను, లతాలలితగాత్రి = తీఁగవలె సుందరమగు శరీరముగల స్త్రీయొక్క, మేనిమెఱుంగుల్ = శరీరకాంతులు, అమ్మించులమించుల = ప్రసిద్ధమగు మెఱపుల కాంతులను, మించి = అతిశయించి, రమించున్ = క్రీడించును.

మ. కలయ న్మీనము ద్విస్వభావ గరిమం ♦ గన్గోయి దంభంబు
నన్ । వెలయుం దచ్చన నుచ్చభావమగుటన్ ♦ విచ్చేయు
శుక్రుండు నా । నలరు న్మంగర ముత్తె మంగనకుఁ ద ♦
ధ్యం బిచ్చెలింగాంచుచో । నలఘుం డాతఁడు గన్న కన్య
కిల నై ♦ చ్యం బెంచలేదే జనుల్. 58

టీ. మీనరాశి ద్విస్వభావరాశియనియు, శుక్రునకది యుచ్చయనియు, ఉచ్చకు నేడవరాశియగు కన్యరాశి నీచయనియు, గ్రహములన్నియుఁ దామున్న రాశినుండి యేడవరాశినిఁ జూచును గావున మీనమందున్న శుక్రుఁడు కన్యారాశినిఁ జూచుననియు, జ్యోతిశ్శాస్త్రప్రసిద్ధములు. ఈ పద్యము దాని ననుసరించి చెప్పుచున్నాడు. కలయన్ = వ్యాపించునట్లుగా. మీనము=చేప, మీనరాశియనియును, ద్విస్వభావగరిమన్ = చరస్థిరస్వభావగౌరవముచేత, కన్దోయి-ఆచిన్నదాని నేత్రద్వంద్వముయొక్క, దంభంబునన్- మిషచేత వెలయన్ = ఒప్పఁగా, తచ్చనన్=కపటముచేత, ఉచ్చభావమగుటన్ = ఉన్నతత్వమగుటచేత ఉచ్చరాశియనియును, విచ్చేయు = వచ్చినట్టి, శుక్రుండునాన్ = శుక్రుండేమోయనునట్లు, ముంగరముత్తెము = ముంగరయందలి ముత్తెము, అంగనకున్=స్త్రీకి, అలరున్ = ఒప్పును, తథ్యంబు = నిశ్చయము, ఇచ్చెలింగాంచువోన్ = ఈచిన్నదానిఁ జూచునపుడు, అలఘుండు = గొప్పవాఁడగు, అతఁడు = ఆశుక్రుఁడు, కన్నకన్యకున్ = చూచిన కన్యరాశికి, కన్నట్టి చిన్నదానికి (అనఁగా దేవయానికి) జనుల్=మనుష్యులు, నైచ్యంబు=నీచత్వమును' ఎంచలేదే = ఆలోచించలేదా.

సీ. నానాప్రసూనాళి ♦ లో నారసి వసంతుఁ
డసమ సౌరభ సార ♦ మెసఁగ మెసఁగ
ధారాళ ధారాసు ♦ధారా సు జాబిల్లి
వెదకి సారముఁదెచ్చి ♦ పద నొనర్ప
సంపాత శంపాళి ♦ నింపారు చకచకల్
ఘనులొక గుమిగఁ జే ♦ కొని తనర్ప
శృంగార ముంగారఁ ♦ బొంగారు బంగారు
మేరు లేర్పరచిన ♦ మిన్నక మొసంగఁ

గీ. బచ్చవిలుకాఁడు లచ్చిపై ♦ యచ్చొప్పనర్చి
యచ్చరలు మెచ్చ ముచ్చటల్ ♦ హెచ్చ నిచ్చ
నిచ్చెలినిఁ జేసెఁగానిచోఁ ♦ నింత వింత
చక్కఁదన మొక్కటనె యెట్లు ♦ పిక్కటిల్లు. 59

టీ. వసంతుఁడు = వసంతఋతువు, నానాప్రసూనాళిలోన్ = సమస్త పుష్పపఙ్క్తులలో, ఆరసి = చూచి, సౌరభసారము = మంచిపరిమళము, ఎసఁగన్ = ఒప్పునట్లు, ఒసఁగన్ = ఇయ్యఁగా, జాబిల్లి = చంద్రుఁడు, ధారా.....రాశిలోన్ = ధారాళ = అడ్డులేని, ధారా = ధారారూపమైన, సుధా = అమృతము యొక్క, రాశిన్ - ప్రోగువంచు, వెదకి = వెమకి, పారము దెచ్చి = మెఱుఁగుఁ దెచ్చి, పదనొవర్పన్ = తడివేయఁగా, ఘనులు - మేఘములు, సంపాత శంపాళిన్ = సంపాత = బాగుగ ప్రసరించుటతోఁ గూడిన, శంపా = మెఱుపుయొక్క, ఆళిన్ = పఙ్క్తియందు, ఇంపారు = సొగసయిన, చకచకల్ = తళతళలు, ఒకగుమిగన్ = ఒక ప్రోగుగా, చేకొని = పుచ్చుకొని - తనర్పన్ - అతిశయించఁగా, మేరువు= మేరువు పర్వతము, శృంగార మొంగారన్ - శృంగారమొప్పునట్లు, పొంగారు అతిశయించునట్టి, బంగారు - బంగారము ఏర్పరచి - ఏరి, నమ్మికన్ - నమ్మకముచేత, ఒసంగన్ - ఈయఁగా, పచ్చవిలుకాఁడు - మన్మథుఁడు, లచ్చిపైన్ - లక్ష్మిమీఁద, అచ్చొప్పనర్చి - అచ్చొత్తి, అచ్చరలు మెచ్చన్ - అప్సర స్త్రీలు పొగడునట్లుగా, (అప్సరల సౌందర్యమును మించినదని తాత్పర్యము) ముచ్చటల్ హెచ్చన్ - ఆనందము లతిశయించఁగా, ఇచ్చన్ ఇచ్ఛచేత, ఇచ్చెలిని - ఈ చిన్నదానిని, చేసెన్ - రచించెను, కానిచోన్ - కానట్టయితే, ఇంత వింత చక్కఁదనము = ఇంతచిత్రమగు సౌందర్యము, ఒక్కటన్ - ఒక్కచోటు, ఎట్లు పిక్కటిల్లున్ - ఎట్లుగా విజృంభించును.

మ. కన్నుల్ గాంచిచకోరకంబుసరిరాఁ ♦ గా నుచ్చవర్ణంబుతో
మిన్నాదంతములం దలంచుచు సము ♦ న్నీల ద్విరేఫస్థితిం

జన్నుల్ గాంచినఁగోపవృత్తినవిపై ♦ సాధింపఁగంఠంబు మేల్
చెన్నుల్ గోరుచు సుళ్ళఁబొందెనవలా ♦ శ్రీలబ్బునే యేరికిన్.

టీ. చకోరకంబు - చకోరపక్షి, కన్నుల్ గాంచి - నేత్రములను జూచి నేత్రములతో సామ్యము బొందఁదలఁచి యని భావము - ఉచ్చవర్ణంబుతోన్ ఉన్నతమగు కాంతితోఁ గూడి, సరిరాగాన్ - సరివచ్చుటకు, మిన్నాదంతములన్ - శ్రేష్ఠములగు దంతములను, తలఁచుచున్ - తలపోయుచు, ఉచ్చవర్ణంబుతోన్ - ఉత్కృష్టమయిన, అనఁగా వినువఁబడిన, చకారముతో (చకోరకంబు అను శబ్దమందు చవర్ణము విడువఁగా, కోరకము ఆయినది.) మొగ్గయని యర్థము - అది దంతముల సామ్యమొందినదని భావము, సము...స్థితిన్ సమున్మిలత్ - అతిశయించుచున్న, నిరేఫ - నింద్యము గాని, స్థితిన్ - ఉనికిచేత, జన్నుల్ గాంచినన్ - స్తనములఁ జూడఁగా, (విరేఫస్థితిన - ర అను నక్షరము లేని యునికిచేత) చకారము పోఁగా మిగిలిన కోరకశబ్దమందు రేఫము పోఁగా 'కోకంబు' అయినది. చక్రవాకమని యర్థము, అది స్తనములతో సామ్యమునకు వచ్చెనని భావము. అవి ఆ స్తనములు, కోపవృత్తిన్ - క్రోధవ్యాపారముచేత, పైసాధింపన్ - అధికములుఁ కాఁగా, కంఠంబు - కుత్తుకయొక్క, మేల్ చెన్నుల్ మంచిశోభలు, కోరుచున్ - కోరుకొనుచు, (కోపవృత్తిన్ - కో - కో యను నక్షరముయొక్క, అపవృత్తిన్ - నివారించుటచేత) మిగిలిన కోకంబు అను శబ్దమందు కో అను నక్షరమును దీసివేయఁగా. కంబు అయినది. శంఖమని యర్థము - అది కంఠము సామ్యము గోరుచున్నదని భావము, సుళ్ళఁబొందెన్ బాధలఁబొందెనని లాక్షణికార్థము. శంఖమునకు లోపల సుడిదిరిగి యుండునని భావము. ఏరికిన్ - ఎవరికైనను, నవలా - ఆచిన్నదాని యొక్క, శ్రీలు - శోభలు, అబ్బునే - దొరకునా.

సీ. ఘన చంపక స్నేహ ♦ మున మించు ముంగురుల్
భ్రమరకంబు లటంచు ♦ భ్రమయ రాదు

వలరేని సెనరు పా ♦ టిలు చాన నయనముల్
వాలుగన్నులటంచుఁ ♦ బలుకరాదు
అనిశోజ్జ్వలస్ఫూర్తి ♦ గను బాల ఫాలంబు
చంద్రకాంతమటంచుఁ ♦ జదువరాదు
ఇల నల్ల నవ నదం ♦ బులఁబోసంగమి జెడ
కృష్ణవేణియటంచు ♦ నెంచరాదు

గీ. మదమధువ్రతవితతులు ♦ మత్స్యసతులు
హరిణ కిరణాశ్మములు ♦ నదుల్ హరిణ నయన
కుంతల దృగాస్యవేణుల ♦ గురు సమాఖ్య
లేకతంబున వహియించు ♦ నేకతమున. 61

టీ. ఘన...స్నేహమునన్, ఘన=గొప్పదియగు, చంపకస్నేహమునన్= సంపెంగపూవుచేత, సంపెంగపువ్వులమైత్రిచేతననియు, మించు=అతిశయించునట్టి, ముంగురుల్ - అలకములు, భ్రమరకంబులటంచున్ - తుమ్మెదలనుచు, భ్రమయరాదు - భ్రమపడఁగూడదు, తుమ్మెదలైనచో చంపక స్నేహమున మించవని తాత్పర్యము. భ్రమరకములని ముంగురులకుఁ బేరు. వలరేని - మన్మధునియొక్క, వలలకు నధికారియగు పల్లెవానియొక్క యనియు, సెనరు స్నేహమును, పాటిలు - పొందిన, చాన నయనముల్ - ఆ చిన్నదాని నేత్రములు, వాలుగన్నులటంచున్ - అడువాలుగలనుచు, పలుకరాదు - చెప్పఁగూడదు, అడువాలుగలైనచోఁ బల్లెవాని సెనరు పాటిలదని తాత్పర్యము. వాలుఁగన్నులని నేత్రములకుఁ బేరు - అని...స్ఫూర్తిన్, అనిశ - ఎల్లప్పుడు, నిశేతర కాలమందు [అనఁగాఁబగటియందు] అని యుజ్జ్వల - ప్రకాశించుచున్న స్ఫూర్తిన్ స్ఫురణను, కను - పొందునట్టి, బాలఫాలంబు = ఆచిన్నదాని లలాటము, చంద్రకాంతమటంచున్ - చంద్రకాంతమణియని, చదువరాదు - చెప్పుట

గూడదు, చంద్రకాంతమైనచోఁ బగటియం దుజ్జ్వలస్ఫూర్తిఁగనదని తాత్పర్యము. చంద్రకాంతము (చంద్రునివలె సుందరమైనది) అని నుదుటికిఁ బేరు, ఇలన్ - భూమియందు, అల్ల - ప్రసిద్ధములైన, నవ - నూతనములగు, పదంబులన్ - పురుష పదములచేత, అల్లనన్ - తిన్నగా, వనదంబులన్ - మేఘములచేత ననియును, పొసంగమిన్ - అనుకూలించ కుండుటచేత, (జడపట్టున మేఘములను మించియున్నదని భావము.) జడ - జట, కృష్ణవేణియటంచన్ - కృష్ణవేణీ నదియని ఎంచరాదు - తలఁచఁగూడదు - నదియైనచోఁ పదములఁబొసంగునని తాత్పర్యము. కృష్ణవేణి - నల్లనిజడ యని జడపేరు. మద మధువ్రత నిరతులు - మదయుక్తములగు తుమ్మెదలసమూహములును, మత్స్యసతులు - ఆడుచేపలును, హరిణ కిరణాశ్మములు - చంద్రకాంత మణులును, నదుల్ - ఏఱులును, హరిణనయన - ఆచిన్నదానియొక్క, కుంత... వేణుల - కుంతల - ముంగురులయొక్కయు, దృక్ - నేత్రములయొక్కయు ఆస్య - ముఖముయొక్కయు, వేణుల - జడయొక్కయు, గురుసమాఖ్యలు- గొప్ప పేరులు, ఏకతంబునన్ - ఒంటరితనముచేత, ఏకతంబునన్ - ఏపేంకువుచేత, వహించుచున్ - ధరించు.

వ. ఇప్పగది ముప్పిరిఁగొనుజవ్వనంబుప్పతిల్లఁజొప్పడియొప్పుల కుప్పయగు నప్పొలఁతుక యప్పుడప్పు డరవిప్పు విరులం దలిర్పు పుప్పొడి కుప్పలఁ దెప్పలు దేలుచు, నిప్పుకలచొప్పున జెక్క లప్పళింపుచుఁ గుప్పగంతులం గుప్పళించు నళులు గప్పి కొనఁ జొప్పడు పూఁజప్పరమ్ముల గుప్పుగుప్పున లేఁగరువలి దలిర్పు నుప్పరంబెగయు కప్పురంపుఁ దిప్పల సవికల్ప కల్పనలఁ దోఁచు నీడలగు ప్రోడచేడియలతోడ నాడుచుం బాడుచు నుండి యొక్కనాఁడు మనోవినోదంబున. 62

టీ. ఇప్పగిది = ఈవిధముగా, ముప్పిరిగొను = అతిశయించునట్టి, జవ్వనంబు=యౌవనము, ఉప్పతిల్లన్-పుట్టగా, చొప్పడి-యొప్పి, ఒప్పులకుప్ప యగు నవ్వాలతుక-అందముల ప్రోగు అగు ఆ చిన్నది, అప్పుడప్పుడగనిప్పు-అప్పుడప్పుడే సగము విచ్చుచున్న, విరులం-పూవులయందు, తలిరుప్ప-ఒప్పుచున్న, పుప్పొడితుప్పలన్-పూపరాగముల ప్రోగులలో, దెప్పలఁదేలుచు-ఊగిసలాడుచు, నిప్పుకలచొప్పున = నిప్పులవలె, ఱెక్కలప్పళింపుచున్-ఱెక్కలువిదర్చుచు, తుప్పగంతులం గుప్పళించు నళులు — తుప్పిగంతులు (చిన్న చిన్న గంతులచే) నెగురుచు తుమ్మెదలు, కప్పిరొన - మూఁగగా, చొప్పడు-తగియున్న, పూఁజప్పరమ్ముల - పూలపందిళ్ళపై, గుప్పుగుప్పున, శేకరువలి-పిల్లతుమ్మెదలు, తలిర్పన్-ఒప్పగా, ఉప్పరంబెగయు-పైకిపోవు, తిప్పలనన్-సమూహములనునట్లు, అవికల్పకల్పనల-చిత్రవిచిత్రగతులను, తోఁపు నీడలగు-స్థానములగు, ప్రోడచేడియలతోడన్-ప్రౌఢాంగనలతోడ, ఆడుచున్ బాడుచునుండి-ఆటలాడుచుఁ పాటలుపాడుచుండి ఒక్కనాఁడు-ఒక రోజున, మనోవినోదంబున-మనస్సునకు వినోదమును కల్పించుటకై.

సీ. పాటీర కోటీర ♦ కోటీ సమాటీక
మాన మందమరు త్కు ♦ మారగతులు
నాళీకపాళీ మృ ♦ ణాళీ కబళనై క
పాక పాక మరాళ ♦ బహు విహృతులు
సారంగ కీరాంగ ♦ నా రంగ నారంగ
పరిపక్వ ఫల పరం ♦ పరల రుచులు
వేలాప గాలాప ♦ లీలాపర పికావ
ళీ లాలిత మహో కు ♦ హూ లలితము

గీ. ఐందవశిలా కలాప ని ♦ ష్యందములును
సార మారంద సారణీ ♦ ధోరణులును

విలసిల్లు నొకానొక విలాస ♦ విపినమునను
దోడుచేడియలను గూడి ♦ యాడఁ దలఁచి. 63

టీ. పాటీర...గతులు - పాటీర కోటీర = శ్రేష్ఠములైన మంచి గంధపు చెట్లయొక్క, కోటీ - కోటులయందు. బహు వృక్షములయందనుట, కుమాటీకమాన - సంచరించుచున్న. మరుత్కుమారి = పిల్లవాయువుల యొక్క, గతులు - సంచారములును, నాళీక...క్ల్పాతులు - నాళీకపాళీ = పద్మపఙ్క్తుల యొక్క, మృణాళీ = తూండ్లయొక్క, కబళన = తినుటచే, పీకపాక = ముఖ్యపరిపాకముగల, పాకమరాళీ=పిల్లహంసలయొక్క, బహు - విస్తారమైన, విహృతులు = విహారములు, సారంగ...రవములు - సారంగ = తుమ్మెదల యొక్కయు, కీర = చిలుకలయొక్కయు, అంగనా = స్త్రీలకు, రంగ - విహారస్థలమగు నారంగ = నారింజచెట్లయొక్క, పరిపక్వ = పండిన, ఫల=పండ్లయొక్క, పరంపరల = పఙ్క్తుల యొక్క, రుచులు=కాంతులును హేలా...లలితములు. హేలా = హద్దును, అపగ = దాటిపోయిన, ఆలాప = వాక్యముల యొక్క. లీలా = విలాసము, పర = ప్రధానముగల, పిక = కోయిలలయొక్క, ఆవళీ = పఙ్క్తియొక్క, లాలిత = సమ్మానించఁబడు చున్న, మత్ = గొప్పలగు, కుహూ = కుహూశబ్దముల యొక్క, (కోయిల కూతకు కుహూయని పేరు) లలితములు = విలాసములును, ఐంద... స్యందములును, ఐందవ శిలా = చంద్రకాంతమణుల యొక్క, కలాప = సమూహము యొక్క, నిష్యందములును = జలప్రవాహములును, సార... ధోరణులును, సార = శ్రేష్ఠమైన, మారంద = మకరంద సంబంధి యగు, సారణీ = పిల్లకాలువల యొక్క, ధోరణులును పఙ్క్తులును, విలసిల్లు = ప్రకాశించునట్టి, ఒకానొక విలాస విపినమునను = ఒక ప్రమదారామమందు, తోడుచేడియలను గూడి = చెలికత్తెలను గూడి, ఆడఁదలఁచి విహరించుట కాలోచించి,

క. నిగ నిగలు గలిగి సొగసగు
తొగరుచి గురు పాదుకలను ♦ దొడిగి చెలుల్ తో
డుగ రా మగరా నిగరా
లఁ గరాళితమైన త్రోవ ♦ లఁ గనుంగొనుచున్. 64

టీ. నిగ నిగలు గలిగి = తళతళ్యములు గలిగి, సొగసగు = మనోహరమైన, తొగరుచిగురు పాదుకలను = ఎఱ్ఱని చిగుళ్ళ పావలను, తొడిగి = ధరించి, చెలుల్ - చెలికత్తెలు, తోడుగరాన్ - వెంటరాఁగా, మగరా నిగరాలన్ - శ్రేష్ఠములగు వజ్రములచేత, కరాళితమైన - పొడవైన, త్రోవలన్ - మార్గములను, కనుంగొనుచున్ - చూచుచు,

సీ. కప్పు రా లొప్పు రా ♦ చప్పరాల నెసంగు,
కప్పురా ల్గప్పు మా ♦ ర్గమున నైనఁ
బలుకు రాచిలుక రా ♦ జులకు రాగమొసంగు
పలుకురా ల్గులుకు మేల్ ♦ పద్య నైనఁ
బొదల సంపదల స ♦ మ్మద లసద్గతిమించి
పొదలు తుమ్మెదలాడు ♦ పదవి నైన
విరుల పెందరుల పం ♦ దిరులఁ బుప్పొడి కుప్ప
లురులు సుందర లతా ♦ సరణి నైనఁ
గీ. గొమ్మ పూరెమ్మ బంగారు ♦ బొమ్మ ముద్దు
గుమ్మరో పోవలయునంచు ♦ నెమ్మి చెలులు
నమ్మికలు గ్రమ్మి తెలుపఁగా ♦ నమ్మనోజ
రాజసామ్రాజ్యలక్ష్మి బి ♦ రానఁ దరలి. 65

టీ. కప్పు... చప్పరాలన్, కప్పు-నల్లనైన, రాలు - రాళ్ళు, ఒప్పు - ప్రకాశించు, రాచప్పరాలన్ - రాతిచవికలచేత, ఎసఁగు - ఒప్పునట్టి, కప్పురాల్ - కర్పూరములు, కప్పు - క్రమ్మునట్టి, మార్గమునన్నైనన్ - త్రోవలయందైనను, పలుకు... రాగము, పలుకు-మాటలాడు, రాచిలుక - రాజకీరముల యొక్క, రాజులకున్ - పక్షులకు, రాఁగము పంగు - అనురాగమును బుట్టించునట్టి, పలుకురాల్ - ప్రతిధ్వనియిచ్చురాళ్లు, కులుకు - ప్రకాశించునట్టి, మేల్ - శ్రేష్ఠమయిన, పద్యనైనన్ - త్రోవయందైనను, పావలసంపదలన్ - ఈఁకముల సంపదలయందు, సద్గతిన్ - మంచిసంచారముచేత, మించి - అతిశయించి, పొదలు - వృద్ధిఁబొందునట్టి, తుమ్మెదలాడు - తుమ్మెదలు విహరించునట్టి, పదవినైనన్ - త్రోవయందయినను, విరుల - పుష్పముల యొక్క, పెందరుల - పెద్ద చెట్లుగల, పందిరులన్ - పందిరులయందు, పుప్పొడి - పరాగము యొక్క, కుప్పలు - ప్రోవులు, ఉరులు - జారుచున్న, మువరల తాసరణినైనన్ - చక్కని తీఁగలుగల త్రోవయందైనను, గొమ్మ - ఓచిన్నదానా, పూబొమ్మ - పుష్పబొమ్మా, బంగారుబొమ్మ - బంగారు బొమ్మవంటిదానా, ముద్దుగుమ్మగో - ఓకుమారీ, పోవలయునంచున్ - వెళ్ళవలయునని, నెమ్మిచెలులు - ఇష్టమగు చెలికత్తెలు, నమ్మికలు ప్రమ్మి - విశ్వాసములుగలిగి, తెలుపఁగాన్ - చెప్పఁగా, అమ్మనోజ రాజసామ్రాజ్యలక్ష్మి - ఆ మన్మథరాజ్యలక్ష్మి, బిరానన్ - సత్వరముగా, తరలి - బయలుదేరి.

క. సకనక కైతుక వైమా
నిక నికర వధూకరాగ్ర ♦ నీరద శంకా
చకచకిత కిశవశిఖి మే
చక చకిత మరాళ శాలి ♦ జలపద పదవిన్. 63

టీ. స......విన్ - సకనకకైతుక - సువర్ణమయములయిన కేతుకముల సమూహముతోఁ గూడిన, వైమానికనికర - దేవతా సమూహము యొక్క

వధూ - స్త్రీలయొక్క, కరాగ్ర - భుజములయందున్న, నీర......శిఖి-నీరద శంకా - మేఘమను దేహముచే, చకచకిత - మిక్కిలి ప్రకాశించెడు, శితశిఖి - ధూర్త మయూరములయొక్క, మేచక - నెమిలిపురిచే, చకిత - భయపడిన, మరాళ - హంసలచే, శాలి - ఒప్పుచున్న, జలపదపదవీన్ - కొలనును.

సీ. వకుళ పాదప పల్ల ♦ వ కులముల్ విలసిల్లు
ముకుళముల్ రవజల్ల ♦ మూగికొనుచు
మఱియు మారుత పోత ♦ మలయ మాడఁగఁ జూత
ముల యదృచ్ఛనుపీత ♦ ములయినట్టి
తొగరుమించిన లేఁత ♦ చిగురుటాకుల మేత
కెగరు కోయిల కూత ♦ లగడుపఱుప
నదరి డెందములోన ♦ బెదరి చూచి తటానఁ
జెదరి తమ్ములలోనఁ ♦ బదరుచుండు
గీ. తుమ్మెదలు ఝుమ్మనుచు లేచి ♦ దొమ్మిపడుచు
నెడనెడఁ జలించు నెరిగొప్పు ♦ జడల నడరు
కమ్మతావికి వెనువెంటఁ ♦ గ్రిమ్మికొనఁగఁ
దోడుచేడెలతోడను ♦ గూడి చనుచు. 67

టీ. వకుళ...కులముల్, వకుళపాదప - పొగడచెట్లయొక్క, పల్లవకులముల్ - చిగురుగుంపులు, విలసిల్లు - ప్రకాశించునట్టి, ముకుళముల్ - మొగ్గలను, రవఁజల్లన్ - పాడివలెఁజల్లఁగా, మూగికొనుచున్ - ఆవరించుచు, [ఇది తుమ్మెదలకు విశేషణము] మఱియు పర్వత సంబంధమయిన లేతగాలియొక్క సముదాయము, ఆడఁగన్ - విసరఁగా, చూతములన్ - మామిడిచెట్లలోనుండి, యదృచ్ఛను - తమంతటదామే, పీతములయినట్టి -

బయలు వెడలునట్టి, తొఁగరుమించిన — ఎక్కువయొయింపుగల, లేఁతచిగురు టాకుల - లేతవైన పల్లవములయొక్క, మేతకున్ - ఆహారమునకు, ఎగరు వైకిలేచిన, కోయిల - కోయిలలయొక్క, కూఁతలు - ధ్వనులు, అగడుపరుపన్ - తొట్రుపడఁజేయఁగా, అదరి - చలించి, డెందములోనన్ - మనమనస్సులో, బెదరి - భయపడి, చూచి - వీక్షించి, తటాలనన్ — హఠాత్తుగా, చెదరి - విడిపోయి, తమ్ములలోనన్ - పద్మములలో, పదరు చుంకు-ధ్వని చేయుచుండునట్టి, తుమ్మెదలు - తేంట్లు, ఝుమ్మనుచు లేచి - ఝుంకారముఁ జేయుచు లేచి, దొమ్మిపడుచున్ - చీకాకుపడుచు, ఎడనెడన్ - అక్కడక్కడ, చలించు - కదలెడు, నెఱి - శ్రేష్ఠమయిన, కొప్పుజడలన్- కొప్పులయందును, జడలయందును, అడరు - ఒప్పునట్టి, కమ్మతావికిన్ — మంచి పరిమళమునకు, వెనువెంటన్ - వెంబడిగా, క్రమ్మికొనఁగన్ — ఆవరించఁగా, తోడుచేడెలతోడను - చెలికత్తెలతో, కూడి - కూడుకొని, చనుచున్ - వెళ్ళుచు.

ఉ. అంగనయుం గనుంగొనె వ♦నాంగణ సంగి లవంగ లుంగనా
రంగ కుడుంగ శృంగ శత♦రంగ తరంగిత ఖాంతరంగణా
నంగ తురంగ పుంగవ వి♦హంగమ భృంగ కులింగ కాంగనా
భంగ రవ ప్రసంగమున ♦ భాసిలు కేళి వనీ లలామమున్.

టీ. అంగనయున్ - ఆచిన్నదియు, వనాంగణ ... ప్రసంగమునన్, వనాంగణ - వనసీమయందు, సంగి - కలసికొన్న, (ఉన్నదియనుట) లవంగ - లవంగపుచెట్లయొక్కయు, లుంగ - పుల్లమాదీఫలపు చెట్లయొక్కయు, నారంగు - నారింజచెట్లయొక్కయు, కుడుంగ - పొదలుగల, శృంగ - పర్వత శిఖరముయొక్క, శత - వందలయొక్క, రంగు - ప్రదేశములచేత, తరంగితన్ - వ్యాప్తమయిన, ఖ - ఆకాశముయొక్క, అంతరంగణ - మధ్య ప్రదేశమందలి అనంగ - మన్మథునియొక్క, తురంగపుంగవ - అశ్వశ్రేష్ఠములగు,

విహంగము - పక్షులనఁగాఁ జిలుకలయొక్కయు, భృంగ - తుమ్మెదల యొక్కయు, కులింగక = పక్షివిశేషములయొక్కయు, అంగనా = స్త్రీలయొక్క అభంగ - ఎడతెగని, రవప్రసంగమునన్ = ధ్వనియొక్క ప్రసక్తిచేత, భాసిలు ప్రకాశించునట్టి, కేళికనీ లలామమున్ - క్రీడావరశ్రేష్ఠమును, కనుంగొనెన్ - చూచెను.

వ. మఱియు నయ్యుపవనంబు జవన పవన ప్లవన విచల దమంద తటినీ తట వికట చటుల సురవిటపి పట నటదేలా లతికా లాలిత డోలా పరిలోలామర బాలా కలితాలాప సుధా లాలస వేలాపగ లీలా వర వైలాసిక మాలాకృత నీలాంబుజ జాలాంబక మూలాగమ కోలాహల ఖేలా సాల పాళిక మెలకువలకు మరు బలుకు కలికిచిలుక పేఁటకల తండంబు లుద్దండంబులగు తుండంబుల ఖండింప మెండుగ నవని మండలంబునం బడు ఫల ఖండంబులు మెసవి మెసవి యసను కుసుమ రస వశంబున ముదముదయింప నింపుగాఁ బాడు నభంగ భృంగాంగనల సంగీతభంగీ ప్రసంగంబున నంతరంగంబు లుప్పొంగ నిలిచి నిలిచి దర తరళతరల నదసమ కుసుమ వినర విస్మృమర రజో ప్రజోపరాగంబున గాత్రమ్ములు చిత్రమ్ములుగా నుండి యుండి చండ కర కిరణ మండలంబు మెండుకొన నలరు జ్వాలాభీషణమ్మునఁ దరలి మరుమరీచి వీచికలఁ దిరిగితిరిగి సొరిగి, హరిణాంకోపల ఫలక కుల కలితాలవాల జాలమ్ముల నిండిన పజ్జ నలరు గొజ్జఁగి తీవల సీరు కొంత సేపు ద్రావుచు నంతలో నచట బింబితమ్ములగు తమవిచి

త్రగాత్రంబులు చూచిచూచి, విలక్షణ లక్షణ మృగమ్ములని యెంచి యుదంచిత భయమ్మునం బరువెత్తు కురంగ పుంగవమ్ములును, కురంగ పుంగవమ్ములం గనుంగొని యనంగ సంగర ప్రసంగమ్మునకుఁ బోషిత కురంగికలం గలియఁ బంచు పుళింద మిళింద సుందరాలకా బృందమ్ముల సల్లలిత చరణ పల్లవమ్ముల నుల్లసిల్లు మంజుతర కంజరాగ పుంజ పింజరిత మంజీర పుంజంబులం జెలువలరు శింజారవమ్ములకు బెదరి దిక్కుదిక్కుల దృక్కులు పిక్కటిల్ల మెల్లమెల్లన సంచరించు పరిసర సర స్తరంగ మాలికా డోలికా కేళికాశాలి కాంచన మరాళికా బాలికా జాలంబుల గరు త్పరంపరల తుంపురుల గుంపు తళుకొత్తు క్రొత్త ముత్తియంపు సంపదల నింప నింపు సొగసు పచ్చ గాత్టుల బిట్టు లవఘళించు పద్మినీ పత్రంబులఁ జూచి తివియఁదివుర నెంచు కుమారికల యాగమ్ములం గులుకు మెఱుంగులనియుఁ బ్రఫుల్ల పల్లవోల్లసిత సల్లకీ విటప విఘట నోచిత కరప్రచారంబులగు సామజ వారంబుల బృంహితంబు లురుములనియు, నావర్త వర్తనోద్వృత్త గంధ గంధవహా సంధుక్షిత విచిత్రపరాగ పూగంబులు పురందరశరాసన యోగంబులనియు, నిబిడ ఘన తమాల నికురుంబంబులం బరా లంబి కాదంబినీ డంబరంబులనియు, భ్రమించి సంభ్రమించి రమించు శిఖండి మండలంబుల పింఛసంచలన ప్రపంచమ్ములఁ గాంచి తలఁవాంచి గానతాన ప్రతానమ్ములఁ జాలించు

పటీర విటపి విటప కటీతటీనటన ఘటన పటుచటుల భుజంగ పుంగవాంగనలును, భుజంగపుంగవాంగనల సంగీత ప్రసంగంబునం గఱంగు కురంగటి యరుంగులం జెలంగు కలువరేని మానికంబుల నుల్లసిల్లు పెల్లు వెల్లువల నల్లనల్లన నల్లుకొను మల్లికావల్లికా మతల్లి కల చల్లని నీడల నుండియుండి, తెండొప తండంబులుగా మొందుకొని యొండొరులం జెండాడు వరాహ వ్యూహంబుల నష్ట దంష్ట్రికా ఘట్ట ఘట్టనంబులం బగులు వెదురుపొదల కణుపూడుపునం జిటిలు మౌక్తిక పటలంబులు తెలగాలునందాక, పుళిందబృంద సంధానిత నళికా పాళికోన్ముక్త గుళికా నికాయంబులని యురుకు మరు కురంగ పుంగవమ్ముల పొక్కిళ్ళం గక్కసంబులగు మార్గ మార్గ కిరాత జాత నిఖాత ఛురికాభి ఘాతంబునం జారు క్రొత్త కస్తూరికా వికారంబులం బొడము నరిం పరిమళ పరీణాహంబులునుం గలిగి డెందంబున కమందానందంబు సంపాదింప నెచ్చెలులతోడం గూడుకొని యచ్చెలువ యుద్యానంబుం బ్రవేశించు సమయంబున. 69

టీ॥ మఱియును - ఇంతేకాక, అయ్యుపవనంబు - ఆ యుద్యానము జవన... మెలకువలకున్, జవన - వేగము గల, పవన - గాలి యొక్క ప్లవన - దాటులచేత, విచలత్ - కదలుచున్న, అమంద - విస్తారమగు, తటినీ - నదులయొక్క, తట - ఒడ్డుల యొక్క, నికట - సమీపమందలి, చటుల - చంచలములగు, సురవిటపి - మందరావృక్షములయొక్క, పటల - సమూహమందు, నటత్ - ఆడుచున్న, ఏలా లతికా - ఏలకి తీగలనెడు, లాలిత - లాలింపఁబడు, డోలా - ఉయ్యేలలయందు, పరి

లోల - ఆసక్తులకు, అమరబాలా - దేవతా స్త్రీలచేత, కలిత - పలుకఁబడుచున్న, ఆలాపసుధా - అమృతము వంటి పలుకులయందు, లాలస - ఆసక్తులగు, వేలాపగ - హద్దులేని, లీలా - విలాసము చేత, వర - శ్రేష్ఠులగు, వైలాసిక - విలాస స్వభావులయొక్క, మాలా - పఙ్క్తిచేత, కృత = చేయఁబడిన, నీలాంబుజ బాణాంబక = నల్లకలువలే బాణములుగల మన్మథునకు (అనగాఁ గామోద్రేకమునకు) మూల = కారణమైన, ఆగమ = శాస్త్రముయొక్క, (అనగాఁ సంగీతముయొక్క) కోలాహల = కలకలముయొక్క, ఖేలా, విలాసముయొక్క, హాళిహాళిక = కంఠగగోళముయొక్క, మెలకువలకున్ - నేర్పులకు, మరుబల్కు = మారుమాట చెప్పునట్టి కలికివనో హారములగు, చిలుకపిండుకల - చిలుక పిల్లలయొక్క, తండంబులు = సమూహములు, ఉద్దండంబులగు, = తీక్ష్ణములగు తుండంబులన్ = ముట్టెలచేత, ఖండింపన్ = కొట్టఁగా, మెండుగన్ = అతిశయముగా, అవనిమండలంబునన్= భూప్రదేశంబున, పడు = పడినట్టి, ఫలఖండంబులు=పండ్లముక్కలు, మెసవి - తిని, అసమ = సమానములేని, కుసుమరస = మకరందమునకు, వశంబునన్ = స్వాధీనత్వముచేత, ముదముదయింపన్ - సంతోషము గలుగునట్లుగా, ఇంపుగాన్ - మనోహరముగా, పాడు-గానముఁజేయునట్టి, అభంగ = భంగములేని, భృంగాంగనల = ఆడు తుమ్మెదల యొక్క, సంగీతభంగి = గానరీతియొక్క, ప్రసంగంబునన్ = ప్రసక్తిచేత, అంతరంగంబులు = మనస్సులు, ఉప్పొంగన్, ఉబ్బఁగా, నిలచినిలచి = ఆగి యాగి, దర...రాగంబునన్ —దర = కొంచెముగా, తరళతర = మిక్కిలి చలించుచున్న లసత్ = ప్రకాశించుచున్న, అసమ = సమానములేని, కుసుమనిసర = పుష్పసమూహముయొక్క, విసృమర = వ్యాపించుస్వభావముగల, రజోవ్రజ = పరాగసమూహముయొక్క, ఉపరాగంబునన్ = ఆవరణముచేత, గాత్రమ్ములు = దేహములు, చిత్రమ్ములుగాన్ = చిత్రవర్ణములుగలవిగా, ఉండియుండి, చండకరకిరణమండలంబునన్ = సూర్యకిరణ సమూహమును, మొందుకొనన్ - వ్యాపించఁగా, అలరు = ఒప్పుచున్న, జ్వాలా = మంటలవలె, భీషణంబునన్ = భయంకరస్థితిచేత

మరలి మఱుఁగొని, మరుమరీచికలన్ - మరు = నీరులేని బయళ్ళయందైన,
మరీచికలన్ = ఎండమావులయందు, తిరిగితిరిగి = సంచరించి సంచరించి,
సొరిగి = మూర్ఛిల్లి హరి ..జాలంబులన్ - హరిణాంకోపల = చంద్రకాంత
మణులయొక్క, ఫలక = ఫలకములయొక్క కుల = సమూహముచేత, కలిత-
చేయఁబడిన, ఆలవాల = పాదులయొక్క, జాలంబులన్ - సమూహముల
యందు, నిండిన - పూరించిన, పజ్జనలరు - సమీపమందొప్పుచున్న, గొజ్జఁగి
తీవల - గొజ్జంగితీగలయొక్క, నీరు - జలము, కొంతసేపు - ఇంచుకసేపు,
త్రావుచున్ పానముసేయుచు, అంతలోన్ - అంతటిలో, అచటిలో, అచట
ఆ పాదులయందు బింబితంబులగు - ప్రతిఫలించిన, తమ విచిత్ర గాత్రంబులు
స్వీయములగు చిత్రశరీరములు, చూచి - ఆలోకించి, విల ... మృగమ్ములని,
విలక్షణ - వేఱు రూపుగల, లక్షణ-స్వరూపములుగల, మృగమ్ముల - మెక
ములని, ఎంచి - ఆలోచించి, ఉదంచితభయమ్మునన్ - అతిశయించిన బెదరు
చేత, పరువెత్తు - పరుగువాఱుచున్న, కురంగపుంగవమ్ములును- శ్రేష్ఠములగు
లేళ్ళును, కురంగ పుంగవమ్ములన్ - శ్రేష్ఠములగు లేళ్ళను, కనుంగొని -
చూచి, అనంగ... ప్రసంగమ్మునన్ - అనంగ సంగర - సంభోగము యొక్క
ప్రసంగంబునకున్ - ప్రసక్తికై, పోషితకురంగికలవన్ - పెంపుడు లేళ్ళను,
కలియఁబంచు - కలియుటకై పంపునట్టి, పులింద...బృందమ్ముల - పులింద -
చెంచువాండ్ర యొక్క, మిళిందసుందరాలకా - స్త్రీల యొక్క, బృందమ్ముల
సమూహముల యొక్క, సత్ - మంచివియగు లలిత - సుందరములగు,
చరణపల్లవమ్ములన్ - చిగుళ్ళవంటి పాదములయందు, ఉల్లసిల్లు - ప్రకా
శించుచున్న, మంజుతర - మిక్కిలి మృదువులగు, కంజరాగ - పద్మరాగముల
యొక్క, పుంజ - సమూహముచేత, పింజరిత - వ్యాపింపఁబడిన, మంజీర -
అందెలయొక్క, పుంజంబులన్ - సమూహములయందు, చెలువలరు -
శోభించుచున్న, శింజారవమ్ములకున్ - శింజాధ్వనులకు, బెదరి - భయపడి.
దిక్కు దిక్కులన్ - ప్రతి దిక్కులయందును, దృక్కులు - చూపులు,
పిక్కటిల్లన్ - విజృంభింపఁగా, మెల్ల మెల్లనన్ - మందమందముగా, సంచ

శించు - తిరుగునట్టి, పరి... జాలాంబుల - పరిసర - సమీపమండలి, సరః - మడుగుల యొక్క, తరంగ - అలలయొక్క - మాలికా - పంక్తులనెడి, డోలికా - ఉయ్యెలలయందు, కేలికా - క్రీడతోడ, శాలి - ఒప్పుచున్న కాంచనమరాళికా-బంగారపు ఆడ హంసలయొక్క. బాలికా-పిల్లలయొక్క. జాలంబుల-సమూహములయొక్క, గరుత్ - ఱెక్కల యొక్క, పరంపరల - పక్షులయొక్క, తుంపురుల - జలబిందువులయొక్క, గుంపు - సమూహము, తళుకొత్తు - తళతళలాడు, క్రొత్తముత్తియంపు - క్రొత్త ముత్తెములయొక్క సంపదలన్ - సంపత్తులచేత, ఇంపెసఁగు-మనోహరములగు, పచ్చరాతట్టుల-పచ్చరాళ్ళ ప్రదేశములయొక్క, బిట్టులు - అతిశయములు, అవఘళించు - తిరస్కరించునట్టి, పద్మినీ- తామరల పొదలయొక్క, పత్రంబులన్-ఆకులను, చూచి - వీక్షించి, తివియన్ - వానిలాగుటకు, తివురు నెంచు - వేడుక పడు, కుమారికల-చిన్నపిల్లలయొక్క, అంగమ్ములన్ - శరీరములను, కులుకు-శోభించునట్టి, మెఱుంగులనియు- మెఱుపులనియును, ప్రఫుల్ల......చారంబులగు, ప్రఫుల్ల - వికసించిన పల్లవ-చిగుళ్ళచేత, ఉల్లసిత - ప్రకాశింపఁజేయఁబడిన, సల్లకీ-అందుగుచెట్లయొక్క, విటప - శాఖావిస్తారముయొక్క, విఘటన - విరచుటకు, ఉచిత-తగిన, కర - తుండములయొక్క, ప్రచారంబులగు-ప్రసారముగలవియగు, సామజ- ఏనుఁగులయొక్క, వారంబుల-సమూహములయొక్క, బృంహితంబులు - బృంహితధ్వనులు, ఉరుములనియు - గర్జితములనియు, ఆవర్త......పూగంబులు-ఆవర్త, నర్తన-సుడి దిరుగుటయందు, ఉద్వృత్త - అతిశయించిన, గంధ - పరిమళయుక్తమైన. గంధవహ - గాలిచేత, సంధుక్షిత = కూర్చఁబడిన, విచిత్ర = అనేకవర్ణములుగల, పరాగ = పుష్పాదులయొక్క, పూగంబులు=సమూహములు, పురందర శరాసన-ఇంద్రధనుస్సుయొక్క, యోగంబులనియు - సంబంధములనియు, నిబిడతర - మిక్కిలిదట్టమగు, తమాల = చీకటిమ్రానుచెట్లయొక్క, నికురుంబంబులు — సమూహములు, అంబరా... డంబరంబులు, అంబర - ఆకాశమందు, అలంబశీలుచున్న, కాదంబినీ-మేఘపంక్తియొక్క, డంబరంబులనియు - ఆటోపము

లలియును భ్రమించి-భ్రమపడి, సంభ్రమించి - త్వరపడి, రమించు - క్రీడించు
నట్టి, శిఖండి మండలంబుల - నెమిలిగుంపులయొక్క, పింఛ - పురులయొక్క
సంచలన - కదలుటయొక్క, ప్రపంచమ్ముల-విస్తారములు, కాంచి - చూచి
తలల-శిరములు, వాంచి - వంచి గానతానప్రతానమ్ములన్ - సంగీతముల
యందలి తానముల సమూహములను, చాలించు = మానునట్టి, పటీర...
గళమును — పటీరవిటపి = మంచిగంధపు చెట్లయొక్క, విటప = శాఖావి
స్తారముయొక్క, కుటీ - చిన్నయిండ్లయొక్క, తటీ - ప్రదేశమునందు, నటన-
సంచారముయొక్క, ఘటన - కూర్పుటయందు, పటు - సమర్థములయిన,
చటుల-చంచలములగు. భుజంగపుంగవ = సర్పశ్రేష్ఠములయొక్క, అంగనలు
ను-స్త్రీలును, భుజంగపుంగవాంగనల-సర్పశ్రేష్ఠముల స్త్రీలయొక్క, సంగీత
ప్రసంగంబునన్ - గానప్రసక్తిచేత, కఱంగు - నీరసరించునట్టి, కురంగ
టి - దగ్గరనున్న, అరుంగులన్ - వేదికలయందు, చెలంగు - ఒప్పుచున్న, కలు
వరేని మానికంబులన్-చంద్రకాంతమణులచేత, ఉల్లసిల్లు - ప్రకాశించునట్టి
పెల్లు-విస్తారమగు, వెల్లువన్ - నీటికాలువలచేత, అల్లనల్లనన్ - మెల్లమెల్ల
గా, అల్లుకొను-ఆవరించునట్టి, మల్లికావల్లికామతల్లికల - శ్రేష్ఠములగు మల్లె
తీగలయొక్క, చల్లనినీడలన్ - శీతలచ్ఛాయలయందు, ఉండియుండి-నిలచి
నిలచి, తండోపతండంబులుగా, తెంపిలేక - మొందుకొని - అతిశయించి,
ఒండొరులన్ - అన్యోన్యమును, చెండాడు - కొట్టునట్టి, వరాహవ్యూ
హంబుల = పందులగుంపులయొక్క, దుష్ట-కఠినములగు, దంష్ట్రికా - కోరల
యొక్క, ఘట్ట - సమూహముయొక్క, ఘట్టనంబులన్ - దెబ్బలచేత, పగు
లు-బద్దలయిన, వెదురుపొదల - వెదురు డొంకలయొక్క, కణుపూడుపు
నన్ = కణుపులూడిపోవులచేత, చిటిలు-తూలునట్టి, మౌక్తికపటలంబులు -
ముత్తెపుసమూహములు, తటాలునన్ - చటుకున, తాకన్ - తగులఁగా, పు
ళింద......నికాయంబులు, పుళింద - చెంచువాండ్రయొక్క, బృంద - స
మూహముచేత, సందానిత-కూర్పఁబడిన, నళికా-తుపాకులయొక్క, పాళి
కా-పఙ్క్తిచేత, ఉన్ముక్త-విడువబడిన, గుళికా-గుండ్లయొక్క, నికాయంబు

లని-సమూహములసి, ఉరుకు - తూలిపడుచున్న, ఉరు — గొప్పవి యగు, కురంగ పుంగవమ్ముల - మృగములయొక్క, పొక్కిళ్ళన్ - నాభుల యందు, కక్కసంబులగు - కఠినములగు మార్గ - కస్తూరియొక్క మార్గ - వెదురుటగల, కిరాతజాత - చెంచువాండ్రసమూహముచేత, ఖాత = పాఱి తఁబడిన, ఛురికా = కత్తులయొక్క అభిఘాతంబున్ = దెబ్బచేత జారు - తొరగునట్టి, క్రొత్త - నవీనమయిన, కస్తూరికావికారంబులన్ - కస్తూరియొక్క వ్యాప్తిచేత, పొడము-పుట్టునట్టి, అరీణ - జారినట్టి, పరిమళ - వాసనల యొక్క పరీవాహంబులునున్ - ప్రవాహములును, కలిగి - ఉండి డెందంబునకున్ - మనస్సునకు అమంద - అధికమయిన. ఆనందంబు - సంతోషమును, సంపాదింపన్ - పుట్టించఁగా, అచ్చెలులతోడన్ - ఆచెలి కత్తెలతో కూడుకొని - కలసికొని, అచ్చెలువ -ఆచిన్నది, ఉద్యానంబునన్- ఉద్యానవనమును, ప్రవేశించు సమయంబునన్ - ప్రవేశించునప్పుడు,

క. వనపాలిక నత్తరినొక

వన పాలిక వినయ మొనయ ♦ వచ్చి జగజ్జీ

వన పాలిక యాకైరవ

వన పాలిక పాదములను ♦ బడి యిట్లనియెన్. 70

టీ. వనపాలికన్ వనపంక్తియందు, అత్తరిన్-ఆసమయమందు, ఒక వనపాలిక-ఒకవనమునుగాపాడువాడుది, వినయ మొనయన్-వినయ మొప్పునట్లు, వచ్చి-ఏతెంచి, జగజ్జీవనపాలిక, జగత్-లోకముయొక్క, జీవన-జీవితమును, పాలిక-పాలించునట్టి, ఆ-అట్టి, కైరవవనపాలిక· కైరవవన-కలువపాదను, ప - పాలించునట్టి చంద్రునివంటి, అలిక-లలాటముగలచిన్నదానియొక్క, పాద మునను-కాళ్ళపైని, పడి-ఒరఁగి, ఇట్లనియెన్-ఈప్రకారము జెప్పెను.

సీ. తొగకంటి! కంటె య ♦ ధ్వగ మాన లుంటాక

కంటకంబగు నీ కు ♦ రంటకంబు

నించుబోఁడిరో విలో ♦ కించితే మదభృంగ
కంపకంబైన యీ ♦ చంపకంబు
కంజాక్షి కనుఁగొంటె ♦ మంజరీ కింజల్క
మంజులంబైన యీ ♦ వంజులంబు
కాంచనాంగిరో విలో ♦ కించితే యుల్లాసి
కేసరంబైన యీ ♦ కేసరంబు
గీ. కీర కంఖాణ రింఖణ ♦ క్షీర పంచ
బాణ బహుళ ప్రతాప పా ♦ వక శిఖా ని
కాశ పల్లవ జాతమీ ♦ కాంత మూత
జాతమును జూచితే బాల ♦ చంద్రఫాల. 71

టీ. తొగకంటి-కలువవంటి కన్నులుఁగల యోచిన్నదానా, అధ్వ...కంట కంబు అధ్వగ-మార్గస్థులయొక్క (అనఁగా విరహావంతులయొక్క) మాన - గర్వమునకు లుంటాక - హరించునట్టి, కంటకంబగు - ముండ్లుగల, ఈకు రంటకంబున్-ఈపచ్చపువ్వుఁగోరంటచెట్టును, కంటే-చూచితివా, ఇంచు బోఁడిరో-చెఱకువలె మనోజ్ఞములగు నవయవములుగల యో చిన్నదానా, మద-మదముతోఁగూడిన, భృంగ-తుమ్మెదలకు, కంపకంబగు-కంపింపజేయు నట్టిదైన, ఈ చంపకంబున్-ఈసంపెంగచెట్టును, విలోకించితె-చూచితివా, కంజాక్షి-పద్మములవంటి నేత్రములు గల యో చిన్నదానా, మంజ...మంజుల, మంజరీ-పువ్వులగుత్తులయొక్క, కింజల్క-కేసరములచేత, మంజులంబైన-మృదువైన, ఈవంజులంబుఁజ=ఈయశోకవృక్షమును, కనుగొంటె-చూచితివా, కాంచనాంగిరో-బంగారమువంటి దేహముగల యోచిన్నదానా, -ఉల్లాసికేస రంబు-వికసించిన కింజల్కములుగల, ఈకేసరంబుఁజ=ఈపొగడచెట్టును, విలో కించితె-చూచితివా, కీర...జాతము, కీర కంఖాణ-చిలుకయే గుఱ్ఱముగల,

మన్మథునియొక్క, రింఖణ-చలనముగల, ధీర - గంభీరములైన, పంచబాణ-అయిదుబాణములయొక్క, బహుళ-విస్తారమగు, ప్రతాప పావక - ప్రతాపాగ్నియొక్క, శిఖా జ్వాలలతోడ, నికాశ — సమానమగు, పల్లవ — చిగుళ్ళయొక్క, జాతము సమూహముగల ఈ - ఇట్టి, కాంత - సుందరమైన, చూత - మామిడిచెట్లయొక్క, జాతమును - సమూహమును, బాలచంద్రఫాల- లేఁతచంద్రునివంటి లలాటము గల యోచిన్నదానా, చూచితే-కనుఁగొంటివా.

శా. సంతుష్టాంతర కంతురాజ కర వి ♦ శ్రాంతానలాంతశ్శిఖా
సంతప్తాంత లతాంత కుంత కృత దు ♦ స్సంతాప చింతా పరి
శ్రాంత స్వాంత నితాంతతాంతతరుణీ♦సంతాన మిక్కాననో
పాంతం బింతిరో నీవురా వనర మో♦దంతంబుచే బొల్చెడిన్ ॥72

టీ. సంతు......సంతానము, సంతుష్ట = సంతోషించిన, అంతర = అంతఃకరణగల, కంతురాజ = మన్మథరాజుయొక్క, కర = హస్తమందు, విశ్రాంత = నిలచియున్న, అనల = అగ్నియొక్క, అంతఃశిఖా = లోపలి జ్వాలలచేత, సంతప్త = కాల్పఁబడిన, అంత = చివరలుగల, లతాంత = పుష్పములనెడి, కుంత = ఈటెలచేత, కృత - చేయఁబడిన, దుస్సంతాప = దుష్టతాపము చేతనైన, చింతా = విచారము చేత, పరిశ్రాంత - అలసిన, స్వాంత - చిత్తము గలిగినట్టియు, నితాంత = అత్యంతము - తాంత = బడలికగల, తరుణీ - స్త్రీల యొక్క, సంతానము = సమూహముగల, ఇక్కాననోపాంతంబు = ఈవన ప్రాంతము, ఇంతిరో = ఓచిన్నదానా, నీవురాన్ నీవు రాఁగా వన రమోదంతంబుచేన్ = వనలక్ష్మి వార్తచేత, పొల్చెడిన్ = ఒప్పును.

క. అని వనపాలిక దెలుపఁగ
మనమున ముద ముదయమంద ♦ మందార లతా

ఘన సరణిఁ దరుణి చనుచోఁ
జనువున నవచంద్రిక యను ♦ సఖి యిట్లనియెన్॥ 73

టీ. అని = ఇట్లని, వనపాలిక = వనపాలిక, తెలుపఁగన్ - చెప్పఁగా మనమునన్ - మనస్సునందు, ముదము - సంతోషము, ఉదయమందన్ = పుట్టఁగా, మందారలతా = మందార వృక్షపు తీఁగలయొక్క, ఘన = గొప్పది యగు, సరణిన్ - త్రోవయందు, తరుణి - ఆచిన్నది, చనుచోన్ - వెళ్ళు నపుడు, చనువునన్ - స్నేహముచేత, నవచంద్రికయను సఖి - నవచంద్రిక యను పేరుగల చెలికత్తె, ఇట్లనియెన్ - ఈ ప్రకారము జెప్పెను.

చ. జలజలరాలుపూ లలర ♦ సాల రసాల రసాల రాజిలోఁ
పలఁ దగు కోకిల చ్ఛటల♦పాటల పాటల పావనామృతో
జ్జ్వలత దలిర్ప నేర్పఁగల ♦ వా కలవా కలవాణి యోర నీ
వ లరు లతాళి నేల నవ♦లా నవలానవ లాఘవంబునన్॥74

టీ. జల జల రాలు - జల్లున రాలునట్టి, పూలలరన్ - పుష్పములు వికసించఁగా సాల...లోపలన్ = సాల- మద్దులు, రసాల - తీయమామిళ్ళు అన్నట్టి, రసాల - వృక్షములయొక్క, రాజిలోపలన్ - పంక్తియందు, తగు - అమరిన, కోకిలచ్ఛటల - కోయిలగుంపుల యొక్క, పాటలన్ - గానము లను, పాటల...జ్వలత - పాటల - కలిగొట్టు చెట్లయొక్క, పావన - నిర్మలమయిన, అమృత= మకరందమువలె, ఉజ్జ్వలత - ప్రకాశము, తలిర్పన్ - ఒప్పునట్లు, నేర్పఁగలవా - కఱపఁగలవా, కలవాణి - అవ్యక్తమధురవాక్కు గల ఓచిన్నదానా, నీవు - అలరులతాళిన్ - పువ్వుతీవల గుంపునందు, ఓరఁగలవా = ఒరఁగఁగలవా, నవలా - ఓ చిన్నదానా, నవలాఘవంబునన్ - క్రొత్త యగౌరవముచేత, నవలు - నగలు, అననేల - పొందనెందుకు, వలా- (వబలకభేదముచేత) బలాయని ప్రశంసార్థము. (పువ్వుదీవలచెంత నిలువఁ

బడినచో, నగలు ధరించుట యగౌరవమే కాని వేరు లాభము లేదని తాత్పర్యము.)

చ. కల రవ కీర వార కలి ♦ కాకలికా కలికావికారముల్
తొలఁగక యొప్పు కల్పలత ♦ లోలత లోలతలోదరి వన
స్థలిఁ గనుఁగొంటె నీవు వని ♦ తా వని తావని తాపమందకీ
నెలవులుజూడుమా వరమ♦ణీ రమణీ రమణీయవైఖరిన్ ॥75

టీ. కల రవ కీర వార కలి కాకలికా, కల - అవ్యక్తమధురమగు, రవ = ధ్వనిగల, కీర = చిలుకల యొక్క, వార = సమూహముతోడ, కలి = విరోధముగల, కాకలికా = సూక్ష్మమధురధ్వనిగల యోచిన్నదానా, కలికా వికారముల్ = మొగ్గల ప్రామర్యములను, తొలఁగక = విడిపోక, కల్పలత = కల్పవృక్షులత, లోలతన్ = చాంచల్యముచేత, ఒప్పున్ = ప్రకాశించును, లోల తలోదరీ = చంచలమగు నరచేతివలె పలుచనగు నుదరముగల యోచెలీ నీవు = నీవు, వనస్థలిన్ - వనభూమిని కనుఁగొంటె, చూచితివా, వనితా - ఓచిన్నదానా, వని = ఈ యుద్యానము, తావని - నివాసస్థలమని, తాపమందకు - బాధజెందకుము. వరమణీ - శ్రేష్ఠములగు మణులుగలదానా, రమణీ = సుందరీ, రమణీయ వైఖరిన్ - మంచిరీతిచేత, ఈ నెలవులు జూడుమా = ఈస్థలములు గాంచుమా!

సీ. వనవన ప్రథిత దే♦వవ వనప్రియ కుహూ
ఘనఘన ప్రచిత రం♦జన జనంబు
కలకల స్ఫుర దగాం♦చలచల త్కుసుమ కే
వల నలద్భ్రమర పు♦ష్కల కలంబు
సరస రజ్యదురు కే♦సర సరప్రభవ దా
దర దర స్ఫురత కి♦న్నర నరంబు

ధగధగ జ్వలనపుం ♦ జగ జగజ్జయి సుమా
శుగ శుగర్దిత మనో♦జ్జ గజగమన
గీ. మలయ మలయజ ధరణిభృ ♦ ద్వలయ నిలయ
పవన జవ నట దురు లతో♦పవన భవన
భవ నవరజో ప్రజోదయ♦భాసురంబు
వాసి కెపుడెక్కెను వసంత♦వాసరంబు. 76

టీ. వన...జనంబు = వనవన = ప్రతివనమందును, ప్రథిత=ప్రసిద్ధమగు, కేవన = క్రీడగల, వనప్రియ=కోయిలలయొక్క, కుహూ = కో యనుధ్వనిచేత ఘనఘన = ఘనప్రకారమగునట్లు, ప్రచిత = వ్యాప్తమగు, రంజన - సంతోషముగల, జనంబు = మనుష్యులుగలదియు, కల.....కలంబు - కలకల ధ్వనులచేత, స్ఫురత్ - ప్రకాశించుచున్న, అగాంచల-కొండచివరలయందు చలత్ - కదులుచున్న, కుసుమ - పువ్వులయందు, కేవల - ముఖ్యముగా, వలత్ - చంచలించుచున్న, భ్రమర - తుమ్మెదలయొక్క, పుష్కల = విస్తారమగు, కలంబు - అవ్యక్తమధురధ్వనిగలదియు, సరస...వరంబు, సరస-మకరందముతో గూడినట్టియు, గజ్యత్ - ప్రకాశించుచున్న, ఉరు - గొప్పలగు, కేసరసర-పొగడపూదండలయందు, ప్రభవత్ - పుట్టుచున్న, ఆదర - ఆదరముగల, దరస్ఫురిత - ఇంచుకచలించుచున్న, కిన్నర- దేవయోని విశేషులను, నరంబు - మనుష్యులునుగలదియు, ధగ.........గమనము-ధగధగత్ ధగధగలాడుచున్న, జ్వలన - అగ్నికణములయొక్క, పుంజ - సమూహమును, గ - పొందిన, జగజ్జయి - లోకములనుజయించిన, సుమాశుగ - మన్మథునిచేతనైన, శుక్ - దుఃఖముచేత, అర్దిత - పీడించఁబడిన, మనోజ్జ = మనఃపద్మములుగల, గజగమనము - స్త్రీలుగలదియు, అలయ...భాసురంబు - అలయ - అణఁగిపోవని, మలయజ ధరణిభృత్ - మలయపర్వతముయొక్క, వలయ - మండలమందు, నిలయ - స్థానముగల, పవన - గాలియొక్క, జవ

వేగముచేత, నటత్ - కదలుచున్న, ఊరు - గొప్పలగు, లత - తీఁగలుగల, ఉపవనభవన - ఉద్యానగృహములయందు, భవ - పుట్టిన నవరజః - క్రొత్త పుష్పములయొక్క, వ్రజ = సమూహముయొక్క, ఉదయ - పుట్టువుచేత భాసురంబు - ప్రకాశించుచున్న, వసంతవాసరంబు- వసంతర్తు దినము, ఇపుడు ఈ కాలమందు, వానికెక్కను - ప్రసిద్ధికెక్కను.

చ. వనవనితా తనుస్ఫురిత♦వక్ర నఖాంకము లంగజాగ్నిలం
బన శరముల్ ప్రసూనరస♦వర్ష పురందర గోపముల్ సఖే
లన వనదేవతాచరణ♦లక్షణ లాక్షలు పక్ష్మలేక్షణా
మనసిజ దావపావక స♦మగ్ర శిఖల్ దగెఁగింశుకావళుల్.77

టీ. వన...నఖాంకములు, వనవనితా = వనమను స్త్రీయొక్క, తను= శరీరమందు, స్ఫురిత = ప్రకాశించుచున్న, వక్ర = వంకరలైన, నఖాంకములు = నఖక్షతములైనట్టివియు, అంగ...శరముల్, అంగజ = మన్మథుని యొక్క, అగ్నిలంబన = అగ్నిని జల్లుచుండు, శరముల్ =బాణములైనట్టివియు, ప్రసూన...గోపముల్, ప్రసూన రస = మకరందములయొక్క, వర్ష = వానల యందలి, పురందరగోపముల్ = ఆర్ద్రపురుగులైనట్టివియు, సఖేల...లాక్షలు, సఖేలన = విలాసములతోఁగూడిన, వనదేవతా = వనలక్ష్మియొక్క, చరణ లక్షణ = పాదచిహ్నములయందలి, లాక్షలు = లాక్షారసములైనట్టివియు, పక్ష్మశిఖల్- పక్ష్మలేక్షణా = స్త్రీలయందలి, మనసిజ = కామునియొక్క, దావపావక = కార్చిచ్చుయొక్క, సమగ్ర = సంపూర్ణములగు, శిఖల్ = జ్వాలలయిన, కింశుకావళుల్ = మోదుగపువ్వులపంక్తులు, తగెన్ = అను కూలముగా నుండెను.

సీ. గళితమై యరవింద♦మిళితమై మకరంద
మొలయ గిన్నెలఁ దేనె♦లుంచ వలసి

లులితమై పవన సం♦చలితమై సుమబృంద
  మెనయఁ బూవుల పాన్పు♦ వేయ వలదు
కలితమై తరుముఖ♦స్ఖలితమై విరిధూళి
  నెరయఁ జొక్కపు బుక్క♦ నింపవలదు
లలితమై పికముఖో♦జ్జ్వలితమై పంచమ
  స్వరము మించ విపంచి♦నరయ వలదు
గీ. వల్లరిత మల్లివల్లిమ♦తల్లి వెల్లి
  తములు పొద లుల్లసిల్ల సు♦న్నము దలిర్ప
  నలరు నుల్లడపట్టు శే♦వలను నావ
  హింప నుల్లాస గృహము లా♦శింప వలదు. 78

టీ. గళితమై = జారినదియై, అరవిందమిళితమై = పద్మములయందుఁ గలసినదియై, మకరందము=పూదేనె, ఒలయన్=వ్యాపించఁగా, గిన్నెలన్ = పాత్రిములయందు, తేనెలు = మధువులు, ఉంచవలదు = ఉంచనక్కరలేదు, లులితమై = రేగినదియై, పవనసంచలితమై = గాలిచేతఁ గదలుచున్నదియై, సుమబృందము = పుష్పసమూహము, ఎనయన్ = కలయఁగా, పూవుల పాన్పులు = పుష్పశయ్యలు, ఏయవలదు = వెయ్యనక్కరలేదు, కలితమై = శోభించుచున్నదియై, తరుముఖ = వృక్షములు మొదలగువానివలన, స్ఖలితమై= తొట్రుపడినదియై, విరిధూళి = పూదుమారము, నెరయన్ = ప్రకాశించఁగా, చొక్కపుబుక్క = సొగసైనబుక్కా, నింపవలదు = నిండించనక్కరలేదు, లలితమై = సుందరమై, పికముఖోజ్జ్వలితమై = కోయిలయొక్కనోటఁ బ్రజ్జ్వరిల్లుచున్నదియై, పంచమస్వరముమించన్ = పంచమధ్వని యతిశయించఁగా, విపంచిన్=వీణను, అరయవలదు=చూడనక్కరలేదు, వల్ల.. ల్లితములు, వల్లరిత = పూగుత్తులెత్తిన, మల్లి వల్లిమతల్లి=శ్రేష్ఠములగు మల్లితీఁగెలచేత, వెల్లిత

ములు = అల్లుకొనబడిన, పొదలు = పొదరిండ్లు, ఉల్లసిల్లన్=ప్రకాశించఁగా, నున్నముదలిర్పన్ = నున్నపురుగాతలొప్పునట్లు, అలరు = ప్రకాశించునట్టి, ఉల్లడపట్టు = ఖాదినియగు తెలిపట్టుబట్టయొక్క, తీవలను = ఒప్పిదముఁనను, ఆవహింపన్ =ధరించునట్లుగా, ఉల్లాసగృహములు=క్రీడాగృహములు, ఆశింప వలదు = కోరనక్కరలేదు

ఉ. బాలరొ యీమధూకతరు♦పజ్క్తివినోదముజూడు చేడియల్
మేలగుతేనెలాని మద ♦ మీలిత లోల విలోచనాంతలై
వ్రాలుచుఁ బుక్కిటన్మిగులు♦వానిని గ్రాయఁగ బూవు పుక్కిటం
దాలుచు తేనెపై నుమిసెఁ♦దా నహహా కలికోపక్లృప్తిచేన్.

టీ. బాలరో = చిన్నదానా, ఈమధూకతరుపఙ్క్తి = ఈయిప్పచెట్ల వరుసయొక్క, వినోదమున్ = సంతోషమును, చూడు=కన్గొనుము, చేడియల్ =స్త్రీలు, మేలగు తేనెలు = మంచిమధువులు, అని = త్రాగి, మద... తలై మద = మత్తుచేత, మీలిత = మూయఁబడిన, లోల = చంచలములగు, విలోచనాంతలై = నేత్రాంతములు గలవారై, వ్రాలుచున్ = తూలుచు, పుక్కిటన్ = బుగ్గలలోపల, మిగులువాని = యెక్కువయయినవానిని, క్రాయఁగన్ = కక్కగా, తాను=ఇప్పయనుట, పూవుపుక్కిటన్ = పుష్పమనెడు పుక్కిటియందు, తాలుచు = ధరించునట్టి, తేనెన్ = మధువును, కలికోపక్లృప్తిచేన్ = కలి = ద్వేషముచేతనైన, కోప = కోపముయొక్క, క్లృప్తిచేన్ = చేయుటచేత, కలికా = మొగ్గలయొక్క, ఉపక్లృప్తిచేన్ = రచన చేతననియు, ఉమిసెన్ = ఉమ్మివేసెను, అహహా = ఆనందార్థకమగు నవ్యయము.

ఉ. కొమ్మరొ పువ్వుగుత్తి కొన ♦ కొమ్మనుగాంచి గ్రహించ
నెంచుచుం। గ్రమ్మిచెలుల్ పదంబుపృథు ♦కాండమునం దు

నుపంబొసంగఁగఁబు । ష్పమ్ముల శోకమూలమునఁ ♦ బ్రాయఁ
పుబాలల కాలుసోఁకినం । గ్రమ్మవె పల్లవప్రకృతి ♦ గల్గినచోఁ
సుమనో వినోదముల్. ౮౦

టీ. కొమ్మరో = చిన్నదానా, చెలుల్ = స్త్రీలు, పూవుగుత్తి = పువ్వ
లగుత్తిని, కొనగొమ్మను = చివరకొమ్మయందు, కాంచి = చూచి, గ్రహిం
చన్ = పుచ్చుకొనుటకు, ఎంచుచున్ = తలఁచుచు, క్రమ్మి = ఆవరించి,
పదంబు = పాదము, పృథుకాండమునందున్ = గొప్పమ్రానియందు, ఉను
పన్ = ఉంచఁగా. పుష్పమ్ములు = పువ్వులు, అశోకమూలమునన్ = అశోక
వృక్షముయొక్క మొదటియందు, పొసంగున్ = బాగుగనుండును, ప్రాయ
పుబాలల = యౌవనముగల స్త్రీలయొక్క, కాలుసోఁకినన్ = పాదముప్రస
రించఁగా, పల్లవప్రకృతి = విటస్వభావము, చిగుళ్ళస్వభావమనియు, కల్గిన
చోన్ = ఉన్నచోట, సుమనోవినోదముల్ = తెస్సయయిన చిత్తవినోద
ములు, పుష్పవినోదములనియు, క్రమ్మవె = వ్యాపించవా.

చ. కలికికవుంగిటంగురవ ♦ కమ్ములఁగొమ్మలు నెమ్మిఁగ్రమ్మఁచోఁ
వలఁగొనుగబ్బిగుబ్బలను ♦ వర్తిలు వర్తులతాకఠోరతల్
దెలసి మదిన్ముదం బలరఁ ♦ దేరు వసంతుని హర్షబాష్పముల్
పులకలనంగ రంగలరెఁ ♦ బుష్పరసమ్ములుఁ బుష్పపాళికల్. 81

టీ. కలికి = ఓచిన్నదానా, కొమ్మలు = స్త్రీలు, కవుంగిటన్ =
కౌఁగిటియందు, కురవకమ్ములు = గోరంటచెట్లు, నెమ్మిన్ = ప్రీతిచేత, క్రమ్మ
చోన్ = ఆవరించుచుండఁగా, వలఁగొను = చుట్టుకొనిన, గబ్బిగుబ్బలను =
దృఢములగు స్తనములయందు, వర్తిలు = ఉండునట్టి, వర్తులతాకఠోరతల్ =
గుండ్రదనమును కాఠిన్యమును, తెలసి = ఎఱిఁగి, మదిన్ = మనస్సునందు,
ముదంబలరన్ = సంతోషమొప్పునట్లుగా, దేరు = బయలువెడలునట్టి, వసం
తుని = వసంతునియొక్క, హర్షబాష్పముల్ = సంతోషముచేతనైన కన్నీ

ళ్ళును, పులకలు = పులకాంకురములును, అనంగన్ = అనునట్లు, పుష్ప రసమ్ములు = మకరందములును, పుష్పపాళికల్ = పుష్పపఙ్క్తులును, రంగలరెన్ = ప్రకాశించెను.

రగడ

మధుర మధురసైక పాక ♦ మహిత ఫల రసాలసాల
పృథివి నధివసించు మించు ♦ పికము జూడ వేల బాల
తొగరు జిగురులందు జిందు ♦ తొలి మధూళిసోన వాన
కెగరు పొగరు తేటికోటి ♦ నెనయు మనుపమాన చాన
మాటి మాటి కింపునింపు ♦ మఱియు పవనుఁడంచు నెంచు
నాటి నాటికిందు విందొ ♦ సర్చ్ఛవిరులమించు మించు
కంటె కంటి విల్లు జెల్లు ♦ ఘనుని మేటిఘాటి ఘోటి
యంటి గంటిసేయు మేయు ♦ నరుణ బింబ కోటి బోటి
బాల మాలతీల తాల ♦ వాల జాలమందుఁ బొందు
సేల మూల రాల లీల ♦ నీలమాల నందు నింగు
నుల్లముల్లసిల్లుఁ బల్ల ♦ వోల్లస ల్లవంగ భృంగ
మల్ల హృల్ల ఫుల్లఫుల్ల ♦ మల్లివల్లులం గనంగ
కందుఁ డిందు చందు పొందు ♦ గ్రందుగం దనర్చి పేర్చు
కుంద బృంద మందు నిందుఁ ♦ గుందుఁ జెంద కేర్చి కూర్చు
తేనెసోన లీన నీన ♦ దీ నవీన కమల కమల
లోన గాన లీనమాన ♦ లూన సూన గములుగములు. 82

టీ. బాల = ఓచిన్నదానా, మధుర...పృథివిన్, మధుర = తియ్యనైన, మధురస = మకరందములయొక్క, ఏక = ముఖ్యమయిన, పాక = పరిపాకము

చేత, మహిత = గౌరవించఁబడు, ఫల=పండ్లుగల, రసాలసాల=మామిడిచెట్ల యొక్క, పృథివిక్=భూమియందు, అధివసించు=పొందునట్టి, మించు=అతిశయించునట్టి, పికముక్ = కోయిలను, చూడు = వీక్షించుమా, అనుపమాన = సామ్యములేని, చాన=ఓచిన్నదానా, తొగరు చిగురులందున్ = ఎఱ్ఱని పల్లవములయందు, చిందు = తూలిపడిన, తోఁగి = క్రొత్తదియగు, మధూళి = మకరందముయొక్క, సోనవానకున్ = ధారావర్షమునకు, ఎగరు=ఎగరుచున్న, పొగరు = గర్వించిన, తేటికోటిక = తుమ్మెదలసమూహమును, ఎనయుము=పొందుము, మలయపవనుఁడు=మలయమారుతము, మాటిమాటికిక్-మరలమరల, ఇంపునింపుక్=సంతోషమునిచ్చును, అంచు నెంచు అనియెంచు, నాటినాటికిన్=నానాటికి, ఇందుక్=ఇచట, విరులక్ = పువ్వులయందు, మించు-అతిశయించునట్టి, మించు- కాంతి, విందొనర్చున్-ఆనందము గలిగించును, కంటె-చూచితివా, కంటికిల్లుజెల్లు-కన్నుగలధనువొప్పునట్టి, ఘనుని-గొప్పవాఁడగు మన్మథునియొక్క, మేటి-గొప్పదియగు, నాటి=దాడియందలి, ఘోటి-గుఱ్ఱమగుచిలుక, అంటి-తాకి, బోటి-ఓచిన్నదానా, అరుణబింబకోటిన్-ఎఱ్ఱని దొండపండ్లసమూహమును, గంటినేయుక్=కాటునేయును, మేయుఁన్-తినును, బాల...మందన్, బాల-లేతయైన, మాలతీలతా-మాలతీలతలయొక్క, ఆలవాలం-పాదులయొక్క, జాలమందున్-సమూహమందు, పొందు-అనుకూలమగు, నేలన్-భూమియందు, మూల - ప్రక్కయందలి, రాల-రాళ్ళయొక్క, లీల-శోభ, నీలమూలన్-నీలములపంక్తిని, ఇందున్-ఇక్కడ, అందున్- పొందును, సల్లవో—కల్లులన్- పల్లవ-చిగుళ్ళచేత, ఉల్లసత్-ప్రకాశించుచున్న, లవంగ-లవంగవృక్షములను, భృంగమల్ల-గొప్పతుమ్మెదలయొక్క, హృత్-హృదయమును, ల=స్వీకరించుచున్న, ఫుల్లఫుల్ల-మిక్కిలివికసించిన, వల్లివల్లుఁక - వల్లితీగలను, కనంగక - చూడఁగా, ఉల్లము-హృదయము, ఉల్లసిల్లున్-ఆనందించును, కందు=కళంకము, డిందు-నశించిన, చందు-చంద్రునియొక్క, పొందు-కలయిక, క్రందుగక్-తరచుగా, తనర్చి-ఒప్పి, పేర్చు=అతిశయించునట్టి, కుందబృందము-మల్లికలసమూహము,

అందు నిందుఁ-అక్కడనిక్కడ, కుంటుఁజెందక-తక్కువనుపొందక, ఏచి-అతిశయించి, కూర్చు-కూడబెట్టునట్టి, తేనెసోనలు-మధువర్షములు, ఈనఁగ-పుట్టించఁగా, ఈ-ఈకాన్పించుచున్న, నవీ-నదియందైన, నవీన నూతనమయిన, కమల-పద్మములయొక్క, కమలశోకఁగ-శోభఁశోపల, కానఁగ-మాడఁగా అలూన-తుంచఁబడని, నూన-పువ్వులను, గనులు-పొందిన, గములు-సము దాయములు, లీనహాఁగ-అణగును.

చ. పరగు చిరత్న రత్నములు ♦ బన్నిన పాదులు పాదులం దరుల్
తరువులపై విరుల్ విరులఁ ♦ దాఁను మధూళిమ ధూళిపై రజం
బు రజమునఁ మదభ్రమర ♦ ముల్ భ్రమరంబుల సుస్వ
రంబు సు । స్వరమునఁ బంచబాణ విభ ♦ వంబులుఁ బాటి
లుబోఁటి యివ్వనిన్. 83

టీ. బోటి - ఓ చిన్నదానా, ఇవ్వనిఁ - ఈవనమందు, పరగు - ఒప్పునట్టి, చిరత్న - చిరకాలపువి యగు, రత్నములు - మణులు, పన్నిన - కూర్చిన, పాదులఁ - కుదుళ్ళయందు, తరుల్ - వృక్షములును, తరువులపైన్ వృక్షముల మీఁద, విరుల్ - పువ్వులును, విరులన్ - పువ్వులయందు, తావుల మధూళి - ఎఱ్ఱనిమకరందమును, మధూళిపైఁ - మకరందముపైని, రజంబు - పుప్పొడియును, రజమునఁ - పుప్పొడియందు, మదభ్రమరముల్ - మత్తతోఁగూడిన తుమ్మెదలును, భ్రమరంబులన్ - తుమ్మెదలయందు, సుస్వరంబు మంచిస్వరమును, సుస్వరమునన్ - మంచిస్వరమందు, పంచబాణవిభవంబులు మన్మథవైభవములును, పాటిలుఁ - ఒప్పును.

సీ. లలన యీదేవ వ ♦ ల్లభ సమాజము లెల్లఁ
బాసఁగు సదానవ ♦ స్ఫూర్తి నిచట
కలికిరో ఘన గంధ ♦ కలిత పున్నాగముల్
హారులకు హర్షంబు ♦ నెరపు నిచట

కలవాణి చక్కెర ♦ కవణంపు విహగముల్
సంకులాస్యమున బొ ♦ సంగు నిచట
శంపా సదృశ గాత్రి ♦ చంపకమ్ములతోన
భ్రమర కామోదంబు ♦ బరఁగు నిచట
గీ. సజ్జ ఘన మంకిల స్ఫుర ♦ చ్చంచ లాంశు
కాంత విహృతులు హంస కా ♦ త్యంత రుచికిఁ
గారణముగాఁ దగిన నీస ♦ కాశమహిమ
నెంత యెంతటి మహిమ లిం ♦ పెసఁగు నిచట. 84

టీ. లలన=ఓచిన్నదానా, ఈ దేవతలవల్లభ సమాజము లెల్లన్ - ఈ దేవతా శ్రేష్ఠసమూహములన్నియు, పొన్నచెట్లగుంపులన్నియుననియు, సదానవ=దానవులతోఁగూడిన, స్ఫురణన్ = స్ఫూర్తిచేత, సదా = ఎల్లప్పుడును, నవ, క్రొత్తదియగు, స్ఫురణన్ - స్ఫూర్తిచేతననియు, ఇచటన్ - ఇక్కడ పొసఁగున్ - అనుకూలించును. (దేవతాసమూహము దానవ స్ఫురణచేఁ బొసఁగుట విరోధము. రెండవయర్థముచేత నది పోవుచున్నది. ఈ విరోధము తోచుటకు ముందుఁ జెప్పఁబోవునట్టి 'ఎంత యెంతటి మహిమ లింపెసఁగు' ననునది కారణము. ఇట్లే పయింగూడ నూహించవలయును.) కలికిరో - ఓ చిన్నదానా ఘనగంధకలితపున్నాగముల్ - గొప్ప గర్వము గల పురుషగజములు, గొప్ప వాసనగల పొన్నచెట్లనియును, హరులకున్ - సింహములకు, కోతులకనియును, ఇచటన్ - ఇక్కడ, హర్షంబు - సంతోషము, నెరయఁజేయున్ అతిశయింపఁజేయును, కలవాణి - అవ్యక్తమధుర వాక్కులు గల యోచిన్నదానా, చక్కెర కవణంపు విహగముల్ - పంచదార దాణాగల పక్షులు, అనఁగాఁ జిలుకలు, సంకులాస్యమునన్ - సంకు పిల్లలనాట్యముచేత, సంకులమగు ఆస్యమునన్ = ముఖముచేత, (అనఁగాఁ బలుకుచుండు నోటిచేతనని యర్థము.) ఇచటన్ = ఇక్కడ, పొసఁగుచుండున్ = ఒప్పుచుండును. శంపా

సదృశగాత్రి = మెఱపుతోఁ దుల్యమగు శరీరముగల యోచిన్నదానా ! చంపకమ్ములతోన = సంపంగి పువ్వులతోనే, సంపంగి నూనెతో ననియు భ్రమరకామోదంబు = తుమ్మెదల యానందము, ముంగురుల పరిమళ మనియును, ఇచటన్ = ఇక్కడ, పరగున్ = ఒప్పును, సజ్జ...విహృతులు. సజ్జ = సిద్ధముగనున్న, ఘనమండల = మేఘమండలమందు, స్ఫురత్ = ప్రకాశించుచున్న, చంచలా = మెఱపులయొక్క, అంశు = కిరణముల యొక్క, కాంత = మనోహరమగు, విహృతులు = విహారములు, సత్ = యోగ్యమైన, జఘన మండల = పిఱుదునందు స్ఫురత్ = ప్రకాశించుచున్న, చంచల = కదులుచున్న. అంశుక = వస్త్రముయొక్క, అంత = చివరయొక్క, విహృతులు = విలాసములనియును, హంసకాత్యంతరుచికిన్ = హంసలయొక్క యంతములేని కాంతికి, కాలికడియముల గొప్ప కాంతికి ననియును, కారణముగాన్ = హేతువుగా, తగిన = ఒప్పిన, నీసకాశమహిమన్ = నీసామీప్య మహత్త్వముచేత, ఇచటన్ = ఇక్కడ, ఎంతెంతటిమహిమలు = ఎంతెంతమాహాత్మ్యములు, ఇంపెసఁగున్ = శోభించును.

లయగ్రాహి.

కుందముల బృందములఁ జిందు మకరందముల
బిందువుల నందుకొని డెందము లమందా
నంద రస కందళము లందవుల మందగతు
లం దగు మిళిందముల సుందరులు మింటన్
గ్రందుపడ నందమగు చందనగిరిం దనరు
పెందరులఁ గ్రొందరుల సందుల రజోని
ష్యందముల యందు రవి సుందరి మెయిం దనివి
పొందుపడఁగం దిరుగు మంద పవనమ్ముల్. 85

టీ. కుందములబృందమునన్ = మల్లితీఁగలసమూహమందు, చిందు = రేఁగుచున్న, మకరందముల బిందువులన్ = మకరందబిందువులను, ఆదుకొని = పుచ్చుకొని, డెందముల = హృదయములు, అమం...దళములన్, అమంద = గొప్పదియగు, ఆనందరస = సంతోషరసముయొక్క, కందళములన్ = మొలకలయందు, తవులన్ = తగులునట్లుగా, మందగతులన్ = మందసంచారముల చేత, తగు = ఒప్పుచున్న, మిళిందముల సుందరులు = ఆఁడుతుమ్మెదలు, మింటన్ = ఆకాశమందు, క్రందుపడన్ = ధ్వనించుచుండఁగా, అందమగు = సొఁగసైన, చందనగిరిన్ = మలయపర్వతమందు, తనరు = ఒప్పునట్టి, పెందరులన్ = పెద్దగుహాలయందు, క్రొందరుల = క్రొత్తచెట్లయొక్క, సందులన్ = మధ్యములయందు, రజోనివ్యందములయందున్ = పుష్పాదియొక్క జాఁటలయందు, రవిసుందరి మెయిన్ = ఛాయాదేవియొక్క శరీరమందు. (ఇచట లక్షణచే నీడయందని యర్థము) తనివి పొందుపడఁగన్ - తృప్తి యాఁకహిల్లునట్లుగా, మంద పవనమ్ముల్ - మందమారుతములు, తిరుగున్ - సంచరించును

క. వనజాతగంధి యిటుల
వ్వనజాతవిలాస మెల్ల ♦ వర సఖి దెలుఁపన్
గనుచు నొకానొక పొదరిం
టను జేరి నిదాఘ జలక ♦ ణ లసిత ముఖియై. ౪౯

టీ. వనజాతగంధి = పద్మమువంటి పరిమళముగల యాచిన్నది, ఇటులు = ఈప్రకారము, అవ్వనజాత విలాసమెల్లన్ - ఆవనసమూహముయొక్క శోభ యంతయు, వరసఖి - శ్రేష్ఠురాలగు చెలికత్తె, తెలుపన్ - చెప్పఁగా, కనుచున్ - చూచుచు, ఒకానొక పొదరింటను - ఒక నికుంజమందు, చేరి = ప్రవేశించి, నిదా...ముఖియై - నిదాఘజలకణ-చెమటబిందువులచేత, లసిత-ప్రకాశింపఁజేయఁబడిన, ముఖియై = ముఖముగలదియై.

క. మావుల క్రోవుల పూవుల
తావుల తావలములైన ♦ తావుల నలరుం

దీవల నావల నీవలఁ
దావెలిగా వెలయుఁదార్చి ♦ తమి నొకచోటన్. 87

టీ. మావుల...గలములు - మావుల = మామిడి చెట్లయొక్కయు, క్రోవుల = గోరంటు చెట్లయొక్కయు, పూవుల = పుష్పముల యొక్క, తావుల-పరిమళములయొక్క, తావలములైన - స్థానములయిన, తావులన్ - చోటులయందు, అలరుఁదీవలన్ - పువ్వుదీఁగలచేత, ఆవల నీవలన్ - అవతల నివతలను, తాన్ - అనఁగా నాచిన్నది, వెలిగాన్ - వెలుపలగా, వెలయన్ - ఉండునట్లుగా, తార్చి - తారసిల్లఁజేసి, తమిన్-ప్రీతిచేత, ఒకచోటన్ - ఒకస్థలమందు.

శా. మందస్పందన చందనానిల చల ♦ న్మందారబృందాసవ
స్యందానంద మిళన్మిళింద మహిళా♦సందోహ సందానితా
మందోద్గాన కళా ద్రవన్నవమణీ ♦ మాలాలవాలోపకం
ఠేందుప్రస్తర పట్టికన్నిలచుచో ♦ నిచ్ఛారతిన్నెచ్చెలుల్.

టీ. మంద...పట్టికన్ = మందస్పందన = మెల్లగాఁ గదలుచున్న, చందన-మంచిగంధపుచెట్లయందలి, అనిల - గాలిచేత, చలత్ - కదలుచున్న మందార బృంద - కల్పవృక్ష సమూహముయొక్క, ఆసవ = మకరందము యొక్క, స్యంద - కారుటయందు, ఆనంద - సంతోషముతోడ, మిళత్ - కూడుకొనుచున్న, మిళింద మహిళా - ఆడుతుమ్మెదలయొక్క, సందోహ - సమూహముచేత, సందానిత-కూర్పఁబడిన, అమంద-విస్తారమయిన, ఉద్గాన-ఉన్నతగానముయొక్క, కళా - శిల్పముచేత. ద్రవత్ - కరగుచున్న, నవమణీ - నూతనమణులయొక్క, మాలా - పఙ్క్తియొక్క, ఆలవాల - పాదుల యొక్క, ఉపకంఠ - సమీపమందలి, ఇందుప్రస్తర - చంద్రకాంతశిలల యొక్క, పట్టికన్ - పలకయందు. నిలచుచోన్ - నిలచియున్నప్పుడు. ఇచ్ఛారతిన్ - స్వేచ్ఛాసక్తిచేత, నెచ్చెలుల్ - చెలికత్తెలు

క. ప్రసృమర కుసుమ రస రభస
భసల సముదయంబుఁ దోలి ♦ ప్రవికసిత బిస
ప్రసవ సహస్రము గైకొను
రసమున సరసికిని జనిరి ♦ రమణి యనుజ్ఞన్. 89

టీ. ప్రసృమర... సముదయంబునన్ - ప్రసృమర - వ్యాపించుచున్న. కుసుమరస-మకరందమందు, రభస - వేగముగల, భసలసముదయంబున్ - తుమ్మెదగుంపును. తోలి-వెడలఁగొట్టి, ప్రవిక... సహస్రమున్-ప్రవికసిత-వికసించిన, బిసప్రసవ-పద్మములయొక్క, సహస్రమున్-అనేకములను, కైకొను రసమునన్-పుచ్చుకొనుటయందలి యాసక్తిచేత, రమణియనుజ్ఞన్ - ఆచిన్నదాని యాజ్ఞచేత, సరసికిన్-కొలనికి, చనిరి-వెళ్ళిరి.

వ. అంత. 90

సీ. గగన రంగస్థలీ ♦ కలిత నర్తన మరు
త్పద పత న్మరకతాం ♦ గద మనంగ
జవ నవ ప్లవనవ ♦ ద్రవి శతాంగ తురంగ
గళ గళ ద్ధరిదశ్వ ♦ ఘంట యనఁగ
బహుళ గాంగ తరంగ ♦ బంధు రోత్పాతిత బు
ష్యతుల శీత తులసీ ♦ తతియనంగ
సరభ సామర వధూ ♦ కర పత త్సర పుష్ప
పూర్ణ హారి త్పాత్ర ♦ పుటమనంగ
గీ. సమసుమని తూరి జిగిమీరి ♦ సెమను దేరి
కరువలుల దారి నెగఁబారి ♦ కడకుఁ జేరి
తలిరుల కటారి వలకారి ♦ ధాటి ఘోటి
చిలుక చిలుకలకొలికి ముం ♦ గలను నిలచె 91

టీ. గగన...మనంగ, గగన-ఆకాశమనెడు, రంగస్థలీ - నాటకస్థలమందు, కలిత-చేయఁబడిన, నర్తన-నాట్యముగల, మరుత్ - వాయుదేవుని

యొక్క, పద-పాదములవలన, పతత్-పడుచున్న, మరకత-మరకతవికారమగు, అంగదమనంగన్-అందెయనునట్లు, జవ...యనఁగ,జవ వేగముచేత, నవ-నూతనమైన, ప్లవనవత్-తూలుగలిగిన, రవిశతాంగ-సూర్యరథముయొక్క, తురంగ-గుఱ్ఱముయొక్క, గళ-కంఠమువలన, గళత్-జారుచున్న, హారిదశ్వ-సూర్యునిగుఱ్ఱముయొక్క, ఘంటయనఁగల్-గంటయోయనునట్లు,బహుళ...యాసంగల్, బహుళ-విస్తారమైన, గాంగ-గంగాసంబంధులగు, తరంగ-అలలవలన, బంధుర-ఉన్నతముగా, ఉత్పతిత-ఎగురుచున్న, ఋషి-మునులయొక్క, (మునులు పూజలుచేసి గంగలో విడచిన నిర్మాల్యతులసియనుట) అతుల-సామ్యములేని, శీత-చల్లనైన, తులసీ-తులసీదళములయొక్క, తతియనంగల్-సముదాయమనునట్లుగా, సరభ...మనఁగ, సరభస-వేగముతోఁగూడిన, అమరవధూ-దేవతాస్త్రీలయొక్క, కర-హస్తమువలన, పతత్-పడుచున్న, సురపుష్ప-మందారపుష్పములచేత, పూర్ణ-నిండిన, హరిత్-పచ్చనైన, పత్త్రపుటమనంగల్-ఆకుపొట్లమనునట్లుగా, సమయమని-ఇది తాను వచ్చుట కనుకూలమైన వేళయని, తూరి-చొచ్చి, జిగిమీరి-శోభచే నతిశయించి, సెమముదేరి - ఆయాసముఁదీర్చుకొని,(సెమమనునది శ్రమశబ్దభవమని తోఁచుచున్నది.)కరువలిలదారిన్-ఆకాశమందు, ఎగఁబారి-ఎగఁబ్రాకి, కడకుఁజేరి - దగ్గిరకువచ్చి, తలిరులకటారి మన్మథుఁడనెడు, వలకారి-హొహాకారియొక్క, ధాటి - దాడియందలి, ఘోటి-గుఱ్ఱమగు, చిలుక-శుకము, చిలుకలకొలికి ముంగలను-ఆ చిన్నదానియెదుట, నిలచెన్-నిలువబడెను.

క. కని కరము తనకు మనమునఁ
గనికరము దలిర్పఁ జిగురు ♦ గతిఁ దనరెడి చు
ల్కనికరమున బట్టె నశో
క నికరము రుచులు శుభప్ర ♦ కరణముదెలుపన్ ॥ 92

టీ. కని-చూచి, కరము మిక్కిలి, తనదు మనమునన్-తనమనస్సునందు కనికరము-దయ, తలిర్పఁగా-ఒప్పఁగా, చిగురుగతిన్-పల్లవమువలె, తనరెడి-

ఒప్పునట్టి, చుల్కని-మృదువైన, కరమునన్ - హస్తముచేత, అశోకనికరము రుచులు - అశోకపుష్పకాంతులు, శుభప్రకరణమున్ - శుభవ్యాపారమును, తెలుపన్-తెలుపఁగా, పట్టెన్-చిలుకను బట్టుకొనెను.

క. చిలుకను గైకొని మదిఁ దమి
చిలుకను బలికెను పడంతి ♦ చిత్రింబుగనే
తలములు పొలములునుపవన
కులములుగనఁబోయితి శుక ♦ కులమణి చెప్పుమా॥ 93

టీ. పడంతి-ఆచిన్నది, చిలుకను - శుకమును, గైకొని - పట్టుకొని, మదిన్-మనస్సునందు, తమి-అనురాగము, చిలుకను-వ్యాపించఁగా, చిత్రంబుగన్-చిత్రముగా, పలికెను-చెప్పెను, శుకకులమణి-చిలుకజాతిలో శ్రేష్ఠమగువాడా, ఏతలములు-ఏస్థలములు, పొలములు-సస్యభూములు, ఉపవనకులములును-ఉద్యానవనసమూహములును, కనఁబోయితి- చూడఁబోతివి, చెప్పుమా-చెప్పుమా.

క. పెంచిన చిలుకవు నీవటు
పంచమ దివసంబు లేగి ♦ పరతెంచుటకుం
గొంచక కారణమును వివ
రించు మనంగను శుకంబు ♦ ప్రేమం బలికెన్॥ 94

టీ. పెంచినచిలుకవు - పెంపుడుచిలుకవు, నీవిటు - నీవీప్రకారము, పంచమదివసంబులు-అయిదారుదినములు, ఏగి-వెళ్ళి, పరతెంచుటకున్-వచ్చుటకు, కొంచక-సంకోచించక, కారణమును-హేతువును, వివరించుమనంగను-చెప్పుమనఁగా, శుకంబు-చిలుక, ప్రేమన్-ప్రేమచేత, పలికెన్-చెప్పెను.

చ. సరస రసాలసాల ఫల ♦ సంగ్రహణ వ్యసనంబునన్ విస్ఫు
త్వర మలయాద్రి మారుత వి♦వర్తిత నర్తన మంజు మంజరీ

పరిమళ సంగ భృంగకుల ♦ పక్ష ఝణంఝణనాద భేద మే
దుర వనపాళి కేళి పరి ♦ తోష విశేషము మీరఁ బోయితిన్

టీ. సరస...వ్యసనంబునన్, సరస-రుచితోఁగూడిన, రసాలసాల-శ్రీ-మామిడిచెట్లయొక్క, ఫల-పండ్లయొక్క, సంగ్రహణ-సంపాదించుట యందలి, వ్యసనంబునన్ - ఆసక్తిచే, విసృ...విశేషము, విసృత్వర - వ్యాపించునట్టి, మలయాద్రి - మలయపర్వతమందలి, మారుత - గాలిచేత, వివర్తిత - పరివర్తింపఁజేయఁబడిన, నర్త - నాట్యముచేత, మంజు - మృదువగు, మంజరీ-పూలగుత్తులయొక్క, పరిమళ-వాసనయొక్క, సంగ-స్నేహముగల. భృంగకుల - తుమ్మెదగుంపులయొక్క, పక్ష - ఱెక్కలయొక్క, ఝణంఝణనాద-ఝణఝణధ్వనియొక్క, భేద-విశేషములచేత, మేదుర-దట్టమయిన, వనపాళిన్-వనపంక్తియందు, కేళి-విహారముచేతనైన, పరితోష విశేష = సంతోషాతిశయము, మీరన్-అతిశయించగా, పోయితిన్-వెళ్ళితిని.

క. రాజీవ లోల లోచన
రాజీవా యిటులఁ జనుచు ♦ రహినొక్క వనిన్
రాజిలు రాజశిఖామణిఁ
దేజస్వినిఁ గంటి నతని ♦ తేజము చూడన్ 96

పా — రాజీవా...జీవా - రాజీవ = మత్స్యవిశేషములవలె, లోల-చంచలించుచున్న, లోచన రాజీవా - నేత్రపద్మములుగల యోచిన్నదానా, ఇటులఁజనుచున్ - ఈలాగున వెళ్లుచు, రహిన్ = సంతోషముచేత, ఒక్కవనిన్ - ఒకవనమందు, రాజిలు = ప్రకాశించుచున్న, తేజస్విని - మంచి తేజస్సుగల, రాజశిఖామణిన్ = చంద్రశిరోభూషణుఁడగు నీశ్వరుని, కంటిన్ - చూచితిని, అతని తేజము చూడన్ - అతనితేజస్సు చూడఁగా, పై పద్యముతో నన్వయము.

సీత — రాజశిఖామణిన్ = రాజశ్రేష్ఠుని, శేషము సమము.

క. కొమ్మా నీరూపంబున
కమ్మానిత మహిమశాలి ♦ యర్హుఁడటంచున్
నెమ్మనమున దోఁచెను బూ
రెమ్మా నాబుద్ధి నేర్ప ♦ రించిన వినుమా. 97

టీ. కొమ్మా = ఓచిన్నదానా, నీరూపంబునకున్ - నీ సౌందర్యమునకు, అమ్మానితమహిమశాలి - పూజింపఁబడు మహిమతోఁగూడిన యాతఁడు, అర్హుఁడటంచున్ - తగినవాఁడని, నెమ్మనమునన్ - మనస్సునందు, తోఁచెను - తోఁచెను, పూరెమ్మా - పుష్పలతవంటి యోచిన్నదానా, వినుమా - ఆకర్ణింపుమా, నాబుద్ధినేర్పరించినన్ - నామనస్సులో విమర్శించఁగా, పయిపద్యముతో నన్వయము.

శా. పాలుం జక్కెరగూడు వేడుక దలిర్పన్ ♦ రత్నకాంతుల్ దమీ
పాల జ్యోత్స్నలు పద్మవాసనలు శ్రీ ♦ పశ్రీలు చండప్రభా
మాలి చ్ఛాయలు దీటురా గవయుచు ♦ న్మాధుర్యధుర్య
క్రియా । లీలన్ మీరలు మన్నసర్వశుభముల్ ♦ దీపించుఁ
గాంతామణీ. 98

టీ. పాలున్ - క్షీరములును, చక్కెర - పంచదారయును, కూడు-కలియునట్టి. వేడుక - సంతోషము, తలిర్పన్ - ఒప్పఁగా, రత్నకాంతుల్ - రత్నములు కాంతియును, తమీపాల జ్యోత్స్నలు - చంద్రుఁడును వెన్నెలయును, పద్మ వాసనలు - పద్మమును బరిమళమును, శ్రీప శ్రీలు - విష్ణువును లక్ష్మియు, చండప్రభామాలిచ్ఛాయలు, చండప్రభామాలి - సూర్యుఁడును, ఛాయలు - ఛాయాదేవియును, దీటురాన్ - సామ్యమురాఁగా, కలయుచున్ - కూడుచు, మాధుర్యధుర్యక్రియాలీలన్, మాధుర్య - తీపుయొక్క, ధుర్య - భారమును వహించిన క్రియా - వ్యాపారముయొక్క, లీలన్ =

విలాసముచేత, మీరలు - మీరు, మన్నన్ - వృద్ధిపొందినచో, కాంతామణీ-స్త్రీ శ్రేష్ఠురాలవగు నోచిన్నదానా. సర్వశుభముల్ - అన్నిశుభములును, దీపించున్ - ప్రకాశించును.

క. అని చిలుక పలుకు పలుకులు
విని వీనుల నమృతధార ♦ వెదజల్లితి మే
ల్పనువున నసిపెనుఱెక్కలు
కొనగోరుల నిమిరి కొనుచుఁ ♦ గోమలి వేడ్కన్. 98

టీ. అని - ఈలాగునని, చిలుక - శుకము. పలుకు - చెప్పునట్టి, పలుకులు - మాటలు, విని - ఆకర్ణించి, కోమలి - చిన్నది, మేల్పనువునన్ = మంచిస్నేహముచేత, వీనులన్ - కర్ణములయందు, అమృతధార - అమృతప్రవాహము, వెదజల్లితి - వ్యాపింపఁజేసితివి. అని - అని, పెనుఱెక్కలు - చిలుకయొక్క పెద్దఱెక్కలను, కొనగోరులన్ - నఖాగ్రములచేత, ముందు పద్యముతోడ నన్వయము.

ఉ. ఎచ్చటనుండివచ్చి యతఁ ♦ డిచ్చట తావక నేత్రవృత్తికిన్
ముచ్చటఁగూర్చెఁ జక్కఁదన ♦ ముల్ ఘనముల్గనినావొ
లేవొ నీ। వచ్చతురుండు నుండుతల♦ముచ్చటి ముచ్చట లావి
లాసముల్ మచ్చిక పెంచ్చెఁ దెల్పు మఖ ♦ లంబు ననంగ
తురంగమాగ్రణీ॥ 99

టీ. అనంగతురంగమాగ్రణీ-అనంగ - మన్మథునియొక్క, తురంగము - గుఱ్ఱములగు చిలుకలలో, అగ్రణీ — శ్రేష్ఠుఁడగునో చిలుకా, అతఁడు - ఆతఁడు, ఎచ్చటినుండివచ్చి - ఏస్థలమునుండివచ్చి, తావక నేత్రవృత్తికిన్ - నీసంబంధియగు దృష్టివ్యాపారమునకు, ముచ్చటఁగూర్చెన్-ఆనందమునుగలుగఁ

చేసెను. చక్కదనమున్ - సౌందర్యమును, ఘనమున్ - గొప్పతనమును, (ఇది భావప్రధాననిర్దేశము) కనినావో - చూచితివో, లేవో-చూడనేలేదో, నీవు, అచ్చతురుండు - ఆనేర్పరి, ఉండుతలము - ఉండుచోటును, అచ్చటి ముచ్చటలు - అచ్చటి విశేషములును, ఆవిలాసముల్ - ఆచేష్టా విశేషములును, అఖిలంబున్ - సమస్తమును, మచ్చికహెచ్చన్ - స్నేహ మతిశయించునట్లుగా, తెల్పుము - చెప్పుమా.

క. సకు లీపలుకులు వినినం
దికమకముగ నగుదుర ప్ర ♦ తీతము నైకాం
తికముగఁ దెలుపుము శుకమా
సకలం బని పలికెఁ గలికి ♦ సల్లలితోక్తిన్॥ 100

టీ. శుకమా - చిలుకా, సకులు - చెలికత్తెలు, ఈపలుకులు - ఈ మాటలు, వినినన్ - ఆకర్ణించిరేని, తికమకముగన్ - గంద్రగోళముగా, అగుదురు - అవుదురు, అప్రతీతము - ప్రకటనకానిదియు, ఐకాంతికముగన్ - రహస్యమైనదిగా, సకలంబు - అంతయును, తెలుపుము - తెలియఁజేయుము అని, కలికి - ఆచిన్నది, సల్లలితోక్తిన్ - మిక్కిలి సుందరమగు వాక్యముచేత, పలికెన్ - చెప్పెను,

ఆశ్వాసాంతము.

శా. కాంతాస్వాంతవికారకారణమహః ♦ కౌమారకౌమార దీ
ర్ఘ్యంత్యక్లుప్తవిలాస లాసక వినో ♦ దాసార దా సారవా
ఘాంత స్వ స్తరు కంద కందళ దనూ ♦ నాకార నాకారసం
భ్రాంతర్షి ప్రమద ప్రద ప్రచుర శో ♦ భామార భామారతా.

టీ, కాంతా...కౌమార, కాంతా - స్త్రీలయొక్క, స్వాంత-చిత్తములయొక్క, వికార = వికారములకు, కారణ = హేతువగు, మహత్,

గొప్పదియగు, కౌమార = కౌమారావస్థగలవాఁడా, కౌమార...సారదా. కౌమారదీర్ఘి = కుమార సరస్సుయొక్క, అంతః = లోపలను, క్లృప్త-రచింపఁబడిన, విలాస - విలాసములచేతను, లాసక - ప్రకాశించునట్టి, వినోద - ఆనందముయొక్క, ఆసార - ధారావర్షమును, దా-ఇచ్చువాఁడా, సార... కారసారవ - సరయూనదీ సంబంధియగు, ఉపాంత = ప్రాంతమందలి, స్వస్తరు - కల్పవృక్షముయొక్క, కంద - దుంపవు, కందళత్ - మొలకయై యాచరించుచున్న, అనూన - గొప్పదియగు, ఆకార - రూపముగలవాఁడా, నాకార...మార. నాకారసంభ్రాంత - రూపముచేత భ్రాంతిపడని, ఋషి- మునులవు, ప్రమదప్రద- సంతోషమునిచ్చునట్టి, ప్రమర - అతిశయమగు, శోభా - కాంతిచేతను, మార - మన్మథుఁడైనవాఁడా, భామారతా, భా - కాంతియందును, మా - లక్ష్మియందును, రత - ఆసక్తుఁడగువాఁడా.

క. పఙ్క్తిశిరోధి విభంగ వి
రజ్యృషి మనోబ్జ భృంగ ♦ రతి రభసవ్యా
స జ్యృరమా హృదయ పరి
ష్వజ్యృ కర ద్వితయ విధృత ♦ శంఖ రథాంగా. 102

టీ. పఙ్క్తిశిరోధివిభంగ- రావణాసురునిఁ గొట్టినవాఁడా, విరజ్యృ... భృంగ. విరజ్యృ-విరక్తులగు, ఋషి-మునులయొక్క, మనః - చిత్తము లనెడు, అబ్జ-పద్మములకు, భృంగ - తుమ్మెదయైనవాఁడా, రతి...రథాంగా. రతి రభస-సంభోగవేగమందు, వ్యాసజ్యృ - ఆసక్తినిఁ బొందిన, రమా - లక్ష్మి దేవియొక్క, హృదయ-వక్షస్థలమునకు, పరిష్వజ్యృ - ఆలింగన జేసికొను నట్టి, కరద్వితయ - హస్తద్వంద్వముచేత, విధృత — ధరించఁబడిన, శంఖర, థాంగ - శంఖచక్రములు కలవాఁడా, (ఇచట విరజ్యృ, వ్యాసజ్యృ పరిష్వజ్యృ, అను చోట్ల, ఉపసర్గపూర్వకములగు రఞ్జ, సఞ్జ, ష్వఞ్జ ధాతు వులపై తృజంతరూపములు.)

గద్య.

ఇది సర్వతంత్ర స్వతంత్ర సకల భాషావిశేష కవితాధురంధర ప్రతి
దినప్రబంధ పరమేశ్వర శ్లేష యమక చక్రవర్తి బిరుదాంక తిరు
మల బుక్కపట్టణ శ్రీనివాసతాతాచార్య తనయ శ్రీమ
దణ్ణయాచార్య దీక్షితసుత పితృవ్య శ్రీనివాసార్య
కృపాకటాక్షలబ్ధ సకల పాండిత్య
తర్కాలంకార వాగీశ్వర బిరు
దాంక వేంకటాచార్యప్రణీతం
బైన యచలాత్మజా పరిణ
యంబును శ్లేషప్రబం
ధంబునందు.
ద్వితీయాశ్వాసము.

శుభమస్తు.

అచలాత్మజా పరిణయము.

తృతీయాశ్వాసము.

శ్రీరమణీ చారు మణీ
హార ఘృణీ జాల జాల ♦ కాంతర లగ్నో
దార మనో మిష మీన వి
హార సముల్లాస వేంక ♦ టాచలవాసా. 1

టీ. శ్రీరమణీ......ల్లాస = శ్రీరమణీ - లక్ష్మీదేవియొక్క, చారు - సుందరములగు, మణీహార - మాణిక్యహారముల యొక్క, ఘృణీ = కిరణముల యొక్క, జాల - సమూహమనెడు, జాలక - వలయొక్క, అంతర - మధ్యమందు, లగ్న - తగులుకొన్న, ఉదార - విస్తారమగు, మనః - చిత్తమను, మిష - మిషముగల, మీన - చేపలయొక్క విహార - విహరించుటచేతనైన, సముల్లాస - ఉల్లాసము గలవాఁడా, వేంకటాచలవాసా - వేంకటాద్రియందు నివాసము గలవాఁడా,

గీ. అవధరింపవయ్య ♦ యఖిల కథాభిధా
నాతత నయుఁడైన ♦ సూత తనయుఁ

డనియె శౌనకునకు ♦ నారీతి నారీ తి
లకముతోడ ననియె ♦ శుక వరంబు. 2

టీ. అవధరింపవయ్య - చిత్తగింపుమయ్య, అఖిల...నయుండైన అఖిల - సమస్తములైన, కథా - కథలయొక్క, అభిధాన - చెప్పుటయందు ఆతత - విస్తారమైన, నయుండైన - నీతిగల, సూతతనయుండు - సూతపుత్రుఁడగు సుగ్రశ్రవుఁడు, శౌనకునకున్ - శౌనకమహర్షికి, అనియెన్ - చెప్పెను, ఆరీతిన్ - ఆ ప్రకారము, నారీతిలకముతోడన్ - స్త్రీ శ్రేష్ఠురాలగు నాచిన్నదానితోడ, శుకవరంబు - చిలుకలలో గొప్పదియగు నాచిలుక అనియెన్ - చెప్పెను.

ఆ. సాగసహిత వంశ ♦ జ రుచి రసా కేత
నగరి మహిత వృత్తి ♦ నాగరాజ
త మహీభృద్వరుండు ♦ ధవల సంగతి మించి
తనరు సతతసత్రి ♦ దశరధుండు॥ 3

పా—సార.....రుచి - సాగ = బలముతోడ, సహిత - కూడిన, వంశ - వెదుళ్ళవలన, జ-పుట్టిన, రుచి- కాంతి. రసా కేతనగరిమన్ - రసా - భూమియొక్క, కేతన- జెండాలయొక్క గరిమన్ - అతిశయముచేత. హిత వృత్తి - ఇష్టవ్యాపారముగలది, నాగన్ - అనునట్లుగా, సత...రథుండు- సత - ఎల్లప్పుడును, సత్రిదశరధుండు - దేవతల రధములగు విమానములతోఁ గూడిన రాజత...వరుండు - రాజత - వెండిసంబంధమగు, మహీభృద్వరుండు పర్వత శ్రేష్ఠమగు కైలాసము, ధవలసంగతిన్ - తెలుపుయొక్క కూడిక చేత, మించి - అతిశయించి, తనరున్ - ఒప్పును.

సీత—సారస...నగరిన్ - సారసహితవంశజ - సూర్యవంశమందుఁ బుట్టినవారిచేత, రుచిర - సొగసైన, సాకేతనగరిన్ - అయోధ్యా పట్టణ

మందు, మహితవృత్తి - పూజ్యమగు వ్యాపారముగలవాఁడు, సతతసత్రి - ఎల్లపుడును యజ్ఞములుగలవాఁడు. దశరథుండు - దశరథుఁడను పేరుగల, మహీభృద్వరుండు - రాజశ్రేష్ఠుఁడు - ధవలసంగతిక్ - కీర్తిచేత నయిన తెలుపుయొక్క కూడికచేత, నాగరాజతక్ - శేషత్వమును, మించి - అతిశయించి, తనరుక్ - ఒప్పును.

క. కమలధరుకరణి విలసిలు
కొమరుల దగు నాథరేంద్రు ♦ గుణగణ గణనం
బమరులతలపై విలసిలు
సుమనో రాజులమహాళి ♦ సూక్తులు దెలుపున్॥ 4

పా — కమలధరుకరణిక్ - చంద్రునివలె, విలసిలు - ప్రకాశించునట్టి కొమరులక్ - సొగసులచేత, తగు - ఒప్పునట్టి, అధరేంద్రు - అపర్వత శ్రేష్ఠమగు కైలాసముయొక్క, గుణగణగణనంబు — గుణసముదాయము యొక్క లెక్కను, అమరు - ఒప్పునట్టి, లతలపైక్ - తీగలమీఁద, విలసిలు ప్రకాశించునట్టి, సుమనోరాజుల - పుష్పశ్రేష్ఠులయొక్క, మహాళిసూక్తులు - మహత్ - గొప్పలగు, అళి - తుమ్మెదలయొక్క, సూక్తులు - మంచివాక్యములు, (ఝుంకారములనుట) తెలుపుక్ - ప్రకటించును.

సీత — కమలధరుకరణిక్ - విష్ణువువలె, విలసిలు - ప్రకాశించునట్టి, కొమరులక్ - పుత్త్రిలనుగూర్చి, తగు - తగియున్న, అధరేంద్రు - ఆరాజు యొక్క, గుణగణగణనంబు - గుణసముదాయముయొక్క లెక్కను, అమరుల తలపైక్ - దేవతలశిఖరముపై, విలసిలు - ప్రకాశించునట్టి, (దేవతల కంటె పైవారని యర్థము) సుమనోరాజుల- విద్వచ్ఛ్రేష్ఠులయొక్క, మహాళి, మహత్ - గొప్పదియగు, అళి - పఙ్క్తియొక్క, సూక్తులు - మంచిమాటలు, తెలుపున్ - తెలియఁజేయును.

క. అందొప్పు రాజకళ మీ
రం దివ్య మహా యశోభి ♦ రాముఁ డనంగా
సుందర భుజగమిత గుణా
స్పంద ధనుర్ధరత బరవ ♦ శంకరుఁ డెలమిన్‖ 5

పా — అందున్ = ఆకైలాసమందు, రాజకళ = చంద్రకళ, మీరన్ = అతిశయించఁగా, దివ్య...రాముఁడనంగాన్. దివ్య = ప్రశస్తమైన, మహత్ = గొప్పదియగు, యశః = కీర్తిచేత, అభిరాముఁడనంగాన్ = మనోహరుఁడనునట్లుగా. (శివునితలపైఁగల చంద్రకాంతి ఆయనయొక్క కీర్తివలెఁ బ్రకాశించుచున్నదని తాత్పర్యము) సుందర...ధరత, సుందర = సొగసైన, భుజగ = పాముచేత, (అనఁగా శేషునిచేత) మిత = కొలవఁబడిన (అనఁగాఁదదూపమైన) గుణ = నారిత్రాటిచేత, అస్పంద = చలించని, ధనుః = వింటికి, ధరత = పూనుట, పరవన్ = వ్యాపించఁగా, శంకరుఁడు = శివుఁడు, ఒప్పున్ = ప్రకాశించును.

సీత — అందున్-ఆదశరథునికొడుకులయందు, రాజకళ-రాజలక్షణము, మీరన్-అతిశయించఁగా, సుందర...ర్ధరతన్, సుందర-సొగసయిన, భుజ-హస్తములచేత, గమిత-పొందించఁబడిన, గుణ-నారిగల, అస్పంద-నిశ్చలమగు, ధనుః-వింటికి, ధరతన్ - ధరించుటచేత, పర - శత్రువులకు, వశంకరుఁడు-స్వాధీనతఁజేసికొనువాఁడు, ఎలమిన్ - శోభచేత, దివ్య...శోభి, దివ్య - పరిశస్తమయిన, మహత్-గొప్పదియగు, అయ - శుభావహవిధిచేత, శోభి - ప్రకాశించువాఁడు, రాముఁడనంగాన్ - రాముఁడనఁగా, ఒప్పున్-ప్రకాశించును.

వ. ఇటులుండ నొక్కచక్కి నక్కజంబై పెక్కుతెరంగులఁ బరిఢవిల్లు నవసరంబున నందొప్పు రాజకళ. 6

పా— ఇటులుండఁగా - ఈప్రకారముగా నుండఁగా, అందొప్పు రాజకళ - ఆశివునియందున్న చంద్రకళ, ఒక్కచక్కిఁగా - ఒకవయిపున, అక్కజంబై - ఆశ్చర్యమై, పెక్కుతెరంగులఁగా - బహురీతుల, పరిఢవిల్లునవసరంబునఁగా - అతిశయించు సమయమందు.

సీత— అందొప్పు రాజకళ - ఆరామునియందున్న విష్ణుకళ, (ఇచట రాజశబ్దమునకు విష్ణ్వర్థకత్వము రూఢిగాకున్నను జెప్పవలయును) విష్ణుకళ యొకటియయ్యును రామలక్ష్మణ భరతశత్రుఘ్ను రూపముగా నున్నది యని భావము.

సీ. పుంభావ నవకేళి ♦ సంభావిత సువస్తు
సంభార లలితోప ♦ లంభ కలిత
జంభారి కృత పరీ ♦ రంభాది హృదయ ప్రి
యంభావుక క్రియా ♦ రంభ పులక
గుంభావళిత కుంభి ♦ కుంభాయి తోరోజ
కుంభాధి కాభోగ ♦ జృంభమాణ
రంభాదికాప్సర ♦ స్సంభాసి కచ సవి
స్రంభాకకలిత కల్ప ♦ కుంభినీజ
గీ. సంజనిత మంజు మంజరీ ♦ పుంజ గుంజ
దళికుల స్వర్మహీ తరు ♦ త్యాగ రాగ
బుద్ధికృత్పుష్ప సౌగంధ్య ♦ భూషితంబు
భాసురంబయ్యెను వసంత ♦ వాసరంబు. 7

టీ. పుంభావ... భూషితంబు, పుంభావనవకేళి - పురుషాయిత మందు, సంభావిత - ఆదరించఁబడు, సువస్తుసంభార - మంచి వస్తుసామగ్రియొక్కయు,

(అనఁగాఁ బువ్వుఁబోఁడుల యొక్క) లలిత-విలాసములయొక్కయు, ఉపలంభ-పొందుటచేత, కలిత-ఒప్పుచున్న, జంభారి-ఇంద్రునిచేత, కృత-చేయఁబడిన, పరీరంభాది - ఆలింగనము మొదలుగాఁగల, హృదయ - మనసునకు, ప్రియంభావుక-ఇష్టమయిన, క్రియా-పనులయొక్క, ఆరంభ-ఆరంభమందలి, పులక-గగుర్పాటుయొక్క, గుంభ-కూర్పుచేత, ఆవలిత-క్రమ్మఁబడిన, కుంభికుంభాయిత-ఏనుఁగు కుంభస్థలములవలె నాచరించుచున్న, ఉరోజకుంభ-స్తనకుంభములచేత అధిక-విస్తారమగు, ఆభోగ-పరిపూర్ణతచేత, జృంభమాణ-అతిశయించుచున్న, రంభాదిక-రంభ మొదలుగాఁగల, అప్సరః-అప్సరస్త్రీల యొక్క, సంభాసి-ప్రకాశించుచున్న, కచ-వెండ్రుకలయందు, సవిస్రంభ-విశ్వాసముతోఁ గూడినట్టియు, ఆకలిత - ప్రకాశించుచున్న, కల్పకుంభినీజ-కల్పవృక్షములయందు, సంజనిత-పుట్టిన, మంజు-మృదువైన, మంజరీపుంజ-పువ్వులగుత్తుల సమూహమందు, గుంజత్ - రొదఁ జేయుచున్న, అలికుల తుమ్మెదగుంపులుగల, స్వర్మహీ - స్వర్గభూమియందలి, తరు - వృక్షముల యొక్క, త్యాగ - విడిచిపెట్టుటయందు, బుద్ధికృత్ - మనసుబుట్టించునట్టి, పుష్ప-పువ్వులయొక్క, సౌగంధ్య-పరిమళముచేత, భూషితంబు-అలంకరింపఁబడిన, వసంత వాసరంబు-వసంతదినము, భాసురంబయ్యెన్-ప్రకాశించెను.

శా. చైత్రుం డిచ్చటఁ బంచమస్వరము గూ ♦ ర్చం బూనినాఁ డింక నా
చిత్రం బొప్పదటంచు గద్గదిక జొ ♦ చ్చెం బాంథకాంతా గళ
క్షేత్రంబుం గలకంఠ కంఠ కుహర ♦ క్షేత్రంబు వర్జించె నా
ధాత్రిన్ మించెను బంచమంబు విసఁగా ♦ ద్గద్యంబు కాంతాళికిన్.

టీ. చైత్రుండు - వసంతుఁడు ఇచ్చటన్ - ఈ కోవెల కంఠముల యందు, పంచమస్వరమున్ - పంచమమను ధ్వనిని, కూర్చన్ - సంధానముఁ జేయుటకు, పూనినాఁడు - ఉద్దేశించినాఁడు. ఇకన్ - ఇటుపయిని, నా చిత్రంబు - నా సొగసు, ఒప్పదు - పనికిరాదు, అటంచున్ - అట్లని, గద్గ

ఛిక - డగ్గుత్తిక - కల... క్షేత్రంబున - కలకంఠ - కోవెలలయొక్క, కంఠకుహర - కంఠరంధ్రములనెడు, క్షేత్రింబున - స్థానమును, వర్జించి - విడచి, పాంథ... క్షేత్రంబున - పాంథ - మార్గస్థుల యొక్క, కాంత - స్త్రీల యొక్క, గళ క్షేత్రంబున = కంఠస్థలమును, చొచ్చెన - ప్రవేశించెను, నాన - అనునట్లు, ధాత్రిన - భూమియందు, పంచమంబున - కోవెలల పంచమస్వరమును, వినన - వినఁగా, కాంతాళికిన - స్త్రీ సమూహమునకు, గాద్గద్యంబు = డగ్గుత్తిక, మించెను - అతిశయించెను

సీ. కాసార మత్తల్లి ♦ కా సారస మధూళి
కా సారముల గంధ ♦ గరిమ నలరి
కాంతా రహిత కాము ♦ కాంతా రతిక గ్రామ
కాంతారములఁ గొంత ♦ కలసి మెలసి
సాధారణ వధూర ♦ సాధార నవ సాహ
సాధారకథ నాయ ♦ మవలఁ దోలి
వానీర బహుళ రే ♦ వా నీర శైత్య సే
వా నీరసత నన్ను ♦ వలకు గడపి

గీ. నవనవ మధువ్రతార్ద్రప ♦ ల్లవ లవాగ్ర
కలిత కలకంఠ కుల కంఠ ♦ గాన తాన
కలన కృత పారవశ్యవై ♦ ఖరిఁ జరించె
మలయగిరి మేఖలా చారు ♦ మారుతములు. 9

టీ. కాసార ... సారములు కాసారమత్తల్లికా - సరశ్రేష్ఠముల యందలి, సారస - పద్మములయందైన, మధూళికా - మకరందములయొక్క ఆసారముల - ధారావర్షముల యొక్క, గంధ - పరిమళము యొక్క, గరి

మున్ - అతిశయముచేత, అలరి - సంతోషించి, కాంతారహిత...కాంతారములన్, కాంతా - స్త్రీలతోడ, రహిత - శూన్యులగు, కాముక - కాముకుల యొక్క, అంతః - అంతఃకరణములకు, రతికర - సంతోషమును జేయునట్టి, అమరికాంతారములన్ - మామిడి తోటులయందు, కొంత - కొంచెము కలసి మెలసి - కలసి సంచరించి, సాధా...కథ, సాధారణ - సామాన్యలగు (అనఁగా ధైర్యవతులుగాని) వధూరస - స్త్రీ శ్రేష్ఠులయొక్క, అధార అవిచ్ఛిన్నముగాని, నవ—కొత్తదియగు, సాహస - ప్రణయకలహ సాహసము, ఆధార - ఆధారముగల, కథ ప్రశంస యొక్క, వాయము - న్యాయమును, అవలఁదోలి - అవ్వలికిఁ బోఁగొట్టి, (అనఁగా మలయమారుతము విసరఁగా ధైర్యము తక్కువ గల స్త్రీలు ప్రణయకలహ సాహసము యొక్క మాటనుగూడ విడచు చున్నారని తాత్పర్యము) వానీర.........నీరసతన్, వానీర - ప్రబ్బలిచెట్లచేత, బహుళ - విస్తారమయిన, రేవా - నర్మదానది యొక్క, నీర - ఉదకము యొక్క, శైత్య - చలువ యొక్క, సేవా - సేవించుటయందు, నీరసతన్ - ఆసక్తిలేకపోవుటను, అన్నవలరున్ - స్త్రీలకు, కదపి పోఁగొట్టి, నవ...వైఖరిన్ - నవ నవ - నూతన ప్రకారమైన మధుదర్శిత - మకరందపు తడిచేత, ఆర్ద్రి - తడిసిన, పల్లవాగ్రి - శ్రేష్ఠములగు చిగుళ్ళచేత, కలిత - సంతసింపఁజేయఁబడిన, కలకంఠ - కోవెలల యొక్క, కుల - సమూహము యొక్క, కంఠ = కంఠములయందలి గాన = సంగీతము యొక్క, తాన = తానముల యొక్క, కలన = వినుటచేత కృత - చేయఁబడిన, పారవశ్య - పరవశత్వము యొక్క, వైఖరిన్ - రీతిచేత, (అనఁగా చిగుళ్ళుదిని కఱకెక్కిన కంఠములుగల కోవెలలపాటలను వాయువు తీసికొని రా నవి వినువారు కామపరవశత్వము నొందుచున్నారని తాత్పర్యము) మలయ...మారుతములు- మలయాగిరి - మలయపర్వతముయొక్క, మేఖలా- చరులయందలి, చారు - ఇంపైన, మారుతములు- వాయువులు, సంచరించెన్- విసరెను.

చ. మలయ కటీ పటీరతరు ♦ మంజు కుటీర తటీ నటీకృతి
స్ఖలదహికన్యకా పటల ♦ కాంతముఖాంతర తాంత వీటికా
గ్ర లలితవాసనాభరము ♦ గంధరజోభరముల్ ధరించుచున్
వలదెస గాలి రాఁగఁ జెలు ♦ వల్వడినూర్పుట యొప్పెఁ జి
త్రతన్ 10

టీ. మలయ...భరము-మలయ - మలయపర్వతముయొక్క, కటీ - చరులయందలి, పటీరతరు - మంచిగంధపు చెట్లయొక్క, మంజు-మృదువైన కుటీర - ఇండ్లయొక్క, తటీ - ప్రదేశములను, నటీకృతి - నాట్యముఁజేయు నవిగాఁ జేయుటచేత, స్ఖలత్ - తొట్రుపడుచున్న, అహికన్యకా - నాగకన్యకలయొక్క, పటల - సమూహముయొక్క, కాంత - సుందరములగు, ముఖాంతర - ముఖమధ్యములయందు, తాంత - విస్తారములైన, వీటికా - తాంబూలముయొక్క, అగ్ర - శ్రేష్ఠమగును, లలిత - మనోహరమైన, వాసనాభరము - పరిమళాతిశయమును, గంధరజోభరముల్ - పరిమళించుచున్న పూదూలియొక్క యతిశయమును, ధరింపుచున్ - పూనుచు, వలదెస గాలి - దక్షిణదిక్కుగాలి, రాఁగన్ - రాగా, చెలువల్ - స్త్రీలు, వడిన్ - విస్తారముగా, ఊర్పుట-నిట్టూర్పించుట, చిత్రతన్ - చిత్రరీతిచేత, ఒప్పెన్-తగెను.

వ. అట్టి మహోత్కృష్ట ప్రభా భాసురంబగు సమయంబున. 11

టీ. అట్టి - అటువంటి, మహోత్కృష్ట — మిక్కిలి శ్రేష్ఠమైన, ప్రభా — కాంతితో, భాసురంబగు - ప్రకాశించుచున్నదగు సమయంబున.

చ. సరళముగానయజ్ఞవిధి ♦ సంధిలయానమునందియుగ్రమహా
క్ష రచన శాలి శీలి జడ ♦ దాత్రియు నల్లనగాధిరాజశే

ఖరభవమౌనికుంజములఁ ♦ గన్పడునై జగృహంబు వీడి శం
కరయజనంబవిఘ్నగతి ♦ గాఁ దనరించ దలంచి మించుచున్. 12

పా— సరళముగాన్ = తిన్నగా, ఆయజ్ఞ = శుభావహావిధి నెతిఁగిన విధి=కార్యము సంధిలన్ = సంధానమగుటకు, యానము = శివుని వాహనమైనట్టియు, అగ్రిమా క్తరచనశాలి = శ్రేష్ఠములైన ముత్తెపుగుంపులరచనచే నొప్పుచున్నట్టియు, శీలి = సౌగ్యవ్యాపారము గల్గినట్టియు, జడదారియు = జడలను ధరించినట్టియు, నంది = నందీశ్వరుఁడు, అల్ల = ప్రసిద్ధమైన, నగాధిరాజ = హిమవత్పర్వతముయొక్క, శేఖర = శిఖరమందు, భవమౌ = అయినట్టి, నికుంజములన్ = పొదలయందు, కన్పడు = కాన్పించునట్టి, నైజగృహంబు = తనయిల్లు, వీడి = విడచి, శంకర యజనంబు=శివపూజ, అవిఘ్నగతిగాన్ = నిర్విఘ్నరీతిగా, తనరించఁదలంచి= చేయఁదలంచి, మించుచున్= అతిశయించుచు.

సీత— అగ్రి ... శాలి, అగ్రి = శ్రేష్ఠమైన, మౌ క్త = ముక్తిసంబంధి కార్యములయొక్క, రచన = చేయుటచేత, శాలి = ఒప్పుచున్నట్టియు, శీలి= శుద్వ్యాపారము గలిగినట్టియు, జడదారియు = జడలను ధరించునట్టియు, గాధిరాజ...మౌని = గాధి = గాధియనునట్టి, రాజశేఖర = రాజశ్రేష్ఠుని వలన, భవ = పుట్టిన, మౌని = విశ్వామిత్రుఁడు, యానమునంది = ప్రయాణమునుబొంది, కుంజములన్ = పొదలయందు, కన్పడు = కాన్పించునట్టి, నైజగృహంబువీడి = తన పర్ణశాలనువిడచి, శంకరయజనంబు = స్వర్గాదిసుఖములను శేయునట్టి యజ్ఞము, అవిఘ్నగతిగాఁదనరించఁదలంచి మించుచున్ = అర్థము సమము.

చ. తలపఁగ నిట్టియాగమహి ♦ త ప్రవిధానము లెల్ల విఘ్నపు
మ్కలములుగాన నివ్విధి వే♦సం గలయుం బరగంగమించునా

ఫలద యశోభిరాముఁ డతి ♦ భవ్యుఁడు భీముఁడు రక్షకుండుగా
వలయు నతండె పుణ్యజన-వర్మ మెఱుంగు నటంచు నెంచు
చున్॥ 13

పా — తలపఁగన్ = ఆలోచింపఁగా, ఇట్టి = ఈ ప్రకారమయిన, ఆగమ = శాస్త్రములకు, హిత = ఇష్టములగు, ప్రవిధానములెల్లన్ - విధులన్నియు, విఘ్న పుష్కలములు = విఘ్నములచేత నిండినవి, కానన్ = కనుక, ఇవ్విధి = ఈ కర్మ, వెసన్ = త్వరతో, కలయం బరఁగంగన్ = అనుకూలముగా జరుగుటకు, మించు = అతిశయించునట్టి. ఆ - ప్రసిద్ధుఁడగు ఫల...రాముఁడు = ఫలద - ఫలమునిచ్చునట్టి, యశః = కీర్తిచేత, అభిరాముఁడు - మనోహరుఁడైనట్టియు, అతిభవ్యుఁడు - మిక్కిలి శుభప్రదుఁడగు, భీముఁడు - శివుఁడు, రక్షకుండుగాన్ - సంరక్షించువాఁడుగా, వలయున్ — వర్తింపను. అతండె - ఆశివుఁడే, పుణ్యజనవర్మ - సౌగుణ్యులమర్మమును, ఎఱుంగునటంచు నెంచుచున్ - తెలియునని యాలోచించుచు.

టీక — తలఁపఁగన్ - ఆలోచింపఁగా, ఇట్టి - ఈ ప్రకారమైన, యాగమహిత ప్రవిధానములెల్లన్ - యాగ = యజ్ఞములయొక్క, మహిత - పూజింపఁబడునట్టి, ప్రవిధానములెల్లన్ - విధులన్నియును, విఘ్నపుష్కలములు గాన నివ్విధి వెసంగలయం బరగంగ మించు - ఇంతవట్టుకర్థము సమము, ఆ - ప్రసిద్ధుఁడగు, ఫలదయశోభి - ఫలత్ - సఫలమగుచున్న, అయు — శుభావహావిధిచేత, శోభి - ప్రకాశించుచున్నట్టియు, అతిభవ్యుఁడు - మిక్కిలి శుభములుగల, భీముఁడు = శత్రుభయంకరుఁడగు, రాముఁడు - శ్రీరామ మూర్తి, రక్షకుండుగా వలయున్ — సంరక్షించువాఁడుగా వర్తించును. అతండె - ఆరాముఁడే, పుణ్యజనమర్మము - రాక్షసమర్మమును, ఎఱుంగు నటంచు నెంచుచున్ - తెలియునని యాలోచించుచు.

ఉ॥ ఆ పరమర్షి తారకు ♦ నాత్మహితంబుగ నిల్పమేటి వాం
ఛాపరతన్ వెసం జనుచు ♦ సారసవారమరందబిందు లి

వ్యా పతి తాళి పాళిఘన ♦ సార వనీరచిత ప్రచార వే
లాపవమానమాణవ వి ♦ లాసవిలీననితాంతతాంతియై॥ 14

టీ॥ అ - అట్టి పర...నాత్మన్ - పర - ఉత్కృష్టముగా. మర్షి శాంతి కలిగినట్టియు, తార - తారకమంత్రముయొక్క, కలన - ధ్యానము గల, ఆత్మన్ - అంతఃకరణమును, హితంబుగన్ - యిష్టముచొప్పున, నిల్పు= నిశ్చలముగాఁ జేయునట్టి, మేటి - గొప్పవాఁడగు నందీశ్వరుఁడు, వాంఛా పరతన్ - ఇచ్ఛాప్రధానత్వముచేత, వెసన్ - త్వరచేత, చనుచున్ - వెళ్లు చు, సారస......తాంతియై, సారస - పద్మములయొక్క, వార-సమూహ మందలి, మరందబిందు - మకరంద బిందువులయొక్క, లిప్సా — పొంద నిచ్ఛచేత, పతిత - ప్రసరించుచున్న, అళి - తుమ్మెదలయొక్క, పాళి — పఙ్క్తి - చేత, ఘన - దట్టమైన, సార - శ్రేష్ఠమైన, వనీ - వనములయందు, రచిత - చేయఁబడిన, ప్రచార - సంచారముగల, వేలా - సముద్రతీరమందలి పవమానమాణవ - పిల్లగాడ్పులయొక్క, విలాస - విహారములచేత, విలీన — అణఁగిన, నితాంతతాంతియై - అత్యంతాయాసముగల వాఁడయి.

సీత — తారకలన్ - నక్షత్రములను, ఆత్మహితంబుగన్ - తనయిష్టము చొప్పున, నిల్పుమేటి = ఉంచినగొప్పవాఁడగు, (విశ్వామిత్రుఁడు ద్వితీయ స్వర్గనిర్మాణముఁ జేయుటకై నక్షత్ర •మండలములోని నక్షత్రములను దూరము గానిల్పెనని ప్రసిద్ధి. అ - ప్రసిద్ధుఁడగు, పసర = ఉత్కృష్టుఁడగు, ఋషి = విశ్వామిత్రముని, ఘన = గొప్పదియగు, సారస = సరయూనదియందలి, నీర = నీటిచేత, చిత = వ్యాప్తసగు, ప్రచార = మార్గముగల, వేలా ఒడ్డునందలి, తక్కినదిసమము.

చ. ఘనతమ సాధునీరచిత ♦ కౌతుకబాలమరాళమాలికా
తనుతరచంచుసంచలిత ♦ తామరసప్రసరత్పరాగవా
సనలమెలంగుభృంగముల ♦ ఝంకరణంబుల వీనులందువిం
దొనరసయోధ్యశాత్రవుల♦కుగ్రపురిన్గనియెన్ ముదంబునన్.

పా — ఘన ... వాసనలన్, ఘనతమ = మిక్కిలి గొప్పదియగు సాధు = యోగ్యమయిన. నీర = నీటియందు, చిత = వ్యాప్తమయిన, కౌతుక = సంతోషముతోఁగూడినట్టియు, బాలమరాళ = పిల్లహంసల, యొక్క, మాలికా = పజ్క్తులయొక్క, తనుతర = మిగుల వాడియయిన, చంచు = ముక్కులచేత, సంచలిత = కదలించఁబడిన, తామరస = పద్మముల యందు, ప్రసరత్ = ప్రసరించుచున్న, పరాగ = పూదుమ్మురముయొక్క, వాసనలన్ = పరిమళములయందు, మెలంగు=సంచరించునట్టి, భృంగముల తుమ్మెదలయొక్క, ఝుంకరణంబులన్ = ధ్వనులచేత, వీనులందున్ — చెవులయందు. విందు = ఆనందము, ఒనరన్ = ఒప్పఁగా, శాత్రవులకున్ = శత్రువులకు, అయోధ్యన్ = యుద్ధముఁజేయ శక్యముగానట్టి, ఉగ్రపురిన్ = ఈశ్వరుని పట్టణమును, ముదంబునన్ = సంతోషముచేత, కనియెన్ = చూచెను,

సీత — ఘన గొప్పదియగు, తమసా ధునీ = తమసా నదియందు, రచిత = రచింపఁబడిన, కౌతుక = సంతోషము గల, శాత్రవులకున్, శతృవులకు, ఉగ్రభయంకరమగు, అయోధ్యన్ = అయోధ్యయనునట్టి, పురిన్ = పట్టణమును, శేషము సమము,

క. పరహితుఁ డానందియు నల
సరసుఁడు మది ముదము దనర ♦ సమరహితవిభా
కరకులజరాజమణి భా
సురమగు నజతనయు పురము ♦ సొచ్చెను రక్తిన్॥ 16

పా — పరహితుఁడు = శ్రేష్ఠులకిష్టుఁడగునట్టియు, అలసరసుఁడు = మందులయందు దయారసముగల, ఆనందియు = ఆ నందీశ్వరుఁడును, మదిన్ = మనస్సునందు, ముదము = సంతోషము, తనరన్ - ఒప్పఁగా, సమ...భాసురము, సమరహిత - ఉపమానశూన్యమగు, విభా = కాంతికి, ఆకర = స్థానమగు, కులజ = మంచి జాతియందు పుట్టిన, రాజమణి =

చంద్రకాంతమణులచేత, భాసురమగు = ప్రకాశించుచున్న. అజతనయపురము = బ్రహ్మపుత్రుఁడగు నీశ్వరుని పట్టణమును, (త్రిమూర్తుల నొకరి నొకర పుట్టించిన వారినిగాఁ జెప్పుట ప్రసిద్ధము) లేక = పులస్త్య బ్రహ్మపుత్రుఁడగు కుబేరుని పట్టణము, (అలకాపట్టణము కైలాసమందున్నది గావున నట్లు చెప్పవచ్చును.) రక్తిన్ = అనురాగముచేత, చొచ్చెన్ - ప్రవేశించెను.

సీత — వరహితుఁడు = శ్రేష్ఠుల కిష్టుఁడైనట్టియును, ఆనందియు = ఆనందము గలిగినట్టియును, అల = అట్టి, సరసుఁడు = బ్రహ్మానందరసముతోఁ గూడిన విశ్వామిత్రుఁడు, మది ముదముదవరన్ = మనసునందు సంతోష మొప్పఁగా, సమర...భాసురమై, సమర - యుద్ధములయందు, హిత = ఇష్టులగు, విభాకరకులజ = సూర్యవంశమందుఁ బుట్టిన, రాజమణి = రాజశ్రేష్ఠులచేత, భాసురమగు = ప్రకాశించుచున్న, అజ తనయపురము = అజ మహారాజు కొమారుఁడగు దశరథుని పట్టణమగు నయోధ్యను, అనురక్తిన్ = ప్రీతిచేత, చొచ్చెన్ = ప్రవేశించెను.

చ. మహిత రసాలసాల కృత♦మాల తమాల సుమాలతీ లతా
సహిత నికుంజ పుంజ వన ♦ సంజవనోచిత భోగ భోగినీ
బహుతరగానతానముల ♦ భాసిలు నప్పురి నొప్పు రాజమా
ర్గవహులతల వాకిటన్ మనసు ♦ పట్టియుతెందువసింప నంతలోన్

టీ—మహి...తానములన్. మహిత - శ్రేష్ఠము లయిన, రసాలసాల = మామిడి చెట్లచేత, కృత = చేయఁబడిన, మాల = పఙ్క్తిగల, తమాల = తాపింఛ వృక్షములోడను, సుమాలతీలతా = మంచి మాలతితీగలతోడను, సహిత = కూడిన, నికుంజ = పొదలయొక్క, పుంజ = సమూహముగల, వన = వనమందలి, సంజవన = గృహవిశేషములకు, ఉచిత = తగినట్టి, భోగ = భోగములు గల, భోగినీ = నాగకన్యకల యొక్క, బహుతర = మిక్కిలి విస్తారమగు, గాన = సంగీతముల యొక్క, తానములన్ = తానములచేత, భాసిలు = ప్రకాశించునట్టి, అప్పురిన్ = ఆ పట్టణమందు,

ఒప్పు = ఉన్నట్టి, రాజభూష్వహు = చంద్రశేఖరుఁడగు శివుని యొక్క, తల వాకిటన్ = ప్రాంగణమునందు, అతండు = ఆనందీశ్వరుఁడు, మనసు పట్టి, మనస్సు నిబ్బరముఁ జేసికొని, వసింపన్ = ఉండగా, అంతలోన్ = అంతటిలో.

సీత—భోగినీ = భోగినీ స్త్రీల యొక్క, రాజశ్రేష్ఠుఁడగు దశరథుని యొక్క శేషము సమము.

క. రాజశిరోమణి యానతి
రాజనియల వామదేవు ♦ రసికు వశిష్ఠున్
బూజార్హునిఁ దగు విధమునఁ
బూజించియునమ్మహా ప్ర ♦ భుని యానతి చేన్॥ 18

పా— రాజశిరోమణి=చంద్రశేఖరుఁడగు శివునియొక్క. ఆనతి = సెలవు, రాన్=రాగా, చని=వెళ్ళి, రసికున్ = బ్రహ్మానందము గలిగినట్టియు, వశిష్ఠున్=ఇంద్రియనిగ్రహము గలిగినట్టియు, పూజార్హున్ = పూజకుఁ దగినట్టియు, అలవామదేవున్ = ఆశివుని, తగువిధమునన్ = అనుకూలరీతిచేత, పూజించియున్ - పూజఁజేసియును, అమ్మహాప్రభుని = ఆగొప్పతేజస్సుగల, శివునియొక్క, ఆనతిచేన్=సెలవుచేత.

క. ప్రమదారావాహిత వి
భ్రమ వృత్తి దలిర్ప నొక్క ♦ భద్రాసన మం
దమరి యతండు వివక్షో
ద్యమ మొప్పఁగ సన్నుతించె ♦ నయ్యీశ్వరునిన్॥ 19

పా— అతండు=ఆనందీశ్వరుఁడు, ఒక్కభద్రాసనమందున్=ఒక్క బంగారుపీఠమందు, అమరి=కూర్చుండి, ప్రమ...వృత్తి, ప్రమద = సంతోష కరమగు, ఆరావ = ధ్వనిచేత, ఆహిత=తీసికొనిరాఁబడిన, విభ్రమవృత్తి = విలాసవ్యాపారము, తలిర్పన్ = ఒప్పునట్లుగా, వివక్షోద్యమము, వివక్షా =

చెప్పనిచ్ఛయందలి, ఉద్యమము = ప్రయత్నము, ఒప్పఁగన్ = ఒప్పునట్లు. ఆయ్యీశ్వరునిన్ = ఆశివుని, కన్నుతించెన్=స్తోత్రము చేసెను.

సీత— అతఁడు = ఆవిశ్వామిత్రుడు, ఆయీశ్వరునిన్ = ఆ దశరథ రాజును, శేషము సమము.

చ. సతతము రంగపుంగవుని ♦ సద్గుణమూర్తిభజించి కాంచన
క్షితిధర పాటవంబు విల ♦ సిల్లెడి విల్గొని నీవనీప్రకో
ష్ఠ తలము దట్టవైరిపుర ♦ సద్వనితాజనతాప్రకోష్ఠ సం
గతవలయంబులుం బగులు ♦ గా సమరస్థలి రాజశేఖరా॥

పా— రాజశేఖరా=చంద్రుఁడు శిరోభూషణముగల యో శివుఁడా, సమరస్థలిన్ = యుద్ధభూమియందు, నీవ = నీవే, సతతము=ఎల్లప్పుడును. ఈరంగపుంగవున్=సర్పశ్రేష్ఠుఁడగు శేషుని, సద్గుణమూర్తిన్, సత్=మంచిది యగు, గుణ = అల్లెత్రాటియొక్క, మూర్తిన్=స్వరూపముచేత, భజించి= పొంది, కాంచనక్షితిధరపాటవంబు = మేరుపర్వతముయొక్క పటుత్వము, విలసిల్లెడి = ప్రకాశించునట్టి, విల్గొని = ధనస్సుబుచ్చుకొని, (అనగా మేరువునే ధనస్సుగాఁజేకొని) నీప్రకోష్ఠతలమున్=నీముంజేతిని, తట్టన్ = తగులు నట్టుజేయఁగా, వైరి...వలయంబులున్, వైరి = శత్రువులైన రాక్షసుల యొక్క, పుర=త్రిపురములయందలి, సత్ = పతివ్రతలగు, వనితాజనతా = స్త్రీజనసమూహముయొక్క, ప్రకోష్ఠ=ముంజేతులయందు, సంగత = కలసి యున్న. వలయంబులున్ = గాజులును, పగులుగా = బ్రద్దలైపోవునుగదా, (ఈశ్వరుఁడు త్రిపురాసంహారముఁ జేయఁగా వారి భార్యలు విధవలౌటచేత గాజులు బ్రద్దలుగొట్టికొనిరని తాత్పర్యము) శివుని ముంజేతికి వారి దెబ్బ దగులఁగా రాక్షసస్త్రీల ముంజేతుల గాజులు బ్రద్దలైనవి గావునఁ గార్యకారణములు వేరువేరుచోటుల నుండుటచే నసంగత్యలంకారము.

సీ— రాజశేఖరా = రాజశ్రేష్ఠుఁడవగు నో దశరథుడా, సతతము= ఎల్లపుడును, సద్గుణమూర్తిన్ - సద్గుణస్వరూపుఁడగు, రంగపుంగవునిన్ =

శ్రీరంగనాయకుని, భజించి = సేవించి, (శ్రీరంగనాయకుఁ డిక్ష్వాకువంశమందు గృహదేవతార్చనయందలి దేవుఁడనియును, ఆ దేవతార్చన శ్రీరామమూర్తి విభీషణునకీయ్యఁగా నాతఁ డుభయకావేరీమధ్యమం దుంచె ననియుఁ బ్రసిద్ధి) కాంచ...విల్లూని = మేరువుతో సమానబలముగల ధనస్సును బట్టికొని, శేషము సమము.

మ. ప్రతికూలవ్రత భీమ దక్షయజన ♦ ప్రక్షోభ దీక్షాసము
ద్ధతినీవద్భుతయుద్ధపద్ధతి సము ♦ ద్యద్రోషకాషాయిక
ద్యుతిభృల్లోచనధాళధళ్యగరిమం ♦ దొట్రిల్లరౌద్రాద్భుతో
ద్యత వృత్తిందగు వీరభద్రమహిమల్ ♦ దర్కింప శక్యంబులే.

పా—నీవు - నీవు, ప్రతికూల...ద్ధతిన్ - ప్రతికూలవ్రత-వ్యతిరేకప్రధానుఁడగు, భీమ-భయంకరుఁడగు, దక్ష - దక్షునియొక్క, యజన - యజ్ఞముయొక్క, ప్రక్షోభ = చెడగొట్టుటయందలి, దీక్షా = పట్టుదలయొక్క, సముద్ధతిన్ = అతిశయముచేత, అద్భుత...గరిమన్. అద్భుత = ఆశ్చర్యమగు, యుద్ధపద్ధతి = యుద్ధరీతిచేత, సముద్యత్ = పుట్టుచున్న, రోష = కోపము వలన, కాషాయిక = ఎఱ్ఱనయిన, ద్యుతి = కాంతిని, భృత్ = భరించుచున్న, లోచన = నేత్రములయొక్క, ధాళధళ్య = తళతళయొక్క, గరిమన్ - అతిశయముచేత, తొట్రిల్లన్ - తొట్రుపడఁగా, రౌద్రా...వృత్తిన్, రౌద్ర-రౌద్రరసమువలనను, అద్భుత - అద్భుతరసమువలనను, ఉద్యత - పుట్టిన, వృత్తిన్ - వ్యాపారముచేత, తగు - ఒప్పువట్టి, వీరభద్ర మహిమల్ - వీరభద్రుని మహత్త్వములు, తర్కింపన్ ఊహించుటకు, శక్యంబులే = శక్యము లగునా ?

సీ—ప్రతికూల...సముద్ధతిన్. ప్రతికూలవ్రత - విరోధమందును, భీ - భయమందును, (అనఁగా భయమును బుట్టించుటయని తాత్పర్యము.) మద క్షయ - మదమును నశింపఁజేయుటయందును, జనప్రక్షోభ - మనుష్య

లను జీకాకు సేయుచుండును, దీక్షా = పట్టుదలయొక్క, సముద్ధతిన్ = అతిశయమువలన, వీరభద్రమహీశుఁడ్ - వీర = వీర రసముయొక్క, భద్ర - శుభకరములగు, మహిమల్ - మహత్త్వములు. శేషము సమము.

క. సురధుని నినుఁ జెంది గదా
పరగును బవమాన భక్తి ♦ పరిణతి దగ నా
సురరాజులు నిన్నె నుతిం
తురు సంగరహిత మహావి ♦ నోద మహేశా. 22

పా — సురధుని-గంగానది, నినుఁ జెంది నిన్నుఁబొంది పవమా...దగన్ పవమాన - పవిత్రమైన, భక్తి - రచనయొక్క, పరిణతి-పరిపాకము, తగన్-తగునట్లు, పరగునుకదా - ఒప్పునుగదా, సంగ...నోద. సంగ - సంసారసంగముతోడ, రహిత - శూన్యములయినవారియందు, మహావినోద - గొప్ప వేడుకగల, మహేశా - ఓశివా, ఆసురరాజులు - ప్రసిద్ధులగు దేవతాశ్రేష్ఠులు, నిన్నె నుతింతురు - నిన్నే పొగడుదురు.

సీత — సురధునిన్ = మంచిరథముగల. (అనఁగా గొప్ప రథికుఁడ వగు) నినున్ = నిన్ను, చెంది = పొంది, పవ= (దేవతలకు విరోధులపైఁగల) విరోధము. మానన్ = తీరఁగా, భక్తి = (దేవతలకు నీపైఁగల) గౌరవము. పరిణతిదగన్ = పరిపాక మొప్పునట్టుగా, పరగునుగదా = ఒప్పునుగదా. సంగ...నోద, సంగర = యుద్ధమందు, హిత = ఇష్టమైన, మహావినోద = గొప్ప వేడుకగల, మహేశా = గొప్పరాజవగు నోదశరథుఁడా, శేషము = సమము. (ఇచట సురధనిఅనునది ప్రథమార్ధమున వర్గచతుర్థము గలదిగాను, ద్వితీయార్ధమున వర్గద్వితీయము గలదిగానున్నది. ఇందుకుఁ గారణము దెలియదు,)

వ. రాజచూడామణీ మాయాజ్ఞాధారణాద్యాచరణంబు భవత్పు
రస్కారణంబునం గాక సాంగంబు గానేరదు. దురితవల్లికోప
ఘ్నంబులగు విఘ్నంబులు నివారింప నపారంబగు నీపెన్గొ

మరుకృపారసంబొక్కటియె కోరెదను నిఖిల ధర్మనిర్మాణ ని
ర్మల చిత్తవృత్తియగు నీ వెఱుంగని యర్థంబు లేదనుటయు
నయ్యాశుం డంగీకార తరంగి తాంతరంగుండై యను
మతించె నంత.

పా—రాజచూడామణీ - చంద్రశేఖరుఁడవగు నోశివా, మా = మా
యొక్క, ఆజ్ఞా... చరణంబు, ఆజ్ఞా = సెలవుయొక్క, ధారణాది = నిర్వ
హించుట మొదలగు, ఆచరణంబు - రచన, భవత్పురస్కరణంబునంగాక =
నీపురస్కారము వలనఁగాని, సాంగంబుగా నేరదు - పూర్తిగా నేరదు,
దురితవల్లి కోపఘ్నంబులగు=దోషములను తీగలకు నాధారములగు విఘ్నం
బులు = అంతరాయములు, నివారింపక = పోఁగొట్టుటకు, నీపెన్గొమరు-నీ
గొప్పమ్మునవగు, కృపారసంబు = దయారసము, ఒక్కటియె కోరెదను-ఒక
టియేకోరుచుంటిని, నిఖిల...యగు, నిఖిలధర్మ = సమస్త ధర్మములయొక్క,
నిర్మాణ = కలిగించుటయందు, నిర్మల=స్వచ్ఛమగు, చిత్తవృత్తియగు, మనో
వ్యాపారముగల, నీవెఱుంగని యర్థంబు లేదనుటయుక = నీవెఱుంగవి
కార్యములేదనఁగా, అయ్యాశుండు - ఆశివుఁడు, అంగి...రంగుండై, అంగీ
కార=ఒప్పుదలచేత, తరంగిత = అలలుగల, అంతరంగుండై = చిత్తముగలవాఁ
డయి, అనుమతించెక=ఒప్పుకొనెను, అంత-అంతట.

సీ—రాజచూడామణీ=రాజశ్రేష్ఠుఁడవగు నో దశరథుఁడా, మా =
మాయొక్క, యాజ్ఞ = యజ్ఞసంబంధియగు, ఆధారణాది = నిర్వహించుట
మొదలగు, నీ పెన్గొమరు - నీ పెద్దకొమారునియొక్క, అయ్యాశుండు - ఆ
రాజు, శేషము సమము.

గీ. రాజ శిశుమాళి యాగమా ♦ రాధనైక
యోగ మార్యానుగతిలేక ♦ యొంటి నిర్వ

వాదముగ సాగవలసె నం ♦ చాదిఁ గొంత
తలఁచి సత్యాప్తియందె చి ♦ త్తంబు నిలపి. 24

టీ— రాజశిశుమౌళి - పిల్లచంద్రుఁడు శిరోభూషణముగల యీశ్వరుఁడు, ఆగమారాధనైకయోగము, ఆగమ-శాస్త్రవిహితమైన, ఆరాధన - పూజలయొక్క, ఏకయోగము - ముఖ్యసంబంధము, ఆర్యానుగతి, ఆర్యా - పార్వతీదేవియొక్క, అనుగతి - అనుసరణము, లేక = లేకుండ, ఒంటి - ఒక్కఁడుగా, నిర్వివాదముగన్ - విరోధము లేకుండఁగా, సాగవలసె నంచున్ - జరుగవలసినదని, ఆదిన్ - మొదటియందు, కొంత దలఁచి - కొంచెమాలోచించి, సత్యాప్తియందు - సతీదేవియొక్క, లేక స్త్రీయొక్క, పొందుటయందే, చిత్తంబునిలపి - మనసుంచి.

సీ— రాజశిశుమౌళి-రాజకుమారులలో శ్రేష్ఠుఁడగు శ్రీరామమూర్తి, యాగ...యోగము, యాగ - యజ్ఞముయొక్క, మా - సంపదయొక్క, ఆరాధన-ఆరాధించుటయొక్క, ఏకయోగము-ముఖ్యోపాయము, ఆర్యానుగతి-పూజ్యుఁడగుదశరథునియొక్క యనుసరణము, సత్యాప్తియందె-సత్యముయొక్క పొందుటయందే, శేషము సమము.

క. ఆనంది చేత నాత్తా
నూన సపర్యుండు నగుచు ♦ నొక్క మనస్సం
ధానమున సత్యసంగా
ధీనత దాశరథి పరమ ♦ ధృతి దగఁ జనియెన్. 25

టీ— ఆనందిచేతన్ = ఆనందీశ్వరునిచేత, ఆత్తానూనసపర్యుండున్—, ఆత్త - పొందబడిన, అనూన = విస్తారమగు, సపర్యుండున్ - పూజగలవాఁడును, అగుచున్ - ఔచు, ఒక్కమనస్సంధానమునన్ - ఒకానొక మనోనైశ్చల్యముచేత, సత్యసంగాధీనతన్, సతీ-సతీదేవియొక్క, అసంగ-విరహాముననె, అధీనతన్ - ఆయత్తత్వముచేత, తాన్ - తాను, శరధిపరమధృతి

శరధి - సముద్రమువలె, పరమ - ఉత్కృష్టమగు, ధృతి - ధైర్యము, తగన్ - ఒప్పునట్లు, చనియెన్ - వెళ్ళెను.

సీ— ఆనంది — సంతోషముగలవాఁడును, చేత...పర్యంతమును చేతనా - చిత్తమందు, ఆత్త - పొందఁబడిన. సపర్యుండును - (తండ్రి యందుగాని లేక విశ్వామిత్రునియందు గాని) గౌరవముగలవాఁడును, అగుచున్ - ఔచు, సత్యసంగాధీరతన్ - సత్యము యొక్క సాంగత్యమున కధీనత్వముచేత, దాశరధి - శ్రీరామమూర్తి, శేషము సమము. (ఇచట మొదటి యర్థమున శరధియను నది పద్యచతుర్థమును రెండవయర్థమున దాశరధి యను నదివర్గద్వితీయమును అయియున్నది. ఇందుకు గవియే ప్రమాణము.

ఉ. రాజకుమార శేఖరుఁడు ♦ రమ్యతనందిప యున్ వినోదముల్
రాజిలనార్యసంగతి య ♦ నంతసుఖాశ్రయమంచు నెంచుచుం
దాఁ జనుదెంచెఁ దాపసహి ♦ తస్థితి నవ్వల నివ్వల న్వనీ
రాజుల నుల్లసిల్లు మృగ ♦ రాజులు తన్గని విస్మయుం పడన్.

పా—రాజకుమారశేఖరుఁడు - బాలచంద్రశిరోభూషణుఁడగు నీశ్వరుఁడు, రమ్యతన్-సొగసుచేత, వినోదముల్ - కాలయాపనలు, రాజిలన్ - రంజిల్లఁగా, ఆర్యసంగతి-పార్వతియొక్క కలయిక, (తెనుఁగు షష్ఠీసమాసము) అనంత సుఖాశ్రయమంచున్ = అపరిమిత సౌఖ్యాధారమనుచు, ఎంచుచున్ = తలఁచుచు, తాపసహిత స్థితిన్=తాపసహిత - తాపముతో గూడిన, స్థితిన్ = ఉనికిచేత, అవ్వల నివ్వలన్ = అటు నటు, వనీరాజులన్ = వనపఙ్క్తులయందు, ఉల్లసిల్లు - ప్రకాశించునట్టి, మృగరాజులు = మృగశ్రేష్ఠములు, తన్గని = తన్నుఁ జూచి, విస్మయంపడన్ - ఆశ్చర్య పడగా, నందిపయిన్ - నంది నెక్కి, తాన్ - తాను, చనుదెంచెన్ - వెళ్ళెను.

శీత — రాజకుమారశేఖరుఁడు = రాజశిశుశ్రేష్ఠుఁడగు శ్రీరామమూర్తి, రమ్యతన్ - మనోహరత్వమును, అంది - పొంది, పయిన్ - అనంతర

మందు, ఆర్యసంగతి భూజ్యుఁడగు విశ్వామిత్రునితోఁ గలసియుండుట.
తాపసహిత స్థితిక = తాపస = విశ్వామిత్రునికి, హిత = ఇష్టమగు, స్థితిక
నికిచేత, క్షేమము శుభము.

సీ. శైలాగ్ర విచల ద్ర ♦ సాలామితఫలచ్ఛి
దాలాలస త్కీర ♦ ధర్షణములు
మాలాయిత మిళ త్త ♦ మా లా త్త జలద స్పృ
హాలాలస మయూర ♦ హార్ష్వణములు
నేలా లతా వ్యాజ ♦ డోలాఢ్య వనదేవ
బాలా రచిత దివ్య ♦ భాషణములు
హేలా వివశ భృంగ ♦ బాలా కలిత రమ్య,
కోలాహలజయైక ♦ ఘోషణములు,
గీ. కలిత కలకంఠ కులకంఠ ♦ లలిత గాన
తానములు వీనులకు విందు ♦ గా నెలర్పఁ
జనుచు శీతల నగకూట ♦ మునఁ దనర్చు
సుందరమణీ ప్రపంచంబు ♦ సూచె నంత. 27

టీ— శైలా......ధర్షణములు శైలాగ్ర = పర్వతాగ్రములయందు విచలత్ - చలించుచున్న, రసాల - తియ్యమామిడి చెట్లయొక్క, అమిత - మితిలేని, ఫల - పండ్లయొక్క, ఛిదా = భేదించుటయందు, లాలసత్ - ఆసక్తములగుచున్న, కీర - చిలుకల యొక్క, ధర్షణములు - ప్రగల్భతలు, మాలా...హార్షణములు - మాలాయిత - వరుసలు గట్టిన, మిళత్ - ధ్వని చేయుచున్న, తమాల - తాపింఛ వృక్షములయందు, అత్త - పొందఁబడిన, జలద మేఘములను పట్టి, స్పృహా - ఇచ్ఛచేత, లాలస - ఆసక్తములగు - మయూర - నెమిళ్ళయొక్క, హార్షణములు - సంతోషములును, ఏలా...

భాషణములు - ఏలాలతా - ఏలకి తీఁగలయెడు, వ్యాజ - మిషము గల డోలా - ఉయ్యెలలయందు - ఆఢ్య - కూడిన, వనదేవ = వనదేవతల యొక్క బాలా - కన్యకలచేత, రచిత - చేయఁబడిన, దివ్యభాషణములు - ప్రశస్తవాక్యములును, హాలా . ... ఘోషణములు - హాలా - మద్యముచేత (అనఁగా మకరందపానముచేత ననిలాక్షణికార్థము) వివశ = పరవశము లైన, భృంగబాలా - తుమ్మెదకన్నెలచేత, కలిత - చేయఁబడిన రమ్య - సుందర ము లైన, కోలాహల - పెద్దధ్వనుల నెడి, జయ - జయమందు, ఏక ముఖ్యము లగు, ఘోషణములు - ధ్వనులును, కలిత...తానములు - కలిత - వ్యాప్త మైన, కలకంఠ - కోవెలల యొక్క, కుల - సమూహముయొక్క, కంఠ - కంఠముల యొక్క, లలిత - సుందరము లైన, గానతానములు - పాటలయం దలితానములు, వీనులకుక్ - చెవులకు విందుగాన్ - ఆనందముగా, ఒనర్పన్ చేయఁగా, చనుచుక్ - వెళ్ళుచు, శీత......కూటమునక్ - శీతల - నగ - హిమవత్పర్వతము యొక్క, కూటమునక్ - శిఖరమందు, తనర్చు - ఒప్పు వట్టి, సుందరమణీ ప్రపంచంబు - సుందర - సొగసైన, మణీ - మాణిక్యముల యొక్క, ప్రపంచంబు - విస్తారము, చూచెన్ - వీక్షించెను, అంత - అంతట.

సీత-శీత...కూటమునక్ - శీతల - చల్లనైన, నగ - వృక్షములయొక్క కూటమునక్ - పోగుచేత, తనర్చు - ఒప్పునట్టి, సుంద - సుందునియొక్క - రమణీ - భార్యయగు తాటకయొక్క, ప్రపంచంబు - నివాసమును,

క. లలితాత్మకుఁ డతఁడును ద
త్థ్సలి దాటకగని సమగ్ర ♦ శరముల ఖండిం
చి లతాశతావృత వన
స్థలి నిలచె మహాతపంబు ♦ దగఁ దనరింపన్. 28

పా—లలితాత్మకుఁడు = సుందరరూపుఁడగు, అతఁడును = అతఁడును, తత్థ్సలి = ఆచోటును, దాటక = అతిక్రమించక, కని = చూచి, ... లతావృత వనస్థలిన్ = లతా = తీగెలచేత, ఆవృత=క్రమ్మఁబడిన, వనస్థలిన్ =

వనప్రదేశమునందు, సమగ్రశరములన్ = పొడవైనకల్లి పుట్టలను, ఖండించి = నఱికివేసి, మహాతపంబు = గొప్పతపస్సును, తగన్ = ఒప్పునట్లు, తనరింపన్ = చేయుటకు, నిలచెన్ = ఉండెను.

సీత—అతఁడును = ఆ శ్రీరామమూర్తియు, తత్స్థలిక = అచోట, తాటకన్ = తాటకయను రాక్షసస్త్రీని, కని = చూచి, సమగ్రిశరములన్ = గొప్పబాణములచేత, ఖడించి = దానిని, దెగవ్రేసి, లతాశతావృత వనస్థలి యందు, మహాతపంబు=మహత్=గొప్పదియగు, ఆతపంబు = ఎండ, దగఁదన రింపన్ = దప్పిగలుగఁజేయుఁగా, నిలచెన్.

క. విశ్వామిత్రి సమర్థిత
 శాశ్వతి కాస్త్రి ప్రచార ♦ చాతుర్యుఁ డతం
 డాశ్వీత శీతనగాంత
 ర్విశ్వంభరుఁడగుచు సత్య ♦ వీక్షార్త మతిన్. 29

పా—విశ్వా......చాతుర్యుఁడు. విశ్వ = ప్రపంచమునకు, అమిత్ర= శత్రువులగు రాక్షసులయందు, సమర్థిత = నిర్వహింపఁబడిన, శాశ్వతిక = నిరంతరములగు, అస్త్ర = ఆయుధములయొక్క, ప్రచార = సంచారమందు, చాతుర్యుఁడు = నేర్పుగల = అతండు = అశివుఁడు, ఆశ్వీత ... భరుఁజు = ఆశు = శ్రీఘ్రముగా, ఇత = పొందఁబడిన, శీతనగ, హిమవత్పర్వతముయొక్క అంతః = మధ్యమందలి, విశ్వంభరుఁడగుచున్ = భూమిగలవాఁడౌచు, సత్య మతిన్ = సతీ = సతీదేవియొక్క, అవీక్ష = చూడకపోవుటచేత, ఆర్త = బాధఁజెందుచున్న, మతిన్ = బుద్ధిచేత.

సీత—విశ్వా ... చాతుర్యుఁడు = విశ్వామిత్ర = విశ్వామిత్ర మహా ర్షిచేత, సమర్థిత = సమర్థించఁబడిన (అనఁగానియ్యబడిన) శాశ్వతికాస్త్రి ప్రచారచాతుర్యుఁడు, అతండు = ఆ శ్రీరామమూర్తి, అశ్వేత...భరుఁడు, ఆశు = శీఘ్రిముగా, ఇత = పొందఁబడిన, శీత = చల్లనైన, నగ = వృక్షముల

యొక్క, అంతర్విశ్వంభరుఁడగుచు, సత్యవీక్షార్ద్రమతిన్ = సత్య = సత్యము యొక్క, వీక్షా = దృష్టియందు, ఆర్ద్ర-తొందరపడుచున్న, మతిన్ = బుద్ధిచేత.

వ. సమయ ప్రబుద్ధ ముకుళంబు లగు వకుళంబులు నసమ రస ఫలప్రదాన గరిమ విజిత సురసాలంబులగు రసాలంబులును, వనాంచల సంచరణ చంచుపుళింద మిళిందసుంద రాలకా బృంద చరణారవింద సందర్భసద్య స్సముద్య దసదృ కుసుమ మంజులమ్ములగు వంజులమ్ములును వన్యా కన్యా కేశ పాశసమాన శీలమ్ములగు తమాలమ్ములును కిన్నరీ బృందకుచ కలశ ముద్రికా ముద్రిణోద్రిక్త కోరకమ్ములగు కురవకమ్ములును, వనితా జనతాఘన కటాక్షవీక్షణోన్నిద్ర ప్రసవ కపట పులకమ్ములగు తిలకమ్ములును, ప్లవమాన పవమాన మాణవ చలిత కర్పూరపూర వాసనా సమాసాదిత హాళహాళికలగు కనకకదళికలును చంచరీక సంచయ ప్రపంచా నుపాదేయమ్ములగు చాంపేయమ్ములును, మొదలగు వసంతసమయ సముజ్జృంభిత కుసు మోపలంభంబులగు నఖిలకుంభినీజ సంరంభంబుల విలసిల్లు నతిపావనంబగు తపోవనంబుఁ బ్రవేశించె నంత. 30

టీ. సమ.....ముకుళంబులగు = సమయ = కాలమందు, ప్రబుద్ధ = వికసించిన, ముకుళంబులగు = మొగ్గలుగల, వకుళంబులును = పొగడచెట్లును అసమ...సాలంబులగు, అసమ = తుల్యములేని, రస = రుచిగల, ఫల = పండ్లయొక్క, ప్రదాన = యిచ్చుటయందలి, గరిమ = గౌరవముచేత, విజిత-

జయింపఁబడిన, సురసాలంబులగు = కల్పవృక్షములుగల, రసాలంబులును = తియ్య మామిడిచెట్లును, వనాం...మంజులమ్ములగు, వనాంచల = వనప్రాంతమందు, సంచరణ = సంచారముతోఁగూడిన, చంచుపుళింద మిళింద సుందరాలకా = చెంచుపోలంతులయొక్క, బృంద = సమూహముయొక్క, చరణారవింద - పాదపద్మములయొక్క, సందర్భ = కూడికచేత. సద్యఃప్రసుద్యత్ - తత్కాలమందుదయించుచున్న, అసమ - సమానములేని, కుసుమ = పుష్పములచేత, మంజులమ్ములగు - మృదువైన, వంజులమ్ములును - అశోకవృక్షములును, వన్యా...శీలమ్ములగు- వన్యా - వనసమూహమనెడి, కన్యా = స్త్రీలయొక్క' కేశపాశ - కొప్పుతోడ, సమానశీలమ్ములగు - తుల్యస్వభావముగల, తమాలమ్ములును - తాపింఛవృక్షములును, కిన్నరీ...కోరకమ్ములగు, కిన్నరీ - కిన్నరస్త్రీలయొక్క, బృంద = సమూహముయొక్క, కుచకలశ = కలశములవంటి కుచములనెడు, ముద్రికా - సీళ్ళచేత, ముద్రణ=ముద్రించుటచేత, ఉద్రిక్త - అతిశయించిన, కోరకమ్ములగు - మొగ్గలుగల, కురవకమ్ములును = గోరంటుచెట్లును, వనితా...పులకమ్ములగు = వనితాజనతా - స్త్రీజనసమూహముయొక్క, ఘన - గొప్పదియగు, కటాక్షవీక్షణ = క్రేఁగంటిచూపుచేత, ఉన్నిద్ర - వికసించిన, ప్రసవ - పువ్వులనెడి, కపట-మిషముగల, పులకమ్ములగు = గగుర్పాటుగల, తిలకమ్ములును - బొట్టుగుచెట్లును, ప్లవ...వాళికలగు - ప్లవమాన - తూలుచున్న, పవమానమాణవ - పిల్లగాలిచేత, చలిత-కదలించఁబడిన, కర్పూరపూర - కర్పూరసమూహములయొక్క, వాసనా - పరిమళముచేత, సమాసాదిత - పొందఁబడిన, వాళవాళికలగు - త్వరగల, కనక కదళికలును-బంగారపుటనటిచెట్లును, చంచ...పేయమ్ములగు, చంచరీక సంచయ - తుమ్మెద గుంపులయొక్క, ప్రపంచ - విస్తారమునకు, అనుపాదేయమ్ములగు - స్వీకరించఁదగని, చాంపేయమ్ములును - సంపంగిచెట్లును, పొందలగు - పొందలుగాఁగల, వసంత...లంభంబులగు, వసంతసమయ - వసంత కాలమందు, సముజ్జృంభిత - అతిశయించుచున్న, కుసుమ- పువ్వులయొక్క, ఉపలంభంబులగు - లాభముగల, నిఖిల...రంభంబులన్,

నిఖిల - సమస్తములైన, కుంభినీజ - వృక్షములయొక్క, సంరంభంబులన్ - ఆటోపములచేత, విలసిల్లు - ప్రకాశించునట్టి, అతిపావనంబగు - మిక్కిలి పవిత్రమైన, తపోవనంబున్ - తపోవనమును, ప్రవేశించెన్ - సొచ్చెను, అంత - అంతట,

క. అల్లన గాధేయుఁడు వృష
వల్లభుఁడును దీక్షితుఁడయి ♦ వ్రత విధ్యుచితా
త్యుల్లసిత వస్తు విరచన
సల్లలిత విచార సరణి ♦ చక్కఁగఁ జేసెన్. 31

టీ— అల్లనగాధేయుఁడు. అల్ల - ప్రసిద్ధుఁడగు, నగ - పర్వతము నకు, అధేయుఁడు - పైయందు నీశ్వరుఁడును, వృషవల్లభుఁడును - నంపీశ్వ రుఁడును, దీక్షితుఁడయి - దీక్షగలవాఁడై, వ్రత...సరణి. వ్రతవిధి - నియమ విధికి, ఉచిత - తగిన, అత్యుల్లసిత - మిక్కిలి ప్రకాశించుచున్న, వస్తు-వస్తు వులయొక్క, విరచన - రచించుటయందు, సల్లలిత - మిక్కిలి బాగైన, విచారసరణి - ఆలోచనమార్గము, చక్కఁగఁజేసెన్ - బాగుగాఁజేసెను.

సీత—అల్లనన్ - మెల్లగా, వృషవల్లభుఁడు, వృష - పుణ్యము, వల్ల భుడు - ఇష్టముగాఁగల, గాధేయుఁడు-విశ్వామిత్రుఁడు, శేషము సమము.

శా. ఖ్యాతుండాతఁడుదారసంగరసభా ♦ వాప్తిందురంతంబుగాఁ
జేతోవృత్తిఁ దలంచి లక్ష్యపద సం ♦ సిద్ధిం బ్రసిద్ధాశుగా
ఘాతోద్ఘాత నిరోధ సాధన విధిం ♦ గల్పించి యుద్యోగ సం
ప్రీతిం జేయుచునుండు నాశ్రమమునన్ - మిన్నాతపం
బేర్పడన్. 32

టీ—ఖ్యాతుండు - ప్రసిద్ధుఁడగు, అతఁడు - ఆశివుఁడు, దార... వాప్తిన్. దార - భార్యయొక్క, సంగ - కలయికచేతనైన, రస - రుచి

యొక్కయు, భావ-శాత్వికాదులయొక్కయు, ఆప్తిన్-పొందుటను, దురం
తంబుగాన్ - కష్టమైనదానిఁగా, చేతోవృత్తిన్ - మనోవ్యాపారముచేత,
తలంచి - ఎంచి, లక్ష్యపదసంసిద్ధిన్, లక్ష్య - చూడఁదగిన, పద - వస్తువు
యొక్క, (పరమాత్మయొక్క) సంసిద్ధిన్ - సిద్ధిని, (ప్రసి...విధిన్, ప్రసిద్ధ -
లోకప్రసిద్ధములైన, ఆశుగ-ప్రాణవాయువులయొక్క, ఆఘాతోద్ఘాత -
ప్రవేశనిర్గమములయొక్క, నిరోధ-అడ్డుటను, సాధన-సాధనమైన, విధిన్ -
వ్యాపారమును, కల్పించి-సంధానపరచి, ఉద్యోగసంప్రీతిన్, ఉత్-ఉన్నత-
ఉన్నతమైన, యోగ-యోగమందు, సంప్రీతిన్-సంతోషమును, ఆశ్రమ-
మునన్-ఆశ్రమమందు, మిన్నాతపంబు-(శ్రేష్ఠతపము), ఏర్పడన్ - ఏర్పడు
నట్లుగా, ఉండన్-నివసించును.

సీ— ఖ్యాతుఁడాతఁడు - ప్రసిద్ధుండగు నా శ్రీరామమూర్తిన్,
ఉదా...వాప్తిన్, ఉదార-గొప్పదియగు, సంగరసభా-యుద్ధవాటికయొక్క,
అవాప్తిన్ - పొందటను, దురంతంబుగాన్ - కష్టమయినదానినిగా, చేతో
వృత్తిన్-మనోవ్యాపారమున, తలంచి ఎంచి, లక్ష్యపదసంసిద్ధిన్, లక్ష్య-
గురియొక్క, పద-స్థానముయొక్క, సంసిద్ధిన్-సిద్ధియందు, ప్రసి...విధిన్,
ప్రసిద్ధ-అతిశయముచే సిద్ధించియున్న, ఆశుగ-బాణములయొక్క, ఆఘాతో
ద్ఘాత-ప్రయోగసంహారములయందును, నిరోధ-అడ్డగించుటయందును, సాధన-
సాధనక్రియను, కల్పించి-చేసి, ఉద్యోగసంప్రీతిన్-ప్రయత్నమందు సంతో
షమును, చేయుచున్-రచించుచు, ఆశ్రమమునన్-విశ్వామిత్రాశ్రమమందు,
మిన్న-ఆకాశము, ఆతపంబేర్పడన్-(తనపరాక్రమముచేత) యెండగాయగా,
ఉండున్-ఉండును.

శా. ఆచారార్చిత లాజ రాజి చరణా♦ర్ఘాయాస్య దేణంబులన్
ప్రాచీన ప్రవణ ప్రదేశముల సో♦ పప్రస్త రాస్త్రాంరముల్
సాచి ప్రస్తుతసామగానమునిరా♦ ట్సర్వస్వరారావముల్
వాచాతీత గతిం బొసంగెడు నన♦ ర్వాచీన వీచి స్వనిన్. 33.

టీ. ఆచా .. దేణంబులన్, ఆచార-ఆచారములచేత, అర్పిత - ఉంచఁబడిన, లాజరాజి-పేలాలప్రోవు యొక్క, చరణార్ధ-తినుటకై, ఆయాస్యత్-రాఁగల, ఏణంబులన్-లేళ్ళుగల, ప్రాచీ... దేశములన్, ప్రాచీనపరిణ-ప్రాక్సవనాప్తిగల, ప్రదేశములన్ - వేదికాదిస్థలములయందు, సోప... స్తారములన్ - సోపపరిస్తర-పైఁబరచినదర్భలతోఁగూడిన, ఆస్తార - పరచిన దర్భలును, సాచి - రావముల్, సాచి-తిర్యఙ్ముఖముగా, ప్రస్తుత-ఆరంభింపఁబడిన, సామ-సామవేదము యొక్క, గాన-పాటగల, మునిరాట్-మునిశ్రేష్ఠుల యొక్క, సర్వ-సమస్తములయిన, స్వగ-స్వగములయొక్క. ఆరావముల్-ధ్వనులును, వాచాతీతగతిన్-చెప్పశక్యముగానిరీతిచేత, పొసంగెను - ఒప్పునట్టి, అనర్వాచీనవీచిన్, అనర్వాచీన-తక్కువగాని, వీచిన్-అవకాశముగల, వనిన్-అరణ్యమందు.

శా. సారంగోత్తమ చర్మ మంగమున నాచ్ఛాదించి సత్యైకర
స్యారూఢ స్థితి నాశ్రమంబున నార్యాధీశుఁడాదీక్షతో
ఘోరంబౌ తపమాచరింపఁగ నసంఖ్యుల్ కర్మ నిష్ఠాతిర
స్కారార్థంబు తపోవనంబును యదృచ్ఛం జూచిరత్యుద్ధతిన్

ప — సారంగోత్తమచర్మము-గజశ్రేష్ఠముయొక్క-తోలును, అంగమునన్-దేహమందు, ఆచ్ఛాదించి-కప్పి, సత్యైక... స్థితిన్, సతీ-సతీదేవియందలి, ఏకరస్య - ముఖ్యానురాగము గలుగుటను, ఆరూఢ - పొందినట్టి, స్థితిన్-ఉనికిచేత, ఆర్యాధీశుఁడు, ఆర్యా సతీదేవియొక్క, అధీశుఁడు-పెనిమిటియగు నీశ్వరుఁడు, ఆదీక్షతోన్-చెప్పియున్న దీక్షతోడ, ఘోరంబౌ-భయంకరమయిన, తపము-తపస్సు, ఆచరింపగన్-చేయుఁగా, అసంఖ్యుల్ - లెక్కలేనివారు, (అనఁగాఁ బలుమంది) కర్మ... స్కారార్థంబు, కర్మ-తపఃకర్మయొక్క, నిష్ఠా-నిశ్చలత్వముయొక్క, తిరస్కారార్థంబు - తిరస్కరించుటకొరకు, తపోవనంబును - శివుని తపోవనమును, యదృచ్ఛన్ - స్వేచ్ఛచేత, అత్యుద్ధతిన్-మిక్కిలి దుడుకుతనముచేత, చూచిరి-వీక్షించిరి.

సీత — సారంగ = లేడియొక్క, ఉత్తమ - శ్రేష్ఠమగు, సత్యైక... స్థితిః - సత్య = సత్యస్వరూపమగు పరబ్రహ్మమందు, ఐకరస్య - ప్రధాన రసము గలుగుటచేతను, ఆరూఢ = ప్రసిద్ధమగు, స్థితిః = ఉనికిచేత, ఆర్యాధీశుఁడు - ఆర్య = పూజ్యులకు, అధీశుఁడు = అధిపతియగు నావిశ్వామిత్రుఁడు, అసంఖ్యుల్ = యుద్ధము లేనివారు, (అనఁగా మాయచే కాని యుద్ధము నెఱుంగని వాండ్రగు రాక్షసులు.)

సీ. ఘన కుంతల తలమ్ములును ♦ పిలును శాలతదగు,
బిరుదులు మఱి సుర ♦ భీకృతి ప్ర
శస్తమ్ములగు చాప ♦ హస్తమ్ములును బట్టి,
సహిత సజ్జఘనాఢ్య ♦ చక్రములును
విమలార్ధ చంద్రఫా ♦ లములు నుల్లసిత సుం,
దరమణీ జాత వి ♦ స్ఫురణ దనరఁ
దరులలో విరుల పం ♦ దిరులలోపలఁ జొచ్చి,
యతుల మహర్షుల ♦ నరచఁ జెరచి
గీ. మానవతులాపఁగలసద్వి - ధానమునను
దామసులుగామరతులునా ♦ రామనికట
సీమభీమ వ్రతవిభంగ ♦ భూములగుచు
వర్తిలిరిమత్తిలుచుదుష్ట ♦ వర్తనముల. 35

పా — ఘనకుంతల తలమ్ములు, ఘన - మేఘములవంటి, కుంతల - ముంగురుల యొక్క, తలమ్ములు = ప్రదేశములును, విశాలతదగు = వైశాల్యము చేత నొప్పునట్టి, పిరుదలు = జఘనములును, మఱి = మఱియును, సురభీకృతి ప్రశస్తమ్ములగు - సురభీకృతి - పరిమళింపఁ జేయుటయందు, (ప్రశస్తమ్ములగు = మేలైన, చాపహస్తమ్ములును - చాప - కపటప్రధానములగు

(విలాసాదులచే వంచించుటయందు నేర్పుగలవి) హస్తమ్ములును = చేతులును పట్టి - అవలంభించి, సహిత ... చక్రములును - సహిత = సమానములగు, (ఇది సంహితశబ్దమునకు రూపాంతరము) శత్ - సౌభాగ్యములగు, జఘనాఢ్య చక్రములును, ప్రశస్తచక్రములవంటి కటిపురోభాగములును, విమల...లములును విమల - నిర్మలములగు, అర్ధచంద్ర - సగము చంద్రునిబోలు - ఫాలములును లలాటములును, ఉల్లసిత...స్ఫురణ - ఉల్లసిత - ప్రకాశించుచున్నట్టియు, సుందర - సొగసైనట్టియు, మణీజాత - రత్నసమూహముల యొక్క, విస్ఫురణ=ప్రకాశము, తనరన్ - ఒప్పునట్లుగా, తరులలోన్ - చెట్లలోను, విరుల పందిరులలోపలన్ - పువ్వుల పందిరులలోపలను, చొచ్చి - ప్రవేశించి, యతులన్ - నియమముగలవారిని, మహర్షులన్-గొప్ప మునులను, అరచన్ - అరచునట్లుగా, చెరచి - నియమ భంగముం జేసి, మానవతులు - స్త్రీలు, ఆ పగలన్ - అట్టి యకారణవిరోధములచేత, సద్విధానములకున్ - యోగ్య క్రియలకు, తామసులు = తమోగుణముతోఁ గూడినవారును, కామరతులు కామ మందాసక్తి గలవారును, ఆరామ...... భూములు - ఆరామ = ఉద్యానము యొక్క, నికట - సమీపమందున్న, భీమ = శివునియొక్క, వ్రత - నియమము యొక్క, విభంగ - భంగ పెట్టుటయందు, భూములు - బాహుళ్యము గలవారును, అగుచు - ఔచు, మత్తిలుచు - మత్తతగలవారౌచు, దుష్ప్రవర్తనములన్ - దుర్వ్యాపారములచేత, వర్తిలిరి - ప్రవర్తించిరి.

సీస—ఘనకుంతలతలు - గొప్పవియగు తీగలవంటి యీటెలు, అమ్ములును - బాణములును - విశాలతదగు - వైశాల్యముచేత నొప్పు, బిరుదులు - బిరుదాంకములును, సుర......శస్త్రమ్ములగు, సుర - దేవతలకు, భీకృతి - భయమును జేయుటయందు, ప్రశస్తమ్ములగు - గొప్పవియైన - చాప హస్తమ్ములును - ధనుస్సులతోఁ గూడిన చేతులును, పట్టిస ...... చక్రములును- పట్టిస-అనుయుధవిశేషములును, హిత-ఇష్టములై, సజ్జ-సిద్ధములైన, ఘన - గొప్పవియు, అర్ఘ్య-సమర్థములునైన, చక్రములును - చక్రాయుధములును, విమలా ... ఫాలములును, విమల—నిర్మలములైన, అర్ధచంద్ర -

అర్ధచంద్ర బాణములను, ఫాలములును — కత్తి వంటి ఆయుధము లను, ఉల్లసిత ... స్ఫురణ — ఉల్లసిత — ప్రకాశించుచున్న, సుంద - సుందుని యొక్క, రమణీ — భార్యయగు తాటకవలన, జాత — పుట్టిన సుబాహురాక్షసుని యొక్క, విస్ఫురణ - అతిశయము, తనరన్ - ఒప్పునట్లు తరులలోవిరుల పందిరులలోపలఁజొచ్చి, అతులమహర్షులన్ - సామ్యములేని గొప్పమునులను, అరచన్ - అరచుచుండఁగా, చెరచి - చెడఁగొట్టి, మానవ ధానమునకున్ - మానవ - మనుష్యులయొక్క, తులా, సామ్యమును, అపగ దాటిపోయిన, లసత్ = ప్రకాశించుచున్న, విధానమునకున్ - క్రియకు తామసులు గామరతుఁలు, ఆరామ...సీమన్ - ఆ - అట్టి, రాముని తటసీ మన్ - శ్రీరామమూర్తియొక్క సమీపప్రదేశమందు, భీమవ్రతవిభంగ భూ మలు - భయంకరమగు నియమమును భంగపెట్టుటయందు బాహుళ్యము గలవారు, శేషము సమానము.

సీ. నన లుప్పతిల నొప్పు ♦ నును గొప్పులను విప్పు
మరు దాళి దగ రంభ ♦ బరఁగె నొకటఁ
గన నక్కుచును బెక్కు ♦ చును కక్కు కడకంటి
గరిమ మించఁగ నిల్చె ♦ హరిణి యొకట
నసమాన లసమాన ♦ మగు గానముల తాన
ముల మించి భ్రమరిక ♦ బొలిచె నొకట
బలు నీటులు చొకాట ♦ ములు తేట పసు పాట
లను మించి వాసంతి ♦ దనరె నొకట
ఆ. నిటుల మరుని యతుల ♦ వృత్తి వర్తిలు తపో
వనము నందు నాస ♦ వమ్ము లల్కఁ
బట్టి చెరచికొనుచు ♦ బాధించి రపుడు దు
రాశ రమణులెల్ల ♦ వైశసమున. ౩౯

పా—ననలుప్పతిలన్ - పువ్వులు విజృంభించఁగా, ఒప్పు - తగునట్టి, నునుగొప్పులను - నున్ననికేశబంధములను, విప్పు - విడఁదీయునట్టి, మరుత్ - వాయువులయొక్క, అళి - పఙ్క్తి, తగన్ - ఒప్పునట్లు, రంభ - రంభయను నప్సరస, ఒకటన్ - ఒకవైపున, పరఁగెన్ - ఒప్పెను, కనన్ - చూచుటకు, అళుకుచును - భయపడుచు, బెళుకుచును - చలించుచు, కళుకు - కాంతిగల, కడగంటిగరిమ - నేత్రాంతముయొక్క యతిశయము, మించన్ - హెచ్చఁగా, ఒకటన్ - ఒకవైపున, హారిణి - హారిణియను నప్సరస, నిల్చెన్ - ఉంచెను. అపమాన లసమానమగు - సామ్యము లేక ప్రకాశించునట్టి గానముల తానములన్ - పాటలయొక్క తానములచేత, మించి - అతిశయించి, ఒకటన్ - ఒకవైపున, భ్రమరిక యను నప్సరస, పొలిచెన్ - ప్రకాశించెను. పలునీటులు - పెక్కువిలాసములును, చొకాటములు - సొగసులును, తేటపడు - స్పష్టమగునట్టి, పాటలను - గానములచేత, మించి - అతిశయించి, ఒకటన్ - ఒకవైపున, వాసంతి - వాసంతియను నప్సరస, తనరన్ - ఒప్పెను, ఇటుల - ఈప్రకారము, మరుని - మన్మథునియొక్క, అతుల - సామ్యములేని, వృత్తిన్ - వ్యాపారముచేత, వర్తిలు - ప్రవర్తించునట్టి, తపోవనమునందున్ - తపోవనమందు, ఆసవమ్ములు - మద్యములు, అల్కన్ - కోపముచేత, పట్టి - పట్టుకొని, చెరచికొనుచున్ - చెడఁగొట్టుకొనుచు, అపుడు - ఆసమయమందు, దురాశన్ - పెద్దఆశచేత, రమణులెల్లన్ - స్త్రీలందరును, వైశసమునన్ - క్రూరకర్మముచేత. బాధించిరి - బాధచేసిరి.

సీత—కొప్పులను - వృక్షాగ్రములయందు, రంభ — అరటిచెట్టు, హారిణి - లేడి, భ్రమరిక - ఆడుతుమ్మెద, పాటలను - కలిగొట్టుచెట్టునందు వాసంతి బండికురివింద, ఇటులు - ఈప్రకారము, అమరు - ఒప్పునట్టి, నియతుల - నియమముగలవారియొక్క వృత్తిన్ - ప్రవర్తించుటచేత, ఆసవమ్ముల - ఆయజ్ఞములు దురాశరమణులు - దుష్టరాక్షసశ్రేష్ఠులు, శేషము సుగమము.

చ. సుమహితచాపరోపగుణశోభిసుబాహుఁడుమారుఁడంబరం
బమలత నొప్పఁగాఁ గవియ నత్తరి బాలక రాజమౌళి క
న్బొమలు నటింపఁగాననలపుంజముఁగ్రక్కెడి యంబకంబునం
గ్రమమున భస్మసాత్కృతునిఁగా నొనరించెను దుర్ధరోద్ధతిన్.

పా — సుమ...బాహుఁడు, సుమ = పుష్పములచేత, హిత-కూర్పఁబడిన చాప — ధనుస్సుచేతను, రోప— బాణముచేతను, గుణ — నారిచేతను, శోభి - ప్రకాశించుచున్న, సుబాహుఁడు- మంచిభుజములుగల, మారుఁడు- మన్మథుఁడు, అంబరంబు - వస్త్రము, అమలతన్ - నిర్మలత్వముచేత, ఒప్పఁగాన్ - ప్రకాశించఁగా, కవియన్ - ఆక్రమించఁగా, అత్తరిన్ - ఆసమయమందు, బాలక రాజమౌళి - బాలచంద్రకిరీటుఁడగు శివుఁడు, కన్బొమలు - భ్రూలతలు, నటింపఁగాన్ - కదలఁగా, అనలపుంజము గ్రక్కెడి- అగ్నికణసమూహమును వెదలించునట్టి, అంబకంబునన్ - కంటిచేత, క్రమమునన్ - వరుసగా, సుదుర్ధరోద్ధతిన్ - మిక్కిలి యాపశక్యముగాని యౌద్ధత్యముచేత, భస్మసాత్కృతునిఁగాన్ - భస్మీభూతుఁడై చేయఁబడిన వానిఁగా, ఒనరించెన్ - చేసెను,

సీత — సుమ...శోభి, సుమహిత - మిక్కిలిపూజితమగు, చాపరోప గుణశోభి-ధనుస్సుచేతను, బాణములచేతను నారిచేతను బ్రకాశించుచున్న. సుబాహుఁడు - సుబాహుఁడను పేరుగల, మారుఁడు - చంపువాఁడగు రాక్షసుఁడు. అంబరంబు - ఆకాశము, బాలక రాజమౌళి - పిల్లవాఁడగు రాజశ్రేష్ఠుఁడైన రామమూర్తి, అంబకంబునన్ - బాణముచేత,

క. అపరిమిత పావ నార్చి రు
పపన్నము తదంబకంబు పైనఁ గుమారా
ధ పలా దేశ విలాసము
లుపశమితములుఁగ నొనర్చె నుద్ధతి మీఱన్. 38

పా—అపరిమిత.. ప్రపన్నము అపరిమిత - అమితములగు, పావన - పవిత్రములగు, అర్చిః - జ్వాలలతోడ, ఉపపన్నము - కూడుకొనిన, తదంబకం ఆ యీశ్వరుని నేత్రము, పైఁ - మన్మథుని సంహరించిన తరువాత, అగు - అయినట్టి, మారీచ... విలాసములు - మారీచ- మారీచుఁడను పేరుగల, పలాద మాంసముఁ దిను రాక్షసులకు. ఈశ - అధిపతియగు వాని యొక్క. విలాసములు - చేష్టలు, ఉద్ధతిమీరఁ - ఔద్ధత్యమతిశయించునట్లుగా, ఉపశమింతములుగఁ - శాంతిబొందునట్లు, ఒనర్చెఁ - చేసెను.

సీత—అపరి ... పపన్నము. అపరిమిత- మితములేని, పావన—వాయు సంబంధియగు, అర్చిః — తేజస్సుతోడ, ఉపపన్నము — కూడిన, తదంబకంబు— ఆ శ్రీరామమూర్తియొక్క బాణము, పైన — సుబాహుని జంపిన తరువాత, కుమారీ...విలాసములు, కుమారీ—అప్సరస్త్రీలయొక్క, చపల — చంచలములగు, ఆదేశ — ఆజ్ఞలును, విలాసములు — శృంగారచేష్టలు శేషము తుల్యము.

క. కలయం గన విన మతి కిం
   పులు వెలయమిఁ నదరి పారి - పోవుచు నలు ది
   క్కుల గొందరు గుహలను వన
   ములఁ గొందరు డాగిరపుడు - మోహిత మతులై. 39

టీ. కలయఁ - అంతటవ్యాపించునటుల, కన విన మతికిఁ—కోపించిన మనస్సునకు, ఇంపులు — ఇష్టములు, వెలయమిఁ — పుట్టకుండుటచేత, అదరి - జడిసి, పారిపోవుచుఁ - పరుగువెట్టుచు, నలుదిక్కులఁ - నాల్గు దిక్కులయందును, కొందరు - కొంతమంది, గుహలను - పర్వతరంధ్రముల యందును, కొందరు - కొంతమంది, వనములఁ - అడవులయందును, మోహితమతులై - మోహపెట్టబడిన వారై, అపుడు - ఆసమయమందు, డాఁగిరి - డాఁగియుండిరి.

క. ఈగతి నుదుటున మించు మ
హాగరి మాంబక సముజ్జ్వ ♦ లానల సత్వ
శ్రీ గగనమంటగను జే
జే గరితలు భోరటంచుఁ ♦ జెప్పిరి వేగన్. 40

టీ. ఈగతిన్ - ఈరీతిచేత. ఉదుటునన్ ఔద్ధత్యముచేత, మించు అతిశయించునట్టి మహా...శ్రీ - మహత్ - గొప్పదియగు, గరిమ - గురుత్వముగల, అంబక - నేత్రమందు, సముజ్జ్వల - ప్రజ్వలించు చున్న అనల - అగ్నియొక్క, సత్వ - బలము యొక్క శ్రీ - శోభ, గగనమంటు గను-ఆకాశమంటుగా, జేజేగరితలు - దేవతాస్త్రీలు, భోరటంచున్ - భోరు మనుచు, వేగన్-త్వరచేత, చెప్పిరి-చెప్పికొనిరి.

సీత — మహా...శ్రీ, మహాగరిమ-మిక్కిలి గొప్పతనముగల, అంబక-, బాణముయొక్క, సముజ్జ్వల - ప్రకాశించుచున్న, అనలసత్వ - చురుకు దనముయొక్క, శ్రీ-సంపద, శేషము సమము.

క. గడగడ వడకెను దెస ల
ప్పుడు పుడమియు జడిమ నడరె ♦ బుడిబుడి నడకన్
గడలుకొనె మెకము లెడనెడ
నడుగడుగున భయము పడుచు ♦ నడవుల నడుమన్ 41

టీ. అప్పుడు-ఆసమయమందు, దెసలు-దిక్కులు, గడగడ వడకెను - గడగడఁ జంచలించెను, పుడమియు-భూమియును, జడిమన్ - మ్రాన్పడుట చేత, అడరెన్-ఒప్పెను, అడవుల నడుమన్ - వనమధ్యమందు, మెకములు-మృగములు, ఎడనెడన్-అన్నిచోటుల, అడుగడుగునన్ - ప్రతిపాదమందు, భయపడుచున్ - వెరచుచు, బుడిబుడినడకన్ - తొట్రుపడునట్టి నడకను, కడలుకొనెన్-ఆరంభించెను.

వ. అట్టి మహోన్నత ఘోర విరామంబగు నారామంబున న
యవ్యవసరంబున. 42

టీ. అట్టి-ఆప్రకారముయిన, మహో... రామంబగు, మహోన్నత - మిక్కిలి గొప్పవియగు, ఘోర=భయంకరవ్యాపారములే, విరామంబు-పర్యవసానము గలది, అగు, నారామంబునన్ - అయిన వనమందు, అయ్యవసరంబునన్ - ఆ సమయమందు,

సీ. కంచుమించుగ మించు ♦ నంచ నెంచఁగ సంచ
రించుపలుకుల కల్కి ♦ రేని తపము,
జన్నమన్నముగాఁగ ♦ మన్న మన్నల వాక
వెన్నంటిరాఁ జన్న ♦ విభు తపంబు
గట్టుపట్టినిఁ జెట్టఁ ♦ బట్టి చట్టుప లేలి
నట్టి జెట్టిని గ్రోలు ♦ దిట్ట తపము
నక్కుదిక్కున నగ్గి ♦ పెక్కు గ్రక్కు నజాస్త్ర
మక్కజంబుగ మెక్కు ♦ యమి తపంబు
గీ. తన తపంబున కెనయంచు ♦ మునులు బొగడ
కలయ నల్లనగాధేయ ♦ ఘన తపస్వి
మించు నారామ సవిధ భూ ♦ మికిని వచ్చె
సుమహిత మతి ప్రేమవిధి న ♦ చ్యుతుఁడునగుచు. 43

పా—కంచుమించుగన్ - నిరాటంకముగా, మించు - శోభించునట్టి, అంచన్ - హంసచేతను, ఎంచగన్ = స్తోత్రముఁ జేయఁనట్లుగా, సంచరించు - తిరుగునట్టి, పలుకులకల్కి - సరస్వతియొక్క, రేని - పెనిమిటి యగు బ్రహ్మయొక్క, తపము - తపస్సును, జన్నము - యజ్ఞము, అన్నము గాగన్ - ఆహారముగా, మన్న - జీవించిన, మన్నలపరిభువులనఁగా దేవ

తలయొక్క, వాక - నది, (అనఁగాగంగ) వెన్నంటి రాన్ - వెనుకరాఁగా, చన్న - నడచిన, విభు - రాజుయొక్క, (అనఁగా భగీరథుని యొక్క) తపంబు - తపస్సు, గట్టుపట్టిని - హిమవత్పర్వత పుత్రుఁడగు మైనాకుని, చెట్టబట్టి - స్వీకరించి, చట్టుపలు = రెక్కలు, ఏలి నట్టిజెట్టిని - ఆపిన సముద్రుని, క్రోలినట్టి దిట్ట - త్రాగిన అగస్త్యుని యొక్క, తపము - తపస్సును, దిక్కుదిక్కునన్ - ప్రతిదిక్కునందును, అగ్గి = అగ్నిని, పెక్కు - విస్తారముగా, క్రక్కు - వ్యాపింపజేయునట్టి, అజాస్త్రము-బ్రహ్మాస్త్రమును, అక్కజంబు - ఆశ్చర్యముగా, మెక్కు — మ్రింగిన, యమి — వసిష్ఠముని యొక్క, తపంబు - తపస్సును, తన తపంబునకున్ - తనతపస్సునకు, ఎనయంచున్ - సమానమని, మునులుబొగడన్-మునులుసన్నుతింపఁగా, కలయన్ = వ్యాప్తమగునట్లు అల్ల = ప్రసిద్ధుఁడయిన నగాధేయ = పర్వతముపైనుండు నీశ్వరుఁడనెడు, ఘనతపస్వి = గొప్ప తాపసి, మించు, ఒప్పునట్టి ఆరామసువిధభూమికిని = వనమందలి సమీపభూమికి, సుమహితమతి = మిక్కిలి పూజ్యమగు బుద్ధిగల, అచ్యుతుండు = విష్ణుమూర్తి, నగుచున్ = నవ్వుచు, ప్రేమవిధిన్ = ప్రేమయొక్క చేయుటచేత వచ్చెన్ = ఏతెంచెను.

సీత। ప్రేమవిధిన్ = ప్రేమవిధిచేత, అచ్యుతుండు— జారనట్టి, గాధేయ ఘనతపస్వి = విశ్వామిత్రుఁడను గొప్పతాపసి. అల్లనన్ - మెల్లగా, మించు - అతిశయించునట్టి, రామ సువిధభూమికిని — శ్రీరాముని సమీపభూమికి. శేషము సమము.

చ. అరుదు దలిర్ప నప్పు డస♦మాంబకుఁ డాకలితాపవారణున్
దురితవిభేదినాముని నె♦దుర్కొని యంఘ్రిసరోరుహమ్ములం
దురుతర భక్తివ్రాలి ముద♦మొప్పఁగ ముంగల నిల్చె నంజలి
స్ఫురదురుపాణిపంకజ వి♦భూషణశాలి విభ్రమమౌళియై. 44

టీ— అరుదుదలిర్పన్ = ఆశ్చర్యమొప్పునట్లు, అప్పుడు - ఆసమయమునందు, అసమాంబకుఁడు - శివుఁడు. ఆ-అట్టి, కలితాపవారణున్. కలి

బోషముచేతనైన, తాప - బాధలను, వారణున్ - నివారించునట్టి, దురిత విభేది - పాపములనుబోఁగొట్టునట్టి, నామునిన్ - పేరుగల విష్ణువును, ఎదుర్కొని - ఎదురుగావెళ్ళి, అంఘ్రిసరోరుహమ్ములందున్ - పాదమ్ముల యందు, ఉరుతరభక్తిన్ - మిక్కిలి గొప్ప భక్తిచేత, వ్రాలి - నమస్కరించినవాఁడై, ముదమొప్పఁగన్ - సంతోషమొప్పునట్లు, అంజలి......శాలియై అంజలి - దోసిలిచేత, స్ఫూరత్ - ప్రకాశించుచున్న, ఉరు గొప్పదియగు పాణిపంకజ - హస్తపద్మమనెడు, విభూషణ - అలంకారముచేత, శాలి - ఒప్పుచున్న, వినమ్ర—వంగిన, మౌళియై - శిఖగలవాఁడయి, నిల్చెన్ - నిలువఁబడెను.

సీత—అసమాంబకుఁడు-సమానరహితములగు బాణములగలరాముఁడు ఆకలితాపవారణున్, ఆకలిత - తెలియఁబడిన, అపవారణున్ - అంతర్ధానము గలిగినట్టియు, దురితవిభేదిన్—పాపములను బోఁగొట్టునట్టియు, ఆమునిన్—అవిశ్వామిత్రుని, శేషము తుల్యము.

ఉ. బత్తిని నిల్చు నాతని న ♦ పార కృపారస లోచ నాంచలా
సత్తినను గ్రహించి యల ♦ సత్త్వ మయుండనె నీదు సేవకుం
జిత్తము విస్మయింపడియెఁ ♦ జెప్పెద నీకొక కామితంబు ని
ర్వృత్తముగాఁదలంపుము స♦మీహితసిద్ధిని యోకళాధరా.

పా—బత్తిని - భక్తిచేత, నిల్చు - నిల్చిన ఆతనిన్ - ఆశివుని, అపార...సత్తిన్ - అపార - హద్దులేని, కృపారస - దయారసముగల, లోచనాంచల - కొనగంటిచూపులయొక్క ఆసత్తిన్ - సామీప్యముచేత, అనుగ్రహించి - దయచేసి, అల - అట్టి, సత్త్వమయుండు - సత్త్వగుణముయొక్క యవతారమగు నావిష్ణువు అనెన్ - ఇటుచెప్పెను. ఓకళాధరా - చంద్రకళాధారివగు నోశివుఁడా నీదుసేవకున్ - నీవుజేసెడు పరిచర్యకు, చిత్తము - మనస్సు, విస్మయింపడియెన్ - ఆశ్చర్యపడెను. నీకు, ఒక కామితంబు —

ఒకకోరికము, చెప్పెదన్ - చెప్పఁగలను. సమీహితసిద్ధిని - కోరికయొక్క సిద్ధిని, నిర్వృత్తముగాన్ - జరిగినదిగా, తలంపుము - ఆలోచించుమా.

సీత — ఆతనిన్ - ఆ శ్రీరామమూర్తిని, సత్త్వమయయుండు - సత్త్వగుణ ప్రధానుఁడగు విశ్వామిత్రుఁడు, ఓకళాధరా — శాస్త్రములను ధరించిన (అనఁగా శాస్త్రవేత్తవగు) ఓ శ్రీరామమూర్తి.

సీ. కడుఁ బ్రౌఢిమహిమవం ♦ తుఁడని లోకములెల్లఁ
బొగడ మించు ధరేంద్రుఁ ♦ డగణనీయ
సంపత్తి జనకుండు ♦ నింపారు నాతని
కన్య యనన్య సా ♦ మాన్య యగుచు
నాఁచెలుకలకొల్కి ♦ యతికోమల ప్రభా
వ సతియుండులశంక ♦ పొసఁగ దన్య
కానఁ గోకిల కంఠి ♦ చాన మానిత వృత్తి
వినుఁ జేపట్టు సం ♦ దియము లేదు
గీ. వేగ మనమెల్ల ననురాగ ♦ వృత్తిదనరఁ
బోవలయునంచు నమ్మహో ♦ భూతి చిహ్న
శాలియగు రాజమౌళి నా ♦ సర్వమాని
మానసీయుం డనెఁ బ్రమాణ ♦ మహిమదనర. 46

పా — హిమవంతుఁడని లోకములెల్లఁ బొగడఁగన్ — హిమవంతుఁడని పేరుచేత జగములన్నియు స్తోత్రముజేయుఁగా, ధరేంద్రుఁడు = పర్వతరాజయినవాఁడును, అగణ...జనకుండు. అగణనీయ = లెక్కించ శక్యముగాని, సంపత్తి — ఐశ్వర్యమునకు, జనకుండును — పుట్టించువాఁడును, కడున్ — మిక్కిలి, ప్రౌఢిమన్ — పౌఢత్వముచేత, మించున్ — అతిశయించును, ఆతనికన్య — ఆహిమవంతుని కూఁతురు, అనన్యసామాన్యయగుచున్ — ఇత

చిలుకలతో సామ్యములేనిదౌచు, ఇంపారన్ - శోభించును, అ చిలుకలకొల్కి = ఆ చిన్నది, అతికోమలప్రభావ = మిక్కిలి మృదువగు సామర్థ్యము గల, సతి, = సతీదేవి, అందులశంక = ఆవిషయమయిన సంశయము, వలదు = కూడదు. కానన్ = కనుక, కోకిలకంఠి = కోవెల కంఠస్వరమువంటి స్వరము గల, చాన = చిన్నది, నిన్నుచేపట్టున్ = నిన్ను వివాహమగును సందియములేదు = సంశయములేదు, వేగన్ - త్వరచేత, మనమెల్ల - మన మంతయు, అనురాగవృత్తిఁదనరన్ - అనురాగవ్యాపారముచేత, నొప్పఁగా, పోవలయున్ - నీవు వెళ్ళవలయును, అనుచున్ - అంచు, ఆ - అట్టి, మహావిభూతి చిహ్నశాలియగు - గొప్పవియగు, అట్టిఐశ్వర్యచిహ్నములచే, నొప్పుచున్నవాఁడయిన, రాజమౌళిన్ - చంద్రశేఖరుఁడగు నీశ్వరుని, ఆ - అట్టి, సర్వమానమాననీయుండు - ఎల్లమునులకును గారవించఁదగు నా విష్ణువు పరిమాణమహిమదనరన్ — యాథార్థ్యమహత్త్వమొప్పునట్లు అనెన్ — చెప్పెను.

సీత — కడుఁబ్రౌఢిన్ - మిక్కిలి ప్రౌఢత్వముచేత, మహిమవంతుఁడని — మహత్త్వముగలవాఁడని, లోకముల్లెల్లఁ బొగడమించు ధరేంద్రుఁడు - రాజైనట్టి, అగణనీయ సంపత్తి - వర్ణింపశక్యముగాని యైశ్వర్యముగల, జనకుఁడు - జనకుడను వాడు. అతి...వసతి - అతి కోమల — మిక్కిలి క్రొత్తదియగు. ప్రభా — కాంతికి, వసతి — స్థానమైనది, మనమెల్లన్ - మనమందరము. భూతిచిహ్నశాలియగు. ఐశ్వర్యచిహ్నములచే నొప్పుచున్నవాడయిన, రాజమౌళిన్ — రాజశ్రేష్ఠుఁడగు శ్రీరామమూర్తిని సర్వమౌని మాననీయుఁడు — అందరు మునులచేతను గారవించఁదగు విశ్వామిత్రుఁడు. శేషము సులభము.

క. వన్యాతతి నన్యాదృశ
సన్యాస పవిత్రులైన ♦ సన్మునులు వచో
విన్యాసమున నుతింపఁగ
మున్యావళి సేవ్యుఁ డతడు ♦ ముదమునఁ జనియెన్. 47

టీ— వన్యాతతిన్, వన్యా = వనసమూహముయొక్క, తతిన్ = విస్తారమందు, అన్యా...పవిత్రులైన, అన్యాదృశ-అపూర్వమగు, సన్న్యాస-సంసారత్యాగముచేత, పవిత్రులైన = పుణ్యులైనట్టి, సన్మునులు = మంచి ఋషులు. వచోవిన్యాసమునన్ = వాక్యోపన్యాసములచేత, నుతింపఁగన్ = స్తోత్రముచేయఁగా, మున్యావళిసేవ్యుండు = మునిపంక్తికి సేవింపఁదగినవాఁడగు, అతఁడు = ఆవిష్ణుమూర్తి, ముదమున జనియెన్ = సంతోషముచేత, వెడలెను.

సీత— అతఁడు = ఆ శ్రీరామమూర్తి.

క. రాజశిశుమాళి సన్ముని
రాజాన్వితుఁడగుచు నంత ♦ రమణీయ కృపా
రాజిత సదచ్యుత మనో
రాజీవానుగతి మీఱ ♦ రాజిలు సరణిన్. 48

టీ—రాజశిశుమాళి - బాలచంద్రశేఖరుఁడగు శంభుఁడు, సన్ముని రాజాన్వితుఁడగుచున్ - యోగ్యులగు మునిశ్రేష్ఠులతోఁ గూడినవాఁడౌచు. అంత - అంతట. రమణీయ...నుగతి. రమణీయ - మంచిదియగు కృపా - దయచేత, రాజిత - ప్రకాశింపఁజేయఁబడిన సత్ - యోగ్యమగు. అచ్యుత విష్ణువుయొక్క మనోరాజీవ - చిత్తపద్మముయొక్క, అనుగతి - అనుస రించుట. మీఱన్ - ఒప్పునట్లు, రాజిలుసరణిన్ - ప్రకాశించు రీతియందు.

సీత—రాజశిశుమాళి - రాజకుమారశ్రేష్ఠుఁడగు శ్రీరామమూర్తి, సన్మునిరాజాన్వితుఁడగుచున్ - యోగ్యమునిశ్రేష్ఠుఁడగు విశ్వామిత్రునితోఁ గూడినవాఁడౌచు. అచ్యుత - భారసట్టి, సరణిన్ - త్రోవయందు.

చ. స్వన లసమాన నేత్రపద♦శాప హతాఖిల ధైర్యవృత్తియై
వనములలో నహల్యబడి ♦ వన్య దృషత్ప్రతిమాకృతిం దగం
గనురతిఁజూచి మేల్వోలయఁ ♦ గామునిగోమలచిత్తవృత్తిగా
నొనరిచి కూర్చి తద్వరచి ♦ తోచితపూజ నతండు గైకొనెన్.

పా—అతండు - అయీశ్వరుఁడు - స్వనలసన, స్వన = ధ్వనిచేతను, (అర్థధ్వనిచేతననుట) లసమాన - ఒప్పుచున్నట్టియు, నేత్ర...వృత్తియై - నేతృ - నాయకుఁడైన మన్మథునియొక్క. అపదశా - దుర్దశచేత. అపహత-కొట్టఁబడిన, అఖిల - సమస్తమైన. ధైర్యవృత్తియై - ధైర్యవ్యాపారము గలదియునై, వనములలోఁనఁ - అడవులలో, హాల్యఁ - దుక్కి నేలయందు పడి - పడినదియై. వన్య... కృతిఁ - వన్య - వనమందలి. ద్రుమత్ - రాతిలో ప్రతిమ - సామ్యముగల అకృతిఁ - రూపముచేత - (రాతివలె నిశ్చేష్టయనుట) తగఁగను - తగియుండఁగా రతిఁ - రతీదేవిని. చూచి - వీక్షించి, మేల్వెలయఁ - ఉపకారమొప్పునట్లుగా, కామునిఁ = మన్మథుని, కోమలచిత్తవృత్తిగాఁ, కోమల = మృదువగు, చిత్త - మనస్సునందు వృత్తి గాఁ = ప్రవర్తించువానిగా, ఒనరిచి = చేసి, కూర్చి=ఇద్దరింగూర్చి, తద్వి... పూజఁ, తత్ = ఆరతీదేవిచేత, విరచిత - చేయఁబడిన, ఉచిత = తగినట్టి, పూజఁ అర్చను, గైకొనెఁ = అంగీకరించెను.

సీత—అతండు=అశ్రీరామమూర్తి, స్వనల... వృత్తియై, ను=మిక్కిలి అనలసమాన = అగ్నితుల్యమగు, నేత్రపద = నేత్రము పాదమందుగల గౌతమునియొక్క, శాప = శాపముచేత, హత = కొట్టబడిన, అఖిలధైర్యవృత్తియై-సమస్తధైర్యవ్యాపారముగలదియై, అహల్య = గౌతముని భార్య, వనములలోఁ బడి, వన్య...కృతిఁ, వన్య = వనమందలి, ద్రుమప్రతిమా = రాతిబొమ్మ యొక్క, ఆకృతిఁ = ఆకారముచేత, తగఁ = ఒప్పఁగా, కనురతిఁ = నేత్రప్రీతిచేత, చూచిమునిఁ = గౌతముని, కోమలచిత్తవృత్తిగా నొనరిచి కూర్చి = భార్యతోఁగూర్చి, తద్విరచిత = ఆ అహల్యచేతఁ జేయఁబడిన, శేషము తుల్యము.

వ. ఇటులుండ నాకాలంబు నందు 50

శా. శుంభత్ప్రక్రియఁ బద్మబాంధవమహా♦చూడామణీమోషణో
త్తంభద్రోషయుత ప్రదోషమిషన♦క్తంచారి సంమార్జనా
రంభ భ్రశ్యదహర్నృపాలతను ని♦ర్యద్రక్త శైవాలినీ
సంభారంబన సంజకెంజిగి వికా♦సం బొప్పెఁ బ్రత్యగ్దిశన్.

టీ. శుంభత్ప్రక్రియన్ - ప్రకాశించుచున్న రీతిచేత, పద్మబాంధవ-సూర్యుఁ డనెడు, మహాచూడామణీ = గొప్పశిరోరత్నముయొక్క, మోషణ-దొంగిలించుటచేత, ఉత్తంభత్ - ఉట్టుకొనుచున్న, రోష - కోపముతోడ యుత - కూడిన, ప్రదోషమిష = సాయంకాలమను మిషముగల, నక్తంచారి రాక్షసునిచేతనైన, సంమార్జనన = నలిపివేయుటయొక్క, ఆరంభ - ఆరంభమందు, భ్రశ్యత్ - జారుచున్న, అహః. దినమనెడి నృపాల-రాజుయొక్క తను = శరీరమునలన. నిర్యత్ = బయలుదేరుచున్న, రక్తశైవాలినీ = రక్తనదులయొక్క, సంభారంబన = ప్రోవనునట్లు, సంజకెంజిగి వికాసంబు = సంధ్యారాగవికసనము, ప్రత్యగ్దిశన్ = పడమరదిక్కున, ఒప్పెన్ = ప్రకాశించెను.

వ. అనిన విని హర్షోత్కర్ష తరంగితాంతరంగుండగుచుఁ దదనంతర వృత్తాంతం బెఱింగింపుమనుట

క. శరణాగత జన భరణా
భరణాయత లసదపాంగ♦ పలితం కరణా
కరణాతిగ సంచరణా
చరణాంభః కలిత గర్భ♦ జడిమ విశరణా.

టీ. శరణా...కరణా. శరణ = రక్షణమునుగూర్చి, ఆగత = వచ్చిన, జన = మనుష్యులయొక్క, భరణ = భరించుటయనెడు, ఆభరణ = అలంకారముచేత, లసత్ = ప్రకాశించుచున్న, అపాంగ = నేత్ర ప్రాంతమందు,

పలితంకరణా = నరపుసేయువాఁడా- కరణాతిగసంచరణా, కరణాతిగ = ఇంద్రియగోచరముగాని, సంచరణా = సంచారము గలవాఁడా, చరణాం... విశరణా, చరణ = పాదమందలి, అంభః = ఉదకముచేత, కలిత = చేయఁబడిన, గర్భ = కుక్షియందలి, జడిమ = మాంద్యము యొక్క, విశరణా = సంహారముగలవాఁడా.

గద్య.

ఇది సర్వతంత్రస్వతంత్ర సకలభాషావిశేష కవితా ధురంధర ప్రతిదిన ప్రబంధ
పరమేశ్వర శ్లేషయమకచక్రవర్తి బిరుదాంక తిరుమల బుక్కపట్టణ
శ్రీనివాసతాతాచార్యతనయ శ్రీమదణ్ణయాచార్యదీక్షితసుతపితృవ్య
శ్రీనివాసాచార్య కృపాకటాక్షలబ్ధ సకలపాండిత్యతర్కాలంకార
వాగీశ్వరబిరుదాంక వేంకటాచార్య ప్రణీతంబైనయచలాత్మజా
పరిణయంబను శ్లేష ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము
సర్వంబును సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ.